Sym R01A372

ఉప్రూవ్ జాన్ అదా

(కవయిత్రి కథ)

Br-372
22 2 71
ANDHRA PATRIKA
7, THAMBU CHETTY ST.
MADRAS-1

మిర్జా రుస్వా

రచించిన ఉర్దూ నవల

సాహిత్య అకాదెమీ

న్యూ ఢిల్లీ

SYMADIAIR

ఉవ్రూవ్ జాన్ ఆదా

(కవయిత్రి కథ)

27 NOV
Bk-372
23 NOV 197?
ANDHRA PATRIKA

మిర్జా రుస్వా

ఉర్దూ మూలం

తెనుగు సేత :

దాశరథి రంగాచార్య



సాహిత్య అకాదెమీ

న్యూ ఢిల్లీ

ANDHRA PRADESH

UMRAO JAN ADA (Kavayithri Katha) Telugu translation by D. Rangacharya of Mirza Ruswa's Urdu novel of the same name. Sahitya Akademi, New Delhi, 1971. Price Rs. 7.

© Telugu translation : D. Rangacharya

First Edition : 1971

Available at :

SAHITYA AKADEMI

Rabindra Bhavan, New Delhi-1

Regional Office : MADRAS-6

Regional Office : CALCUTTA-29

ముద్రణ :

థామ్సన్ & కో. ప్రైవేట్ లిడ్.

(మినర్వా ప్రెస్)

33, బ్రాడ్వే, మద్రాసు-1

వెల : రూ. 7.

కృతజ్ఞతలు

మిర్జా రుస్వా రచించిన 'ఉమ్రావ్ జాన్ అదా' ఉర్దూ నవలకు ఇది అనువాదం. అనువాదం స్వీయరచనకంటే కష్టం అనే విషయం విదితమే. ఎంచాతంటె రచయిత భావాలకు అనువాదకుడు భాష సమకూర్చాలి.

ఈ నవలలోని కవితాహృదయం తెలుసుకోవడానికి ఉర్దూ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ హుసేనీ షఫీద్ ఎంతో సహకరించగా, తెలుగుసేతలో సహకరించినవారు మిత్రులు శ్రీ నార్ల చిరంజీవి. ముద్రప్రతి సిద్ధంచేయడంలో తోడ్పడ్డారు మిత్రులు దేవరకొండ మాధవరావుగారు.

వీరందరికీ నా హార్దిక కృతజ్ఞతలు.

అనువాదకుడు

దాశరథి రంగాచార్య

ప్రస్తావన

ఏమున్నది స్వారస్యం
ఏ కథలో మాత్రం ?
నా కథనే చెప్పనా,
లోకం వ్యధ విప్పనా ?

మిర్జా రుస్వా సాహెబ్ ! ఇంత ఇదిగా అడుగుతున్నారే, నా దౌర్భాగ్యకథలో మీరు విసదగిం దేముందని ? నా జీవితానికి ఒక ధ్యేయం లేదు. ఒక లక్ష్యం లేదు. ఏంశం లేదు, అంశం లేదు. తెగిన గాలిపటాన్ని. అల్లాంటి నా కథలో ఇంపా ? సొంపా ?

అయినా అడిగారు కసిక వినండి, ఓపిగ్గా వింటారుగా ?

తండ్రి తాతలపేర గొప్పతనం ఆపాదించుకోవడంవల్ల ఏం ప్రయోజనం ? నిజానికి నా కవి గుర్తే లేవు. నాకు గుర్తున్నదల్లా ఫైజాబాదు చివర మా యిల్లు ఉండడం. ఇంటి కట్టడం గట్టిదే. ఇరుగుపొరుగున కొన్ని పెంకుటిండ్లు, పూరిండ్లూ ఉండేవి. వాటిల్లో ఉండేవాళ్ళూ అలాంటి వాళ్ళే. నీళ్ళు మోసేవాళ్ళు, మంగళ్ళూ, చాకళ్ళూ, కుమ్మర్లూనూ ; మా యిల్లే ఆ వీధిలో ఎత్తయింది. అయినా ఎత్తయిన ఇల్లు మరొకటుండేది. అది దిలావర్ ఖాన్‌ది.


మా నాన్న ఉద్యోగం బహుబేగమ్ సమాధిపద్ద. ఆ ఉద్యోగం పేరేమిటో, జీతం, బత్తెం ఎంతో తెలీదుకాని అంతా నాన్నను జమేదార్ అనడంమాత్రం గుర్తుంది.

పగలంతా తప్పుణ్ణో ఆడించడం నా పని. వాడికి నేనంటే ప్రాణం. క్షణం ఉండేవాడు కాడు నన్ను విడిచి.

సాయంకాలానికి కొలువునించి వచ్చేవాడు మా నాన్న. అప్పుడు చూడాలి మా సరదా. అమాంతంగా నడుంపట్టుకు వ్రేలాడేదాన్ని. తప్పు దంటారా? పరిగెత్తేవాడు. నాన్నా, నాన్నా అంటూ అంగీ పట్టుకునే వాడు. నాన్న ముఖం చాటంత అయ్యేది. నా వెన్నుతట్టి నిమిరేవాడు. తమ్ముణ్ణి ఎత్తుకునేవాడు. ముద్దులు కురిపించేవాడు. వట్టిచేతుల్తో వచ్చే వాడేకాడు. ఒకప్పుడు బత్తీసాలు, మరొకప్పుడు నువ్వులుండలు ఇలా ఎప్పుడూ ఏదోఒకటి తెస్తూనేఉండేవాడు. వాటి పంపకంలో మా గొడవ చూడాలి. అక్కడే పోట్లాడుకునేవాళ్ళం. ఎంత చావుండేదో బత్తీసాలు లాక్కుపోయేవాడు తప్పుడు. నువ్వులుండలు లాక్కుపోయేదాన్ని నేను. అమ్మకు ఎంటింటి పని. అలా వచ్చి కూర్చుంటాడో లేదో తగాదా మొదలు. "నాన్నా బొమ్మలు తేలేదా?" అని ఒకరు, "నా గొలుసు కంసాలి ఇంకా తేనేలేదు. పిన్నికూతురుకు పాలు మాన్పిస్తున్నారు. నేనేం వేసుకొని వెళ్లాలి అక్కడికి? నాన్నా ఏమైనా ఈదీకు కొత్తబట్టలు కావలసిందే. తెస్తావుకదూ తప్పక. పాతబట్టలైతే కట్టేదిలేదు. విన్నావా?" అంటాన్నేను. అమ్మ పని ముగించిందంటే నాకు విముక్తి. రొట్టెల పళ్లెం, కూరగిన్నె తేవడం, దస్తర్‌ఖాన్ పర్చడం నా పని. వడ్డించడం అమ్మ పంతు. కలసి భోంచేసేవాళ్ళం అంతా. నాన్న వేకువనే మేల్కొని స్నానం చేసేవాడు. నేను చప్పున లేచేదాన్ని. మళ్ళీ మొదలు.

"నాన్నా: ఇవ్వాళమాత్రం బొమ్మలు తేవడం మరచిపోకేం: జామకాయలూ, నారింజకాయలూ ఇన్ని తేవాలి."

స్నానం ముగించి అల్లాను స్మరిస్తూ డాబామీదికి ఎక్కేవాడు. పావురాళ్ళను ఎదిలి గింజలు వేసేవాడు. ఒకటి రెంటిని ఎగరవేసేవాడుకూడా. అమ్మ పాచిపని, వంటపని ముగించేది. పొద్దు ఎక్కకముందే ఉద్యోగానికి వెళ్ళిపోయేవాడు నాన్న. అమ్మ కుట్టుపనిలోనో, మరొక పనిలోనో పడి పోయేది. నేను తమ్ముణ్ణి ఎత్తుకొని వీధిలోకి వెళ్ళిపోయేదాన్ని. ఒక పెద్ద చింతచెట్టుండేది. అక్కడికి చేరేవాళ్ళు ఆడపిల్లలూ, మగపిల్లలూ. తమ్ముణ్ణి దింపి వాళ్ళతో ఆటల్లో పడిపోయేదాన్ని. కమ్మని రోజులు. చీకూ చింతా లేదు. చక్కని భోజనం, మంచిబట్టలూ ఉండేవి. తోటి



పిల్లలందర్లో నేనే మెరుగు. మనసుకు దిగులులేదు. చూపువిరుపు లెరుగదు. మా ఇంటిముందు ఎదురుబొదురుగా రెండు వసారాలు, పెద్ద వసారా ముందు రెండు పెంకుటిగదులు, వసారాకు ఎదురుగా ఏంటిల్లు, డాబామీద రెండు పెంకుటిగదులు. ఇల్లు విశాలమైంది. పాత్ర సామగ్రి అవసరాని కంటె ఎక్కువే ఉండేది. మూడు నాలుగు పరుపులూ, దుప్పట్లూ ఉండేవి. వీధిలోవాళ్ళంతా ఇలాంటి వస్తువులకోసం మా ఇంటికే వచ్చేవారు. వీధిలో ఆడవాళ్లంతా నూతినుంచి నీళ్ళుతోడి తెచ్చుకునేవారు. కాని మాకు పని మనిషి తెచ్చేవాడు. మా నాన్న డ్రెస్సువేసుకొని బయల్దేరాడంటే జనం పంగి పంగి సలాము చేసేవాళ్ళు. వీధివాళ్లంతా కాలినడకన పేరంటానికి వెళ్తే మా అమ్మ మేనాలో వెళ్ళేది.

నిజానికి నేను అందకత్తెల్లో జమకాదు. కాని తోటివాళ్ళలో అంద కత్తెనే అనాలి. జామపండు చాయ, వికారంకాని ముక్కూ ముఖమూ, కాస్త ఎత్తునొసలు, వెడల్పయిన కళ్ళు, పాలబుగ్గలు, వయసుకు తగిన పొడవు లావూ బాగానే ఉండేదాన్ని. ఇప్పటిలా మాత్రం కాదు. ఇప్పుడు గాని అప్పుడుగాని వన్నెల చిన్నారుల్లో లెక్కేకాదు. ఆ వయసులో మందారపు రంగు పైజామా, చిన్నచిన్న పూలచొక్కా, జరీ ఓణి, చేతికి మూడేసి వెండిగాజులు, మెడలో గొలుసు, బంగారపు ముక్కుపుడక— మిగతా అమ్మాయిలకు వెండిపుడక లుండేవి. అప్పుడే కుట్టించిన చెవులు— వాటికి నీలిరంగు దారం కట్టేవారు—పోగులుచేయడానికి బంగారం ఇచ్చారు కంసాలికి.

నా పెళ్ళి నిశ్చయం అయింది. వరుడు మేనత్తకొడుకే. వర నిశ్చయం తొమ్మిది సంవత్సరాల వయసులోనే జరిగిపోయింది. మా అత్తను నవాజ్‌గంజ్‌కు ఇచ్చారు. మా మామ భూస్వామి. మాకంటే బాగా ఉన్న వారు మా అత్తవారు. వరనిశ్చయానికి ముందు చాలాసార్లు అమ్మతో అక్కడికి వెళ్ళాను. అక్కడి వ్యవహారాలు అదొక రకం. ఇల్లు మట్టి గోడలదేగాని విశాలమైంది. ఆవులు, గేదెలు, ఎడ్లు ఉండేవి. పాడి సమృద్ధం. ధాన్యం పుష్కలం. మొక్కజొన్న కాలం పట్టే కండెలు

బుట్టల్తో వచ్చేవి. చెరుకు గుట్టలు గుట్టలుగా పడిఉండేవి. ఎంతని తింటారు!

వరుణ్ణి చూశాను. అతనితో అడుకున్నానుకూడా. నాన్న పెండ్లికి ఏర్పాటుచేశారు. డబ్బు తక్కువపడింది. రజ్జబ్ నెలలో ముహూర్తం.

రాత్రిపూట అమ్మా నాన్నా పెళ్లినిగురించి మాట్లాడుకుంటుంటే చాటుగా వినేదాన్ని. లోపల్లోపలే సంబరపడేదాన్ని. 'కరీమన్' నా స్నేహితురాలు. దానికి కాబోయే మొగుడికంటే నా వరుడే బాగున్నాడు. అతను నలుపు. ఇతడు ఎరుపు. అతనిది పెద్దగడ్డం, ఇతనికింకా నూనూగుమీసాలే. అతడు మురికి దోవతి కట్టుకొని మట్టిరంగు చొక్కా వేసేవాడు. ఇక నా బావ ఎంత తీవిగా ఈద్నాడు వచ్చాడు! పచ్చని చీటీబట్ట పైజామా, చక్కని టోపి, మఖ్మల్ బూట్లు! కరీమన్ వరుడు తలకొక చిరిగినగుడ్డ చుట్టుకొని చెప్పుల్లేని కాళ్ళతో తిరుగుతాడు. నా పరిస్థితికి పొంగిపోయాను. పొంగకేం? అంతకంటే మంచిదశనుగురించి నేను ఊహించనూ లేదు. నా ఆశలు, ఆశయాలన్నీ త్వరలోనే సిద్ధిస్తాయని పించింది.

పుట్టింట్లో ఏలాంటి కష్టాలుపడ్డట్లు గుర్తులేదు. ఒకసారి దాగుడు మూత లాడుతున్నాం. వెండి ఉంగరం జారిపోయింది. ఖరీదు అణాకు మించి ఉండదు. ఇప్పుడా మాట చెబుతున్నాకాని అప్పుడు నాకింత జ్ఞానం ఎక్కడిది? ఏ వస్తువు ఖరీదుమాత్రం నాకేం తెలుసు? ఉంగరంకోసం ఎంత ఏడ్చానో ఏడ్చాను. కళ్లుబ్బిపోయాయి. పగలంతా అమ్మకు తెలియ నీయలేదు. రాత్రి అయింది. వేలుకు ఉంగరం కనిపించలేదు. అమ్మ అడిగింది. చెప్పక తప్పలేదు. అమ్మ చెంప పొంగేటట్లు కొట్టింది. పెద్దగా ఏడ్చాను. ఎక్కిళ్ళు వచ్చాయనుకోండి. ఇంతలో నాన్న వచ్చేశారు. నన్ను గద్దించారు. అమ్మను కోపగించారు. అప్పుడు నాకు ఊరట కలిగింది.

అమ్మకంటే నేనంటే ఎక్కువ ఇష్టం నాన్నకు. నాన్న ఎప్పుడూ నామీద చేయిచేసుకోలేదు. అమ్మ మాటిమాటికి కొట్టేది. అమ్మకు తమ్ము

డంటే ఎంతో ఇష్టం. తమ్మునికోసం ఎన్నోసార్లు తన్నులు తిన్నాను. అయినా వాడంటే నాకు ఎంతో ఇష్టం. అమ్మమీద పంతంతో ఒక్కోసారి పగలంతా వాణ్ణి ఎత్తుకునేదాన్నికాదు. అయినా అమ్మ కనుమరుగయితే చాలు అమాంతంగా ఎత్తుకొని ఒళ్ళో కూర్చోపెట్టుకుని ముద్దుపెట్టుకునేదాన్ని. అప్పు అలికిడి వినిపించిందా వెంటనే దించేసేదాన్ని. వాడు ఏడ్చేవాడు. నేనే ఏడ్పించా ననుకునేది. పెబ్బలు తగిలేవి నాకు.

ఐనా కాస్త నా వేలు నొచ్చిందా అమ్మ ప్రాణాల్లో ప్రాణాలుండేవి కావు. తిండీ నిద్రా ఉండేదికాదు. కనిపించినవాళ్లనల్లా మందడిగేది. తాయెత్తులు తెచ్చేది.

నా పెళ్ళికోసం మెళ్ళో గొలుసుతీసి నాన్నకు ఇచ్చేసింది. దీన్లో పెంకి కలిపి మళ్ళీ చేయించమని. కొత్తవాటికి మెరుగుపెట్టించమన్నది. ఇంట్లోఉన్న పాత్రలన్నింటిలో మూడు, నాలుగు అట్టేపెట్టి మిగతావన్నీ తీసింది. వాటన్నింటికి కళాయి పూయించమన్నది. "రేపనేది ఉందా లేదా?" అడిగాడు నాన్న. అమ్మ వింటేనా? "మీ తోబుట్టువు జమీందారు భార్య, ఆవిడకు తెలియాలిగా తోబుట్టువు తన కూతురుకు ఇన్ని ఇచ్చాడని. మీకు తోబుట్టువు అయితేమాత్రం అత్తారిల్లు అత్తారిల్లే. నా కూతురు వట్టి చేతుల్తో వెళ్తే జనమంతా నూటిపోటిమాటలనరూ?" అన్నది.

1

మిర్జా రుస్వాగారూ : నా పుట్టింటి విషయమూ, బాల్యం విషయమూ వివరించాను. ఆ పరిస్థితుల్లో సుఖంగా ఉండేదానో్న ఈ పరిస్థితుల్లో సుఖంగా ఉంటున్నానో మీరే అర్థంచేసుకోవాలి. నాకుమాత్రం ఆనాటి బ్రతుకే హాయిగాఉంది.

దేశదిమ్మరి నైతినప్పుడు,
బెదురుపోతు నైతినిప్పుడు :
కారణ మేనెరుగుదు—కాని,
నోరువిప్పజాల పెద్దలెదుట :

సానికులం సంగతి చెప్పనే అవసరంలేదు. వాళ్ళు పుట్టింది అలాంటి ఇళ్లల్లో. వాతావరణం అలాంటిది. పోషణ అలాంటిది. చెడు తప్ప మరోవిషయానికి అక్కడ ఆస్కారంలేదు. కాని తలిదండ్రులు కన్న బిడ్డలో : లేచిపోయి చెడిపోతారు : వాళ్ళను ఏంచేసినా పాపం లేదు.

నా కథ ఇంతవరకు చెప్పి, ఆతరువాత నేను ద్రిమ్మరినైనాను అని చెప్పేశా ననుకోండి లోకం ఏమనుకుంటుంది ? "ఎంత రాక్షసి : పెళ్ళి కావడం ఆలస్యం అయిందని ఎవర్నో లేవదీసుకుపోయింది. అతడూ వదిలేశాడు. ఇంకెవర్నో ఉంచుకుంది. వాడితోనూ పడలేదు. క్రమ క్రమంగా వృత్తిలోకి దిగింది." అని. ఎంచు కనుకోరు ? వాస్తవంగా జరి గేది అలాగే. అనేకమంది ఆడపిల్లలు చెడిపోవడం కళ్ళారా చూశాను. విన్నాను. అందుకు కారణాలు అనేకం. ఒకటి : వయసు వస్తుంది. తలి దండ్రులు పెళ్ళిచేయరు. రెండు : నచ్చిన వరునితో పెండ్లికాదు. ఎవడికో ముడెట్టేస్తారు. ఈడుజోడు చూడరు. అందచందం చూడరు. మన సునూ మనిషినీ గమనించరు. మొగుడితో పడదు. ఇల్లు విడిచి లేచి

పోతారు. మూడు : యప్పుడంలో మిన్నువిరిగి నెత్తిన పడుతుంది. బోగం ముండకైపోతారు. సహనం చచ్చిపోతుంది. ఎవనితోనో స్నేహం అయి పోతుంది. కాని నా విషయం అల్లాంటిది కాదు. నా దౌర్భాగ్యం నన్నిలా చేసింది. కాలం నన్ను కారడవిలో విడిచింది. దారి తప్పాను. తెగిన గాలిపటంలా తిరగడంతప్ప గత్యంతరం లేకపోయింది.

దిలావర్‌ఖాన్ ఇల్లు మా ఇంటికి కొద్దిదూరంలో ఉంది. అతడు చాల సంవత్సరాలు లచ్చో జైల్లో ఉన్నాడు. ఎవరి సిఫారసుపల్లనో విడు దలై వచ్చాడు. అతడికి మా నాన్నంటే తీరని పగ. ఏమంటే అతడు ఫైజాబాదులో అరెస్టయినాడు. అతని ప్రవర్తనుగురించి సాక్ష్యం చెప్ప డానికి మా వీధినుంచి మనుషులను పిలిపించారు. నాన్నకూడా వెళ్ళారు. మా నాన్న కల్లాకపటంలేని మనిషి. సత్యవాది. పైగా ఖురాను చేతికిచ్చి "జమేదార్ ! ఉన్నదున్నట్లు చెప్పు, ఈ మనిషి ఎలాంటివాడు ?" అని అడిగితే ఉన్నదున్నట్లు చెప్పారు. అదీ అతని ద్వేషానికి కారణం. అదే అతని గుండెలో ముల్లులా బాధిస్తూంది. విడుదలై వచ్చాడు. పట్టు దలకు పావురాళ్ళను సాకాడు. ఒకరోజు మా పావురాన్ని పట్టేశాడు. నాన్న పావురాన్ని అడగడానికి వెళ్ళారు. పావలా ఇస్తానన్నారు. అర్ధ రూపాయి కావాలన్నాడు. నాన్న ఉద్యోగానికి వెళ్లిపోయారు. కాలమే అలాచేసిందో, సర్వేశ్వరుని ఇచ్ఛ అలాఉందో నేను ఇంటినుంచి బయటికి వచ్చాను. చింతచెట్టుక్రింద కనిపించాడు దిలావర్‌ఖాన్. "బిట్టా ! పద, మీ నాన్న పిలిచేశాడు. పావురం తీసికెళ్ళు" అన్నాడు. పిలలో చిక్కాను. వెళ్లాను. ఇంట్లో ప్రవేశించాను. పిట్ట పీచుమనడంలేదు. ఇల్లు పాడుపడినట్లుంది. ఇటు నేను ప్రవేశించగానే అటు తలుపువేసి గొళ్ళెం బంధించాడు. అరుద్దామనుకుంటుండగానే నోట్లో గుడ్డలు కూరాడు. రెండుచేతులూ కండవాతో కట్టేశాడు. నన్ను అక్కడే కూర్చో బెట్టి దొడ్డిగుమ్మంనుంచి బయటికి వెళ్లి పీర్‌బక్ష్‌ను పిలిచాడు. పీర్‌బక్ష్ వచ్చాడు. ఇద్దరు కలిసి ఎడ్లబండిమీద పడేశారు. ప్రాణాలు బిగపట్టు కొని కూర్చున్నాను. ఏం చేయగలను ? రాక్షసుని గుప్పిట్లో ఉన్నాను. బండిలో దిలావర్‌ఖాన్ నన్ను మోకాళ్లమధ్య అదిమిపెట్టి కూర్చున్నాడు.

చేతిలో కత్తి. కళ్లు రక్తం కురుస్తున్నాయి. పీర్‌బక్ష్ బండి తోలుతున్నాడు. బండి సాగిపోతూంది. కొద్దిసేపట్లో సాయంకాలం అయింది. చీకట్లు వ్యాపించాయి. చలికాలం. గాలి రివ్వున వీస్తూంది. చలి ఎముకలు కొరుకుతూంది. ప్రాణాలు ఎగిరిపోతున్నాయి. కన్నీటిజాలు నిలవడం లేదు. ఎలాంటి ఆపదలో చిక్కుకున్నాను : నాన్న కొలువునుంచి ఇంటికి వచ్చిఉంటాడు. నాకోసం వెతుకుతూ ఉండవచ్చు. అమ్మ చల బాదు కుంటూందేమో : తమ్ముడు ఆటల్లో పడిఉంటాడు. వాడికేం తెలుసు నా గతి ఇలా అయిందని? అమ్మా....నాన్నా....ఇల్లు....తమ్ముడు.... ఏసారా....పంటిల్లు అన్నీ నా కళ్ళల్లో ఆడేయి. ఈ ఆలోచనలన్నీ ఒక వైపు, ప్రాణభయం మరొకవైపు. దిలావర్‌ఖాను తేపతేప కత్తిచూపిస్తున్నాడు. ఏ క్షణంలోనో ఆ కత్తి నా గుండెలో దిగిపోతుందన్నట్లుంది. నోట్లో గుడ్డలు లేవు. అయినా భయం. నోటినుండి మాట పెకలడం లేదు. నా గతి ఇలాఉంటే దిలావర్‌ఖాను, పీర్‌బక్ష్ సవ్వుతూ బాతాఖానీ సాగించారు. మాట కొకతిట్టు తిడ్తున్నారు సన్నూ నా తలిదండ్రులనూ :

దిలావర్‌ఖాన్ : చూచావా భాయీ పీర్‌బక్ష్ : సిపాహీ మనిషి పన్నెండేండ్లతరవాత తన పంతం నెగ్గించుకుంటాడు. ఇప్పుడెలా ఉంది.... విలవిలలాడుతుంటాడు.

పీర్‌బక్ష్ : సామెత సార్థకంచేశావు భాయీ : పన్నెండేండ్లయింది కదూ జైలుకు వెళ్లి?

దిలా : సరిగ్గా పన్నెండేండ్లు. లక్నోలో ఎన్నెన్ని కష్టాలుపడ్డాను : వాడికీ ఆ రోజులు జ్ఞాపకం రావాలి. ఇది నా మొదటిదెబ్బ. దీని ప్రాణాలు తీసేస్తాను. చంపేస్తాను.

పీర్ : అదా భాయి నీ నిశ్చయం?

దిలా : ఏమనుకున్నావు మరి : దీన్ని చంపకుంటే పఠానుకు పుట్టినట్టే కాదు.

పీర్ : థాంయూ : నువ్వు అన్నింత పనీ చేసేవాడివే : చేసిచూపిస్తావు కూడా.

దిలా : చూస్తావుగా.

పీర్ : రాకుంటేమాత్రం ఏంచేసుకొంటావు దీన్ని ?

దిలా : చేసేదేమిటి ? ఇక్కడే ఎక్కడో చంపి ఏ కాలవలోనో పూడ్చేస్తా. రాత్రికి రాత్రి ఇంటికి వెళ్లిపోదాం.

ఆ మాటలు విని చావు నిశ్చయం అనుకున్నాను. కళ్ళలో నీళ్ళు నిలిచాయి. కంపరం పుట్టుకుంది. సరాలు పట్టుతప్పాయి. కాళ్ళుచేతులు డీలా పడిపోయాయి. ఈ స్థితి చూచికూడా ఆ రాక్షసునికి కనికరం కలగ లేదు. గట్టిగా గుండెలో గుద్దాడు. విలవిల్లాడాను. పడిపోయేంత పని అయింది.

పీర్ : దీన్ని చంపితే మరి నా చట్టో.

దిలా : ఇస్తాం ఎలాగో.

పీర్ : ఎక్కణ్ణుంచి తెచ్చిస్తావు ? నేను వేరేవిధంగా అనుకున్నాలే.

దిలా : ఇంటికి పద. ఎక్కడా దొరక్కుంటే పావురాలు ఆమ్మేస్తాను.

పీర్ : పావురా లెందుకమ్మాలి ? ఒకమాట చెప్పనా ?

దిలా : చెప్పు.

పీర్ : లక్నోకు వెళ్ళి దీన్ని డబ్బుచేసుకుంటే :

చావు నిశ్చయం అనుకున్నతర్వాత వారి మాటలు సరిగా చెవిని పడడంలేదు. ఎదో కలలో మాట్లాడినట్లు వినిపిస్తున్నాయి. పీర్‌బక్ష్ మాటలు విని మళ్ళీ ప్రాణంపీద కొంత ఆశ కలిగింది. మనసులో పీర్ బక్ష్‌ను దీవించాను. ఆ రాక్షసుడు ఏమంటాడో వినాలని ఊపిరి బిగపట్టి కూర్చున్నాను.

దిలా : సరి చూద్దాంలే నడుపసీ.

కాస్సేపు ఆగుదామే ? అదిగో ఆ చెట్టుకింద మంట కనిపిస్తూంది. నిప్పు తెస్తాను. హుక్కా నింపుకుందాం.

పీర్‌బక్ష్ నిప్పుతేవడానికి వెళ్ళిపోయాడు. అతడు పచ్చేలోగా చంపేస్తాడేమోనని భయం పట్టుకుంది. ప్రాణభయం మహాచెడ్డది. గట్టిగా కేకవేశాను. దిలావర్‌ఖాన్ చెల్లుమని చెంపమీద కొట్టాడు. "హరామ్జీదీ : నోరుమూసుకొని ఉండలేవు ? పొడిచేస్తా.... నఖరాలు...."

పీర్ ఇంకా ఆట్టేదూరం వెళ్ళలేదు. "సహీ(భాయీ : అలాంటి పని చెయ్యొద్దు. నామీద ఒట్టు. నేను పచ్చేపరకూ ఆగు" అని అన్నాడు.

దిలా : సరే. వెళ్ళి నిప్పు తీసుకురా.

పీర్‌బక్ష్ నిప్పు తెచ్చాడు. హుక్కా నింపి దిలావర్‌ఖానుకు ఇచ్చాడు.

దిలా : [హుక్కా పీల్చి] అయితే ఇది ఎంతకు అమ్ముడు అవుతుందంటావు ? ఎంతకు అమ్మాలి ? పట్టుబడ్తే చిక్కుల్లో పడిపోతాం.

పీర్ : ఆదాధ్యత నాది. అరేమియా(అన్నీ నీ మాటలు : ఎపుడూ పట్టుకునేది : లక్నోలో ఇలాంటివి రాత్రింబవళ్ళు జరుగుతునేఉంటాయి. మా బావమరిది తెలుసుగా :

దిలా : కరీమా ?

పీర్ : ఆ(. అతని బ్రతుకే దానిమీద. ఎందరో అమ్మాయిలను తీసి కెళ్ళాడు. లక్నోలో వెండిబిళ్ళలు చేసుకున్నాడు.

దిలా : ఎక్కడ ఉంటున్నాడతను ?

పీర్ : ఎక్కడేమిటి ? లక్నోలోనే. గోమతి ఆవలివైపు అతని అత్త వారిల్లు. అక్కడే ఉండొచ్చు.

దిలా : అలాగా, అయితే పిల్లలు ఎంతకు అమ్ముడు అవుతారో ?

పీర్ : తూపాన్నిబట్టి.

దిలా : దీనికి ఎంత ఏస్తుంది ?

పీర్ : నూరు, నూటయాభై, నీ అదృష్టాన్నిబట్టి.

దిలా : ఏం భాయీ ! ఈ ముభాసిడా ! నూరు వస్తే ఎక్కువే ?''

పీర్ : ఎంతైతే ఏంగాని తీసికెళ్దాం. చంపేస్తే ఏం లాభం ?

తరవాత దిలాఏర్ఖాను పీర్‌బక్ష్ చెవిలో ఏదో చెప్పాడు. నాకు వినిపించలేదు. "అది నేను ముందే అనుకున్నాను. నువ్వో పేకూఫ్‌వా ?" అన్నాడు పీర్‌బక్ష్.

రాత్రంతా బండి నడిచింది. ప్రాణం గుప్పెట్లో ఉంది. కిళ్ళముందు మృత్యువు తాండవిస్తూంది. శక్తి జారిపోయింది. వాళ్ళు మొద్దువారింది. ఉరికంబంమీదకూడ నిద్రపట్టిస్తుందని మీరు వినేఉంటారు. కొంచెంసేపటికి కన్ను అంటుకుంది. పీర్‌బక్ష్ దయ. ఎద్దుల గొంగళి కప్పాడు. రాత్రి ఎన్నోసార్లు ఉలిక్కిపడ్డాను. భయం. మెదలకుండా పడుకున్నాను. చివరకు ఒకసారి కంబళి ముఖంమీంచి తొలగించి చూశాను. బండిలో ఒక్కర్తెనే ఉన్నాను. పరదాలోంచి తొంగిచూశాను. కొన్ని పుట్టి ఇండ్లు కనిపించాయి....ఒక కోమటికొట్టు. దిలావర్ఖాను, పీర్‌బక్షా ఎదో కొంటున్నారు. ఎద్లు ఎదురుగాఉన్న మర్రిచెట్టుక్రింద ఎప్పుడు తింటున్నాయి. ఇద్దరు ముగ్గురు పల్లెవారు మంట కాగుతున్నారు. ఒకడు చుట్ట కాలుస్తున్నాడు. ఇంతలో పీర్‌బక్ష్ బండిదగ్గరకు వచ్చాడు. కాల్చిన శనగలు పెట్టాడు. రాత్రంతా ఉపవాసం. శనగలు తిన్నాను. చెంబుతో నీళ్ళు తెచ్చిఇచ్చాడు. త్రాగాను. మెదలకుండా పడిఉన్నాను.

బండి చాలసేపు అక్కడ నిలిచింది. పీర్‌బక్ష్ బండి కట్టాడు. దిలావర్ఖాను హుక్కా నింపుకొని నాదగ్గరికి వచ్చి కూర్చున్నాడు. బండి

కదిలింది. ఆరోజు అంతగా దౌర్జన్యం జరుగలేదు. దిలావర్‌ఖాన్ కత్తి కనిపించలేదు. గుద్దులు తగల్లేదు. వారిద్దరూ మధ్యమధ్య హుక్కా పీల్చారు. బాతాఖానీ సాగింది. మాటలతో అలసినపుడు పాటలు సాగించారు. ఒకడు పాడుతుంటే రెండవవాడు మౌనంగా వింటున్నాడు. వింటున్నాడని కాదు ఏం మాట్లాడాలా అని ఆలోచిస్తున్నాడు. మళ్ళీ మాటలు ప్రారంభం. మాటలు వాదనలోకి దిగాయి. ఇద్దరూ తిట్టుకున్నారు. చొక్కా చేతులు పైకెత్తారు. నడుములు బిగించారు. ఒకడు బండినుండి చూకాడు. మరొకడు గొంతు నులమడానికి తయారైనాడు. ఇంతలో ఇద్దరూ డీలా పడిపోయారు. సమాధానం కుదిరింది. మిత్రులైపోయారు. ఎన్నడూ పోట్లాటే ఎరగనట్లు మాటలు సాగించారు.

ఒకడు : మనం ఏ విషయంలో పోట్లాడుకున్నట్లు ?

రెండోవాడు : అవును ఏమిటా విషయం ?

మొదటివాడు : పోనీ ఆ మాటెందుకూ ఇప్పుడు ?

రెండోవాడు : సరే పోనీ.

2

బందినైతి, తొలిరేయి, ఓ నిషాద :
వదులు మొకింత తెక్కలార్చుకొందు :

పట్టుబడిన తొలిరేయి కథ విన్నారు. నాటి యాతన తీపిరి ఉన్నంత వరకూ మరపలేను. ఎలా బతికానో, ఎందుకు బతికానో నాకే ఆశ్చర్యంగా ఉంది. ఎంత గట్టి ప్రాణం ! ఎగిరిపోలేదు. ఒరే బానిసా ! దిలావర్‌ఖాన్ ! లోకంలో అనుభవించాల్సిన శిక్ష అనుభవించావు. అంతటితో నా ఆత్మ శాంతించిందనుకున్నావా ? ఆ రాక్షసుణ్ణే ముక్కలు ముక్కలుగా నరికి కాకులకూ, గద్దలకూ వేసినా బాధపడకపోయేదాన్ని. గోరీలో రేయింబవళ్ళూ నరకయాతనలు పడుతూనేఉంటావు. అంతిమదినంనాడు అల్లా నిన్నూ పెడతాడురా తీరని యాతనలు !

నా తలిదండ్రుల గతి ఏమైఉండాలి ? నీ ప్రాణానికి ఎంత పరితపించారో ! మిర్జా సాహెబ్ ! బస్. ఇక చాలు. ఎగతాది రేపు చెపుతాను. నా గుండె ముక్కలు అవుతూంది. పెద్దగా కేకలుపెట్టి ఏడవాలనిపిస్తూంది.

నా అవారా జీవితకథ విని ఏంచేస్తారు ? విన్నది చాలు. దిలావర్‌ఖాను నన్ను అప్పుడే చంపేస్తే బాగుండేది. పిడికెడు మట్టిలో నా శీలం దాగేది. తలిదండ్రుల గౌరవానికి కళంకం కలిగేది కాదు. లోకమూ, మతమూ నా ముఖానికి మసిపూసిఉండేదికాదు.

తరవాత ఒకసారి చూచాను అమ్మను—చాలకాలం తరవాత. ఇప్పుడు బతికేఉందో, చనిపోయిందో అల్లాకే తెలియాలి. తమ్ముడికి ఒక కుర్రాడు. దేవుని దయవల్ల పదిహేనేండ్లవాడయ్యాడు. ఇద్దరు ఆడపిల్లలు. వాళ్ళను చూడాలని తపిస్తాను ; ఒక్కొక్కసారి. ఏమంత దూరం

కూడా కాదు. వెధవ రూపాయి పారేస్తే ఫైజాబాదు చేరతాను. అయినా వివశను. ధైర్యం లేనపుడు ఫైజాబాదునుండి లక్నో నాలుగురోజుల బాట. దిలావర్‌ఖాను, నాన్న వెంటపడతారనే భయంతో ఏ దొంకతిరుగుడు దారిన వచ్చాడో ఎనిమిది రోజులు పట్టింది. దిలావర్‌ఖాను, ఫీర్‌బక్ష్ మాటల్నిబట్టి నన్ను వారు లక్నో తీసికెళ్తున్నారని తెలుసుకున్నాను. అప్పటికే ఆ పేరు వినిఉన్నాను. మా తాత అక్కడే ఒక రాజభవనంలో సిపాయి పని చేశాడు. వారు ఒకసారి ఫైజాబాదుకూడా వచ్చారు. నాకోసం మిఠాయిలూ, బొమ్మలూ తెచ్చారు. వారి రూపం ఇప్పటికీ గుర్తుంది.

లక్నోలో గోమతి అద్దరిన ఉన్న కరీమ్ అత్తవారింటికి తీసికెళ్ళి నన్ను దింపారు. ఇల్లు చిన్నది. కరీమ్ అత్త రాక్షసి. చండిక. నన్ను ఇంట్లోకి తీసికెళ్ళింది. కొట్లో బంధించింది. ఉదయం లక్నో చేరిందా న్నల్లా మధ్యాహ్నంవరకూ గదిలోనే పడిఉన్నాను. అప్పుడు తలుపు తెరుచుకుంది. ఒక యువతి—కరీం భార్య—మూడు చపాతీలు, ఒక మట్టి కప్పులో చిన్న గరిటెడు మినపపప్పూ. ముంతలో నీళ్ళు తెచ్చిపెట్టి వెళ్ళి పోయింది. అప్పటికి అదే పంచభక్ష్యపరమాన్నం అయింది. ఎనిమిది రోజుల్నించీ ఇంటి వంటే తినలేదు. శనగలూ, గుగ్గిళ్ళతో సరిపుచ్చు కున్నాను. సగం ముంతెడు నీళ్ళుత్రాగి పడుకున్నాను. ఎంత సేపు నిద్ర పోయానో: కొట్లో చీకటి. రాత్రీ, పగలూ తెలియడంలేదు. ఈలోగా అనేకసార్లు కళ్ళు తెరిచాను. చీకటి. సలుపైపులా అంధకారం. ఒంటరి చాన్ని. దగ్గర ఎవరూ లేరు. మళ్ళీ దుప్పటి కప్పుకొని పడుకున్నాను. మళ్ళీ నిద్ర. మూడవసారో, నాల్గవసారో మెలకువ వచ్చినపుడు మళ్ళీ నిద్రరాలేదు. ఈలోగా కరీం అత్త—రాక్షసి—అరుస్తూ, కేకలు వేస్తూ లోనికి వచ్చింది. "ముండా: ఎంత నిద్రే: రాత్రంతా అరిచీ అరిచీ గొంతు పగిలిపోయింది. కదిపి కదిపి లేపితే శ్వాసకూడ లేదు. ఊపిరి ఉన్నట్లు కనిపించలేదు. పురుగు ముట్టిందేమో అనుకున్నా:" లేచి కూర్చున్నాను.

మౌనంగా విన్నాను. అరవాల్సినంత అరిచి అడిగింది "కప్పు ఏదీ:" అని. చేతికి అందించాను. తీసుకొని వెళ్ళిపోయింది. తలుపు

మూసేసింది. కాస్సేపటికి కరీమ్ భార్య వచ్చింది. గదికి ఓక దిడ్డి ఉంది. అది తెరిచింది. నన్ను బయటికి తెచ్చింది. పాడుపడిన గోడలు కనిపించాయి. ఇక్కడ ఆకసాన్ని ఆవలోకించే అదృష్టం లభించింది. మళ్ళీ ఆ కాలకూటంలో పడ్డాను. ఈరోజు జొన్నన్నమూ, కందిపప్పూ లభించాయి.

అలా రెండు రోజులు గడిచిపోయాయి. మూడోనాడు మరొక అమ్మాయి వచ్చింది. వయసులో నాకంటే రెండు మూడేళ్ళు పెద్దది. కరీమ్ మోసగించి తెచ్చాడో, బుజ్జగించి తెచ్చాడోకాని ఆ అమ్మాయి వెక్కి వెక్కి ఏడిచింది. ఆవిడ రావడం నాకు కాస్త సమయం అయింది. ఏడుపూ, అరుపూ అయిపోయింతరువాత మెల్లగా మాటలు సాగాయి.

కోమట్ల పిల్ల. పేరు రామ్‌దేవి. సీతాపూర్‌దగ్గర ఏదో ఊరు వాళ్ళది. చీకట్లో ముఖం కనిపించలేదు. తెల్లవారి దిడ్డి తెరిచినప్పుడు చూచాను. ఎరుపురంగు, ముక్కూ ముఖం తీర్చిదిద్దినట్లున్నాయి. అంద మైంది.

నాలుగవరోజు ఆ అమ్మాయికి కాలకూటంనుంచి విముక్తి లభించింది. నేను అక్కడే ఉండిపోయాను. మళ్ళీ వంటరితనం. మూడవరోజు రాత్రి దిలావర్‌ఖాను, ఫీర్‌బక్ష్ వచ్చి నన్ను బయటికి తీశారు. వెంట తీసి కెళ్ళారు. వెన్నెలరాత్రి. ముందు ఒక మైదానం. తరవాత ఒక బజారు నుంచి వెళ్ళాం. వంతెనమీదికి వచ్చాం. నదిలో తరంగాలు ఊగు తున్నాయి. చలిగాలి వీస్తుంది. వణికిపోతున్నాను. వంతెన దాటి ఇరుకు గొందిలో చాలదూరం నడిచాం. కాళ్ళు అలసిపోయాయి. అక్కణ్ణుంచి మరొకవీధిలో ప్రవేశించాం. జనం గుంపులు గుంపులుగా ఉన్నారు. దారి దొరకడమే కష్టంగా ఉంది.

మిర్జా రుస్వాగారూ! అది ఏ బజారో గుర్తించారా? నా మాన మర్యాదలు అమ్ముకున్న దుకాణం అక్కడే ఉంది. అది చౌకు. అగౌరవం, గౌరవం, అపఖ్యాతి, ఖ్యాతి లభించిన ఇల్లే ఆ ఇల్లు. ఖానఎజాన్ ఇంటి తలుపు తెరిచిఉంది. కొద్దిదూరంలో మెట్లున్నాయి. పైకి వెళ్ళాను. అంగ

ణంలో ప్రవేశించాను. పెద్దవసారాకు కుడిపైపు పెద్దగదిలో ఉస్మా ఖానమ్ జాన్ దగ్గరికి వెళ్ళాను.

మేరు ఖానమ్‌గారిని చూచేఉంటారు. అప్పటికి ఆవిడ ఏయసు సుమారు 50 సంవత్సరాలు. భారీ శరీరం, చామనచాయ. అలాంటి స్త్రీని మళ్ళీ చూడలేదు. ముఖంమీద పడిన తెల్లని ముంగురులు ముఖానికి ఎంతో అందాన్ని ఇచ్చేవి. సన్నని తెల్ల మల్మల్ ముసుగు, నీలిరంగు పట్టు పైజామా, చేతులకు బంగారు మురుగులు, విలువైన చెవులదిద్దులు— ఆనాటి ఖానమ్ రూపం ఈనాటికీ నా కళ్ళలో ఆడుతూంది. మంచానికి ఆనుకొని రత్నకంబళీమీద కూర్చునిఉంది.

పద్మాకారమైన దీపం వెలుగుతూంది. చెక్కచమ్ పనిగల పెద్ద తాంబూలపేటిక తెరిచి ముందు పడిఉంది. పొడవైన గొట్టంతో హుక్కా పీలుస్తూంది. ఒక చామనచాయ పిల్ల—బిస్మిల్లా—నృత్యం చేస్తూంది. మేము వెళ్ళగానే నాట్యం ఆగిపోయింది. మిగతావాళ్ళు గదినుంచి వెళ్ళిపోయారు. అంతా మొదటే నిర్ణయం అయిపోయింది.

ఖానమ్‌జాన్ : ఈ పిల్లేనా ?

దిలావర్‌ఖాన్ : జీ హాఁ అవును.

నన్ను దగ్గరకు పిలిచింది. కూర్చోబెట్టింది. ముఖం ఎత్తిచూచింది.

ఖానమ్ : అచ్ఛా! నేను అన్నది ఖాయం. వెండో అమ్మాయి ఏది ?

పీర్‌బక్ష్ : ఆ వ్యవహారం ముగిసింది.

ఖానమ్ : ఎంతకు ?

పీర్ : వెండు పంచలకు.

ఖానమ్ : అచ్ఛా, ఎక్కడ ?

పీర్ : ఒక బేగం తన కొడుకుకోసం ఖరీదుచేసింది.

ఖానప్ప : ముక్కా, ముఖం బాగుంది. అంత నేనూ ఇచ్చేదాన్నే.
తొందరపడ్డారు.

పీర్ : నేనేం చేయను ? ఎంతో చెప్పాను. కరీం వినలేదు.

దిలా : దీని ముక్కా ముఖమూ బాగానే ఉన్నాయి. మీకు నచ్చాలె.

ఖానప్ప : సరే కుక్కపిల్లేం కాదుగా : మనిషిపిల్ల.

దిలా : ఉన్నదేదో మీముందుంది.

ఖానప్ప : మంచిది. మీమాటే నెగ్గనీ, అని హుసేనీని కేకవేసింది.

బొద్దుగాఉన్న వామనచాయ నడివయసు స్త్రీ వచ్చి ముందు నుంచుంది.

ఖానమ్ : హుసేనీ !

హుసేనీ : ఖానప్ప సాహెబ్ !

ఖానమ్ : పెట్టె తీసుకురా.

హుసేనీ వెళ్లి పెట్టె తెచ్చింది. ఖానమ్ పెట్టె తెరిచి చాల రూపాయాలు దిలావర్ ఖాను ముందు పోసింది. తరవాత తెలిసింది నూటపాతికని. వాటిలో కొన్ని రూపాయలు లెక్కించి పీర్‌బక్ష్ కొంగున కట్టుకున్నాడు. యాభై అని విన్నాను. మిగతావి దిలావర్ ఖాను సైతాను తీసుకున్నాడు. ఇద్దరూ సలామ్ చేసి వెళ్లిపోయారు. అప్పుడు గదిలో నేను, ఖానప్ప, బువాహుసేనీ ముగ్గురం మాత్రమే మిగిలాం.

ఖానమ్ : ఖరీదు ఎక్కువ ఏమీ కాదనుకుంటా.

హుసేనీ : ఎక్కువా ? చాల చవక అంటాను.

ఖానప్ప : చవకకూడా కాదు. సరే అయిందేదో అయింది. అమాయకురాలుగా కనిపిస్తూంది. ఎవరి అమ్మాయో అల్లాకే తెలియాలి.

పాపం తలిదండ్రులు ఎంత తల్లడిల్లుతున్నారో. ఈ రాక్షసులు ఎక్కణ్ణుంచి తెస్తారో. ఏమాత్రం భగవంతుని భయంలేదు కదా!

హుసేనీ: మనం ఏ పాపమూ ఎరగం. పాపం అంతా వాళ్ళకే చుట్టుకుంటుంది. మనకేం. మనం కొనకుంటే వేరేవాళ్ళు కొనేదేగా. ఖానమ్ సాహిబ్, వీళ్ళు ఇక్కడే సుఖంగా ఉంటారు. భార్యల పుధ్య పనికత్తెల గతులు మీకు తెలియనివా?

ఖానమ్: తెలియకేం? ఇవ్వాళ్టి విషయం. సుల్తాన్ జహాఁబేగమ్, తన భర్తతో పనికత్తె మాట్లాడుతూఉండం చూసిందట ఇంకేముంది! ఇనప సీకులతో కాల్చి చంపేసిందట!

హుసేనీ: ఇహంలో వారి ఇష్టంవచ్చినట్లు చేస్తారు. అంతిమ దినం నాడు ఈ భార్యల ముఖాలు మాడ్తాయి.

ఖానమ్: ముఖాలు మాడడం కాదు. భగవంతుని కొరడాలు తగులుతాయి.

హుసేనీ: అంతే కావాలి. చచ్చినోళ్ళు. వాళ్ళకు అదే శిక్ష.

తరవాత మిక్కిలి వినయంగా విన్నవించుకుంది "ఈ పిల్లను నాకు ఇచ్చేయండి. సాకుతాను. సరుకు మీది. తమకే సమర్పించుకుంటాను."

ఖానమ్: మంచిది నీవే సాకు.

అంతసేపూ నుంచునిఉన్న బువా హుసేనీ వచ్చి నా పక్కన కూర్చుంది.

హుసేనీ: అమ్మాయీ! ఎక్కణ్ణుంచి వచ్చావు?

నేను: (ఏడ్చి) బంగళానుంచి.

హుసేనీ: బంగళా ఎక్కడ? ఖానమ్‌ను అడిగింది.

ఖానమ్: ఓహో....పసిపాపవే. ఫైజాబాదును బంగళా అనికూడా అంటారు.

హుసేనీ : మీ నాన్నపేరు : నిన్నడిగింది.

నేను : జమేదారు.

ఖానమ్ : నువ్వొక పిచ్చిదానివి. పసిపిల్ల. దానికేం తెలుస్తుంది ?

హుసేనీ : నీ పేరు ?

నేను : అమీరన్.

ఖానమ్ : ఈ పేరు నాకు నచ్చలేదు. నేను ఉమ్రావ్ అని పిలుస్తాను.

హుసేనీ : విన్నావా అమ్మాయీ ! ఉమ్రావ్ అని పిలిస్తే పలకాలి. అమ్మగారు "ఉమ్రావ్" అన్నప్పుడు "జీ" అనాలి. ఆరోజు నుంచీ నేను "ఉమ్రావ్" అయిపోయాను. కొంతకాలం తరవాత వేశ్యల లెక్కలోకి వచ్చినపుడు "ఉమ్రావ్‌జాన్"ని అయిపోయాను.

ఖానమ్‌గారు చచ్చేపరకూ ఉమ్రావ్ అని పిలిచారు. బువాహుసేనీ ఉమ్రావ్ సాహెబా (గారు) అనేది. ఇదంతా అయింతరవాత బువాహుసేనీ నన్ను తన ఇంటికి తీసికెళ్ళింది. మంచి మంచి పదార్థాలు తినిపించింది. మిఠాయీ లిచ్చింది. ముఖం కడిగించింది. తనదగ్గర పడుకోబెట్టుకుంది.

ఆ రాత్రి అమ్మా నాన్నా కలలో కనిపించారు. నాన్న కొలువు నుంచి వచ్చారు. తమ్ముడు ఆడుతున్నాడు. వాడికి మిఠాయీలు ఇస్తున్నారు. నేను వేరే గదిలో ఉన్నట్లు నాన్న నన్నుగురించి అడుగుతున్నారు. అమ్మ ఒంటింట్లో ఉన్నది. ఇంతలో నాన్నను చూశాను. పరిగెత్తుకొని వెళ్ళి చుట్టివేశాను. ఏడుస్తూ నా కథంతా చెపుతున్నాను.

కలలో ఏడ్చి, ఏడ్చి ఎక్కిళ్ళు వచ్చాయి. బువాహుసేనీ ఓదార్చింది. కళ్ళు తెరిచి చూస్తే ఆ ఇల్లూకాదు వాకిలీకాదు. అమ్మా లేదు. నాన్నా లేడు. బువాహుసేనీ ఒళ్ళో పడి ఏడుస్తున్నాను. బువాహుసేనీ కన్నీరు తుడుస్తూంది. దీపం వెలుగుతూంది. బువాహుసేనీని చూచాను. కన్నీటి కాలువ కనిపించింది.

బువాహుసేనీ చాల మంచిది. నా విషయంలో ఎంతో వాత్సల్యం కనబరిచింది. కొద్దిరోజుల్లో అమ్మనూ, నాన్ననూ మరిచిపోయాను. మరిచిపోక చేసేదిమాత్రం ఏముంది ? అందుకు కారణం ఒకటి గత్యంతరం లేకపోవడం. రెండవది కొత్త పద్ధతులు, కొత్త జీవితం. తినడానికి రుచికరమైన పదార్థాలు, కలలో సహితం ఎరగని మంచి మంచి బట్టలు లభించాయి. ఆడుకోవడానికి ఖుర్షీద్‌జాన్, బిస్మిల్లాజాన్, అమీర్‌జాన్. రాత్రింబవళ్ళు నృత్యగానాలు—సంతలు, వనవిహారాలు—అందని ఆనందం అంటూ లేందే !

మిర్జాగారూ ! ఆటపాటల్లో పడి అంత త్వరగా తలిదండ్రులను మరిచిపోయానంటే మీరు నన్ను కఠినురాలు, కృతఘ్నురాలు అనుకోవచ్చు. నా వయసు అప్పటికి చాల తక్కువ. కొత్తకోడలు అత్తవారింటికి వెళ్తుంది. ఒకటి రెండు రోజులుకాక బ్రతికిఉన్ననాళ్ళూ అక్కడే ఉండిపోవాలని తెలుసుకుంటుంది. అలాగే నాకూ తెలిసిపోయింది. ఖానమ్ ఇంట్లో జీవితాంతం గడపాలని అర్థం అయింది. తోవలో దొంగవెధవలు ఎన్నో బాధలు పెట్టారు. ఖానమ్ ఇల్లు స్వర్గంలా కనిపించింది. తలిదండ్రులను చూడడం అసంభవం అని అర్థంచేసుకున్నాను. అసంభవం అని తెలిసినతరవాత ఆశ నశిస్తుంది. పైజాబాదు లక్నోనుంచి 40 కోసులు చూరం మాత్రమే అయినా నాకేదో అసంతమైన చూరంలా కనిపించేది.

చిన్ననాటి ఆలోచనలకూ, ఈనాటి ఆలోచనలకూ ఎంతో వ్యత్యాసం కనిపిస్తుంది.

3

మూరుట నైజం మనిషి ప్రవృత్తి!
మంచికే మారెనులే నా ప్రవృత్తి!!

రస్వాగారూ! ఖానమ్ ఇల్లు జ్ఞాపకం ఉందనుకుంటా. ఎంత విశాలమైంది! ఎన్ని గదులు! అన్ని గదుల్లోనూ సానులే. ఆమె కూతుళ్లు బిస్మిల్లా, ఖుర్షీద్‌లు నా వయసువాళ్ళు. వీరుకాక పది పదకొండుమంది సానులుండేవారు. వారి గదులు వేరు. బృందాలు వేరు. దర్బారులు వేరు. అందంలో ఒకరిని తలదన్నినవా రొకరు. ఎప్పుడూ సగలూ, నాణాలూ శృంగారించుకొని ఉండేవాళ్ళు. వారి బట్టలు మా బట్టలలాంటివి కావు. ఖరీదైనవి. ఇతర సానులకు ఈద్, బక్రీదుల్లోకూడా లభించనివి. ఖానమ్ ఇల్లు స్వర్గంలా ఉండేది. ఏ గదిలో ప్రవేశించినా హాస్యం, నవ్వులు, ఆటలు, పాటలే. స్త్రీజాతి తెలివిగలది. తనకు అవసరం అయిందాన్ని ఇట్టే అర్థంచేసుకుంటుంది. నా వయసు చిన్నది. అయినా బిస్మిల్లా, ఖుర్షీద్‌లు పాడుతూ నాట్యంచేస్తూ కనిపిస్తే నాకూ అలా చేయాలనిపించింది. కూనిరాగాలు తీస్తూ గంతులేస్తూఉండేదాన్ని. ఈలోగా నాకుగూడ చదువు ప్రారంభం అయింది. నా స్వభావం సంగీతకళకు, గొంతు పాటకు అనుకూలం అయినందున సరిగమలు పూర్తికాగానే అధ్యాపకుడు పాఠాలు ప్రారంభించాడు. వారు పట్టుదల గలవారు. రాగాలన్నీ స్వరయుక్తంగా నోటికి రావాలనేవారు. అదే స్వరంతో పాడించేవారు. వారంటే అడలు పుట్టేది. స్వరం మారడానికి వీల్లేదు. కోమలం అతికోమలం కావడానిగ్గాని, శుద్ధం విశుద్ధం కావడానికిగాని, తీవ్రం తీవ్రతరం కావడానికిగ్గాని వీల్లేదు. నాకు కాస్త మంకుతనం అలవాటు. వారు దాన్ని ఆట్టే పట్టించుకునేవారు కాదు.

ఒకనాడు ఖానం ముంచు రామ్‌కలీ పాడుతున్నాను. ద్యుతభద్ధికి వచ్చేశాను. గురువుగారు ఆపలేదు. ఖానమే మళ్ళీ పాడించారు. అలాగే పాడాను. గురువుగారు మళ్ళీ మాట్లాడలేదు. ఖానమ్ గుడ్లురిమిచూచారు. నేను గురువు ముఖం చూచాను. వారు తలవంచుకొన్నారు. ఖానమ్‌కు కోపం వచ్చింది.

ఖానమ్ : ఉస్తాద్‌జీ! ఏమది? రామ్‌కలీలో ఉచ్చారణ ద్యుతం. ఆ స్వరమే సరియైంది. ద్యుతం కోమలమా భద్ధమా?

గురువు : కోమలం.

ఖానమ్ : అమ్మాయి ఏ స్వరంలో ఆలపించింది.

గురువు : భద్ధం.

ఖానమ్ : ఎందుకు ఆపలేదు?

గురువు : ధ్యాస లేదు.

ఖానమ్ : ధ్యాస లేదు. అందుకే రెండోసారి అనిపించాను. అప్పటికే మాట్లాడలేదు. ఇదేనా మీరు చెప్పే చదువు? తెలిసినవారిముందు ఇలాగే పాడితే నా నోట్లో ఊయరూ :

గురువుగారు తలవంచారు. మాట్లాడలేదు. మనసులో ఉంచుకున్నారు. ఉస్తాద్‌జీ తపను "నాసక్" గా భావించేవారు. వాస్తవంగా వారి ప్రతిభ అలాంటిది. ఖానమ్ గద్దింపు సహించలేకపోయారు.

ఒకనాటి వృత్తాంతం "సుహా" పాడుతున్నాను. ఖానమ్‌కూడా ఉన్నారు. నేను ఉస్తాద్‌జీని అడిగాను "గాంధారం కోమలమా? అతి కోమలమా?" అని.

గురువు : అతికోమలం.

ఖానమ్ : ఖా(సాహబ్! మాషా అల్లా! (అయ్యో) నా ముందే?

గురువు : ఏం ?

ఖానమ్ : ఏనే్న అడుగుతున్నారూ ? "సోహా" లో గాంధారం అతి కోమలమా ? చెప్పండి మీరే.

గురువు : గాంధారం కోమలం కావాలి.

ఖానమ్ : ఒప్పుకున్నారా ? అతికోమలం అనేగా అమ్మాయికి తప్పు చెప్పుతున్నారు ? ఖాఁ సాహెబ్ ! గొంతు తప్పుచేస్తే చెవులు పట్టేస్తాయి. నేను మామూలువాళ్ళదగ్గర నేర్చుకున్నానుకుంటున్నారేమో ! మియాఁ గులామ్‌రసూల్ ఖాఁ పేరు వినేఉంటారు. ఇవన్నీ మీకు చెప్పి ఏం ప్రయోజనం ? చెప్పాలనుకుంటే మనసుంచి చెప్పండి. లేదా క్షమించండి. వేరే ఏర్పాటు చేసుకుంటాను. అమ్మాయిలను మాత్రం నాశనం చేయకండి.

గురువుగారు "మంచిది" అని లేచి వెళ్ళిపోయారు. చాలరోజుల వరకు తిరిగి రాలేదు. ఖానమ్ స్వయంగా చదువు చెప్పారు. ఖలీఫాజీ మధ్యవర్తిత్వంతో తగాదా పరిష్కరించబడింది. గురువుగారు సరిగా చెప్పసాగారు. చెప్పక ఏంచేస్తారు. గురువుగారు, ఖానమ్ ఈ ఇద్దరిలో ఎవరు ఎక్కువ విద్యావంతులో ఇప్పటికీ అర్థంకాలేదు. ఖానమ్ కొన్ని విషయాలు చెప్పేది. గురువుగారిని అడిగితే చెప్పలేకపోయేవారు. వారికి తెలియదా ? తెలిసీ చెప్పరా ! లక్ష సతమతం అయినా గుట్టు బయటపెట్టేవారు కారు. సంగీతం విషయంలో నాకు శ్రద్ధ ఎక్కువైంది. ఏమాత్రం సంశయం వచ్చినా అడిగేదాన్ని. ఉస్తాద్‌జీ దొర్లించేసేవాడు. వారు లేనప్పుడు ఖానమ్‌ను అడిగేదాన్ని. నా శ్రద్ధను చూచి చాలా సంతోషించేది. బిస్మిల్లాను తిట్టిపోసేది. బిస్మిల్లా విషయంలో పాల కృషిచేసింది. కాని టప్పా, ట్రుమ్రీ తప్ప ఏమీ రాలేదు. ఖుర్షీద్ గొంతు మంచిదికాదు. రూపంలో అప్సరస. గొంతు పగిలిన పెదురుబొంగు. నాట్యం బాగా చేసేది. నేర్చిందికూడాను అదే. ఆమె కచ్చేరీ అంతా నాట్యమే. ఒకటి రెండు పాటలు పాడేది పేరుకు.

ఖానపె వేశ్యల్లో బేగా జాన్‌ది సంగీతంలో అంచెవేసిన చేయి. కాని ముఖం : రాత్రికి చూస్తే దడుచుకోవాల్సిందే. రొట్టెలపెంకు. మచ్చి మచ్చలు. ఎరుపు కళ్లు, చట్టి ముక్కు, లావు పెదవులు, పెద్దపెద్ద పళ్ళు. పైగా పొట్టి, కానిగొంతు : పాట పాడ్తే అమృతం కురిసేది. "మూర్చన" ఆమె పాడగానే వినాలి. నేను ఆవిడ గదిలో ప్రవేశిస్తే ప్రాణంతీసేదాన్ని అది చెప్పమనీ, ఇది చెప్పమనీ.

నేను : ఒక్కసారి సరిగమలు అసరూ ?

బేగా : విను. సా రి గ మ ప ద ని.

నేను : ఊఁ హూఁ. అంతేనా శృతులు వేరుచేసి చూపాలి.

బేగా : చాల సతాయిస్తావు. మీ గురువును అడుగకూడదు ?

నేను : ఊహు. మీరే చెప్పాలి.

బేగా : సా రి గ మ ప ద ని.
4 3 2 4 4 3 4

చూశావా ఇరవైరెండు అయినాయి.

నేను : (కొంచెంగా) అయ్యో వినలేదు మళ్లీ.

బేగా : అనను.

నేను : అనిపించందే కదలను.

బేగా : (మళ్ళీ అనేసింది.) విను, ఇక సతాయించకు.

నేను : ఇప్పుడు సరిగ్గా ఇరవైరెండున్నాయి.

బేగా : సరే వెళ్ళు. రేపు రా.

నేను : తంబూరా తెస్తాను ఒక్క పా.....

బేగా : ఏం పాడాలి ?

నేను : ధన్యాసి.

బేగా : ఏం పాడాలి ? ఆస్తాయీ, ధృపద్, తరానా ?

నేను : ధృపద్ పాడండి.

బేగా : సరే విను.

తన్ కీ తప్‌తబ్ హీ మిటే జబ్ ప్యార్‌కూ వృష్టిభర్ దేఖ్‌లూ,
జబ్ దర్శన్ పావూ,గీ ఉస్‌కీ తప్ హీ జనమ్ అప్నా దేఖూ,గీ
అష్టజామ్ మోహేవా కో రహత్ హై సజానే కట్ దర్శన్
నిహారంగీ
జో కో ప్రభూ ప్యార్ సే మిలాదే వాకే పాయన్‌మే సీస్ దేకో,గీ.

ఖాసఘజాన్ వేశ్యలకు ఆటపాటలేకాక చదువు నేర్పే బడికూడా ఉండేది. మౌల్వీ సాహెబ్ కొలువు. మామూలు ప్రకారం నేను బడికి వెళ్లాను. కొంతిపంతమైన వదనం, తెల్లని కత్తిరించిన గడ్డం, సన్యాసుల్లాంటి దుస్తులు, ప్రేళ్ళకు వైడూర్యవర్ణపు, నీలివర్ణపు ఉంగరాలు, పెండి పొన్నుగల అందమైన వంకర కర్ర, ఒక చేతిలో జపమాల, నల్లమందు డబ్బీ ఇప్పటికీ ఆ రూపం కళ్ళముందున్నట్లుంటుంది.

ఎంత నిష్కలమైన మనసు : మంచి నియమం గలవారు. ఖుదా హుసేనీతో ఆకస్మికంగా ఏదో జరిగిపోయింది. దాన్ని నేటిపరకు నిలబెట్టారు. ఖుదాహుసేనీసైతం వారిని భర్తగా భావించేది—వాచా, మనసా. మునలివాళ్ళు చమత్కారంగా మాట్లాడుకునేవాళ్ళు, వారి మాటలు యువకులకు సైతం ఉత్తేజం కలిగించేవి. ఇల్లు ఎక్కడో జైడ్‌పురం వైపు. దేవుడిచ్చిన భూమి పుట్టా ఉన్నాయి. భార్య, పెద్దపెద్ద బిడ్డలూ ఉన్నారు. విద్యార్థియై లక్నోకు వేంచేశారు. ఇక్కడే ఉండిపోయారు. బహుశః మూడు నాలుగుసార్లు ఇంటికి వెళ్ళిఉంటారు. మిత్రులూ, బంధువులూ ఇక్కడికే వచ్చేవారు. ఇంటినుంచికూడా అవీ ఇవీ వస్తుండేవి. ఖాసఘజ

పది రూపాయిలిచ్చేవారు. అది బువాహుసేనీ చేతికి ఇచ్చేవారు. తిండి క్రాగుడు, హుక్కా, సల్లమందు బువాహుసేనీ సమకూర్చేది. ఇంటి బాధ్యత బువాహుసేనీది. బట్టలు తేవడం, కుట్టించడంకూడా ఆవిడే చేసేది. ఖానంగారికికూడా మౌల్వీ సాహెబ్ అంటే ఎంతో గౌరవం. వారిమూలాన బువాహుసేనీనికూడా గౌరవించేది.

నా పోషణబాధ్యత బువాహుసేనీ వహించిందని చెప్పాను. అందువల్ల మౌల్వీ సాహెబ్ నా విషయంలో ప్రత్యేక శ్రద్ధలీసుకునేవారు. విశేష వాత్సల్యం కనబరచేవారు. వినయవిధేయతలు ప్రత్యేకం. ఇతరుల విషయంలో, నా విషయంలో కట్టుదిట్టాలు ఎక్కువగా ఉండేవి. పాషాణంలాంటి సన్ను మనిషినిగా తయారుచేసింది వారే. వారి పాదముల అనుగ్రహంవల్లనే ఎంత పెద్ద అమీర్ల, అధికారుల గోష్ఠికి వెళ్ళినా నా అంతస్తు కంటే ఎక్కువ గౌరవం లభించింది. వారి దయవల్లనే మీలాంటి విద్వాంసుల సమావేశాల్లో పెదవి కదిపే ధైర్యం వచ్చింది. రాజుల దర్బారులలో పాల్గొనే అదృష్టం లభించింది. గొప్పగొప్ప బేగముల సోఫాల్లో ప్రవేశం కలిగింది.

మౌల్వీ సాహెబ్ ఎంతో శ్రద్ధతో సన్ను చదివించారు. "అలీఫ్, బే" అక్షరాలు పూర్తిఅయింతరవాత "కరిమా", "మహమూద్ నామా", "సర్పేరవా(" చదివించి "అహమద్ నామా" కంఠోపాఠం చేయించారు. తరవాత "గులిస్తా(" ప్రారంభించారు. రెండు పాదాలు చదివించి నోటికి జ్ఞాపకం చేయించేవారు. ప్రతిపద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యాలు చెప్పేవారు. చదువడం, వ్రాయడం విషయంలో కష్టపడ్డాను. ఉల్లేఖనం విషయంలో శ్రద్ధచేశారు. ఉత్తరాలు వ్రాయించారు. గులస్తా(తరవాత పారసీక పుస్తకాలు నేళ్ళలా వ్రాగేశాను. కొంత అరబ్బీ, కొంత తర్కం చదివాను. ఏడెనిమిది సంవత్సరాలు మౌల్వీ సాహెబ్‌వద్ద చదివాను. కవిత్వంలో నా ఆసక్తి, దాని ప్రారంభ, పరాకాష్టలు మీకు తెలుసు. దాన్నిగురించి విన్నవించాల్సిన అవసరంలేదు.

4

చిలుక పల్కులు ఒల్లించిన రాచిల్కను కాను.
వలపు బడిలో నా కొజ్జలు విశ్వాసం, అనుభవం :

బళ్ళో నాతో ముగ్గురు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉండేవాళ్ళు. గోహర్‌మిర్జా కొంచెంకోణంగి. ఆ వెధవ ఎప్పుడూ ఆడపిల్లలను ఏడిపిస్తూ ఉండేవాడు. వెక్కిరించడం, కొక్కిరించడం, జడపట్టి లాగడం, చెవులు పిండడం, ఇద్దరు అమ్మాయిల జడలు ముడిపెట్టడం ఇవీ వాడి వ్యవహారాలు. తలప్రాణం తోకకు వచ్చేదనుకోండి. అమ్మాయిలు తిరగబడి బాదేవాళ్ళు. మౌల్వీ సాహెబ్ దండించేవారు. అయినా వాడు తన మంకు వదిలేవాడు కాడు. నన్నే ఎక్కువ ఏడిపించేవాడు. మిగతా ఇద్దరు చాడీలు చెప్పడానికి వెరిచేవారు. నేను మౌల్వీ సాహెబ్‌తో చెప్పి బాదించే దాన్ని, అయినా కొంచెపేషాలు మానేవాడు కాదు. చాడీలు చెప్పీచెప్పీ విసిగిపోయాను. పంతులుగారు నిర్దయగా శిక్షించినపుడు నాకే జాలి వేసేది.

గోహర్‌మిర్జా బళ్లో చేరడానికి కారణంకూడా బుజాహుసేనేమే.

నవాబ్‌సుల్తాన్ అరీభాను కులీన ప్రభువు. వారి ఏర్పాటుకు ఇరు వైపుల ఫిరంగులు ఉండేవి. అతనికి "బన్నూ"తో సంబంధం. ఆవిడకు పుట్టినవాడే గోహర్‌మిర్జా. కొంతకాలానికి బన్నూతో సంబంధం తెగిపోయింది. పిల్లవాడి పోషణకుగాను నెలకు పది రూపాయలు ఇస్తుండేవారు. బేగమ్‌కు తెలియకుండా అప్పుడప్పుడూ వచ్చిపోతుండేవాటుకూడా. బన్నూ "ఖాజీ" తోటలో ఉండేది. అక్కడే బుజాహుసేనీ సోదరుని ఇల్లు. రెండిండ్లమధ్య దిడ్డి ఉండేది. చిన్నతనంనుంచే చిలిపి గోహర్ మిర్జా. వీధివీధంతా విసిగిపోయింది. ఒక ఇంట్లోకి రాళ్ళు విసిరేవాడు.

ఒక కుర్రాణ్ణి అడిగి పంజరం తెప్పించేవాడు. మూతతీసి పక్షులను పది లేసేవాడు. తల్లి విసిగిపోయింది. మసీదులో ఉండే పంతులుదగ్గర కూర్చుండపెట్టింది. అక్కడా తన వ్యవహారాలు విడువలేదు. ఒళ్ళో పిల్లలనందరినీ ఏడిపించాడు. ఒకని చొక్కాలో కప్పను వదిలేవాడు. ఒకని టోపీ లాక్కునేవాడు. ఒక అమ్మాయి బూటుతీసి బావిలో వేశాడు.

ఒకరోజు పంతులుగారు నమాజు చేస్తున్నారు. ఈ కొంటెకోణంగి వారి కొత్తబూటు నీటితొట్టిలో వేశాడు. అది తేలియాడుతుంటే తమాషా చూస్తూ కూర్చున్నాడు. పంతులుగారి వళ్ళు మండింది. చావబాదారు. చెంపదెబ్బలతో ముఖం ఎర్రపడింది. చెవిపట్టి బన్నూ ఇంటికి లాక్కు పోయారు. వాకిట్లో నుంచుని "తల్లీ! ఇదిగో మీ సుపుత్రుడు! వీడికి నేను చదువు చెప్పలేను" అని పెద్దగా కేకవేసి చెప్పి కుర్రాణ్ణి అక్కడే వదిలి వెళ్ళిపోయారు. గోహర్‌మిర్జా పెద్దగా ఏడుస్తూ ఇంట్లోకెళ్లాడు. లోపల బువాహుసేనీ బన్నూతో మాట్లాడుతోంది. గోహర్‌మిర్జా చేష్టలు ఆవిడకేం తెలీవు. అతని స్థితిచూచి జాలిపడింది. పంతులుగారిని ఎన్నో మాటలు అనేసింది.

బువాహుసేనీ : వీడేం పంతులా కసాయివాడా? అయ్యో ముఖం వాచేట్టు కొట్టేశాడు. ఇదిగో చెవులుకూడా ఎర్రబడినాయి. తల్లీ! ఇలాంటి పంతులువగ్గర చదివించే రాక్షసి ఎవరమ్మా! మా మౌల్వీ సాహెబ్ కూడా చదువు చెపుతారు. అయ్యో పాపం. ఏదో అదిరించి బెదిరించి చెప్పాలి కాని—ఇలాగా....

బన్నూ : అయితే మీ మౌల్వీగారి దగ్గరికే తీసికెళ్ళమ్మా! నీకు పుణ్యం ఉంటుంది.

బువాహుసేనీ : పంచిది. తీసికెళ్తా. కాని చాల దూరం!

బన్నూ : ఉదయం మీ అన్నతో పంపిస్తాను. సాయంకాలం అతని వెంటనే వచ్చేస్తాడు.

బువాహుసేనీ : అయితే పంపించు.

మౌల్వీగారిని అడగవలసిన పనిలేనందున తన ధర్మాన్ని నిర్వర్తించింది. మౌల్వీగారు కాదనరని తెలుసు ఆవిడకు.

రెండవరోజు బువాహుసేనీ అన్న అలీబక్ష్ మిఠాయిబుట్టతోసహా గోహర్‌మిర్జాను వెంటపెట్టుకొని బువాహుసేనీ ఇంటికి వచ్చాడు. బువాహుసేనీ మిఠాయి పంచి కుర్రాణ్ణి మౌల్వీగారిదగ్గర కూర్చుండబెట్టింది.

గోహర్‌మిర్జా నన్నే ఎక్కువ ఏడిపించేవాడు. మౌల్వీగారు ఎంత తిట్టినా కొట్టినా కొంచెమైనం మానలేదు. అలా ఎన్నో సంవత్సరాలు గడిచిపోయాయి. ఆఖరుకు మా ఇద్దరికీ సంధి జరిగింది. అంటే నేను సతాయింపుకు అలవాటుపడిపోయానని అర్థం.

గోహర్‌మిర్జా వయసులో నాకంటే ఒకటి రెండు సంవత్సరాలు పెద్ద కావచ్చును. అప్పటికి నాకు పదమూడేళ్ళు, అతనికి పద్నాలుగు, పదిహేనేళ్ళు ఉండవచ్చు. నాకు గోహర్‌మిర్జా సతాయింపు ఒకవిధంగా మధురంగా తోచేది. ధ్వని ఎంతో బావుండేది. పాటకత్తె సంతానం కావడాన లయ స్వతస్సిద్ధంగా వచ్చేసింది. కంఠం ఎత్తాడంటే వినేవారు బొమ్మలు కావలసిందే. నాకేమో లయ, స్వరం వచ్చిందేగా, మౌల్వీగారు బళ్ళో లేనప్పుడు జల్సా! నేను పాడేదాన్ని, అతడు తాళం వేసేవాడు. ఒక్కొక్కప్పుడు అతడు పాడితే నేను తాళం వేసేదాన్ని. గోహర్‌మిర్జా పాటంటే వేశ్యలు పడిచచ్చేవారు. ప్రతిగదికీ పిలుచుకునేవాళ్ళు. అతనితో నేనుండడం తప్పనిసరి. నేను లేకుంటే సంగీతం రాణించేది కాదు.

అందరినీ మించి అతనంటే అమీర్ పడిచచ్చేది.

మిర్జాగారూ! మీకు అమీర్‌జాన్ గుర్తుండవచ్చు.

గుర్తుంది చెప్పండి అన్నారు రుస్వా.

"అమీర్‌జాన్ అప్పుడు ముప్ఫైరుద్దాలా కొంపులో ఉండేది. ఆమె దర్పం, వికసిస్తున్న యవ్వనం, చంపకంలాంటి చాయ, అమాయకత్వం, మోహింపచేసే అందం, ఆ ఉలుకు, ఆ కులుకు, ఏంకర

చూపులు, నాజూకైన చేతులు కాళ్ళు, భగవంతుడు అందాన్ని మూసలో పోసి తయారుచేశాడనుకోండి."

రుస్వా: నేను చూచేసరికి ఆవిడ అందం హరించిపోయింది. ఆరేసిన బట్టలా ఉండేది. చూడలేనంత వింత వికారం వచ్చేసింది.

ఉమ్రావ్: ఎక్కడ చూచారు?

రుస్వా: వాళ్ళ ఇంట్లోనే, ఆ గదిలుందు "షాహ్ సాహెబ్" వేయి పూసల జపమాల పట్టుకొని నించునిఉండేవారు. ఎవరైనా కనిపిస్తే సలాం చేసేవారు. ఎన్నడూ ఎవరితోనూ మాట్లాడి ఎరుగరు.

ఉమ్రావ్: అర్థమైంది. ఆ షాహ్‌గారు ఆవిడ ప్రేమికుల్లో ఒకరు.

రుస్వా: మేమిద్దరమూ మిత్రులం.

ఉమ్రావ్: ఆవిడ విషయం మీకేం తెలుసు?

రుస్వా: ఒక వైద్యుడుండేవాడు. అతడంటే ఆవిడకు ప్రాణం.

ఉమ్రావ్: ఎవరా వైద్యుడు?

రుస్వా: చెప్పినా మీకు తెలియకుంటే ఏం ప్రయోజనం?

ఉమ్రావ్: చెప్పగలిగితే చెప్పండి. తెలుసుకుంటాను.

రుస్వా: ఆ చెక్కిణపు పని.....

ఉమ్రావ్: బాగా తెలుసు. ఆవిడే అమీర్‌జాన్. ఆ రోజుల్లో ఆవిడ వైభవం చూడాలి. ఆవిడను కనీసం ఒక్కసారి చూడాలని జనం తహతహలాడేవారు. ఆషామాషీగాండ్ల విషయం ఇలా ఉంచి పెద్దపెద్దవాళ్ళ విన్నపాలు సహితం మన్నించేది కాదు. దర్పమూ అలాంటిదే. పెంట నలుగురు దాసీలు. ఒకతె పక్కకుల పెట్టె, సురొకతె ఉమ్మిగిన్నె. వేరొకతె ఎసనకర్ర పుచ్చుకొని సవారీ (పల్లకి) పెంట పరిగెత్తుతుండేవారు.

గోహర్ మిర్జా పాటంటే ప్రాణం అమీర్ జాన్‌కు. ఆయిడకు సంగీతం రాదుకాని వినడమంటే మహాసరదా.

గోహర్ మిర్జా చిన్ననాటినుండి వేశ్యల ఆటబొమ్మ. అతడంటే పడి చచ్చేవారు. ముద్దొచ్చేవాడు. చామనచాయ. ముక్కూ ముఖం చక్కగా ఉండేవి. పైగా విలాసపురుషుడు. హాస్యప్రియుడు. కొంచెం తిసం.....

రుస్వా : ఎందుకుండదూ ? పుట్టిందెవరి కడుపున ?

ఉమ్రావ్ : అయితే బన్నూనుకూడా చూచారా ?

రుస్వా : (చిరునవ్వు నవ్వి) అలాగే అనుకోండి.

ఉమ్రావ్ : మిర్జాగారూ ! మీ హాస్యానికి చాటంటూ ఉందా ?

రుస్వా : మీరు బయలుచేశారుగా !

ఉమ్రావ్ : సరి. అయితే నా కథ కాసేపు కట్టిపెట్టి హాస్యం మాట్లాడుకొందాం.

రుస్వా : హాస్యానికి రాత్రంతా మిగిలిఉంది. మీ కథ చెప్పండి ముందు.

ఉమ్రావ్ : అచ్చా. వినండి.

ఉదయంనుంచి పదకొండు గంటలదాకా మౌల్వీగారిదగ్గరినుండి కదిలే ధైర్యం ఉండేదికాదు ఎవరికీ. ఆతరువాత మౌల్వీగారు భోజనానికి వెళ్ళేవారు. అప్పుడు విశ్రాంతి. మేము ఒక్కొక్క గదికి వెళ్ళేవాళ్ళం. ఈరోజు అమీర్‌జాన్ గది. రేపు జాఫ్రీ గది. ఎల్లుండి బబ్బన్‌వద్ద. ఎక్కడికి వెళ్ళినా కావలసినంత మర్యాద. పండ్లు, మిఠాయిలు, హుక్కా, పాన్.

రుస్వా : అయితే మీరు చిన్నప్పటినుంచే హుక్కా పీల్చేవారా ?

ఉమ్రావ్ : జీహా. గోహర్‌మిర్జాను చూచి నాకూ బుద్ధిపుట్టింది. [1] 'షోఖియా' వాడేదాన్ని. తరవాత 'నగోటీ' అలవాటైంది.

---

[1] షోఖియా, నగోటీ, చండూ - నల్లమందులను వివిధరూపాలలో సేవించడం.

రుస్వా : గోహర్ మిర్జా మహాశయుడు "చండూ" కూడా త్రాగేవాడు. మీకు అందులోకూడా ప్రవేశం.....?

ఉమ్రావ్ : భగవంతుడు నేటివరకు దానినుండి రక్షించాడు. నిజం. నల్లపందు తోడు. త్రాగను. అదికూడా ఈమధ్యనే ప్రారంభించాను. పూజ్యమైన [1]కర్బలాకు వెళ్ళివచ్చింతరవాత చచ్చే జలుబు చేసింది. ఊపిరాడని పడిశెం. వైద్యుడు నల్లమందు తినమన్నాడు.

రుస్వా : అదేం జలుబుకు మంచిదా ?

ఉమ్రావ్ : ఆ మాట మరి చెప్పకండి.

రుస్వా : ఏమి, అలవాటైపోయిందా ?

ఉమ్రావ్ : చాల కాలంనుంచి.

వలదు మీలదని ఒట్టేసుకొంటి, కాని
కలవీ గుండెగూడులో కోటి కోర్కెలు :
లక్ష ఒట్లేయించుకొమ్ము, కాని
ఒక్క చషకం మద్య మిప్పించి పొమ్ము :

రుస్వా : ఎంత చక్కని పద్యం ! ఒట్లు పెట్టించడానికి నేనున్నాను. త్రాగడం, త్రాగకపోవడం మీ ఇష్టం.

ఉమ్రావ్ : తాముకూడా సేవిస్తే.

రుస్వా : తౌబౌ (పశ్చాత్తాపముచెంది చెంపలు వేసుకోవడం)

ఉమ్రావ్ :

నీలిమబ్బు తారాడె,
మలయానిలం పారాడె,
మధురస్మృతుల గోల చెలరేగె లోలో :

---

[1] ఇరాఖ్‌లో ఎడారితీరాన గల ప్రముఖ నగరం. క్రీ.శ. 680 లో ఈ ప్రదేశంలో షియా, సున్నీ అను రెండు మహమ్మదీయ తెగలకు భీషణ సంగ్రామం జరిగింది. ఆ యుద్ధంలో షియాల నాయకుడు "హుసేన్" హత మార్చబడినాడు. అప్పటినుంచి అది షియాలకు పవిత్రస్థలం అయింది.

రుస్వా : ఆ ఏషయం ఎత్తకండీ. ఆవులింతలు ఏస్తున్నాయి.

ఉమ్రావ్ : సరే. పోనివ్వండీ.

రుస్వా : హాస్యానికికూడా ఆ ఏషయం ప్రస్తావించకండి.

ఉమ్రావ్ : జ్ఞాపకం వస్తే రానీ,
దానిజోలికి పోనేపోను :

రుస్వా : ఓహోహో : ఉమ్రావ్‌జాన్ : బాగా చెప్పారు :

ఉమ్రావ్ : తస్లీం (స్వీకరించాం)

రుస్వా : ప్రేమికు లిట పెనునిద్దుర సోలిరి చెలీ :
లాలా, గులాబులు గుర్తొస్తున్నాయ్ పదేపదే :

ఉమ్రావ్ : జోరుగా ఉందే. పడుచుదనపు ప్రస్తావన ప్రభావమేమో ?

రుస్వా : కాదు. మదిర ప్రస్తావన ప్రభావం.

ఉమ్రావ్ : ఓ నిష్ఠాగరిష్ఠ : నీకు శత్రువులు
మగువ మదిర మాకు పరమమిత్రులు :

రుస్వా : ఓహో ఎంత బాగా చెప్పారు.

మరతునని మక్కాలో ఒట్టేశాను :
మరలి దారితప్పి, ఒట్టే మరచాను :
వలపు, మదిర, జ్ఞాపకం వస్తే రానీ :

ఉమ్రావ్ : ఎంత బాగా చెప్పారు రుస్వాగారు, మక్కానుండీ మరలి...

రుస్వా : పరతునని మక్కాలో ఒట్టేశాను :
మరలి దారితప్పి, ఒట్టే మరచాను :
వలపు, మదిర, జ్ఞాపకం వస్తే రానీ :

ఉమ్రావ్ : బావుంది.

రస్సా: హంస నడల – నీ బెళుకు
లేడి కనుల – నీ తళుకు
వెల్లువలా జ్ఞాపకం వస్తే రానీ:

ఉర్మూవ్: బాగానే ఉంది.

రస్సా: ఈ కవిత వినండి.

గంధానిలం ఉండాలి,
కరిపుబ్బులు ఉండాలి,
పచ్చని తోట, నచ్చిన మద్యం ఉండాలి!
పగలబడే పడుచుదనం ఉండితీరాలి!

ఉర్మూవ్: వాహ్ మిర్జాగారూ! చంపేశారు. సరే. మొత్తంమీద. అలాగే చాల సంవత్సరాలు ఖాసమ్ ఇంట్లో గడిచిపోయాయి. ఈలోగా చిన్నవించదగిన విషయం ఏదీ జరుగలేదు. ఆ జ్ఞాపకం వచ్చింది. బిస్మిల్లాకు సంబంధించిన [1]"మిస్సీ" ఉత్సవం ఎంతో ఆడంబరంగా జరిగింది. నాకు తెలిసినంతవరకు నాటినుంచి నేటివరకు అలాంటి ఉత్సవం రాజుల ఇళ్ళల్లోకూడా జరుగలేదు. దిలారామ్ బారాదరీ (నలుపైపుల పన్నెండు ద్వారాలు గల మహాసౌధం) ఈ ఉత్సవం కోసం అలంకరించబడింది. దీపాలంకరణ జరిగింది. పట్నపు వేశ్యలు, గాయనీ, నర్తకీమణులు, కాశ్మీరపు భట్లు వచ్చేశారు. మారప్రాంతాలనుంచి బోగం మేళాలు పిలిపించబడినాయి. ప్రఖ్యాత సంగీత విద్వాంసులు ఢిల్లీనుంచి వచ్చారు. వారం రోజులు రాత్రిం బవళ్ళు ఆటలు, పాటలు! ఉదారంగా ఖర్చుచేసింది ఖాసమ్. ఎన్నో దానధర్మాలు చేసింది. వాటి కీర్తి నేటికీ మాయలేదు. బిస్మిల్లా, ఖాసమ్ ఒకే కూతురు. ఏ లోటూ రానివ్వలేదు. నవాబ్ ఉమ్దా అల్ఫాఖాబేగమ్ గతించారు. నవాబ్ ఛబ్బన్‌గారు వారి ఆస్తికి వారసులయ్యారు. నవాబ్ జాదా (పిల్లనవాబు) వయసుకు చాల చిన్నవాడు. ఆ భగవంతునికే తెలియాలి ఖాసమ్ ఎన్ని మాయ

---

[1] ముకురదీక్ష – వృత్తిప్రవేశోత్సవము.

పేలాలు వేపిందో : నవాబును బుట్టలో వేసుకుంది. పాపం నవాబు చిక్కిపోయాడు. అతని డబ్బు ఇరవై అయిదు, ముప్పయి వేలు ఈ ఉత్సవానికి ఖర్చయింది. తరవాత బిస్మిల్లా నవాబు కొలువులో చేరిపోయింది. ప్రాణంతో సమానంగా చూచుకునేవాడు.

మిర్జాగారూ : మీరు అడిగినవాటన్నింటికీ సమాధానాలు చెప్పటం కష్టం. బోగంవాళ్ళకు సిగ్గు, లజ్జ ఉండవనేది నిజం. అయినా కాలం బలీయం అయింది.

వయసుకూడా ఒకటి ఉంది చూడండి. యవ్వనోద్రేకంలో హద్దులు గుర్తుండవు. వయసు ఉడుగుతుంటే అవికూడా ఉడిగిపోతాయి. తప్పదు. ఎంతయినా వేశ్యలది స్త్రీజాతి అనే విషయం మరువరాదు. అలాంటి విషయాలు అడిగితే మీకేం ప్రయోజనం ?

రుస్వా : నేను అడుగుతానంటే ఏదో ప్రయోజనం ఉండడంవల్లనే. మీరు చదువురానివారైతే ఇలాంటి విషయాలు వినిపించడానికి అభ్యంతరం ఉండాలి. విద్యావంతులకు ఇంత సిగ్గు పనికిరాదు.

ఉమ్రావ్ : అయితే విద్యావంతుల సిగ్గు జారిపోతుందా ?

రుస్వా : అచ్చా అచ్చా. వృధా మాటల్తో నా కాలాన్ని నష్టపరచకండి.

ఉమ్రావ్ : పత్రికల్లో వేయిస్తారా ఏం ?

రుస్వా : మరేమనుకున్నారు ?

ఉమ్రావ్ : హాయ్ అల్లా ! నన్నుకూడా మీలాగే రుస్వా (అపవాదుల పాలు) చేస్తారా ?

రుస్వా : మీరు నాతోపాటు రుస్వా అయితే, వచ్చే హాని లేదు.

వలపుముచ్చట చెప్పనేరనిదానా !
రుస్వా పరిచయానికి తహతహ లేలనే ?

చూడు, నిన్నిక రుస్వా పాలు
చేయక వదలను ! వదలను !

ఉమ్రావ్ : ఛీ. మిమ్మల్నెవతె ప్రేమిస్తుంది ?

సాధువుతోనైన, బోడిసన్యాసితోనైన
హవ్వ ! ప్రేమాయణమే వల్లించువాడు సదా !

రుస్వా : ఎవరి కవిత ?

ఉమ్రావ్ : ఎందుకడుగుతారు ? అర్థం అయింది. ఈ గజల్ విన్నారా ?

వలపుసంతలో ఉసురు లమ్మవచ్చాను,
ఐనా, అందాన్ని బేరమాడక మానను !

రుస్వా : ఆ కవిత గుర్తుందా "తగాదా లేకుండా"

ఉమ్రావ్ : సర్వం ఇస్తానని పాడువాగ్దానమీయనీ,
పట్టి పిండిసతప్ప ఇసుమంత జార్చడా మోసకారి !

రుస్వా : ఇంకేమైనా కవిత జ్ఞాపకం ఉందా ?

ఉమ్రావ్ : గుర్తు రావడంలేదు.

రుస్వా : ఇది చాల పెద్ద గజల్. చూడండి, ఎక్కడైనా పడిఉందేమో !
కనిపిస్తే నాకు చూపించాలి.

ఉమ్రావ్ : వారితోనే తెప్పించుకోకూడదూ ?

రుస్వా : స్వయంగా వెళ్ళి వ్రాసితెచ్చుకోవాల్సిందే. వారుమాత్రం వ్రాసి
ఇవ్వరు.

ఉమ్రావ్ : అలాగా ?

రుస్వా : జీహా. మీకు తెలీదు. చిత్తువ్రాయడంతప్ప ఎత్తివ్రాయడం
తెలీదు. ఒట్టు.

ఉమ్రావ్ : ఒకరోజు మీరు, నేనూ పెళ్ళాం. ఇంకో పద్యం గుర్తుకు వచ్చింది.

అపనిందల పాలైతి,
అలమటించిపోయితి,
అందరితో నా ముచ్చటలే
గుసగుసలాడుసు వాడు :
వినండి,
ప్రేమించి పడరాని పలుపాట్ల పాలుజేసి
కడకు అపనిందల పాల్జేసి ముంచివేయు :

రుస్వా : ఇలాంటి గజల్ నాదికూడా ఉంది. ఏమైందో తెలీదు. మకుటం మాత్రం గుర్తుంది.

ఉమ్రావ్ : మకుటం : అయితే వినిపించండి.

రుస్వా : పలపు ముచ్చట చెప్పనేరనిదానా :
రుస్వా పరిచయానికి తహతహలేలనే ?
చూడు, నిన్నిక రుస్వా పాలు
చేయక వదలను : వదలను :

ఉమ్రావ్ : అమోఘంగా ఉంది. మీ [1]తఖల్లుస్ ప్రభావం చూపింది.

రుస్వా : తఖల్లుస్ విషయం తేకండి. ఒక ఉదారుని ఉదారతతో నగరంలో చాలమంది రుస్వాలున్నారు. జనులు అనవసరంగా మంచి పుంచి తఖల్లుసులు వదిలి నిష్కారణంగా రుస్వా అయిపోతున్నారు. కాకుంటే ఏమిటీ చిత్రం. పేర్లుకూడా మార్చుకోవాలా ? మంచిదే. ఇంగ్లీషువారి ఆచారం ప్రకారం తండ్రీకొడుకుల పేర్లు ఒకేరకంగా ఉంటాయి. వీరంతా నాకు ఆత్మసంతతి. సంతతి ఎంత పెరుగుతే నా పేరు అంత వెలుగుతుంది.

---

[1] ఉర్దూ కవులు స్వంతపేరుకాక కవితానామం ఒకటి ఎంచుకోవడం ఆచారం. దాన్ని తఖల్లుస్ అంటారు.

ఆ చర్చ ఇప్పుడెందుకుగాని నేను అడిగిన విషయం చెప్పకతప్పదు.

ఉర్మాప్ : ఏమిటీ బలవంతం ! సిగ్గువిడిచిన మాటలు అడుగుతారు.

రుస్వా : పెండ్లిళ్ళల్లో పాడే బూతుపాటలకంటే సిగ్గువిడిచిన విషయమా ?

ఉర్మాప్ : మీ లక్నోలో వేశ్యలు బూతులు పాడరు. పాటకత్తెలు పాడ్తారు. అదీ స్త్రీలగోష్ఠిలో. పల్లె బోగంవాళ్ళు పురుషుల ముందు కూడా పాడాల్సివస్తుంది. మిర్జాగారూ : పల్లెకానీ, పట్నంకానీ ఈ ఆచారం మాత్రం మంచిదికాదు.

రుస్వా : మీరు కాదంటే ఆగుతుందా ? మేము ఈ కళ్ళతో చూచాం. ఈ చెవులతో విన్నాం. మహామహా మగవాళ్ళైతం ఆడవాళ్ళలో చూరి ఆనందంగా తిట్లుతింటారు. తల్లులనూ, అక్కచెల్లెళ్ళను తిడ్తున్నా ఆనందిస్తారు. ముఖాలు చేటలు అవుతాయి. అల్లా ఈ రోజులు చూపించాడు. చూపించకుండా ఉంటే బాగుండేది. పెళ్ళిళ్ళలో రాత్రించివళ్ళు ఈ పిచ్చివేషాలు జరుగుతాయి. పతివ్రత లైన పడుచులముందే ఇల్లాంటివి జరుగుతుంటాయి. పోనీండి ఆ చర్చ. మీ కథ చెప్పండి. మేమేమీ సంస్కర్తలం కాము విమర్శించడానికి.

ఉర్మాప్ : పంతం విడువరు. సరే వినండి.

బిస్మిల్లా మిస్సీ ఉత్సవమూ, ఖుర్షీద్‌జాన్, అమీర్‌జాన్ గదులు చూచాను. నా హృదయంలో కొత్తకొత్త కోర్కెలు చిగిరించాయి. ఒక ప్రత్యేక ఉత్సవం తరవాత బిస్మిల్లా, బిస్మిల్లాజాన్ అయింది. ఖుర్షీద్, ఖుర్షీద్‌జాన్ అయింది. తిరిపెపు పట్టా దొరికింది. స్వాతంత్ర్యం లభించింది. నాతో విడిపోయారు. నన్ను వారు కొంచెపు చూపు చూడసాగారు. పురుషులతో నవ్వులాటలూ, హాస్యమూ సాగించారు. వేరువేరు గదులు అలంకరించబడినాయి. గచ్చుపైద రత్నకంబళాలు, నవారు మంచం, నగిషీ వక్కాకుల పెట్టె, అలంకార పేటిక, బట్టల పెట్టె, గోడలకు ఉగల్‌దాన్, నిలువుటద్దాలు, మంచిమంచి పటాలు, కప్పుకు గాజుబుగ్గలు,

వాటిలో సాయంకాలం కాగానే వెలిగించే దీపాలు, ఇద్దరిచ్చరు దాసీలు, ఇద్దరిద్దరు పనివాళ్ళు చేతులు కట్టుకొని నుంచోటం తమాషాగా ఉండేది. నవాబుల పుత్రులు, అందమైన యువకులు విలాసాలకు చేరేవారు. వెండి హుక్కా ఎప్పుడూ పక్కనుండేది. ఎదురుగా మూత తెరిచిన వక్కాకుల పెట్టె. ఆకులకు సున్నం రాచి అందిస్తుండేవారు. సందడి. లేచినుంచుంటే జనం "బిస్మిల్లా" అనేవారు. కదిలితే నేలమీద చూపులు పరచేవారు. ఆ దొరసాని లక్ష్యమే చేసేదికాదు. ఆమె మహారాణి. పెదవి కదిపితే కావాలన్నది ప్రత్యక్షం. అడుగకుండానే గుండెలు అరచేతిలో పెట్టి అందించేవాళ్ళు. కొందరు ప్రాణాలు అర్పించడానికైతం సంసిద్ధులు. అయినా తెక్కలే దానికి. ఏ బహుమానానికీ ఎలువలేదు. రాణిగారికి ప్రాణాలు అమూల్యాలు కావు. నిర్మూల్యాలు. రాజ్యాన్ని కాలదన్నేంత దర్పం. తొలగని గర్వం. అయినా తొలగించేవారు తొలగిస్తారు. ప్రాణాలు తీసే హాయలు. అయినా పోయేవారి ప్రాణాలే పోతాయి. క్షణంలో నవ్వించడం. క్షణంలో ఏడిపించడం. ఒకని ఎద పడికిల్లో నలుగుతూంది. ఇంకొకని గుండె కాలికింద అణుగుతూంది. మాటకు కోపం. మూతి ముడిచింది. ఓడారుస్తున్నారు జనం. ఒకడు చేతులు జోడిస్తున్నాడు. ఒకడు ప్రతిమాలుతున్నాడు. మాట ఇచ్చి పుచ్చింది. ఒట్టు పెట్టుకొని విడిచింది. గోష్ఠిలో అందరి చూపులూ ఆమెమీదే. ఆమె కన్నెత్తి చూడదు. ఆమె చూపు తిరిగితే జనం చూపులు తిరుగుతాయి. వేలమంది చూపులు ఆమెమీదనే. జనం ఈర్ష్యతో కాలిచస్తారు. ఈమె ప్రాణాన్ని ప్రాణంతో కాలుస్తూంది. హృదయం మాత్రం రిక్తం. ఏముంది? అంతా ఉత్తుత్తి. పట్టి నటన. అభినయకుడు ఎవడైనా పద్దాదో ఇంకేముంది చోల్తా.

నేనంటే ఆమెకు చాల ఇష్టం
శత్రువులకు మాత్రం శిశిరం.

చత్తురుగాక ఆవిడ శత్రువులు. చివరకు చంపేసింది. అప్పటికి గాని గుండె చల్లబడలేదు. పాపం ఇంట్లో ఏడ్పులు. ఈమె ప్రియులతో పకపకలు.

మిర్జాగారూ: ఆ విషయం నాకంటే మీకే బాగా తెలుసు. చెప్ప గలరుకూడా. కాని అదంతా చూచి నా హృదయం ఏమైందో నాకే తెలుసు. ఆడదానికి ఆడదంటే అంతులేని ఈర్ష్య. చెప్పడానికి సిగ్గుగా ఉంది. వలచేవాళ్ళంతా నన్నే వలచాలనుకునేదాన్ని. నిన్ను చూచి ప్రాణా లర్పించాలనుకునేదాన్ని. కాని ఒక్కడూ కన్నెత్తి చూడడు. బుజాహూసేనీ ఇంటి గోడలూ, కప్పూ పొగచూరి నల్లగా ఉండేవి. కుక్కి మంచం. అందులో నేనూ, బుజాహూసేనీ పడుకునేవాళ్ళం. గదిలో ఒకపక్క పొయ్యి. దానిపక్కనే రెండు కుండలు. కళాయి గిన్నెలు, రొట్టెల పెంకు, పళ్లాలు, గిన్నెలు చిందరవందరగా పడిఉండేవి. ఒకమూలకు పిండికుండ. దానిమీద రెండు మూడు కుండల్లో పప్పులు, ఉప్పు, మసా లాలు. పక్కనే వంటచెరుకు. రోలు, రోకలి. ఏంట చేసేటప్పుడు ప్రమిద దీపం పెట్టుకునేందుకు పొయ్యికి పైన గోడకి రెండు మేకులు. ప్రమిదలో సన్నని వత్తి గుడ్డిగా వెలుగుతుండేది. ఆ అందానికి రెండు ఉట్లు. ఒకదాన్లో ఉల్లిగడ్డలు. రెండవదానిలో చపాతీలు, పప్పు, కూరలు మౌల్వీగారికోసం. ఈ ఉట్లలో ఉల్లిపాయలది పొయ్యిమీద, రెండవది నా నెత్తిమీదా ఉండేవి. పంచంనుంచి పరధ్యానంగా లేచానో కూరగిన్నె నెత్తికి కొట్టుకునేది.

ఉదయం తొమ్మిది గంటలదాకా మౌల్వీగారి గద్దింపులు. సాయం కాలంనుంచి రాత్రి తొమ్మిది గంటలదాకా ముళ్ళ తిట్లూ, తన్నులు. ఇదీ మా వలపు. అయినా నా చేష్టలు మానలేదు.

తొలుత అద్దంలో చూచుకోవాలనే కుతూహలం కలిగింది. బుజా హూసేనీ కనుమరుగైతే చాలు, బుట్టలోంచి అద్దం తీసి చూచుకునేదాన్ని. నా ముక్కూ ముఖం ఇతర వేశ్యలతో పోల్చుకునేదాన్ని. నా ముఖంలో వికారం ఏమీ కనిపించేది కాదు. అందరినీ మించిన అందకత్తెనను కునే దాన్ని. వాస్తవం మాత్రం అదికాదు.

రుస్వా: అయితే మీది కురూపం అనా? ఇప్పటికే పెందలమందికంటే అందంగా ఉన్నారు. వయసులో ఇంకెంత ఇదిగా ఉన్నారో!

ఉర్మాపె: సరే. ఇది పొగడ్తలకు సమయం కాదు. క్షమించండి. అప్పుడు మాత్రం నేను అలా భావించేదాన్ని. అదే నా ప్రాణం ముందికి తెచ్చింది. "నాలో ఏం లోపం ఉందని ఒక్కరూ నావైపు కన్నెత్తిచూడరు?" అనుకునేదాన్ని.

రుస్వా: ఓ విషయంలో ఎవరిదృష్టి పడకపోవడం అనేదే లేదు: దాక పోతే "మిస్సీ" కాలేదు; భాసమ్ అంటే జనం భయపడేవారు. అందువల్ల వ్యక్తపరచలేదనుకుంటా.

ఉర్మాపె: కావచ్చు. కాని అంత విచక్షణ నా కెక్కడిది? తోటివాళ్ళను చూచి ఉడికిపోయేదాన్ని. తిండి రుచించదు. నిద్ర రాదు. తల దువ్వుకునేప్పుడు ఒక వ్యధ. బిస్మిల్లాకు సవాబ్ ఘబ్బన్ స్వయంగా తల ముడిచేవాడు. అది చూచినపుడు గుండెమీద పాములు పాకి నట్లుండేది. నాకు తల ముడిచేదెవరు? ముహాజేనీ. ఆవిడకు తీరికలేకుంటే చింపిరి తలతోనే తిరిగేదాన్ని. తుదకు నేనే నేర్చు కున్నాను. వేశ్యలు రోజూ మూడుసార్లు బట్టలు మార్చేవారు. ఇక్కడ ఎనిమిది రోజులకు మార్చడానికికూడా గతిలేదు. వారికి ఖరీదైన బట్టలు. ఇక్కడ అవే మామూలు దుస్తులు.

బట్టలు మార్చుకుంటే మగవాళ్ళల్లో కూర్చోవాలనిపించేది. ఒక్కొక్క సారి బిస్మిల్లా గదికి, ఒక్కొక్కసారి అమీర్‌జాన్ గదికి పోయేదాన్ని. కాని కూర్చోనిచ్చేవాళ్ళు కారు. వారికి తమ విలాసాలమీద దృష్టి. మన్ను పంపించేసేవారు.

కూర్చోనివ్వకపోవడానికి మరొక కారణం ఉంది. ఆ రోజుల్లో నాలో కొంచెతనం ఉరపళ్ళు పరపళ్ళు తొక్కేది. ఎక్కడ కూర్చున్నా చిటికెలు వేయడం, వెక్కిరించడం, మగవాళ్ళను రాచుకు తిరగడం.

ఆ స్థితిలో గోహర్ ఉర్జా గొప్పగా కనిపించాడు. నాతో చనువుగా మాట్లాడేవాడు. పరిహాసా లాడుకునేవాళ్ళం. నేనంటే అతని కెంతో ఇష్టం. ఉదయం బడికి వచ్చేప్పుడు జేబులో రెండు నారింజకాయలు వేసు

కొని ఏచ్చేవాడు. నాకిచ్చేవాడు. ఒక్కొకసారి మిఠాయిలు తెచ్చేవాడు. తినిపించేవాడు. ఎక్కడ్నుంచి తెచ్చాడో తెలియదు ఒకరోజు రూపాయి తెచ్చిచ్చాడు. జీవితంలో వేల రూపాయిలు లెక్కించాను. కాని ఆ ఒక్క రూపాయి నాకిచ్చిన ఆనందాన్ని మరువలేను. అంతకుముందు నాకు పైసలు చాల దొరికాయి. కాని రూపాయి దొరకడం అదే మొదటిసారి. దాన్ని చాలకాలంవరకు భద్రంగా ఉంచాను. ఖర్చుచేసే అవసరమూ కలుగలేదు. ఖర్చుచేస్తే ఎక్కడ్నుంచి వచ్చిందని అడుగుతారని భయం. రహస్యం అర్థం అయింది. ఏయసుతోనే ఆ విచక్షణ వస్తుంది. నేనా వయసుకు వచ్చేశాను.

5

నా ప్రక్క పనికిమాలినవాళ్ళు పడి గుర్రుపెట్టి, కొల్లగొనిపోమ్మె నా వలపుబెడ నొక చతురచోరుడు :

వానాకాలం. ఆకాశం మబ్బులతో నిండిపోయింది. ముంటికి మంటికి ఏకధారగా వర్షం కురుస్తూంది. ఉరుములు, మెరుపులు. ఇవాళ హుసేనీ గదిలో ఒంటరిగా పడిఉన్నాను. భానమ్మ వెంట బువాహుసేనీ హైదరీ ఇంటికి వెళ్ళింది. దీపం ఆరిపోయింది. అంధకారం. కన్ను పొడుచుకున్నా కనిపించడంలేదు.

ఇతర గదుల్లో నిలాసాలు. ఒకచోట పాటలు, ఒకచోట హాస్యాలు. నేనో? చీకటి. ఒంటరితనం. ఏడ్పు. దగ్గర ఎవరూలేరు. మనసుబాధ మనసుకే తెలియాలి. మెరుపు మెరుస్తే ఉప్పటి కుప్పకునేదాన్ని. ఉరిమితే చెవుల్లో వ్రేళ్ళుపెట్టుకోడం. ఈ స్థితిలో కన్ను మలిగింది. ఏవేరో గట్టిగా చేయిపట్టుకున్నట్లనిపించింది. చైతన్యం చచ్చింది. నోట మాట రాలేదు. తుదకు స్పృహలేకుండా అయింది.

తెల్లవారి దొంగకోసం వెదకడం. ఎక్కడ దొరుకుతాడు? భానమ్మ మూతి ముడుచుకొని కూర్చుంది. బువాహుసేనీ కేకలు వేసింది. నేను మాత్రం కదలక మెదలక కూర్చున్నాను. అడిగి అడిగీ ఓసిగిపోయారు. నాకు తెలుస్తేగదా చెప్పడానికి?

రుస్వా: తెలిసినా ఎందుకు చెప్పాలి అనిరు కదా?

ఉమ్రావ్: ఎందు కా సూటిపోటుమాట?

ఆనాటి భానమ్మ ఆతురత, బువాహుసేనీ దీనత తలచుకుంటే నవ్వు వస్తుంది.

దస్వా: ఎందుకు రాదు: వారి ఆశలన్నీ మట్టిపాలు అయితే మీకు పరిహాసం:

ఉమ్రావ్: ఆశలు అడియాశలు కావడం: ఖానమ్ సంగతి మీకు తెలియదు. బయటికి పొక్కనీయలేదు. అణచేసింది.

ఆ రోజుల్లో ఒక పెద్ద నవాబు కుమారుడు చదువుకోసం లక్నో వేంచేశారు. తండ్రి లంచాలు, నజరానాలతో లక్షలు ఆర్జించాడు. చనిపోయేప్పుడు ఒక జాగీరు కొడుకు ఖర్చుకోసం ఏర్పాటుచేసిపోయాడు. కొన్ని రోజులు చదివారు. తరవాత లక్నో గాలి తగిలింది. దుర్వ్యర్తన విద్యలో పండితుడూ, ధూర్తవిద్యలో విద్వాంసుడు అయిపోయారు. నామధేయం రాషిదలీ 'రాషద్' తఖల్లుస్. లక్నోలో ఒక గురుపు వారిని కవిని చేశాడు. తఖల్లుస్ అంటే వారికెంతో గర్వం.

ఊరినుంచి ఎచ్చిన సేవకులు రఖన్‌మియా అనేవారు. లక్నోవారు "రాజా" బిరుదం ఇచ్చారు. ఆ బిరుదు అంతగా నచ్చలేదు. లక్నో వాతావరణం అంటే పడిచచ్చేవారు. కొద్దిరోజుల్లోనే నవాబ్ సాహబ్ అయిపోయారు. ఇంటినుంచి వచ్చినపుడు గడ్డం ఉండేది. లక్నోకు వచ్చి కత్తిరించారు. తరవాత పిల్లిగడ్డం అయింది. కొద్దిరోజులు తరవాత సున్నతైంది.

అసలే చిన్నముఖం. గడ్డం పోవడంతో వికారం అయింది. అందులోనే సొగసు ఉందనుకున్నారు. నల్లని రంగు. స్ఫోటకం మచ్చలు. చట్టి ముక్కు. డొక్కుపోయిన చెంపలు. మెడ పొట్టి. మనిషి పొట్టి. ఆ మహాశయునికి మాత్రం ఇవన్నీ సౌందర్య చిహ్నాలకిందే లెక్క. తాను నలకూబర్ణే అనుకునేవారు. అద్దం ముందు గంటల తరబడి పడి వుండేవారు. మెలిపెట్టడంవల్ల మీసాలు పిచ్చుక తోకలా తయారైనాయి. జులపాలు పెంచి ఉంగరాలు తిప్పించారు. మడత టోపీ, పొడవైన అంగరఖా, వదులు పైజామా ఈ అలంకార విశేషాలన్నీ వేశ్యల దర్బారుకు వేంచేయడానికి.

స్వయంగానే విలాసపురుషుడు. పైగా సహచరులు ఇతర మహానీయులు. కొద్దిరోజుల్లోనే ఉన్నత వేశ్యాగృహాలకు ప్రవేశం లభించింది. స్వేచ్ఛ ఎక్కువైంది. చొరవ కలిగింది. "ఛట్టన్‌జాన్" అత్త అయిపోతుంది. "బిగ్గన్" మొట్టికాయలు వేస్తుంది. "హాస్నా" బూట్లు లాగి పారేస్తుంది. పిల్ల నవాబు ఇహిహి అని నవ్వుతుంటారు. వేశ్య మాతలంటే వారికెంతో గౌరవం. ఒక సాని ఇంట్లో ఒక రాత్రి గడిపితే చాలు ఆ వేశ్యమాతను తల్లిని చేసుకునేవారు. గోష్ఠిలో ఆవిడను "అమ్మా జాన్" అని పిలిచి ఏంగి సలామ్ చేసేవారు. కోట గెలిచానని సూచించడానికి దాన్ని సంకేతంగా భావించేవారు.

రెండు మూడు గడియల రాత్రి తరవాత భానమ్మగారు కొలుపుతీర్చేవారు. వారి సేవకు ఒక దాసి హాజరుగా ఉండేది. ఈ మహాశయుడు అక్కడ ప్రత్యక్షం. సంగీతంలో బాగా ప్రవేశం ఉండేది. స్వయంగా ట్యూన్లు రచించేవారు. రాగం కల్పించి పాడేవారు. భావం ప్రదర్శించేవారు. తన ప్రజ్ఞ ప్రదర్శించేవారు. నోటితో తబలా వాయించేవారు. మిత్రులు పరిహసించేవారు. అయినా అర్థం అయ్యేదికాదు. కవి సమ్మేళనాల్లోకూడా తయారు. పద్యం చదివితే పొగిడిచంపేవారు. మహాకవులతో పోల్చేసేవాళ్ళు. గజల్ చదివితే సదస్యులంతా ఉలికిపడేవారు. ఆడవారి పాటలకు ముందు వీరు తమ పదాలు చదివేవారు. జనం పొట్టలు ఉబ్బేట్టు నవ్వేవారు. హేళనను పొగడ్తగా భావించేవారు. వంగి సలాములతో స్వీకరించేవారు.

కొడుకు విద్వాంసుడై వస్తాడని తల్లి లెక్కలేనంత డబ్బు పంపేది. ఏది కావాలని వ్రాస్తే అది వచ్చేది. లక్నోలోని సోమర్లు, పోకిర్లు, చిల్లరగాళ్లు, పనికిమాలిన సజ్జు మొత్తం వెంటపడ్డారు. వారి సహవాసంవల్లనే కోర్కెలు మొదలై వ్యసనాలుగా పరిణమించాయి. వలపుతో మొదలై పిచ్చికి దిగింది. ఇటు భానమ్మ పీల్చిచేయసాగింది. "పద్దు బాబూ! అది ఇంకా చిన్నపిల్ల" అనేది. ఈ మహాశయుని ప్రార్థనలు, ఏస్నపాలు, ఆతురత నాకు ఇవాళ్టికీ జ్ఞాపకం ఉన్నాయి. పుంత్రాయి, తాయెత్తులు, మందులు, మాకులు అయింతరవాత అయిదుచేలకు చేరం తెగింది. డబ్బు

కోసం ఊరికి వెళ్ళాల్సివచ్చింది. తల్లి చాటుగా, రెండు ఊళ్ళు కుదువపెట్టి ఇరవై, ఇరవై అయిదు వేలతో లక్నో చేరారు.

డబ్బు దివాజీద్వారా ఖానమ్మగారి ఖజానాలో జమకట్టబడింది. బువా హుసేనీ చేయి చాచింది. అయిదు వందలు పట్టేసింది. మొత్తంమీద నవాబుగారి తల సున్నైంది. ఆరు నెలలు లక్నోలో ఉన్నారు. నెలకు నూరు రూపాయాలు ఇచ్చేవారు. అడిగి పుచ్చుకున్నవి వేరు. రహస్యంగా నా కిచ్చినవి బువాహుసేనీకి ఇచ్చేదాన్ని. వాటి విషయం ఖానమ్మకు తెలియదు. ఇప్పుడు నేను స్వతంత్రను. నా కొలువులో ఇద్దరు దాసీలూ, ఇద్దరు పనివాండ్లు ఉన్నారు. గేటుచగ్గరి గది నాకోసరం అలంకరించబడింది. ముగ్గురు నలుగురు పురుషులు—కులీనుల బిడ్డలూ, నవాబుల బిడ్డలూ వచ్చి కూర్చుంటున్నారు.

గోహర్ మిర్జా వస్తుండేవాడు. ఖానమ్మ, బువాహుసేనీలకు అతడంటే మంట. నాకు ఇష్టుడు కాబట్టి అడ్డుపెట్టేవారు కారు. ఈలోగా గోహర్ మిర్జా తండ్రి గతించాడు. ఎచ్చే డబ్బు నిలిచిపోయింది. బన్నా ముసలివై పోయింది. అతని ఖర్చుల బాధ్యత నామీద పడింది.

ఒకట్టి తపచాణ్ణి చేసిపెట్టుకోపడం వేశ్యల రివాజు. అతనివల్ల అనేక ప్రయోజనాలుంటాయి. ఎవరూ లేనపుడు వినోదానికి పనికివస్తాడు. సరుకులు తెప్పించుకోవడంలో హాయి. మనిషిని పంపితే కొంత తినేస్తాడు. వీరు మెహర్బానీకని మంచివి తెస్తారు. జబ్బున పడితే సేవలు చేస్తారు. రాత్రంతా కాళ్ళు పిసుకుతారు. ఉదయం మందు తాగిస్తారు. మందు తెస్తారు. మిత్రులముందు, గ్రాహకులముందూ కీర్తిస్తారు. పిట్టల్ని పట్టి తెస్తారు. పెళ్ళిళ్ళలో నాట్యప్రదర్శనల ఏర్పాట్ల బాధ్యత తీసుకుంటారు. కచేరీలకు తీసికెళ్తారు. నాట్యం జరుగుతుంటే సదస్యుల్లో కూర్చొని పొగడుతుంటారు. ఆమె నాట్యం చేస్తుంటే వీరు తాళం వేస్తుంటారు. ప్రతి భంగిమకూ "ఆహా" అంటారు. ప్రతి తాళానికీ "వాహ్" అంటారు. ఆమె భావం వ్యక్తపరుస్తుంది. వీరు వ్యాఖ్యానిస్తారు. వారి వల్లనే మంచి మంచి భోజనాలు లభిస్తాయి. గౌరవమూ, మర్యాద కలుగు

తాయి. సవాబులు, అమీర్లతో కలిసినపుడు ఇనాములు దొరుకుతాయి. వీరికి సాంగత్యపు ఆనందం వారివలన పెరుగుతుంది. చెక్క తాసింజే ప్రాణం ఇస్తూంది అనుకుంటారు వీరు. ఆవిడ బొంకుతుంది "నేను వారి కట్టుబాట్లోదాన్ని. వివశనై ఏచ్చేస్తాను మీదగ్గరకు. వారు వచ్చేవేళ అయింది. విడుపండి. వెళ్ళనివ్వండి. వారు ఎల్లప్పటివారు. ఏరేం పోషిస్తారు?" ఇలాంటి మాటలకే జనం లొంగేది. తగాదా జరిగితే ఎంతకైనా తయారు. నగరంలో పెంకటంకర వాళ్ళందరితో వారికి పరిచయం. కేక పేస్తే యాభై, అరవైపుంది సిద్దం అవుతారు. చీటులకుకూడా వారంటే భయం—ఏ క్షణాన తనింటికి కాను తిరిగి వెళ్ళిపోతుందో అని.

అమీర్జాన్కు కాజిమలీమీద ప్రాణం. ఏండ్లతరబడి డబ్బు ఇచ్చింది. ఒకసారి అయిదు వందల ఖరీదైన బంగారు కడియాలు తీసి ఇచ్చేసింది. ఎవడో లాక్కొపోయాడని ఉదయం గగ్గోలుపెట్టింది. ఇంకొకసారి పదకొండు పెందల దిద్దుల జతలో ఒకటి ఇచ్చేసి "ఐష్బాగ్ జాతర"లో పోయిందని బొంకింది. అలా వేలరూపాయిలు ధారపోసింది. ఖుర్షీద్కు ప్యారెసాహెబ్ అంటే ఇష్టం. బిస్మిల్లాకు చెలికాడు లేడు. నిర్లక్ష్యం ఆమె స్వభావం. ఎవరి కట్టులోనూ ఉండేదికాదు.

ఖానమ్మగారు యాభై, యాభై అయిదు సంవత్సరాల వయసులో మీర్ జొలాదలీ అంటే పడిచచ్చేది. మీర్ పద్దెనిమిది, పందొమ్మిది సంవత్సరాలవాడు. అందమూ, వయసూ ఉన్నాయి. కసరత్తు చేసిన శరీరం. అందరినీ ఆకర్షించేవాడు. కాని ఖానమ్మ అంటే ఏణుకు. పలకరించే ధైర్యం ఉండేదికాదు. పాపం పేదవాడు. చద్దిఅన్నం గతిలేకుండేది. ఖానమ్మ వల్లనే కుటుంబం యావత్తూ జీవించేది. వేయిన్నర పెచ్చించి పెళ్ళిచేసింది. పెళ్ళినాటి రాత్రితప్ప రాత్రిళ్ళు ఇంట్లో పడుకునే అదృష్టం కలుగలేదు. రాత్రింబగళ్ళు ఇక్కడే ఉండేవాడు. గడియ రెండు గడియలు ఇంటికి వెళ్ళివచ్చేవాడు.

మరొక మిర్జాగారు ఉండేవారు—సడుము వంగి దెబ్బయి ఏండ్లవాచు. నోట్లో పళ్లు లేవు. పొట్టలో ప్రేవుల్లేవు. ఖానమ్మగారి పూర్వపు ప్రియుడు.

ఇప్పుడు వారితో సంపర్కం ఏమీలేదు. అయినా ఇంటి మనిషిలా ఉంటాడు. రెండుపూటలా ఖానమ్మతో భోజనం చేసేవారు. బట్టలు, నల్ల మందు ఇగ్రెరా ఖర్చులన్నీ ఖానమ్మ భరించేది. ఒకరోజు మేమంతా ఖానమ్మ దగ్గర కూర్చునిఉన్నాం. ఖుర్షీద్ జాన్ ఏడుపుముఖం పెట్టుకొనికూర్చుంది.

ప్యారెసాహెబ్ పెళ్ళి అవుతుంటే నీ నెత్తిన ఏడుపు కూర్చుందా? "ఏమోనమ్మా! ఈకాలపు ప్రేమలే విచిత్రం. ముండ రెంతో మిండలంతే. మా కాలంలోనా చూడండి (మిర్జాగారిని చూపించి) ఇప్పటికీ ఇక్కడే ఉన్నారు. వయసులో కలిశాం. తలిదండ్రులు పెండ్లి కుదిరించారు. పెళ్ళి బట్టలతో వచ్చారు నాకు చూపడానికి. పెళ్ళి బట్టలు ముక్కలు ముక్కలుగా చించేశాను. పోనివ్వనని చేయిపట్టి కూర్చోబెట్టాను. సలభై సంవత్సరా లైపోయింది. ఇవ్వాళటివరకు ఇంటికి వెళ్ళలేదు. చెప్పండి ఇలాంటివా డున్నాడా మీకు" అడిగింది ఖానమ్మ.

అంతా తలలు వంచుకున్నాం.

6

తొలి ఆటపాటలు బిస్మిల్లా మిస్సీలోనే జరిగాయి. కాని తొలి కచ్చేరి నవాబ్ ఫుజాత్ అలీఖాన్ కొడుకు పెళ్ళిలో. ఆ సదస్సు మరువ రానిది. నవాబు బంగళా రమ్యంగా అలంకరించబడింది. విలువైన గాజు దీపాలతో రాత్రి పగలుగా మారిపోయింది. ఋభ్రమైన గచ్చుమీద పార సీకపు రత్నకంబళ్ళు పరచబడినాయి. జరీపనిచేసిన పెద్దపెద్ద బాలీసులు.

పూలవాసనలతోను, అత్తరు పరిమళంతోనూ భవసమంతా గుబాళించింది. హుక్కాల పొగ, ఊదుబత్తీల ధూమమూ పరిమళించాయి. అప్పటికి నా వయసు పద్నాలుగు సంవత్సరాలు. ఆ కాలంలో బరోడానుంచి ఒక గాయని వచ్చింది. ఆమె ఖ్యాతి నగరమంతా వ్యాపించిపోయింది. సంగీతంలో అందెవేసిన చేయి. గొప్పగొప్ప సంగీత విద్వాంసులు మూలపడ్డారు. ఆవిడ గొంతు క్రాఫ్యం అయింది. గొంతెత్తి పాడితే నాలుగు వీధులకు వినవచ్చేది. ఖానమ్ ఆలోచించింది. ఆవిడ తరవాత నా పాట పెట్టింది. నాకు ఏమీ అర్థంకాలేదు. జనం ఆశ్చర్యపోయారు. ఏమిటీ ఖానమ్ పిచ్చి? బరోడా బాయి ముందు ఈ అమ్మాయి ఏం నిలుస్తుంది? అనుకున్నారు.

మొదటి ఆవర్తం ప్రారంభం అయింది. సదస్సు యావత్తూ నావైపు చూచింది. పొంగుతున్న యవ్వనం. ముఖం బాగాలేదు. కాని చురుకుదనం, కొంటెదనం ఉండేవి.

యౌవనమెట్టిదని అడుగనేల?
రంగురంగుల శక్రచాపమ్మది సుమా!

కొద్దిసేపు నాట్యంచేయగానే ఖానమ్ మరొక గజల్ ప్రారంభించింది.

అతడీ సభకు ఆరుదెంచునయా !
చూడవయా, ఆపై వింతవింతలు !

ఈ గజల్ సదస్యులమీద మంచి ప్రభావం కలిగించింది. తరవాత మరొక పదం ప్రారంభించి పాటసాగిస్తే సభ ఊగిపోయింది.

బాధ మరువ – క్రొత్తబాధను రగిలించు,
బాధ సణతుమన్న – అలిగిపోవు ప్రియుడు !

ఈ పదంతో చిచ్చురేగింది.

కనురెప్పలు వాలె, చూపులు వంకరాయె
గురితప్పి బాణాలు నేలగూలె !

ఈ కవిత ఎంత ప్రభావం వేసిందో చిత్రగించండి.

వలపు నింపుకొని కోర్కెల చంపుపెట్లు ?
ఉసురులను తీసి కాయమును నిలుపుపెట్లు ?

తరవాత ఈ పద్యం.

ఆదమరచి నా సొపచెప్పుకొంటి సతనికి,
అయ్యో ! ఇపుడు మాటమార్చినంత ఫలమేమి ?

సదస్సు సాంతం ఊగిపోయింది. ప్రతివాడు సావధానంగా వింటున్నాడు. ప్రతి పదానికి "వాహ్ వాహ్" అంటున్నారు. ప్రతి భంగిమను మెచ్చుకుంటున్నారు. ఒక్కొక్క పదం ఎనిమిది పదిసార్లు చదివించారు. అయినా సంతృప్తి కలుగలేదు. ఆ గజల్‌తో కచేరీ ముగిసింది.

రుస్వా : సదస్యుల గతి ఏమైందో కాని ఈ గజల్ ఇంకేమైనా వినిపించండి. ఎవరి రచన ?

ఉమ్రావ్ : తెలీదా ?

రుస్వా : ఆర్థమైంది.

ఉమ్రావ్ : వినండి.

కోర్కె-తీరక 'చచ్చెద' నటంచు విలపించె :
కోర్కె- తీరువేళ గోరికి చేరుకొనియె :

రుస్వా : సుభ్హానల్లా : (బాగు బాగు)

ఉమ్రావ్ : కలం విరిచేశారు. కాగితం చించేశారు. అయినా పలకలేదు.

ఊర్పునకు శక్తియేమాత్ర ముస్నగాని
వేలమారులు నిట్టూర్పు విడిచియుందు.

రుస్వా : ఇది వేదాంతం. వారికే అర్థంకావాలి.

ఉమ్రావ్ : వినండి.

వాని కేను సర్వమర్పింప దలచితి కాని
గుండెముల్లు గ్రుచ్చుకొని బాధాత్మ్పివచితి.

రుస్వా : ఇదికూడా వేదాంతమే. వారికే అర్థంకావాలి.

ఉమ్రావ్ : వినండి.

సొదచెప్పి నాఎద బ్రద్దలు సేయకు :
ఎదయసు అద్దాన నున్నది నీవే : నీవే :

రుస్వా : మేము ఈ లోకంవాళ్ళం. మాకెందుకీ వేదాంతం : అయినా "అద్దాన" బాగుంది. శ్లేష.

ఉమ్రావ్ : మకుటం వినండి.

వలవంత మానుము సొద వెళ్ళబోయుటయు,
అలిగి చక్కబోవు నిర్దయుడా వలపుకాడు :

రుస్వా : ఆదిపాదమే మకుటం చేసినట్లున్నాడు. పాపం తీరిక లేదేమో :

ఉమ్రావ్ : వారికి తీరికెక్కడ ?

మొదటి కచేరీ జరిగింతరవాత మరుసటిరోజు బువాహూసేనీ నాగది లోకి వచ్చింది. వెంట ఒక సేవకుడున్నాడు.

బువాహూసేనీ : "ఉమ్రావ్‌గారూ : ఇతని విన్నపం వినండి" అని గదిలోంచి వెళ్ళిపోయింది.

సేవకుడు : (సలామ్ చేసి) నన్ను నవాబ్ సుల్తాన్‌గారు పంపారు. రాత్రి సభలో పచ్చని పాగాతో పరునికి కుడిపక్కన కూర్చున్న వారు. ఏకాంతంగా తమదగ్గరికి వస్తానని శలవిచ్చారు. రాత్రి తాము పాడిన గజలు ప్రతి దయచేయవలసిందని కోరారు.

నేను : నవాబుగారికి సలాములు తెలియజేయి. వారు సాయంకాలం ఎప్పుడైనా వేంచేయవచ్చు. ఎవరైనా ఉంటే వెళ్ళిపోతారు. గజల్ కోసం రేపు పగలు వస్తే వ్రాసిఉంచుతాను.

రెండవరోజు మధ్యాహ్నం సేవకుడు వచ్చాడు. గదిలో ఒంటరిగా ఉన్నాను. వ్రాసిఉంచిన గజల్ అతనికి ఇచ్చేశాను. అయిదు సవరనులు తీసిఇస్తూ "ఇది తమకు యోగ్యమైంది కాదు. అయినా తాంబూలపు ఖర్చు నకుగాను మా తరపున స్వీకరించండి. ఈరోజు దీపాలు పెట్టింతరవాత వస్తాం" అని నవాబుగారు విన్నవించమన్నారని చెప్పి సలామ్ చేసి సేవకుడు వెళ్ళిపోయాడు. తరవాత బువాహూసేనీని పిలిచి సవరనులు ఇచ్చి ఖానమ్‌కు అప్పగించమని అందామనుకున్నాను. సవరనులు మెరుస్తున్నాయి. కొత్త బంగారు సవరనులు. మనసు వాటిని వదల్లేకపోయింది. చూచాను. పెట్టె ఎక్కడా కనిపించలేదు. మంచపు కోడుకింద దాచేశాను.

7

ప్రతి ఆడదాని జీవితంలో తనను వలచేవాడు కావాలనే ప్రాయం వస్తుంది. అది తాత్కాలికం కాదు. యౌవనోదయంతో ప్రారంభమై వయసుతో పెరిగి పెద్దది అవుతుంటుంది.

గోహర్‌మిర్జాకు నేనంటే ఇష్టమే. అతని ప్రేమలో ఒక లోపం ఉంది. పౌరుషం తక్కువ. పురుషులకు కావలసిన ధైర్యసాహసాలు లేవు. తల్లి పాటకత్తె. ఆ లక్షణాలు వచ్చాయి. అతని సంపాదసంతా వాదగ్గర లాక్కున్నదే. నాకు ఒక్కరూపాయి తప్ప ఇచ్చి ఎరుగడు. ఆ రూపాయి విషయం ఇదివరకే చెప్పాను. అందువల్ల నా హృదయం ఒక ప్రేమికుణ్ణే అన్వేషించసాగింది. అతడు నా గౌరవానికి తగినవాడు కావాలి. డబ్బు ఇవ్వాలి. నవాబ్ సుల్తాన్‌గారి రూపం అందమైంది. వేలమంది స్త్రీలను వలపించే తీవి ఉంది వారి ముఖాన. స్త్రీకి అచ్చం ముఖస్తుతి. ప్రేమప్రస్తావన మాత్రమే పసందు అనుకుంటారు కొందరు. అది వాస్తవం కాదు. ముఖస్తుతి. వలపు స్త్రీకి ఇష్టమేకాని దానిలో నీచత్వం ఉండరాదు. కొందరు వేశ్యలను వెదుక్కుంటూ వస్తారు. ఆవిడ తనను ప్రేమించాలని భగవంతుని ప్రార్థిస్తారు. తరవాత ఆవిడ తమ ఇంట్లో పడిఉండాలి. సర్వస్వం అతని కిచ్చేయాలి. వంటచేసి పెట్టాలి. అతని పిల్లల చెప్పులు తుడవాలి. ప్రతి పురుషుడు [1]హజ్రత్ యూసుఫ్ కావడం గానీ, ప్రతి స్త్రీ పురుషునిమీద పడి చావడంగాని సాధ్యంకాదు. స్త్రీపురు

---

[1] ఇరాను దేశపు రాణి జులేఖా అతిలోకసుందరి. భగవదంశగల హజ్రత్ యూసుఫ్ గొప్ప అందకాడు. ఇరాను వీధుల్లో అతణ్ణి చూచి వలచింది జులేఖా. ఆమె నిద్ర ఎగిరిపోయింది. చెలికత్తెలు ఆమెను వెక్కిరించారు. ఆమె వారికి ఒక పరీక్ష పెట్టింది. అందరికీ ఆపిల్స్, కత్తులు ఇచ్చింది. యూసుఫ్ ఆ బాటవ వెళ్ళేప్పుడు కోయమంది. యూసుఫ్ దాటిపోయింతరవాత చూస్తే అందరి వేళ్ళూ తెగి రక్తం కారుతూంది.

షులు పరస్పరం ప్రేమించుకుంటారు. కాని ఆ ప్రేమమాటున ఏదో స్వార్థం ఉంటుంది. నిస్వార్థప్రేమ లైలామజ్నూ, షీరీఁ ఫర్హాద్ కథల్లో మాత్రం కనిపిస్తుంది. ప్రేమ అనేదే లేదంటారు కొందరు. ఆలాంటి వాళ్ళనూ చూశాం. ప్రేమను అర్థంచేసుకోవడానికి మనసు కావాలి. ప్రేమ అనేది లేనిపక్షంలో స్త్రీలూ, పురుషులూ పిచ్చివాళ్ళు కావడం ఎందుకు?

రెండవరోజు రాత్రి నవాబుగారు విచ్చేశారు. బుహాహూనేసీ మామూలు ప్రకారం బేరం సాగించింది. నిర్ధారణ జరిగి డబ్బు నిర్ణయం అయినతరవాత గదిలోఉన్న ఇతరులు నిర్గమించారు. నవాబుగారు నన్ను కొలువుపెట్టుకోలేదనీ, అప్పుడప్పుడు రాత్రిళ్ళు గంట రెండుగంటలు మాత్రం వస్తుంటారని తెలిసింది. వారు అమాయకులు. వయసు పద్దెనిమిది సంవత్సరాలుంటుంది. తలిదండ్రుల కట్టుదిట్టాల్లో పెరిగారు. మోసాలు, కుట్రలు తెలియవు. సేవకుడు పరిచయం చేశాడు కాబట్టి సరిపోయింది. అందుకుకూడా ఆయన తడబడేవారే. క్రొద్దిసేపట్లోనే వారి ఇబ్బంది దూరంచేశాను.

వలపుమాటలు సాగాయి. నేను ప్రేమోన్మత్తురాలినయ్యాను. నవాబుగారి రూపమే అలాంటిది. రాతిగుండెలుసైతం కరిగిపోతాయి. గులాబీలాంటి ఎర్రని రంగు, పొడవైన ముక్కు, పల్చని పెదవులు, అందమైన ఉంగరాల జుట్టు, ఎత్తయిన నొసలు, పెద్దపెద్ద కళ్ళు, బలిష్ఠమైన బాహువులు, వ్యాయామం చేసిన దృఢశరీరం; భగవంతుడు బంగారాన్ని మూసలో పోసి తీసినట్లుంది విగ్రహం. పైగా ముద్దుముద్దు పలుకులు. మాటకొక పలపు పదం. చాలవరకు స్వంత రచనలే. పద్యం చదవడంలో విలక్షణత ఉంది. వారిది కవుల వంశం. తండ్రితోపాటు కవి సమ్మేళనాల్లో చదివేవారు.

వలపు కవిత చదవడానికి కవులు వెనకముందాడరు. ఎవరిముందైనా సరే చదివేస్తారు. పెద్దలముందు చిన్నలు, చిన్నలముందు పెద్దలు. వేరే మాటలు మాట్లాడడానికి వెనకముందాడుతారు కాని పద్యం చదవడానికి

కాదు. వచనంలో అనగూడని భావాలుసైతం పద్యాల్లో చదివేస్తారు. మొత్తంమీద ఆ రాత్రి సాహచర్యంలో ఆనందించాం.

నవాబు: మీ వయ్యారం నన్ను మోహింపజేసింది. మిమ్ములను చూడ కుండా ఉండలేకపోతున్నాను.

నేను: మీ దయ. కాకుంటే అల్పురాలనైన నేనెక్కడ? తామెక్కడ?

నవాబు: ఒహో! మీకు చదువు వచ్చునట్లుందే?

నేను: జీహా. ఏదో కొద్దిగా చదువుకున్నాను.

నవాబు: వ్రాతకూడా వచ్చా?

నేను: అవును వ్రాస్తాను.

నవాబు: అయితే ఆ గజల్ మీచేత్తో వ్రాసిందేనా?

నేను: చిరునవ్వు నవ్వాను.

నవాబు: ఓహో! ఎంత ముద్దుగా ఉంది వ్రాత! చాల సంతోషం. మనసులోని మాటలు నేరుకులతో చెప్పి పంపడం బావుండదు. ఇప్పుడిక అక్షరభాషతో ముచ్చటించుకోవచ్చు. సాధ్యమైనంత వరకు ఇలాంటి విషయాల్లో పరుల జోక్యం ఉండరాదు. మేము కోరేది అది.

పన్నెకాడ: నీకు నాకు దాయదగినది లేనేలేదు,
మన వలపువంతల నడుమ వేరొకని మంతనాలేల?

నేను: ఇది తమ రచనా?

నవాబు: జీ సహీ. కీర్తిశేషులు పిత్యపాదులు శలవిచ్చారు.

నేను: రమ్యంగా శలవిచ్చారు!

నవాబు : మాషా అల్లా. మీకు కవిత్వంలోకూడా అభిరుచి ఉందా ?

సౌందర్యమొసగిన దైవము
సద్గుణము లీయవలె !
వాగ్విలాసములకు తోడు
జ్ఞానమనుగ్రహించాలె !

నేను : ఎవరి పద్యం ?

నవాబు : వారిదే.

నేను : గొప్పగా శలవిచ్చారు.

నవాబు : వారు ఇలాంటివే రచించారు. మీ యోగ్యతకు అనుగుణంగా ఉన్నాయా ?

నేను : బళా ! ఇది పెద్దల అనుగ్రహం !
కాకున్న నేనెంత ? నా ఉనికేడ ?

నవాబు : వాహ్ ! ఎంత సరళంగా చెప్పారు !

నేను : అనుగ్రహం.

నవాబు : అయితే మీరు పద్యాలు చెపుతారా ?

నేను : జీ నహీఁ. తమలాంటివారితో చెప్పించుకుంటాను.

ఈ మాటమీద నవాబుగారు ముందు తడబడ్డారు. తరవాత చిరునవ్వు చూచి నవ్వారు.

నవాబు : బాగా చెప్పారు. వేశ్యలు చాలమంది విటులతో చెప్పించుకొని తామే ప్రౌఢామని చదువుతారు.

నేను : వేశ్యలేనా ? మగవారు చేయరా ?

నవాబు : నిజం. నాన్నగారి మిత్రులలో ఒక్క పాదంకూడా వ్రాయని వారున్నారు. కాని ప్రతి సభలో పద్యాలు చదవడానికి తయారు! నాన్నగారి పద్యాలే చదివేవారు ఎక్కువగా. అప్పుడప్పుడు నావి కూడా చదివేసేవారు. అందులో ఏమిటీ ఆనందం? మా తండ్రి గారు గురువుగారి రచనలనుకూడా తమ సంకలనంలో చేర్చలేదు. "అబద్ధపు పొగడ్తలు ఆనందాన్నెలా ఇస్తాయి" అనేవారు.

నేను : అదొక పిచ్చి.

నవాబు : మీరు చదివిన గజల్ ఇంకేమైన జ్ఞాపకం ఉంటే చదవండి.

నేను :

వలచి వలపించుకొన్నప్పుడే
కలత లెదురైన – నిబ్బరముండవలె!
మొదలే ముందు వెనక్కలరయవలె కాని
ఇపుడు నెత్తి నోరు కొట్టుకొన్న ఫలమేమి?

నవాబు : , ఓహో! చాల బాగుంది. కొత్తగా చెప్పారు. మరొకసారి.

నేను : తమ అనుగ్రహం. (మళ్ళీ చదివాను)

నవాబు : కవిత బాగుంది. మరేదన్నా చదవండి.

నేను : ఇది నా గజల్ కాదు. చివరి రెండు ద్విపదలు నావి.

నవాబు : ఇది మీదా? ఇలాంటి పద్యాలా? మరేదన్నా గజల్ చీచవండి.

నేను : ఇక తాము శలవివ్వాలి. అందుకే ప్రారంభించాను.

నవాబు : మనవిచేస్తాను. మీరుమాత్రం గజల్ చదవాలి.

ఈలోగా తలుపు తెరుచుకొని, 50, 55 ఏండ్ల వృద్ధుడు గదిలో ప్రవేశించాడు. నలుపు రంగు, పెద్దగడ్డం, వంకర తలపాగ, నడుముకు కత్తి వ్రేలాడుతూంది. గదిలోకి వచ్చి నా పక్కనే కూర్చున్నాడు. నవాబు నావైపు చూశారు. తల వంచుకున్నాను. కత్తివేటుకు రక్తంలేదు. ఏకాం

తంగా ఉంటుందని నవాబుతో ఒప్పందం. ఎంత చక్కని సంభాషణ! మంచి హాస్యం! రక్తసిలా వచ్చి కూలాడు.

ఎంత హాయి అయిన స్నేహం! పానకంలో పుడకలా వచ్చాడు మూర్ఖుడు. నవాబ్ గజల్ చదివేవారు. నేనూ చదివేదాన్ని. నన్ను పొగిడే వారు. హృదయానికి ఎంత ఉల్లాసం! ఎంత ఆనందం ఒలికిపోయింది! ఇవ్వాళే రావాలా ఈ రాక్షసుడు! ఈ పీడ త్వరగా మారం అవుతే బాగుండును. వాణ్ణే చూచాను. నా గుండె అదిరింది. నా ప్రాణానికి వీడు మరొక దిలావర్ ఖాను అయినాడు. వాని నడుమునకున్న కత్తి నా గుండెనే చీలుస్తుందో, నవాబు కేమైనా నష్టం కలిగిస్తుందో అని వణికిపోయాను. భగవంతుడా! ఎక్కడినుంచి తెచ్చావు నాయనా ఈ ఆపద! అని తిట్టుకున్నాను.

నా కేమీ తోచలేదు. బువా హుసేనీని కేకవేశాను. ఆవిడ వచ్చింది. గ్రహించింది. బువా హుసేనీకికూడా అతనిని గురించి తెలీదన్నట్లు తేలింది.

బువా హుసేనీ: ఖాన్‌సాహెబ్! కాస్త ఇటు విచ్చేయండి. మీతో ఒక విషయం విన్నవించాలి.

ఖాన్‌సాహెబ్: చెప్పాల్సింది అక్కడినుంచే చెప్పు. మేము కూర్చున్న చోటునుంచి కదలం.

హుసేనీ: దౌర్జన్యమా!

ఖాన్: దౌర్జన్యమేమి? బోగం కొంప ఒకని జాగీరా! పోనీ దౌర్జన్యమే. మేము కదలం. చూస్తా ఎవడు.....కదిలిస్తాడో?

హుసేనీ: జాగీరు ఎందుకు కాదు? డబ్బిచ్చినవానిది వేశ్య. ఇప్పుడెవరూ రాపడానికి వీల్లేదు.

ఖాన్: మేమేం డబ్బు పెచ్చించలేమా?

హుసేనీ: అయినా ఇది సమయం కాదు. మరొకసారి విచ్చేయండి.

ఖాన్ : నీకేం అర్థంకావడంలేదా ? చెప్పేశాం కదలమని.

నవాబు ముఖం కోపంతో ఎర్రవారింది. ఇప్పటిదాకా మౌనంగా ఉన్నారు. పెదవి కదపలేదు.

హుసేనీ : సరి. బిడ్డా నీవు లేచి ఇలా రా. (నవాబును సంబోధించి) మీకు విశ్రమించే సమయం. సౌధానికి పేంచేయండి.

నేను లేద్దామనుకుంటుండగానే దుర్మార్గుడు నా చేతిని గట్టిగా పట్టుకున్నాడు. ఏం చేయాలి ?

నవాబు : ఖాన్‌సాహెబ్ : మీ క్షేమంకోసం చెపుతున్నాను ఆవిడ చేయి వదలండి. ఇది వేశ్యాగృహం అని ఇంతసేపట్నుంచీ ఊరుకున్నాను. కాని ఇప్పుడు.....

ఖాన్ : కాని ఇప్పుడు.....ఇప్పుడేం చేస్తావో చూస్తా. విడిపిస్తావా ?

నేను : (గట్టిగా చేయి విదిలించి) సరి. వదలండి. నే నెక్కడికీ వెళ్లను.
(ఖాను చేయి పదిలాడు.)

నవాబు : మాటలు మంచిగా రానివ్వండి. మీకు సత్పురుషుల స్నేహం లభించినట్లు లేదు.

ఖాన్ : నీకు లభించిందా. చాలు. ఏం చేసుకుంటావో చేసుకో.

నవాబు : మీరు పోట్లాడ్డానికి వచ్చినట్లున్నారు. కాని ఇది వేశ్యాగృహం. గరడీశాలకానీ మైదానంగానీ కాదు. ఇంతటితో ముగించి ఇక్కడినుంచి మిరమించడం మంచిది. లేకుంటే.....

ఖాన్ : కాకుంటే నన్ను మింగేస్తావా ? వెళ్ళిపోండి అని నన్నే అన్నావు. నువ్వెందుకు వెళ్ళవు ?

నవాబు : ఖాన్‌సాహబ్ : అమీరులంటే నాకెంతో గౌరవం ; నేను నా గౌరవాన్ని కాపాడుకోవాలి. తలిదండ్రులు, బంధువులు, మిత్రుల

గౌరవంకూడా కాపాడాలి. అలా కాకుంటే మీ దుడుకుదనానికి ఎప్పుడో ఫలితం చూచిఉండేవారు. మళ్లీ చెపుతున్నాను. అనవసరపు మొండితనం మాని ఇక్కణ్ణుంచి వేంచేయండి.

ఖాన్: బోగం కొంపకు వచ్చి తల్లికి భయపడతావు? ఏమిటా దుడుకుతనం? నేను నీ తండ్రి నౌకరును. నువ్వు అతని కొడుకువు. అయితే మాత్రం. బోగం కొంపలో నీవూ కూర్చున్నావు. నేనూ కూర్చున్నాను. మా ఇష్టంవచ్చినప్పుడు వెళ్ళిపోతాం. అనవసరంగా నువ్వే మంకుచేస్తున్నావు. నన్ను కదిలించినవాణ్ణి ఇవ్వాళ్టికి చూడలేదు.

నవాబు: కదిలించడం కష్టమా? సేవకులను పిలిస్తే మెడమీద చేయివేసి బయటికి గెంటేస్తారు.

ఖాన్: సేవకుల బలం చూచుకొని పొంగకు. చూచావా కటారి?

నవాబు: ఇలాంటి కటార్లు చాల చూశాం. సమయానికి పనికివచ్చింది కటారి. మీ ఒరలోంచి కటారి వచ్చేలోపల తల మెడనుంచి వేరవుతుంది. చూతాం తరవాత.

ఖాన్: అయ్యో పాపం! అయితే ఇంటికి వెళ్ళు. అమ్మ జ్ఞాపకం చేస్తుంటుంది.

నేను చూస్తూఉండిపోయాను. నవాబు ముఖం పూర్తిగా కందిపోయింది. కోపంతో వణికిపోతున్నారు. అయినా గౌరవంగా సంబోధిస్తున్నారు. ఆ దుష్టుడు ఎంత పేలినా "మీరు" అని మాట్లాడుతున్నారు. ముందు నవాబు బెదిరారనుకున్నాను. కాని అలా కాదు. వారికి తమ గౌరవంమీద దృష్టి ఎక్కువ. సౌమ్యంగా పరిష్కారం కావాలని చూస్తున్నారు. కాని ఆ దుష్టుని ద్వేషుడు ఎక్కువ అవుచూంది. నవాబు మెత్తపడుతుంటే వాడు పులి అవుతున్నాడు.

నవాబు: అచ్చా ఖాన్‌సాహబ్, పడవండి అయిష్‌బాగ్‌కు. అక్కడ పోట్లాడుదాం.

ఖాన్ : (వెర్రిగా నవ్వి) కుమారా : ఇంకా బుగ్గలు పాలు చిమ్ము తున్నాయి. మగవారితో పోట్లాడే ధైర్యం వచ్చిందా ? కూలావో మీ అమ్మ మొత్తుకుంటూ తిరగాల్సివస్తుంది.

నవాబు : దుర్మార్గుడా ! నీ దౌష్ట్యాలు హద్దుమీరాయి. "నీ దుర్మార్గానికి ఇదిగో శిక్ష" అని జేబులోనుంచి పిస్తోలు తీసి "ధన్" అనిపిం చారు. ఖాను నేల కూలాడు.

నేను మొద్దుబారిపోయాను. గచ్చుమీద రక్తపు మడుగు. బువా హుసేనీ బొమ్మలా నిలబడిపోయింది. ఆ ధ్వని విని ఖానమ్, మిర్జా, మీర్, ఖుర్షీద్, అమీర్‌జాన్, బిస్మిల్లాజాన్, దాసదాసీలు అంతా పరిగెత్తు కొనివచ్చేశారు. నా గది నిండిపోయింది. ఒక్కొక్కరు ఒక్కొకరీతిగా చెప్పుకున్నారు. ఒక నవాబు సడీడు నౌకరు షమ్షీర్‌ఖాన్ నవాబు చేతిలోని పిస్తోలు తీసుకొని "హుజూర్ ! తాము ఇంటికి దయచేయండి. ఇది నేను చూచుకుంటాను" అన్నాడు.

నవాబు : నేను వెళ్ళను. అయిందేదో అయింది. కొలసింది అవు తుంది.

షమ్షీర్‌ఖాను బొడ్లోంచి చురిక లాగి "జనాబ్ అమీర్ అలే ఉస్సలామ్‌తోడు గుండెలో గుచ్చుకుంటాను. కాదంటారా ఇక్కడినుంచి దయచేయండి. తామిక్కడ ఉండడం మంచిది కాదు" అన్నాడు.

ఇంతలో ఖానుకు గుండు ఎక్కడ తగిలిందో చూచారు జనం. ప్రాణం పోలేదు. భుజానికి తగిలింది.

షమ్షీర్ : నేను విన్నవించుకుంటున్నాను. తాము దయచేయండి. ఈ వెధవకోసం తామెందుకు బదలాం అవుతారు ?

నవాబుగారు ఏమి అనుకున్నారో లేచారు. మా మనిషి వెంట వెళ్లాడు. వారు ఇంటికి వెళ్లారు. ఖానమ్ మిర్జా అలీబేగ్‌కు కబురంపింది. చాకిలోనే ఉన్నాడు. వెంటనే వచ్చాడు. ఖానమ్ అతణ్ణి చాటుగా తీసి

కెళ్ళి చెవిలో ఏమో చెప్పింది. అక్కడ్నుంచి వస్తూనే మిర్జా "దుర్మార్గుణ్ణో అవతల పారేయండి చూతాం" అన్నారు. అయినా ఖానును అవతల పారేయలేదు. భుజానికి కట్టుకట్టి డోలీ పిలిపించాం. ఈలోగా ఖానుకు కొద్దిగా తెలివి వచ్చింది. ఇంటిని గురించి అడిగితే "మురగ్‌దానా" లో ఉంటారని తెలిసింది. డోలీమీద వేసి ఇంటికి పంపించాం. మనుషులతో ఇంటిదగ్గర దింపిరాపలసించని చెప్పాం. వారు అలాగే చేశారు.

చాల రోజులదాకా సుల్తానుగారుగాని, వారి మనిషిగాని రాలేదు. చెప్పానుగా వారిపట్ల నాకు మమత కలిగింది. వారు రారని నిశ్చయించుకున్నాను. అలాగే జరిగింది. మానమర్యాదలు గల మనిషి. మొదలు వచ్చేప్పుడే మనిషితో అనేక కట్టుదిట్టాలను గురించి చెప్పిపంపారు. ఎవరూ ఉండరని మహాహుసేనీ మాట ఇచ్చింది. పొరపాటు జరిగింది. కావలి ఉంచలేదు. దుర్మార్గుడు ఖాను ఎక్కడినుంచి వచ్చాడో ఊడిపడ్డాడు. గాలిమేత కూలిపోయింది. నాలుగైదు రోజులతరవాత ఒక పెళ్ళిలో మేళం ఏర్పాటైంది. అక్కడికి సుల్తానుగారుకూడా విచ్చేశారు. కచేరీ తొమ్మిది గంటలకు మొదలైంది. సభలో ఎలా మాట్లాడ్డం? సంజ్ఞ చేసే అవకాశంకూడా లేదు. విలువైన బట్టలు ధరించిన తొమ్మిది సంవత్సరాల కుర్రాడు సుల్తానుగారిదగ్గర కూర్చొనిఉన్నాడు. మేజువాణీ పూర్తి అయింది. వేరే గదిలో బట్టలు మారుస్తున్నాను. కుర్రాడు లేచాడు. సైగ చేసి పిలిచాను. వచ్చాడు. దగ్గర కూర్చోబెట్టుకున్నాను. తాంబూలం ఇచ్చాను.

నేను: సుల్తానుగారు తెలుసా?

కుర్రాడు: ఏ సుల్తానుగారు?

నేను: పెళ్ళికొడుకు పక్కన నీతో కూర్చున్నవారు.

కుర్రాడు: వారు మా అన్నగారు. వారిని సుల్తానుగారు అనవద్దు.

నేను: పరేకాని నేనిచ్చింది వారికిస్తావా?

కుర్రాడు: కోప్పడితే?

నేను: కోప్పడరు.

కుర్రాడు: ఏమిస్తారు? తాంబూలమా?

నేను: "తాంబూలం కాదు. ఇదిగో ఈ కాగితం ఇవ్వు" అని అక్కడ పడిఉన్న కాగితం తీసి పద్యం వ్రాసి ఇచ్చాను.

వలపు వగలు పీడి సన్ను పిస్మరించితి వెన్నడో!
నేను రగిలింతు నీ నిండు సభలో నిన్ను!

కాగితం వారు చూడకుండా వారి ముందు పెట్టవలసిందని చెప్పాను. కుర్రాడు అలాగే చేశాడు. నేను తలుపుచాటుగా చూస్తున్నాను. సుల్తాను గారు కాగితం తీసి చూశారు. వారి ముఖంలో ఆలోచన వ్యక్తమైంది. మళ్ళీ కాగితం చదివారు. జేబులో పెట్టుకొని సైగచేసి షమ్షేర్‌ఖానును పిలిచారు. అతని చెవిలో ఏదో చెప్పారు. షమ్షేర్‌ఖాను మా గదిలోకి వచ్చి "మీ పత్రానికి జవాబు ఇంటికి వెళ్ళి వ్రాసిపంపుతామన్నారు" అని చెప్పాడు.

మరుసటి రోజు ఉదయం మళ్ళీ కచేరీ జరిగింది. సభలో నవాబు గారు లేరు. వారు లేని సభ రిక్తంగా కనిపించింది. పాడబుద్ధికాలేదు. కచేరీ ముగిసింతరవాత ఇంటికి వచ్చాను. షమ్షేర్‌ఖానుకోసం నిరీక్షణ. పగలు గడిచింది. సాయంకాలం అయింది. దీపాలు వెలిగాయి. అప్పుడు వచ్చాడు. నవాబుగారి పత్రం అందించాడు. అందులో ఉన్న విషయం ఇది:

హృదయంలో అణగిఉన్న అగ్నిని మీ పద్యం ప్రజ్వరిల్లజేసింది. నిన్ను ప్రేమించాను. అది నిజం. రీతులు, నియమాలు బలవత్తరం అయినవి. మీ ఇంటికి రాపడం అసంభవం. నవాబ్‌గంజ్‌లో నాకొక అన్యోన్య మిత్రుడున్నాడు. రేపు అక్కణ్ణుంచి కబురంపుతాను. మీలున్న

ప్పుడు వచ్చేయి. మనం కలుసుకొనేందుకు ఇదొక్కటే మార్గం—అదీ రాత్రి తొమ్మిది పది గంటవరకు.

ఒక్క కనుచూపుకై పడిగాపులు పడియుండి ;
దక్కించుకొంటి నీ మధుర సమాగమక్షణమ్ము !
కాని — వలపుతేనె లానుట మానివైచి
పంకర మాటల తెగనాడుకో సమయమేది ?

నాటినుంచి సుల్తానుగారు ఖాసమ్ ఇంటికి రాలేదు. వారానికి రెండు మూడు సార్లు నవాబ్‌గంజ్ బన్నెగారి ఇంటినుంచి కబురంపేవారు. అది వింత స్నేహం. అందులో సొగసుంది. అందం ఉంది. ఒకప్పుడు కవిత్వ చర్చ జరిగేది. ఒకప్పుడు నవాబు బన్నే సాహెబ్ తబలా వాయించేవారు. నేను పాడేదాన్ని. రాగం, తాళం తెలియకున్నా సుల్తానుగారుకూడా పాడేవారు. తమ గజళ్ళు తామే పాడేవారు.

చూపుల పండె మింతై అంతై ఎంతో పెరిగె !
నేను ప్రియుని చూచితి, అతడు చూచెనా చూపుల !

ఆ గోష్ఠిని తలుచుకుంటే అంతా ప్రత్యక్షంగా కనిపిస్తుంది. వేసవి రోజులు. వెన్నెల రేయి. తోటలో తెల్లని చాందినీ పరచిఉంది. బాలీసులు. విలాస సామగ్రికి కొదువలేదు. విచ్చిన మల్లెలు. రకరకాల పూలు. చమేలి పరిమళం మనసులో గుబాళిస్తూంది. నింపిఉన్న హుక్కాలు. ఏకాంత గోష్ఠి. మనసుకు నచ్చిన ముచ్చట్లు, స్వేచ్ఛ. ఆ వాతావరణంతో మనిషినే కాదు దేవుణ్ణికూడా మరిచిపోతాం. ఎంత వేగంగా గడిచిపోయినట్లుంటుంది ఆ కాలం. కాని స్మృతిపథంలో అవి జీవితాంతం బాధపెడుతుంటాయి.

మేమిరువురమూ ప్రేమించుకున్నాం. మా ఇరువురి ప్రవృత్తులూ ఒకలాంటివే. జీవితమంతా కలిసిఉన్నా విసుగులేదు. సుల్తానుగారికి కవిత్వమంటే ఆసక్తి. నాకా పిచ్చి చిన్నతనంనుంచే పట్టుకుంది. మా మన

సులు కలిసిపోయాయి. అదే ప్రేమకు కారణం కావచ్చు. కాని విధి అలాంటి మధురకాలాన్ని క్షణాలుగా మార్చి అంతం చేసింది.

ఏలపు సంత తిరిగి దోషినైతిని పో
స్వర్గమందు నీ స్మృతులె వెంటనంటి రగిలించె :

వారు మాటమాటకు పద్యం చదివేవారు. నేను పద్యంతోనే జవాబిచ్చే దాన్ని. నాతో కలిసిపోయినంతగా సుల్తానుగారు ఎవరితోనూ కలిసి పోలేదు. అదే మా ప్రేమకు కారణం కావచ్చు. కాని దైవం బలీయం అయింది. అలాంటి సమావేశాలన్నింటినీ ఇట్టే భగ్నంచేస్తుంది.

నిండు పున్నమిరేయి నింగిని చూచి నిట్టూర్చితి
ఎన్నెన్ని వలపు తీయనిరేలు చెదిరిపోయినవి :

రుస్వా : అదంతా నిజమే కాని మీరు పాపం పెట్టింతరవాల భగ్నమై పోయి ఉండాల్నే !

ఉమ్రావ్ : వాహ్ ఖుర్జాగారూ ! అయితే వారికి నేను శత్రువునా ?

రుస్వా : ఆ మాట అనలేను గాని తప్ప పాదం పడినచోటల్లా శూన్య మయింది !

ఉమ్రావ్ : మీ ఇష్టం మిచ్చినట్లనుకోండి. ఈ విషయం తెలిసిఉంటే నా కథ వినిపించేదాన్నే కాదు. తప్పయింది క్షమించండి.

రుస్వా : తప్పు. జీవితంలో మీరు చేసిన పని అదొక్కటే. మంచైనా చెడుఅయినా దానితోనే మీ పేరు లోకంలో నిలిచిపోతుంది. అదలా ఉండనివ్వండి. ఆ గజలులోని రెండు మూడు చరణాలు చదవండి.

ఉమ్రావ్ : మీ పరిహాసం బాగుంది.

రుస్వా : బాగుండక : సరే గజల్ వినిపించండి.

ఉర్మూవ్ : మంచిది వినండి. ఆదిచరణాలు, తరవాత కొన్ని జ్ఞాపకం ఉన్నాయి.

మనోవ్యధ దుఃఖనిశలు గడువ తోడ్పడె
వలపు విస్తరించుకొలది చింతలు చిన్నవయ్యె :
కురులు విప్పి శోకమూర్తి యసనొప్పె ఆమె :
కాంక్షలెల్ల ఒకటొకటి శోకనీరధి మున్గె :
అపశకునాలు మొదలె విరహమందు తోచె,
పలపు కలయక ముందె చెదరె చెలిమి తీవె :

8

ఆ కాలంలోనే జాఫరలీఖాను కొలువుంచుకున్నారు. వారి వయసు సుమారు 70 ఏండ్లు. నోట్లో ఒక్క పన్నుగాని, తలమీద ఒక్క వెంట్రుక కానీ లేదు. నడుము వంగిపోయింది. అయినా ప్రేమవ్యవహారంలో దక్షుణ్ణి అనుకునేవా డతడు. అతని వదులు అంగరఖా, పైజమా, టోపీ మరువలేను.

ఆ వయసులోను, ఆ స్థితిలోను వేశ్యను ఉంచుకోవాల్సిన అవసరం ఏమిటి అనుకోవచ్చు మీరు. అది ఆ కాలపు ఫేషను. వేశ్యలేని అమీరు గాని, జాగీర్దారుగాని ఉండేవాడు కాడు. తమ వైభవానికి తగిన ఇతర సామగ్రితోపాటు నవాబుల దర్బారులలో స్వస్తిచెప్పే ఇతరుల్లో ఒక వేశ్య కూడ ఉండేది. ఆమెకు నెలకు డెబ్బయి అయిదు రూపాయాల జీతం. గంట రెండు గంటల సాహచర్యం తరవాత వెళ్ళిపోయేది. ఈ నవాబు ముసలివాడు. తొమ్మిది గంటల తరవాత దివాన్‌ఖానా (కొలువుకూటమి) లో కూర్చోలేకపోయేవారు. పొరపాటున ఎన్నడైనా ఆలస్యం అయితే దాది వచ్చి వారిని తీసికెళ్ళేది. నవాబుగారి తల్లి ఇంకా జీవించిఉన్నారు. అయి దేండ్ల కుర్రాడిలా భయపడేవారు తల్లికి. భార్య అంటే ఎంతో ప్రేమ. నశరాత్రము, మొహర్రంలో తప్ప ఇతర రాత్రులలో వేరుగా పడుకునే వారు కారు.

మీరు నవ్వుతారుగాని సన్నడిగితే అతడు ప్రేమించతగినవాడే. ఆ వార్ధక్యంలోకూడా విరహగీతం పాడితే గుండె నిండినట్లయ్యేది.

సంగీతంలో వారికి ప్రావీణ్యం ఉండేది. వారి ముందు పాట పాడే ధైర్యం ఎవరికీ లేదు. మంచి మంచి సంగీత విద్వాంసులను నిలదీశారు. పట్టాపొందిన సంతాప సంగీత విద్వాంసునిలాంటి ప్రజ్ఞ వారిది. సంతాప

గీతాలంటే ఎంతో ఇష్టం వారికి. వారి కొలువులో ఉండి వందల సంతాప గీతాలు నేర్చుకున్నాను. నా కీర్తి చూరచూరాలకు వ్యాపించింది.

వేశ్యలంతా మొహర్రం (పీరుల) పండుగ చేసేవారు. కొని ఖానమ్ అందరికంటే అట్టహాసంగా చేసేవారు. ఇమామ్ బాడా (మఠము) గాజు మొగ్గలతో అలంకరించబడేది. మొహర్రం పది రాత్రులు సభలు జరిగేవి. పదవరోజు వందలమంది ఉపవాసాలుండేవారు. నలభై రోజులవరకు ప్రతి లక్ష్మీవారము సమావేశం జరిగేది.

సంతాప గీతాల్లో నాదే ఖ్యాతి. మహా మహా సంతాప సంగీతజ్ఞులు నా ముందు నోరు కదపలేకపోయేవారు. ఈ సంతాపగీత పాండిత్యంవల్లనే నాకు నవాబు మలికా కిషోర్ రాజప్రాసాదంలోకి ప్రవేశం లభించింది. జహాపనా స్వయంగా నన్ను పొగిడారు. రాచ బొక్కసంనుంచి నాకు ప్రతి మొహర్రంలో చాల చాల బహుమతులు లభించేవి.

(మొహర్రం పండుగలో షియాలు మనుషులను పెట్టి ఏడిపిస్తారు.) ఏడ్పుకత్తెలలోకూడా నా పేరు ఉండేది. రాత్రికి ఇమామ్ బాడాలో శోకం అయిపోయింతరవాత ప్రాసాదానికి వెళ్ళేదాన్ని. రాత్రి రెండు గంటలకు అక్కడినుంచి రావడం.

బిస్మిల్లా మిస్సీ జరిగినప్పుడు నవాబు ఛబ్బన్‌గారి బాబాయి తీర్థ యాత్రలకు వెళ్ళారు. ఆరు నెలలతరవాత కర్బలానుంచి విచ్చేశారు. వారి అమ్మాయితో నవాబుగారికి ప్రదానం జరిగింది. బిస్మిల్లాజాన్ వారి ఇంట్లో తిష్ఠవేసింది. అబ్బాయిగారు పెళ్లి నిరాకరించారు. కాని ఈ నవాబు గారి ఇష్టంతో ఎవరికే పని? అది రాజుల కాలం. అమ్మాయి ఒకరిపై పోయింది. నవాబు మాటలను బాబాయి పట్టించుకోలేదు. లెక్కచేయ లేదు. ఒకనాటి రాత్రి నవాబు ఇంటికి పచ్చారు. బిస్మిల్లా నవాబు ఒడిలో కూర్చునిఉంది. ఆ రాత్రి బిస్మిల్లా వెంట నేనూ వెళ్ళాను.

నవాబుకు ఎదురుగా కూర్చొని పాడుతున్నాను. నవాబుగారు తంబూరా మీటుతున్నారు. నవాబుగారి అంతరంగిక మిత్రుడు దిలేర్

హుసేను తబలా వాయిస్తున్నాడు. ఇంతలో వార్తాహరుడు పెద్ద నవాబు గారు (నవాబుగారి బావాయి) విజయం చేస్తున్నారని కబురు తెచ్చాడు. వస్తే అంతఃపురంలో బేగమ్ (నవాబు తల్లి) గారి దగ్గరికి వెళ్తారనుకున్నారు నవాబు. మేమూ అదే అనుకున్నాం. కాని వారు దీవాన్‌ఖానాలోనికి వొచ్చుకొనివచ్చారు. చూస్తే ఏముంది. గోష్ఠి. మండిపోయారు. వారి రాకతో పాట నిలిచిపోయింది. నవాబుగారు లేచి నిలుచున్నారు.

పెద్ద నవాబు: సరి. మీ విసయవిధేయతలు అలా ఉండనివ్వండి. తమతో ఒక విషయం విన్నవించాలని వచ్చాం. కాకుంటే మీ భోగ విలాసాలకు అంతరాయం కలిగించేవారం కాము.

నవాబు: శలవివ్వండి.

పెద్ద నవాబు: "మీది ఇంకా చిన్నతనం. మీకు తెలియదు. నా సోదరుడు యశశ్శరీరుడు నవాబ్ మీర్ అహమదీఖాను కీర్తిశేషురాలైన తల్లికి ముందే గతించారు. అందువలన మీరు తల్లికి ముద్దుబిడ్డలు. ప్రస్తుతం తమ హక్కు భుక్తంలోఉన్న ఈ ఆస్తిమీద మీకు ఏమీ అధికారం లేదు. కీర్తిశేషురాలైన తల్లిగారు మిమ్ము పుత్రునిగా అంగీకరించిన మాట వాస్తవం. ఆవిడ గతించేప్పుడు ఆస్తి మీ పేరున పెట్టింది. అయినా ప్రయోజనం లేదు. ఆవిడ మీపేర పెట్టినా, పెట్టకున్నా ఆస్తిలో మూడవభాగం మీకు చెందుతుంది. జనులు చెప్పేదాన్నిబట్టి, నేను విన్నదానినిబట్టి తాము మూడవ భాగంకంటే ఎక్కువే ఖర్చుచేశారు. మూడవభాగమే కాదు, మిగతా మీరు ఖర్చుచేసినదాన్నిగురించికూడా పట్టించుకోము. ఎంచాతంటే మీతో రక్తసంబంధం ఉంది." ఆతరవాత పెద్ద నవాబుగారి కండ్లు చింతనిప్పులైనాయి. అయినా కోపాన్ని దిగమింగారు. "ఈ ఆస్తి మీద కలకాలం మీ హక్కే ఉండేది. మా ఖర్చులకు మాత్రం జాగ్రత్తపడేవాళ్ళం. ఆ ఆస్తికికూడా తామే వారసులయ్యేవారు. మీ ప్రవర్తన చూచి ఈ ఆస్తినుండి బేదఖలు చేయాల్సివస్తున్నది. పెద్దలు ఆర్జించిన ఆస్తి ఇలా నాశనంచేయడానికి కాదు. నావెంట

మున్సపుట్టాలా మనుషులున్నారు. వారు ఈ ఇల్లు ఖాళీచేయిస్తారు. తాము తమ సహచరులతోనూ, మిత్రులతోనూ దయచేయండి.''

నవాబు: అయితే నాకు ఈ ఆస్తిలో ఏమీ హక్కులేదా?

పెద్ద నవాబు: జీ నహీ, లేదండీ.

నవాబు: మూడో భాగానికి హక్కుందిగా?

పెద్ద నవాబు: అది ఎన్నడో తీసుకున్నారు. రావాలనుకుంటే న్యాయస్థానానికి వెళ్ళండి. నాదగ్గర మీది ఒక్క పైసా లేదు.

నవాబు: అయితే తల్లిగారినికూడా వెంట తీసికెళ్తాను.

పెద్ద నవాబు: వారు మిమ్మల్ని పదిలేశారు. నాతో కర్బలా ఒస్తున్నారు.

నవాబు: అయితే నేను ఎక్కడికి వెళ్లేది?

పెద్ద నవాబు: మాకేం తెలుసు? మీ సహచరులు, నౌకరులు, ప్రియురాళ్ళు ఉన్నారు. వారి నడగండి.

నవాబు: అయితే నా బట్టలు, సామాను ఇచ్చేయ్యండి.

పెద్ద నవాబు: ఈ ఇంట్లో మీ సామగ్రితని, బట్టలుగాని లేవు.

తరవాత మున్సపుట్టాలా మనుషులు దీవాన్‌ఖానాలోకి వచ్చారు. నవాబుగారిని సపరివారంగా బయటికి పంపించేశారు.

మేము ఇంటినుంచి వెళ్ళగానే, డోలీలు అడ్డెకు తీసుకొని చౌకుకు వెళ్ళిపోయాం. నవాబు, అతని పరివారం ఎటు వెళ్ళారో భగవంతునికే తెలియాలి.

నవాబు పరివారంలోనివారంతా ఎవరి దారి వారు చూచుకున్నారని విన్నాం. మక్దూమ్ బక్ష్ నవాబు తండ్రికి పాత నౌకరు. పనికిరానివాడని

నవాబుగారు అతన్ని కొలుపునుంచి తీసేశారు. దోవలో అతడు కలిశాడు. నవాబు పరిస్థితి తెలుసుకొని తన ఇంటికి తీసికెళ్ళాడు.

నవాబుగారి ఇంటినుంచి వచ్చిన రాత్రి బిస్మిల్లా గదిలో గోష్ఠి జరిగింది. మియాఁహస్నూ నవాబుగారికి అంతరంగికుడు, సహచరుడు, మిత్రుడు, ప్రాణస్నేహితుడు, నవాబు స్వేదబిందువు రాలిసచోట రక్తం కురిపించగల ఆప్తుడు గోష్ఠికి వచ్చాడు. కొత్తేం కాదు. నవాబుగారి చాటుగా అప్పుడప్పుడూ వస్తూనేఉండేవాడు. ఇవాళ బహిరంగంగా వచ్చి దర్జా వెళ్ళబోస్తూ కూర్చున్నాడు. బిస్మిల్లాజాన్‌పైద సర్వాధికారాలు అతనికే ఉన్నట్లు ప్రవర్తించాడు. కొలుపు ఉంచుకోవడాన్ని గురించి మాటలు సాగాయి.

హస్నూ: చూడు బిస్మిల్లాజాన్, ఇక నవాబుమీద ఆశ పెట్టుకోకు. అన్నమాట జవదాటేవాణ్ణి కాను. ఒప్పుకున్నది ఇస్తాను. పేద వాణ్ణి. నవాబు ఇచ్చినంత ఇవ్వలేను. సగంకూడా సాధ్యపడదు. కాని ఏదోవిధంగా సంతోషపెడ్తాను.

బిస్మిల్లా: పేదవాడివా? నవాబు ధనమంతా కొల్లగొట్టి ఇంట్లో పోసుకున్నానని చెప్పవు! పేదరికం పల్లెస్తావూ? ఇలాంటి పేదవాళ్ళను కోస్తే కనీసం మణుగు కొవ్వు ఉంటుంది.

హస్నూ: హి....హి. అలా అనకు. ఆ నవాబుదగ్గర ఉన్నదేమిటి ఇల్లు నింపుకోవడానికి? నా తల్లి ఆస్తి లేమా?

బిస్మిల్లా: ఒహోహో ముసాఫర్జుందా, నవాబు సర్టరాజ్ అంతఃపురంలోని దాసీకా?

హస్నూ: (ఉలికిపడి) అయితేనేం నాలుగు పేల జవహరి ఇచ్చి పోయింది.

బిస్మిల్లా: అది కాస్తా సంగ్రహించి నీ పెళ్ళాం మిండనితో లేచిపోయిందిగా? నీకు మిగిలిందేమిటి? నా ముందా మీసాలు మెలెయ్యడం?

హస్నూ : మా నాన్నగారికేం తక్కువ ?

బిస్మిల్లా : మీ నాన్నా ! నవాబు హసనలీఖాన్‌దగ్గర పిట్టలు పట్టేవాడు.

హస్నూ : కోళ్ళ పందెగాళ్ళలో.

బిస్మిల్లా : కోడి పందెగాడా ?

హస్నూ : పూరేళ్ళు పట్టేవాడు.

బిస్మిల్లా : అయినా పిట్టలు పట్టేవాడేగా ?

హస్నూ : హాస్యంగా మాట్లాడుతున్నారు.

బిస్మిల్లా : కాదు. ఉన్నమాటే అంటున్నాను. అందుకే అందరికీ చెడ్డ చాస్నయాను. నీ కొంచెపుదనం చూచి పండిపోయాను. అప్పుడప్పుడూ ఏస్తూనేఉన్నావు. నేను అడ్డుపెట్టానా ? ఈరోజే నవాబుకు ఆ గతి పట్టింది. ఈరోజే, అదీ నా ముఖాన కొలుపుంచుకుంటానని వచ్చావూ ! చాస్త తెలివి తెచ్చుకో. నువ్వేమి, కొలువుంచుకోవడం ఏమి ? నెల రెండు నెలలు ఉంచుకుందామనుకుంటున్నావు. అంతేనా ?

హస్నూ : ఆరు నెలల డబ్బు జమకట్టేస్తాను.

బిస్మిల్లా : నోటితోనా :

హస్నూ : ఇదిగో చూడు (బంగారపు కడియాలు చొల్లోంచి తీసి) వీటికు ఎంత ఖరీదు ఉంటుందంటారు ?

బిస్మిల్లా : "ఏదీ ఇలా తే" అని కడియాలు తీసి చేతులకు వేసుకొని, ఛస్తామల్ కొడుక్కు చూపిస్తాను. ఎవరు చేశారోగాని మంచిగా చేశారు. ఇక మీరు వేంచేయండి. ఛట్టన్ అక్కు పిలుస్తూంది. ఉండలేను. రేపు ఇదే సమయానికి వచ్చేయండి.

హస్నూ : కడియాలు ?

బిస్మిల్లా : యా అల్లా ! మేమేం దొంగలమా ? నమిలి ముంగేస్తామా ?
సాదా గాజులున్నాయి చేతికి. అమ్మను కడియాలు కావాలని
అడుగుతాను. ఎలాంటివి ? అంటుంది. ఇదిగో ఇలాంటివి అని
చూపిస్తాను. రేపు తీసికెళ్ళు.

హస్నూ : ఇచ్చేయండి. నావి కావు. నాచే అయితే మీరు అడగడమూ
నేను కాదనడమూనా ?

బిస్మిల్లా : అయితే మీ తల్లిగారిచేమో ! ఆవిడ పోయింతరవాత కూడా
మీవి కాలేదా ?

హస్నూ : చూపించాను. అంతే. సరుకు నాది కాదు.

బిస్మిల్లా : నాకు తెలియదస్మట్లు. ఆ రోజు కుమిపెట్టడానికి నవాబు
ఇచ్చిన కడియాలు కావూ ఇవి ? నా ముందే కదా ఇచ్చింది !

హస్నూ : ఆఁ. ఆఁ. అదెప్పుడు ?

బిస్మిల్లా : "ఉర్రూపే అక్క కచేరీ కావాలన్నాడు నవాబు. పూర్తి
వంద కావాలంది అక్క. నవాబుదగ్గర డబ్బులేకుండె. నా ముందే
పెట్టె తెరిచి ఈ కడియాలు విసిరాడు" అని, "చూచావా అక్కా
ఇవే కావూ ఆ కడియాలు ?" అని నన్ను అడిగింది.

నేను : నన్నెందుకు అడుగుతావు ? నువ్వేం అబద్ధాలు చెప్పితావా ?

బిస్మిల్లా : అదిగో తిరాలు తిన్నాడు. ఇది నవాబుని తెలిసిపోయింది.
ఇక తిరిగి రాదు.

హస్నూ : బాగుంది. మేమిచ్చిన డబ్బు ?

బిస్మిల్లా : డబ్బెక్కడుంచి వచ్చింది ? అదీ నవాబు సొమ్మేగా !

హస్నూ : బాపుంది. సాహుకారుదగ్గర వడ్డీకి తెచ్చిఇస్తేనూ ?

బిస్మిల్లా : అయితే సాహుకారునే పంపించండి. ముకెందుకు శ్రమ. వారికి ముట్టచెప్పుతాం. తాము దయచేయవచ్చు.

హస్నూ : కతియాలు తీసుకోకుండా కదలను.

బిస్మిల్లా : నే నివ్వను.

హస్నూ : అయితే దౌర్జన్యమా ?

బిస్మిల్లా : దౌర్జన్యమే. మెదలకుండా జారుకోండి.

హస్నూ : సరే. ఉండనివ్వండి. రేపే ఇవ్వండి.

బిస్మిల్లా : "రేపటి సంగతి చూతాం" తీవ్రంగా అనేసింది. హస్నూ మెదలకుండా వెళ్ళిపోవాల్సివచ్చింది.

నవాబు చాచాయి ఛబ్బన్‌గారు నౌకర్లద్వారా లెక్కలు సరిచూపించారు. సరుకులు ఎవరెవరి మారీఫ్‌తున ఉన్నాయో అవి విడిపించారు. కడియాలనుగురించి హస్నూను అడిగితే అది తనద్వారా కుదుపెట్టబడలేదని స్పష్టంగా చెప్పేశాడు. అందుకే హస్నూమీయాకు బుగులు.

హస్నూ వెళ్ళిపోయినతరవాత బిస్మిల్లా నాతో అన్నది "చూచావా అక్కా : వీడు పుట్టి తుచ్ఛుడు. నవాబు ఇల్లంతా గుల్లచేశాడు. ఈ దొంగను పట్టడానికి అవకాశంకోసం ఎదురుచూస్తున్నా. ఇప్పుడు దొరికాడు. ఇంక ఈ కడియాలు ఇస్తానా ? ఏం చేస్తాడు ? అసలే దొంగ సొమ్ము.

నేను : ఇప్పనే ఇవ్వపద్దు. ఇస్తే నవాబుకు ఇవ్వు. మేలు చేసినట్లు అవుతుంది.

బిస్మిల్లా : నవాబుకుకూడా ఇవ్వను. అక్కా : పదకొండుపందల జత రెండుపందల పాతికకు కొట్టేశాడు. ఆ రెండుపందల పాతిక పారేస్తాను. కాకుంటే పది, ఇరవై ఏడ్డీ అవుతుంది.

నేను : సాహుకారు ఎందుకలా చేశాడు.

బిస్మిల్లా : సాహుకారు లేడు. గీపుకారు లేడు. వీడే డబ్బిచ్చాడు. పెద్ద నవాబు అడిగితే చొంకాడు. పరేమన్నా అంటే తాటా చూస్తాడు.

ఇంతలో నవాబు వచ్చారు. ఒంటరిగా కాలినడకన. ముఖం ఉదాసీనంగా ఉంది. కళ్ళలో నీరు నిండిఉంది. ఆ తీవి లేదు. ఆ దర్పం లేదు. ఆ గౌరవం లేదు. మర్యాద లేదు. వచ్చి మౌనంగా కూర్చున్నారు.

వాస్తవానికి నా కళ్ళకు నీళ్ళు వచ్చాయి. నిగ్రహించాను. హాహా బిస్మిల్లా బోగందంటే అలా ఎండాలి. రాపిడం రాపిడమే కడియాల కథ మొదలుపెట్టింది.

బిస్మిల్లా : నవాబ్ ! చూడు ఆ రోజు కుదువపెట్టడానికి మాస్టాకు ఇచ్చిన కడియాలే కాదూ ఇవి ?

నవాబు : అవును. అవే. కాని కుదువపెట్టలేదని నీళ్ళాడే ?

బిస్మిల్లా : ఎంతకు పెట్టారు ?

నవాబు : గుర్తులేదు. బహుశా రెండువందల యాభైకో, రెండువందల పాతికకో అయిఉండవచ్చు.

బిస్మిల్లా : వడ్డీ ఎంత ?

నవాబు : వడ్డీ విషయం ఆలోచించిం చెపెడు ? కుదువకు పోయింది. విడిపించే గతి వస్తేగా వడ్డీ లెక్కలు.

బిస్మిల్లా : అయితే నేను తీసుకోనా ?

నవాబు : తీసుకో.

బిస్మిల్లా : పేరు ఊరు అంటే హాస్మాని మియాగారు తాణాకు పంపుతాను.

నవాబు : ఎద్దు. నా తోడు. అతడు "సయ్యదు" (మహమ్మదీయులలో ఒక తెగ)

బిస్మిల్లా : వాడు సయ్యదా ! తండ్రి ఎవడో తెలియదూ ?

నవాబు : ఏమైనా కానీ. అతడు చెప్పుకునేది అది.

నవాబు ధైర్యాన్ని మనసులోనే మెచ్చుకున్నాను. ఎంత ఔదార్యం ? ఎంతైనా నవాబుల సంప్రదాయం !

ఎంత కఠినురాలు బిస్మిల్లా ! భట్టున్ పిలుస్తూందనే మిషతో నవాబును త్వరగా పంపించేసింది. ఎవరికి మాట ఇచ్చిందో ఆ భగవంతునికే తెలియాలి.

తరవాత రెండు మూడు రోజులకు నేను ఖానమ్మదగ్గర కూర్చుని ఉన్నాను. ఒక ముసలిది ఎచ్చి ఏంగి ఖానమ్‌కు సలాం చేసింది. ఖానమ్ కూర్చోబెట్టలనించని సంజ్ఞ చేసింది. కూర్చుంది.

ఖానమ్ : ఎక్కణ్ణుంచి వచ్చావు ?

ముసలిది : ఎక్కడినుంచి వచ్చింది ఏం చెప్పను ? ఇక్కడ ఎవరూ లేరు కదా ?

ఖానమ్ : అవ్వా. ఇక్కడ డెబ్బున్నారు. నేనున్నాను. నువ్వున్నావు. ఇది చిన్నపిల్ల. అర్థం చేసుకునేంత శక్తిలేదు. చెప్పు.

ముసలిది : నిన్ను నవాబ్ ఫక్రున్నిసా బేగమ్ పంపారు.

ఖానమ్ : ఎవరు ? ఫక్రున్నిసా బేగంగారా ?

ముసలిది : నీకు తెలీదా ? నవాబు భబ్బన్‌గారి.....

ఖానమ్ : అర్థమైంది చెప్పు.

ముసలిది : నన్ను బేగమ్‌గారు పంపారు. బిస్మిల్లాజాన్ తల్లిగారు మీరేనా ?

ఖానమ్ : అవును. సంగతేమిటి ?

ముసలిది : బేగంగారు ఇలా చెప్పారు " ఛబ్బన్ నాకు ఏకైక పుత్రుడు. నాకు అతడంటే ప్రాణం. తండ్రికూడా ప్రాణాలిచ్చేవాడు. బాబాయి కూడా శత్రువు కాడు. తన బిడ్డలా చూసుకుంటాడు. వారికి ఒక్కతే కూతురు. ఛబ్బన్‌తో ప్రదానం జరిగింది. ఛబ్బన్ పెండ్లిచేసుకోసన్నాడు. దాంతో మండిపోయారు. నేనూ జోక్యం కలిగించుకోలేదు. బెదిరించడానికే ఇదంతా చేసింది. ఆ అమ్మాయి జీవితాంతం కొలువ్వంటుంది. అబ్బాయి ఇచ్చే జీతంకంటే పది ఎక్కువ ఇస్తాను. అతణ్ణి పెళ్లికి ఒప్పించండి. ఈ మాత్రం మేలుచేస్తే ఆస్తి అంతా అతనిదే అవుతుంది. ఈ ఇల్లు పాడుపడకుండా మాత్రం చూడండి. ఇంచుమించు మీకూ మాకూ మేలు కలుగుతుంది. తరవాత మీ ఇష్టం."

ఖానమే : బేగమ్‌గారికి నా తరపున సలాములు చెప్పి ఇలా విన్నవించు. "అల్లా తలచుకుంటే అంతా తాము తలపెట్టినట్లే జరుగుతుంది. నేను జీవితాంతం తమ దాసీని. ఏమాత్రం విరుద్ధంగా ప్రవర్తించను. సహ్యండి."

ముసలిది : ఈ విషయం ఛబ్బన్‌కు తెలియరాదని బేగంగారు అన్నారు. మంకు మనిషి. తెలిస్తే ఒప్పుకోడు.

ఖానమే : ఎంత కంత ధైర్యం ? (నవ్వు చూచి) ఎంతపనిచేసా పొక్కరాదు.

తరవాత ముసలిది ఖానమేను వేరుగా తీసికెళ్ళి ఏదో గుసగుస చెప్పింది. నేను వినలేదు. కాని ముసలిది వెళ్ళిపోయేప్పుడు ఖానమే "మేము ఎంతో కాలంనుండి మీ ఉప్పు తింటున్నాం. దీని అవసరం ఏమొచ్చింది అని బేగంగారికి విన్నవించు" అనడం విన్నాను.

పృచ్ఛకురాలు వెళ్ళిపోయింతరవాత ఖానమే బిస్మిల్లాను పిలిపించింది. చెవిలో ఏదో మంత్రం ఊదింది. మరుసటిసారి నవాబుగారు విచ్చేసినప్పుడు కొలువుకూటంలోకూడా జరుగనంటటి గొడవమర్యాదలు జరిగాయి నవాబుకు.

నవాబుగారు కూర్చున్నారు. నేనూ అక్కడే ఉన్నాను. నవాబు గారు, బిస్మిల్లా సంభాషణలోకి దిగారు. ఇంతలో బిస్మిల్లా గది గుమ్మం దగ్గర నుంచొని ఖాసమ్‌గారు "మేము రావచ్చా?" అని అడిగింది. బిస్మిల్లా నవాబుతో "కొంచెం జరిగి కూర్చోండి, అమ్మ ఏస్తూంది" అని ఖాసమ్‌తో "రండి" అన్నది.

ఖానమ్ గదిలో ప్రవేశించి మూడుసార్లు సలాములు చేసింది. ఇంత వినయంగా ఖానమ్ సలాము చేయడం నేను అంతకుముందు ఎన్నడూ చూడలేదు.

ఖాసమ్: సర్కారు శరీరం ఎలా ఉంది?

నవాబు: (తల ఎంచి) అల్హాదులిల్లా.

ఖానమ్: అల్లా ఆనందంగా ఉంచుగాక. మీ సంపద వేయిరెట్లు పెరగాలని ప్రార్థించేవాళ్ళమే. మేము ఎంతకంతే ఉంటాం. మళ్లీ మీ ముందు చేయి చాచఏలసినవాళ్ళమే. అల్లా తమను అమీరును చేశాడు. ప్రస్తుతం తమవద్దకు ఒక విన్నపంతో వచ్చాను. అల్లా చయవల్ల బిస్మిల్లా మీవద్ద సంవత్సరంనుంచి కొలువుచేస్తూంది. అయినా ఎప్పుడూ తమకు శ్రమ ఇవ్వలేదు. హుజూర్‌కు సలాము చేయడానికి వచ్చే అవకాశం ఏర్పడలేదు. ప్రస్తుతం అలాంటి అవసరం వచ్చింది. వచ్చాను. మన్నించాలి.

ఖాసమ్ మాట్లాడుతుంటే అర్థంకాక బిస్మిల్లా ఆవిడ ముఖం చూస్తూ ఉండిపోయింది. ఆ మాటల ఆంతర్యం కొంతవరకు నాకు అర్థం అయింది. నవాబు పరిస్థితి అగమ్యంగా ఉంది. ముఖంమీద క్షణానికి ఒక రంగు మారుతూంది. కళ్ళు చెమ్మగిల్లుతున్నాయి. అయినా మౌనంగా కూర్చున్నారు.

ఖాసమ్: అయితే విన్నవించనా?

నవాబు: (కష్టంగా) చెప్పండి.

ఖానమ్ : (నాతో) కాస్త బువాహుసేనీని పిలుపు.

నేను వెళ్ళి బువాహుసేనీని పిలిచి వచ్చాను.

ఖానమ్ : (బువాహుసేనీతో) ఆ శాలువల జత తీసుకురా. అవే నిన్న అమ్మకానికి ఇచ్చినవి.

"అమ్మకానికి ఇచ్చినవి" అనే పదం పిడుగులా పడింది నవాబు మీద. అయినా స్థైర్యంగా కూర్చున్నారు. బువాహుసేనీ శాలువలు తెచ్చింది. జరీపని చేసినవి. అలాంటివి తరచుగా కనిపించవు.

ఖానమ్ : (శాలువలు నవాబుకు చూపి) ఇవి నిన్న అమ్మకానికి ఇచ్చాయి. వర్తకుడు రెండు వేలు అంటున్నాడు. పదిహేను వందలవరకు కొనేవాళ్ళు సిద్ధంగా ఉన్నారు. అతడు ఇవ్వడంలేదు. నా కంటికి పదిహేడు వద్దినిమిది వందలు చేస్తుందనిపిస్తూంది. సర్కారు దయ తలచినట్లయితే ఈ ముసలితనంలో ఒక శాలువ కప్పుకుంటాను.

నవాబు మౌనంగా కూర్చున్నారు. బిస్మిల్లా ఏదో చెప్పబోతుండగానే ఖానమ్ "ఆగు పిల్లా. నువ్వు మధ్యన రాకు. రోజూ కోరికలు కోరుతూనే ఉంటావు. నాది ఒక్కటే కోరిక.

ఖానమ్ : ప్రభువులు మాట్లాడ్డంలేదు. శలవివ్వండి. మౌనంతో ఈ దాసీకి తృప్తి కలుగదు. శలవివ్వండి అవునని, కాకుంటే కాదని. నా మనసులోని కోరిక మూరమన్నా అవుతుంది.

అప్పటికీ నవాబు పలుకలేదు.

ఖానమ్ : హుజూర్! జవాబివ్వండి. నే నెంత? నా అంతస్తెంత? బజారుదాన్ని. తమలాంటి వాళ్ళు ఇచ్చిన గౌరవమే. ఈ పిల్లల ముందు ముసలిదాన్ని పంచించకండి.

నవాబు కళ్ళు చెమ్మగిల్లాయి. "ఖానమ్‌గారు! శాలువ ఒక లెక్క కాదు. కాని నా పరిస్థితి మీకు తెలియనట్లుంది. బిస్మిల్లాజాన్ ఏమీ చెప్పలేదా? ఉమ్రావ్‌జాన్‌కూడా ఆ రోజు అక్కడే ఉంది!" అన్నారు.

ఖానమె: నాకు ఎఁరూా ఏమీ చెప్పలేదు. ఏమి? క్షేమమేగా?

బిస్మిల్లా మళ్ళీ ఏమో చెప్పబోతే ఖానమె కనుసైగ చేసింది. ఆమె మాట మింగి ఇటూ అటూ చూచింది.

నవాబు: ప్రస్తుతం మేము మీ కోరికతీర్చే స్థితిలో లేము.

ఖానమె: "మీ పగవాళ్ళు ఆ స్థితిలో లేకపోవాలి! రోజూ అదీ ఇదీ కావాలనే తుచ్ఛురాలిని కాను. కావాలన్నా పెద్దన్నా బిస్మిల్లాకు తగు! నేను ముసలిముండను. నా కోరిక ఎంత నే నెంత?" అని ఒక నిట్టూర్పు ఎడిచి, "నా రాత ఇలా ఉంది. పెద్దపెద్ద అమీర్లు కాస్త గుడ్డపీలికకోసం ముఖం చాటుచేస్తున్నారు."

ఖానమె మాట్లాడుతున్న ఒక్కొక్క మాట నవాబు గుండెలో ఒక్కొక్క బాణంలా గుచ్చుకుంటూండడం నేను గమనిస్తూనేఉన్నాను.

నవాబు: మీ అర్హత విషయం కాదు! మీ కోరిక తీర్చడానికి నిజానికి నా పరిస్థితి దావుండలేదు.

తరవాత కాను ఆ స్థితికి రావడానికి గల కారణం సంగ్రహంగా చెప్పారు.

ఖానమె: ఈ వెధవ కోరిక తీర్చే అర్హతలేనప్పుడు ఈ దాసీదాని కొంపకు రావలసిన అవసరం ఏముంది? హుజూర్! చావుకుకూడా నాలుగు పైసలు కావాలి. బోగంది ఎవరి పెళ్లాం? అనే సామెత వినలేదా సర్కార్. మొహమాటానికి పోతే మా కడుపెలా నిండాలి? ఆఁ. అలా ఒస్తానంటారా మీ ఇల్లు కాదనను. కాని మీ మానమర్యాదల విషయం గుర్తుండాలి.

ఆ మాట లని వెంటనే గదిలోంచి వెళ్ళిపోయింది.

నవాబు: "వాస్తవంగానే తప్పుచేశాను. ఇకముందు రాను" అని లేస్తుండగానే బిస్మిల్లా చేయిపట్టి కూర్చోబెట్టింది.

బిస్మిల్లా : సరి. ఈ కడియాల జత విషయం ఏమంటారు ?

నవాబు : (కొత్త పరుషంగా) " నాకు తెలీదు " అన్నారు.

బిస్మిల్లా : అరే వాహ్. కోపమే వచ్చిందే. వెళ్ళే దెక్కడికి ? ఉండండి.

నవాబు : కాదు బిస్మిల్లాజాన్. వెళ్ళనీ. ఆపకు. రావడం నాదే తప్పు. మంచిరోజులు వస్తే చూద్దాం. అయినా ఇంక మంచిరోజు లేమొస్తాయిలే.

బిస్మిల్లా : ఊహూఁ. వెళ్ళనివ్వను.

నవాబు : మీ అమ్మతో చెప్పుదెబ్బలు తినిపించాలని ఉందా ?

బిస్మిల్లా : నిజమే ఉమ్రావ్ అక్కా ! ఏమైందీ ముసలిదాని కివ్వాళ ? ఎన్నో సంవత్సరాలనుంచి నా గదిలోకి తొంగైనా చూడలేదు. ఇవ్వాళే వచ్చింది. ప్రళయం తెచ్చింది. అమ్మకు కోపం రానీ, ఏమైనా కానీ నేను నవాబును విడుపనబ్బా ! ఇవ్వాళ వారికేం లేదు. రేపు వస్తుంది. మరీ ఏం చేస్తున్నామా ? ఎంతైనా నవాబు కదా ! వేల రూపాయాలు వచ్చాయి వారిదగ్గరినుంచి. ఇప్పుడు గడ్డుకాలం వచ్చిందనుకో. అంతమాత్రంతో ఇంటినుంచి వెళ్ళగొట్టటమేనా ? వీల్లేదమ్మా ! అక్కా ! అమ్మ మరీ బలవంతం చేసిందనుకో (నవాబు చేయిపట్టుకొని) లేచిపోతా. విన్నావా ? మనసులో మాట చెప్పేశాను.

నాకు బిస్మిల్లా ధోరణి తెలుసు. ఆవిడ అన్నదానికల్లా ఔనంటూ విన్నాను.

బిస్మిల్లా : అచ్చా నవాబ్, నీ మకాం ఎక్కడ ?

నవాబు : ఎక్కడని చెప్పను ?

బిస్మిల్లా : ఎక్కడో ఉండాలిగా ?

నవాబు: తహసీన్ గంజ్‌లో—మక్దూమ్‌బక్ష్ ఇంట్లో ఉంటున్నాను. మక్దూమ్ అంత విశ్వాసం గలవాడని తెలుసుకోలేకపోయినందుకు విచారిస్తున్నాను. సిగ్గుగాకూడా ఉంది.

నేను: మీ తండ్రిగారివద్ద కొలువున్నవాడేగా. మీరే కమా అతణ్ణి కొలువులోంచి తీసివేసింది?

నవాబు: అవును ఆ మక్దూమ్‌బక్షే. అతడే పనికివచ్చాడు! అల్లా తలచుకుంటే..... అని ఆగిపోయాడు.

నవాబు కళ్ళనుండి టపటప కన్నీరు రాలింది. తరవాత నవాబు బిస్మిల్లాను విడిపించుకొని గదిసుండి వెళ్ళిపోయారు. వెళ్ళిపోయేప్పుడు నవాబుతో మాట్లాడుదామనుకొని లేచాను. కాని వేగంగా మెట్లుదిగి వెళ్ళిపోయారు. ఖానమ్ మాటలు నవాబు మనసును తీవ్రంగా గాయపరచాయి. ఆవిడ మాటలు దేనికి ఉపోద్ఘాతమో గ్రహించాను. నాకుమాత్రం ఎందుకో కలవరం కలిగింది. విషం గిషం ఏమైనా.....ఇంకేమన్నా ఉందా?

సాయంకాలం నేనూ, బిస్మిల్లా డోలీ ఎక్కి తహసీన్ గంజుకు వెళ్ళాం. మక్దూమ్‌బక్ష్ ఇల్లు దొరకడం కష్టమైంది. డోలీ మనుషులు గుమ్మం ముందు నుంచుని కేకవేశారు. ఒక చిన్న అమ్మాయి బయటికి వచ్చింది. మక్దూమ్‌బక్ష్ ఇంట్లో లేడని తెలిసింది. నవాబును గురించి తెలుసుకుంటే ఉదయం వెళ్లి ఇంకా రాలేదని చెప్పారు. రెండు గంటలు ఎదురుచూచాం. ఇద్దరిలో ఎవరూ రాలేదు. నిరాశచెంది ఇంటికి తిరిగి వచ్చాం.

రెండవరోజు నవాబును వెదుకుతూ మక్దూమ్‌బక్ష్ వచ్చాడు. రాత్రికి కూడా ఇంటికి రాలేదని చెప్పాడు. నవాబు తల్లిదగ్గరినుంచి పుసలిది ఏడుస్తూ మొత్తుకుంటూ వచ్చింది. బేగంగారు ఏడ్చిఏడ్చి పిచ్చిదానిలా అయిపోయారు. పెద్ద నవాబు అదోలా అయిపోయారని తెలిసింది.

తరవాత నవాబు ఛబ్బన్‌గారి జాడ తెలియలేదు. అది జరిగిన నాలుగైదు రోజులతరవాత నవాబు ఉంగరం బజారులో ఎవరో అమ్ముతూంటే

పట్టుబడింది. అమ్మోవాణ్ణి అలీ రజాబేగ్ కొత్వాల్ (పోలీసు అధికారి) దగ్గరికి తీసికెళ్ళారు. అతడు ఇమాంబక్ష్ సాఖీ కొడుకు అమ్మువలసిందని తనకు ఇచ్చాడన్నాడు. అతణ్ణి పిలిపిస్తే దొరకలేదు. ఇమాంబక్ష్ సాఖీని పట్టితెప్పించారు. ముందు తనకేమీ తెలియదని బొంకాడు. కొత్వాల్ అదిరించి, బెదిరించితరవాత ఒప్పుకున్నాడు.

ఇమామ్‌బక్ష్: హుజూర్! ఏటి ఇనుపసంతెనదగ్గర హుక్కా అమ్ము తాను. ఏటికి ఈతకు వచ్చేవాళ్ళు బట్టలు నాదగ్గర పెట్టి నదిలో మూకుతారు. అయిదు రోజులక్రితం సంగతి. ఒక గొప్పసంశం వారి బిడ్డ వచ్చాడు. వయసు ఇరవై ఇరవైరెండేళ్ళుంటుంది. ఎర్రగా అందంగా ఉంటాడు. సాయంకాలం వచ్చి బట్టలు నాదగ్గర ఉంచి లుంగీ తీసుకొని నదిలో మూకాడు. కొంతసేపు ఈదినట్లు కనిపించాడు. తరవాత కంటికి కనిపించలేదు. ఈతకు వచ్చిన వాళ్ళంతా నదినుండి బయటికి వచ్చి బట్టలు కట్టుకొని వెళ్ళిపోయారు. ఆ దొర రాలేదు. ఈదుతూ ఎటో వెళ్ళిపోయిఉంటాడని అతనికోసం చూస్తూకూర్చున్నాను. జామురాత్రివరకూ అక్కడే ఉన్నాను. మునిగిపోయిఉంటాడని నిశ్చయించుకున్నాను. ఈ విషయం తెలియ జేస్తే జగడాల్లో ఇరుక్కుంటాను అనుకొని మెదలకుండా బట్టలు తీసుకొని ఇంటికి వచ్చేశాను. జేబులో ఈ ఉంగరం కనిపించింది. ఇంకో ఉంగరంకూడా ఉంది. దానిమీద ఏదో వ్రాసిఉంది. భయంతో దాన్ని ఎవరికీ చూపలేదు. ఈ ఉంగరాన్నికూడా అమ్మోవాణ్ణి కాదు. నా కొడుకు దుడుకుతనం: ఎత్తుకొచ్చాడు.

మిర్జా రజా అలీబేగ్ కోత్వాలీ (పోలీసు స్టేషనులాంటిది) నుండి ఇద్దరు జవానులను వెంట పంపి మరొక ఉంగరమూ, బట్టలూ తెప్పించారు. అది ముద్ర ఉంగరం. మిర్జా రజా అలీబేగ్ పెద్ద నవాబుకు ఈ వార్త పంపి బట్టలు, ఉంగరాలు పంపించాడు. ఇమాంబక్ష్‌ను శిక్షించాడు.

బిస్మిల్లా: హా! హా! నవాబు ఛబ్బున్ మునిగిపోయాడు! ఈ హత్య అమ్మాజాన్ చేతులమీదుగా జరిగిపోయింది!!

నేను : ఆ రోజే నేను పసికట్టాను. నచ్చచెపుదామని లేచాను. అంత లోనే మెట్లుదిగిపోయారు.

బిస్మిల్లా : చావు నెత్తిమీదికి వచ్చింది. పెద్ద నవాబు ఆస్తినుంచి తొలగిం చకపోతే చచ్చేవాడు కాడు.

నేను : ఆ తల్లి స్థితి ఎలాఉందో భగవంతునికే తెలియాలి.

బిస్మిల్లా : పాపం పిచ్చిదైపోయిందట.

నేను : కాక ఏమౌతుంది? ఒక్కడే కొడుకు. మొదలే విధవ. పైగా ఇది నెత్తినపడింది. ఇక ఆ ఇంట్లో దీపం వెలగదు!

రుస్వా : అయితే నవాబు ఛబ్బన్‌ను ముంచి చంపారు. సరే ఒక విషయం అడగనా?

నేను : అడగండి.

రుస్వా : నవాబుగారికి ఈత వచ్చా?

నేను : ఏమో. తెలియదు. అయినా ఎందుకు ఆ విషయం?

రుస్వా : ఏం లేదు. ఈత వచ్చినవాడు తనంతతాను మునగలేడు.

9

నా వలపులోతు లెరుగుట వానివంతు కాదు;
అబలను బాధించి తృప్తిచెందు టతని పని!

రుస్వాగారూ! మీరు ఎవరినైనా ప్రేమించారా?

రుస్వా: జీ నహీఁ. అల్లా క్షమించుగాక. తాము వందలమందిని వల పించిఉంటారు. ఆ విషయాలు చెప్పండి. అవి వినాలనే మా ఆత్మత కాని మీరు చెప్పరు.

ఉమ్రావ్: మాది వేశ్యావృత్తి. మాకది ఉగ్గుతో పెట్టిన విద్య. ఎవరిని వలలో వేయాలనుకుంటే వాడిమీద పడి చస్తాం. చావడంలో మాకన్న నిపుణులు ఉండరు. నిట్టూర్పులు వదలడం, మాట మాటకు ఏడవడం, రెండు రోజులు తిండి మానేయడం, కాళ్ళు మూతిలో వేసి కూర్చోవడం, విషంలాంటిది తినడం—ఇవి మా విద్యలు. ఎంత రాతిగుండెవాడైనా మా ఉచ్చులో పడాల్సిందే. కాని మీతో సత్యం చెప్పుతున్నాను—నేను వలచటంగాని, వలపించడం గాని చేయలేదు. ఈ విషయంలో మహారాజ్ఞి బిస్మిల్లాజాన్. మామూలు మనుషుల సంగతి సరేగాని మహామహులు సైతం ఆమె వలపు వలనుండి తప్పించుకోలేకపోయేవారు. ఆమెకు ప్రేమికులు వేలమంది. ఆమె వేలమందికి ప్రియురాలు. అసలు ప్రియుల్లో ఒక మౌల్వీగారు ఉండేవారు. మామూలు పండితుడుకారు. గొప్ప గొప్ప అరబ్బీ గ్రంథాలు అవగాహన చేసుకున్నవారు. వారిదగ్గ రికి చూరచూరాలనుంచి చదువుకోవడానికి వచ్చేవారు. జ్ఞానవిషయా లలో వారిని మించినవారు లేరు. అప్పటికి వారికి డెబ్బయికి తక్కువ ఉండవు. తేజోవంతమైన వదనము, తెల్లని గడ్డము,

నున్నని తల, తలగుడ్డ, జోగుల జుబ్బా, బెత్తము. వారిని చూస్తే ఒక సొగసులాకి మొగసాలలో అలా పడిఉంటారని అనుకోవడానికి వీలుండదు.

ఒకనాటి సంగతి విన్నవిస్తాను. ఇందులో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఉన్నదున్నట్లు చెపుతున్నాను. మీ మిత్రులు కీర్తిశేషులు మీర్ గారుకూడా అక్కడే ఉన్నారు. వారికి దిల్ రుబాజాన్‌తో సంబంధం ఉండేది. స్వయంగా కవి. మంచి కవిత అంటే ప్రాణాలిచ్చేవారు. ఆ సందర్భంలోనే అందాన్ని ఆరాధించే ఆసక్తి కలిగింది. నగరంలో పేరుగల వేశ్యల్లో వాడు చూరని వేశ్య ఇల్లు లేదు.

రుస్వా: అవును. బాగా తెలుసు. చెప్పండి.

ఉమ్రావ్: మీకు గుర్తుండవచ్చు బిస్మిల్లా తల్లితో పోట్లాడి కొన్నాళ్ళు బట్టలకొట్ల వెనుకభాగంలో మకాం పెట్టింది.

రుస్వా: నేను ఆ ఇంటికి ఎప్పుడూ వెళ్ళలేదు.

ఉమ్రావ్: సరి. బిస్మిల్లాను చూడ్డానికీ, తల్లీ కూతుళ్ళకు రాజీ కుదిరించడానికీ నేను తరచు వెళ్ళుతుండేదాన్ని. ఒకనాటి సాయంకాలం ఆవరణలో బల్లపీటమీద బాలీసుకు ఆనుకొని కూర్చునిఉంది. మీర్ గారు దగ్గర కూర్చున్నారు. మౌల్వీ మహాశయుడు దూరంగా కూర్చున్నారు. అప్పటి వారిముఖం మరువలేను. పాపం ఎంత నిరాశ! ఎంత ఉదాసీనత! జపమాల మాత్రం మౌనంగా తిప్పుతూనేఉన్నారు. నేను వెళ్ళాను. బిస్మిల్లా నా చేయిపట్టుకొని కూర్చోబెట్టింది. మీర్‌గారికీ, మౌల్వీగారికీ సలాముచేసి కూర్చున్నాను. బిస్మిల్లా చెవిలో ఊదింది "తమాషా చూస్తావా?" అని. నేను ఆశ్చర్యంగా "తమాషా ఏమిటి?" అని అడిగాను.

బిస్మిల్లా "చూడు" అని ముంగిలిలో ఉన్న పాత వేపచెట్టు ఎక్కి వలసించని మౌల్వీగారిని ఆజ్ఞాపించింది.

మౌల్వీగారు ఖిన్నుడైనారు. గడగడ వణకారు. నాకు నవ్వు వచ్చింది. మీర్‌గారు ముఖం తిప్పుకొని కూర్చున్నారు. పాపం మౌల్వీ గారు. ఒకసారి ఆకాశాన్నీ, మరొకసారి బిస్మిల్లాను చూస్తున్నారు. "వెంటనే" రెండవ ఉత్తరవు. "ఎక్కమంటున్నాను" మూడవ ఆదేశం.

మౌల్వీగారు "బిస్మిల్లా" అని లేచారు. బిస్మిల్లావైపు చూచారు. ఆమె తీవ్రంగా "ఊఁ" అన్నది.

మౌల్వీగారు పైజామా పైకెక్కించి చెట్టు ఎక్కసాగారు. కొంత దూరం ఎక్కి బిస్మిల్లావైపు చూచారు. చాలా, ఇంకా ఎక్కాలా అని అడుగుతూంది ఆ చూపు.

బిస్మిల్లా "ఇంకా" అన్నది.

మౌల్వీగారు మరికొంత ఎక్కి మళ్ళీ చూచారు. "ఇంకా" అన్నది బిస్మిల్లా. చివరిదాకా ఎక్కి మళ్ళీ చూచారు. తరవాత లేత కొమ్మలు మాత్రమే. బిస్మిల్లా "ఇంకా" అంటే మౌల్వీగారు క్రింద పడడం, అల్లాకు అతిథికావడం జరిగిపోయేది. నేను బిస్మిల్లా కాళ్ళు పట్టుకున్నాను. మీర్‌గారు బ్రతిమిలాడి సిఫారసు చేశారు. అప్పుడు "దిగు" అనే శాసనం వెలువడింది. మౌల్వీగారు ఎక్కడానికి ఎక్కారు గాని దిగడం మాచెడ్డ కష్టం అయింది. ఎప్పుడు పడిపోతారో అనిపించింది నాకు. కాని భగవంతుని దయవల్ల క్షేమంగా దిగివచ్చారు. ఒడలంతా చెమటపట్టింది. శ్వాస వేగంగా సాగింది. పడిపోయేవారే కాని సంభాళించుకొని పాఁకోళ్ళు తొడుక్కొని బల్లదగ్గరికి వచ్చారు. కూర్చొని జపం సాగించారు. కూర్చోవడం కూర్చున్నారుగాని పైజామాలో చీమలు దూరడంవల్ల చిరాకుపడుతున్నారు.

రుస్వా: వాహ్! బిస్మిల్లా చాల చతుర వేశ్యలా ఉంది.

ఉమ్రావ్: అదా చతురత్వం? ఆ పాషాణం మెదలకుండా కూర్చుంది. కనీసం పెదవులమీద చిరునవ్వు లేదు. మీర్‌గారికీ, నాకూ పొట్ట చెక్కలు అవుతూంది.

ప్రియుని కఠోరపరీక్షల క్రొగి వేగినాను
నింక ఇడుముల పేర్కొననేల! అదేమి లెక్క?

రుస్వా: ఈ ఒక్క వాక్యం చాలు జీవితాంతం నవ్వడానికి. అయితే భావన కావాలి. మీరు చెపుతున్నపుడు నా కళ్ళముందు బిస్మిల్లా, మౌల్వీగారి పవిత్ర వదనం, మీర్‌గారు, మీరు, వేపచెట్టు అన్నీ బొమ్మగీసినట్లు కనిపించాయి. ఇది వెంటనే నవ్వు వచ్చే వృత్తాంతమూ కాదు. కాస్త యోచించండి, నవ్వుతారు. నాకు నవ్వు రాదు మౌల్వీగారి మూర్ఖత్వం చూచి ఏడుపువస్తూంది. బిస్మిల్లా, అబ్బ, ఎంత అసాధ్యురాలు! డెబ్బయి ఏండ్ల ముసలివాణ్ణే చెట్టెక్కమన్నది. అతడు ఎక్కాడు. అంతా అయోమయం. చిక్కు సమస్య.

ఉమ్రావ్: మీకెలా అర్థం అవుతుంది? దానివెనుక ఒక రహస్యం దాగి ఉంది.

రుస్వా: అయితే చెప్పండి. ఇంకేమైనా అవమానం జరిగిందా?

ఉమ్రావ్: జరిగిందా? జరిగిందంతా ముందే ఉంది. వినండి.

మౌల్వీగారు వెళ్ళిపోయినతరవాత బిస్మిల్లాను అడిగాను "ఏమైంది నీకు" అని.

బిస్మిల్లా: ఏం?

నేను: డెబ్బయి ఏళ్ళ ముసలివాడు చెట్టుమీదినుంచి పడితే ఊరికే చచ్చే వాడుగా.

బిస్మిల్లా: చస్తే పీడాపోయేది. ఈ వెధవ ముసలివాడంటే నాకు వళ్ళు మండుతూంది. నా "ధన్నా"ను పడేస్తే దాని వెన్నెముక కాస్తా విరిగింది.

విషయమేమంటే బిస్మిల్లాజాన్ ఒక కోతిని పెంచింది. ఆ కోతి బిస్మిల్లాకు ప్రాణం. దాని ఆడంబరం వినండి. అల్లషు చొక్కా, పల్చని

ఓణీ, వెండి మురుగులు, మెడలో గొలుసు, చెవులకు బంగారు దుద్దులు, తినడానికి జిలేబీలూ, అమృతకేళీలు. కొన్నప్పుడు వెధవ, చిన్నగానే ఉంది; రెండు మూడేండ్లలో బాగా తిని దున్నలా బలిసిపోయింది. తెలిసినవారి సంగతి సరేగాని కొత్తవాళ్ళమీద పడిందో ప్రాణాలు లేచిపోయేవి. మాంచి మగవాడిచేతిని పట్టుకుంటే దాన్ని విడిపించుకోలేకపోయేవాడు. దాని దంత బలం అలాంటిది.

మౌల్వీగారిని చెప్పెక్కించిన రోజుకు క్రితంరోజు విషయం. ఆ మహాశయుడు విచ్చేసి బల్లమీద కూర్చున్నాడు. బిస్మిల్లా కొంచెపని చేయాలనుకుంది. ధన్నాకు సంజ్ఞచేసింది. అది మెల్లగా వెనకనుంచి వచ్చి ఎగిరి మౌల్వీ భుజంమీద కూర్చుంది. మౌల్వీ తిరిగిచూచి బెదిరిపోయారు. గట్టిగా విదిలించారు. కోతి కింద కూలింది. దానంత అదే వెళ్ళిపోయినా వెళ్ళిపోయిఉండవచ్చు. మౌల్వీగారిని చూచి "గుర్ గుర్" అన్నది. వారు కర్ర చూపించారు. భయపడి బిస్మిల్లా ఒడిలోకి చూకింది. బిస్మిల్లా దానికి కొంగు కప్పి మౌల్వీని ఇష్టంవచ్చినట్లు తిట్టింది. అప్పటికే కోపం చల్లారలేదు. రెండవ రోజు ఆ శిక్ష.

రుస్వా: తగిన శిక్షే.

ఉమ్రావ్: కావచ్చు. బిస్మిల్లా మౌల్వీని కొండముచ్చును చేసింది.

రుస్వా: మౌల్వీగారు నిజంగా శిక్షార్హులే. మజ్నూ లైలాను ప్రేమించి వడిలో కూర్చుండబెట్టుకుంటే మౌల్వీ బిస్మిల్లాకు ఇష్టమైన కోతిని విదిలిస్తాడూ, కర్ర చూపుతాడూ: అన్యాయం. ప్రేమకే అది తీరని ద్రోహం.

ఉమ్రావ్ తిరిగి మొదలెట్టింది.

ఒకనాటి రాత్రి ఎనిమిది గంటలప్పుడు బిస్మిల్లా గదిలో ఉన్నాను. బిస్మిల్లా పాడుతూంది. నేను తంబురా మీటుతున్నాను. ఖలీఫాగారు తబలా వాయిస్తున్నారు. ఇంతలో మౌల్వీ మహాశయులు వేంచేశారు.

బిస్మిల్లా : (చూడగానే) వారం రోజులనుంచి పత్తాలేరే ?

మౌల్వీ : ఏం చెప్పను ? ఈ తడవ జ్వరం తీవ్రంగా వచ్చింది. బ్రతికి బయటపడ్తా ననుకోలేదు. కాని నిన్ను చూడాలని ప్రాణాలు నింపు కొని వచ్చాను.

బిస్మిల్లా : అల్లాను చేరుకునేవారే.

ఆ పూట నస్రూ, ఖలీఫాను బాధపెట్టింది.

మౌల్వీ : నేను చస్తే నీకేం లాభం ?

బిస్మిల్లా : మహానుభావా ! ప్రతి సంవత్సరం మీ ఉరుసు (సమాధివద్ద జరుగు సంవత్సరీకం) కు వెళ్తాం. ఆడి, పాడి ప్రజలను రంజింప జేస్తాం. మీ కీర్తి దిగంతాలకు వ్యాపింపజేస్తాం.

అలా కొన్ని మాటలతరవాత మళ్ళీ పాట మొదలైంది. సందర్భాను సారంగా ఈ పాట సాగించింది.

గుర్తులేదు మరణవేళ మృత్యుదేవి
గుర్తుకొచ్చె పదేపదే అదే చెలియ

మౌల్వీగారు ఆవేశంలో మునిగిపోయారు. కన్నీరు కాలువ కట్టింది. గడ్డంలోనుంచి బాష్పబిందువులు రాలుతున్నాయి. ఇంతలో ఎదురుగా ఉన్న తలుపు తెరుచుకుంది. ఒక బాపనచాయ మనిషి ప్రవేశించాడు. కోల ముఖం; నల్లని గడ్డం, కసరత్తు శరీరం, బిగుతుగా ఉన్న అంగరఖా, పదులు పైజామా, మఖ్మల్ బూట్లు, పూల కండవా. అతణ్ణి చూడగానే బిస్మిల్లా "అయ్యా ! పది రోజులతరవాత ఇప్పుడా దర్శనం ? చాలు, ఇక వెళ్ళండి. ఇలాంటి ప్రేమ నాకు సయించదు. ఆ ఎరుపురాళ్ళ గొలుసేదీ ? అందుకే ముఖం తప్పించారు గారూ." అంది.

అతను : (ముఖస్తుతి ధోరణికో) కాదు మహారాణీ ! ఆ రోజునుంచీ తీరికలేదు. తల్లిగారికి బాల జబ్బుచేసింది. అక్కడే ఉండిపోయా.

బిస్మిల్లా : అవును మహారాజా ! ఇంకేం చెప్పతారు ? బేయిన్ కూతురు మీద కన్ను పడించని చెపుతారా ? ఆవిడ దర్బారులోనేగా రాత్రులు గడుస్తున్నాయి ? మాకూ వార్తలు అందుతుంటాయి. మాకు చెప్పడానికి తల్లిగారి జబ్బు సాకు.

ఈ మాటలు విని మౌల్వీగారు వెనక్కు తిరిగిచూచారు. వారిద్దరి చూపులు కలిశాయి. మౌల్వీగారు ముఖం తిప్పుకున్నారు. రెండో అతని ముఖంమీద నెత్తుటిచుక్క లేదు. కాళ్ళుచేతులు వణికాయి. తక్షణం తలుపు తీసుకొని మెట్లుదిగి వెళ్లిపోయాడు. బిస్మిల్లా పిలుస్తూనేఉంది. అతడు కనీసం జవాబు చెప్పలేదు. వెళ్ళిపోయాడు.

బిస్మిల్లా కొంతసేపు మౌనంగా ఉండిపోయింది. తరవాత బొమలు ముడిపెట్టి "తరవాత చూద్దాం" అనుకొని పాటలో మగ్నం అయిపోయింది.

మళ్ళీ ఆ వచ్చినతను బిస్మిల్లా దగ్గరికి రాలేదు. మౌల్వీగారు మాత్రం వస్తూనేఉన్నారు.

రుస్వా : పూర్వకాలం మనుషులంతా అంతే. పట్టుదల కలవారు.

ఉమ్రావ్ : పాట సాగుతూనేఉంది. నేను ఇక్కడ ఉన్నానని తెలిసి సట్లుంది. గోహర్ మిర్జా వచ్చాడు. బిస్మిల్లాకూ అతనికీ నవ్వులూ. పరిహాసాలూ జరిగేవి. తిట్లనుంచి పోట్లాటవరకూ పోయేది. నాలో ఆ కవ్వింపు లేదు.

గోహర్‌మిర్జా వచ్చి మా ఇద్దరిమధ్యన కూర్చున్నాడు. చప్పున రెండుచేతులూ బిస్మిల్లా మెడలో వేసి "ఓహ్ ! ఏం పాడుతున్నావే ! నిన్ను చూస్తే....." అన్నాడు.

అది చూచి మౌల్వీగారి ముడుతల ముఖము వణకసాగింది. అమాంతంగా గోహర్‌మిర్జా దృష్టి మౌల్వీగారిమీద పడింది. వాగా చూచాడు. బిస్మిల్లా మెడ వదిలి తన చెవులు పట్టుకున్నాడు. తుళ్ళిపడి వెనక్కు

జరిగి భయపడినట్లు నటించాడు. అది చూచి బిస్మిల్లా విరగబడి నవ్వింది. ఖలీఫా చిరునవ్వు నవ్వాడు. నేను నోటికి గుడ్డ అడ్డుపెట్టుకున్నాను. మౌల్వీగారు తత్తరపడి లేవబోయారు కాని బిస్మిల్లా "కూర్చో" అంటే కూర్చుండిపోయారు. బిస్మిల్లా ఎంత కొంచెది? గోహర్‌మిర్జా తన ప్రేమికుల్లో ఒకడని చూపి మౌల్వీని మండించదలచుకుంది. గోహర్ మిర్జా పెద్దగా నవ్వసాగాడు. చాలసేపు వంచించింది మౌల్వీని. నిప్పుల్లో పొర్లాడినట్లుంది పాపం వారిస్థితి. నవ్వీ నవ్వీ నా పొట్ట చెక్కలు అవు తూంది. చివరకు మౌల్వీగారిస్థితిని చూచి నాకు దయ కలిగింది. విషయం చెప్పేశాను. దాంతో బిస్మిల్లాకు నామీద కోపం వచ్చింది. నేను గోహర్ మిర్జాతో "అనుకున్న పని అయిందిగా. ఇక వెళ్ళు" అన్నాను. గోహర్ మిర్జాకు నాతో సంబంధం ఉందిగాని బిస్మిల్లాతో కాదని తెలిసి మౌల్వీగారు తృప్తిచెందారు. ముఖం చాటంత అయింది.

రుస్వా: మౌల్వీగారిది పవిత్ర ప్రేమకదా!

ఉమ్రావ్: కాపచ్చు. పవిత్ర ప్రేమే.

రుస్వా: అయితేమాత్రం? ఎందుకంత కోపం?

ఉమ్రావ్: వాహ్! పవిత్ర ప్రేమకు ఈర్ష్య ఉండదనా? ఉంటుంది.

రుస్వా: ఉంటే అది పవిత్ర ప్రేమ కానేకాదు.

ఉమ్రావ్: అది వారి మనసుకే తెలియాలి. నేను అర్థం చేసుకున్నది అది.

10

ఖానమ్మవగ్గరున్న వేశ్యల్లో నేనుతప్ప మిగిలినవారంతా అందకత్తెలే. అయినా ఖుర్షీదును మించినవారు మాత్రం లేరు. ఆమె అప్సర. పసిడి చాయ. బ్రహ్మ స్వయంగా తీర్చిదిద్దినట్లున్న ముక్కూ ముఖమూ, విశాల నేత్రాలు. కాలు, నేతులు వెలుగు మూసలోంచి తీసినట్లుంటాయి. గుండ్రని ముంజేతులు. చక్కని భుజాలు. ఆకసంనుంచి దిగివచ్చిన అప్సరలా ఉంటుంది. ఏ బట్ట కట్టినా అద్దినట్లుంటుంది. ఆ అందం, ఆ ఆకర్షణ, ఆ ముగ్ధత్వం. ఒక్కచూపుతో ఆజన్మాంతం దాసులైపోవాలసిందే. సభలో కూర్చుంటే కొవ్వత్తి వెలిగినట్లుంటుంది. పదిమంది వేశ్యలున్నా దృష్టి ఆమెమీదనే పడుతుంది. కాని అందానికి తగిన గీత లేదు. అదృష్టాన్ని నిందించడం ఎందుకు? స్వయంగా జీవితం నాశనం చేసుకుంది. వాస్తవానికి ఆమె వేశ్యకాదగింది కాదు. "బేస్వాడ" జమీందారు కూతురు. ముఖం చూస్తేనే తెలిసిపోతుంది జమీందారు కూతురని. ఉత్తమురాలు. అందానికి ఆటపట్టు. తనను ఎవడూ ప్రేమించడనుకుంటుంది. అది ఆమె పిచ్చి. పిచ్చికాకుంటే ఆమెను చూచి ప్రేమించనివాడెవ్వడు? దాసానుదాసుడు కానివాడెవ్వడు? ముందు ప్యారేసాహబ్‌తో వలపు కలిగింది. వేల రూపాయాలు వెచ్చించాడు. ఆవిడంటే ప్రాణాలిచ్చేవాడు. ఖుర్షీద్‌కూడా బాగానే వదిలించింది. తనను ప్రేమిస్తున్నాడని తెలిసింతరవాత తానూ ప్రేమించింది. ఒక్కరోజు రాపడం ఆలస్యం అయితే తిండి మానేసేది. ఏడుస్తూ కూర్చునేది. మేమంతా చెప్పాం "ఖుర్షీద్! ఏమిటి పిచ్చి? మగవానికి విశ్వాసం ఉండదు. నువ్వు అతన్ని ప్రేమించావు. అంతే. పెండ్లిగిండ్లి కాలేదుగా. ఇలాగే చేశావో చెడిపోతావు. తరవాత విచారించి ప్రయోజనంలేదు" అని. ప్యారేసాహబ్‌కూ తెలిసిపోయింది ఖుర్షీద్ ప్రేమిస్తూందని. ఏడిపించసాగాడు. ఎప్పుడో రాత్రిం బవళ్ళు ఉండిపోయేవాడు. రాకుంటే రావడమే మానేసేవాడు. ఖుర్షీద్

ఏడ్చేది. మొత్తుకునేది. తిండి తినేదికాదు. విచిత్రంగా ఉండేది ఆమె స్థితి. ఖానమ్ ఖుర్షీదును అసహ్యించుకుంది. రావడం మానేసింది. తిండి ఆపేసింది. పనివాళ్ళకు జీతాలు నిలిపేసింది.

ఆ అందంతోపాటు గుండెలో వలపు ఎవడు నింపాడో అర్థంకాలేదు. ఎవరికో ఒకనికి పెళ్ళామయితే బావుండేది. వాడు రోజూ ఆవిడ కాళ్ళు కడిగి నెత్తిన పోసుకునేవాడు. ఖుర్షీద్ కాలి కొనగోటికి చాలదు బిస్మిల్లా. పైగా ఆ పెకుక్, ఆ నిక్కు, ఆ గర్వం అల్లాకే తెలియాలి. మాల్వీగారి విషయం విన్నారుగా! బిగతా విటులతోకూడా ఆమె వ్యవహారం అంతే. అసలు సంగతి ఆవిడకు తాను ధనవంతురాలనని గర్వం. వాస్తవానికి డబ్బు కూడా అపారంగా ఉండేది. ఎవరినీ లెక్కచేసేది కాదు. ఖుర్షీద్‌మీద అనేక ఆశలు పెట్టుకున్నది ఖానమ్. ఆవిడలో వేశ్యత్వం ఉంటే వాస్తవంగానే లక్షలు గడించాలిసింది. ఆ అందానికి తగిన గొంతు లేదు. నాట్యంలో వట్టి మొద్దు. ముందు ముందు చాల కచేరీలు వచ్చాయి. ఆట పాటలో అట్టే పరిజ్ఞానంలేదని తెలిసి ఎవరూ పిలువలేదు. వచ్చేవాడల్లా ఆవిడ అందానికి మురిసి వచ్చేవాడు. వచ్చినవాడల్లా ఆవిడంటే పడిచచ్చేవాడు. ఈ మహారాణి ముడుచుకూర్చునేది. ఆమెను వలపుదేవత ఆవహించింది. ఎవరితోనూ ఉల్లాసంగా ఉండేదికాదు. జనం రాపడం మానేశారు. మిగిలింది ఒక్క ప్యారేసాహబ్ మాత్రమే. విచిత్రం చూడండి. ప్యారేసాహబ్ తండ్రి రాజాగ్రహానికి గురియైనాడు. ఇల్లు జప్తు అయింది. బాగీరు లాక్కోబడింది. పాపం చితికిపోయాడు. అయినా ఖుర్షీద్ ప్రేమమాత్రం తగ్గలేదు. ఇంట్లో ఉంచుకొమ్మని పట్టుపట్టింది. తండ్రి కోప్పడతాడని ప్యారేసాహబ్ అందుకు అంగీకరించలేదు. ఖుర్షీద్ ఆశలు అడియాసలైనాయి.

ఖుర్షీద్ మెత్తని మనిషి. మోసగించి వందలు కాజేసేవారు జనం. ఫకీర్లు, సాధువులు అంటే ఆమెకు చాల భక్తి. ఒకనాడు ఒక స్వాముల వారు విచ్చేశారు. వారిదగ్గర ఒకటిని రెండు చేసే మహిమ ఉండేది. ఖుర్షీద్ తన గాజులు, సొమ్ములు తీసి ఇచ్చింది. ఫకీరు మహాశయుడు పచ్చికుండ తెప్పించాడు. దానితో నల్ల నువ్వులు నింపించి ఆభరణాలన్నీ

అందులో పెట్టించాడు. మూతవేసి పట్టుబట్ట మూతికి కట్టి వెళ్ళిపోయాడు. వెళ్ళేప్పుడు ఈరోజు విప్పవద్దనీ, తెల్లవారి విప్పాలనీ చెప్పిపోయ డు. ఉదయం మూత తీస్తే నల్ల నువ్వులు మాత్రమే మిగిలాయి.

ఒక గోసాయి నోట్లోంచి నల్ల నాగు పడగతీసి ఎల్లుండి ఇది నిన్ను కాటువేస్తుంది అన్నాడు. ఖుర్షీద్ దుద్దులు తీసిఇచ్చేసింది. ఆమెకు కోపం వచ్చేదేకాదు. అలాంటి ఉత్తమస్త్రీ సంసారుల్లోకూడా ఉండడం కష్టం. కాని ఒకరోజు కోపం వచ్చింది. ఆ రోజు ప్యారేసాహబ్ పెండ్లిబట్టలు ముక్కలు ముక్కలుగా చించేసింది. రెండు రోజులు ఏడ్చింది. ఎంత మంది చెప్పినా వినలేదు. జ్వరం వచ్చింది. రెండు నెలలు మంచం పట్టింది. ఎముకలగూడు అయిపోయింది. వైద్యులు క్షయ అన్నారు. అల్లా దయవల్ల రెండు నెలల్లో బాగైపోయింది. ప్యారేసాహబ్‌తో బంధం తెగిపోయింది. తరవాత చాలమందితో పరిచయం కలిగింది. కాని ఎవరితోనూ మనసు కలుపలేదు. అన్నీ లాంఛనంగా జరిగేవి. మనసులు కలువలేదు.

11

శ్రావణమాసపు సాయంకాలం. ఏర్షం కురిసి వెలిసింది. చౌకులోని మిద్దెలమీదా, ఎత్తైన గోడలమీద అక్కడక్కడ ఎండ పొడసూపింది. పశ్చిమదిశన సంధ్యారాగం పరుచుకుంది. తెల్లబట్టలవారు చౌకులో కూడుతున్నారు. ఈరోజు ప్రత్యేకంగా జనసందోహం ఎక్కువ ఉండడానికి కారణం శుక్రవారం. అయిష్‌బాగ్ జాతరకు సాగిపోతున్నారు జనులు. ఖుర్షీద్, అమీర్‌జాన్, బిస్మిల్లా, నేనూ జాతరకు వెళ్ళడానికి అలంకరించుకుంటున్నాము. అప్పుడే అద్దిన ధాన్యపురంగు ఓణీలు ఇచ్చిపోయాడు రంగులవాడు. ఎంపిక జరుగుతూంది. తలలు దువ్వుకుంటున్నారు. కొప్పులు దిద్దుతున్నారు. విలువైన సొమ్ములు తీయబడుతున్నాయి. ఖానమ్ ఎదురుగా బల్లమీద బాలీసుకు ఆనుకొని కూర్చునిఉంది. బువా హుసేనీ వచ్చి [1]పెచ్వాన్ పెట్టి వెళ్ళిపోయింది. ఖానమ్ ముందు మీర్‌గారు కూర్చొనిఉన్నారు. జాతరకు వెళ్దామంటున్నారు. తనకు సుస్తీగా ఉందనీ, తాను రాననీ అంటున్నారామె. ఆమె రాకుండాలని మేమూ మనస్సుల్లో కోరుకుంటున్నాం. ఖానమ్ లేకుంటేనే జాతర సంబరం.

ఆనాటి ఖుర్షీద్ అందం చూడాలి. ధాన్యపురంగు మల్మలు [2]దుపట్టా, నీలిరంగు పైజామా, బిగుతైన చొక్కా, చేతులకు సన్నని బంగారు గాజులు, రాళ్ళ ముక్కుపుడక, చెవులకు బంగారు దుద్దులు, మెడలో ముత్యాల హారము అందం విరుచుకుపడినట్లుంది. గదిలో నిలువుటద్దంలో నా ముఖం చూసుకుంటుంటే ఆ సౌందర్యరాశి కనిపించింది. నాకే ఆ అందం ఉంటేనా నా ప్రతిబింబాన్ని నేనే ప్రేమించేదాన్ని. ఆవిడ వ్యధ ఏమంటే తనను వలచేవాడు లేడని. ప్యారేసాహబ్ విడిపోవడంతో

---

[1] మెలికల గొట్టంగల హుక్కా పాత్ర.

[2] ముసుగు వేసుకునే ఓణీలాంటిది.

ముఖం ఉదాసీనం అయింది. ఆ ఔదాసీన్యంలోకూడా అందం ఉంది. అందమైనవారు ఎలాఉన్నా సొగసే: ఆ అప్సరసను చూస్తే మనసులో గిలిగింతలు పెట్టినట్లు అవుతూంది. మరొక ఉపమానం గోచరించడం లేదు. సుకవి కవిత విన్నప్పటి ఆనందంలా ఉంది.

బిస్మిల్లా నికారం అయింది కాదు. చామనిచాయ, వెడల్పు ముఖం, పొట్టిముక్కు, విశాల నేత్రాలు, మనిషి కురచ. అల్లికపు పనిచేసిన క్రేపు దుపట్టా వేసుకుంది. ఆకుపచ్చని పైజామా తొడిగి నఖశిఖపర్యంతం విలువైన ఆభరణాలు ధరించింది. పైగా జడపూలు. పెళ్ళికూతురులా ఉంది. హాస్యం, కొంటెదనం ఉండనేఉన్నాయి. జాతరలో ఒకరిని వెక్కిరిస్తుంది. ఒకనిమీద చూపుతూపులు విసరుతుంది. అతడు మళ్ళీ చూస్తే ముఖం తిప్పుకుంటుంది. మురిపాను. మేము అలంకరించుకొని మేనాలలో ఎక్కి జాతర చేరాం.

జాతరలో ఇసుకవేస్తే రాలని జనం. బొమ్మలమ్మేవారు, మిఠాయి దుకాణాలు, పండ్లవాళ్ళు, పూలమాలలు అమ్మేవాళ్ళు, తాంబూలీలు,[1] సాఖీసులు[2] జాతరల్లో ఉండేపన్నీ ఉన్నాయి. నా కవేమీ అక్కరలేదు. మనుషుల ముఖాలు చూడ్డం నాకు సరదా. ముఖ్యంగా సంతల్లోనూ, జాతరల్లోనూ అనేక రకాల ముఖాలు కనిపిస్తాయి. సంతోషులు, అసంతోషులు, దరిద్రులు, ధనవంతులు, బుద్ధిహీనులు, బుద్ధిమంతులు, ఉత్తములు, అధములు, ఉదారులు, కృపణులు అంతా కనిపిస్తారు. ఒకతను పెదలు అంగరఖా, పొడవైన నీలిపుడత టోపీ, బూట్లమీదికి జారిన పైజామాతో నడుస్తున్నాడు. ఒకతను పందసపురంగు తలగుడ్డ చుట్టుకొని బోగంవాళ్ళను చూస్తూ తిరుగుతున్నాడు. ఇంకొకతను వచ్చింది జాతర చూడడానికే అయిన పరాకు చిత్తగిస్తున్నాడు. పెళ్ళాంతో పోట్లాడుకొని పచ్చి అప్పటి ప్రశ్నలకు ఇప్పుడు జవాబులు తోచినట్లుగా గొణుగుకుంటూ పోతున్నాడు. మరొకతను ఒక చిన్నపిల్ల ప్రాయపట్టుకొని నడుస్తున్నాడు. మాటకు అమ్మ అనే పదం వాడుతున్నాడు. అమ్మ అన్నం పెండుతుండిపచ్చు.

---

[1] తాంబూలాలు అమ్మేవారు.

[2] గంజాయి, సారాయి మున్నగు మత్తుపదార్థాలు అమ్మేవారు.

అమ్మ విసుక్కొంటుండవచ్చు. అమ్మ పడుకునిఉండవచ్చు. ఇప్పుడు పేలుకుందేమో ? ఎక్కడ కోరికలు కోరకు. అమ్మ వైద్యునిదగ్గరికి వెళుతుంది. ఒకతను ఎరుపుదుస్తుల ఎనిమిదేళ్ళ అమ్మాయిని భుజంమీద ఎక్కించుకొన్నాడు. అమ్మాయి ముక్కుకు చిన్న నత్తు ఉంది. ఎత్తు కొప్పు, ఎర్రని ఓణీ, చేతికి వెండి మురుగులున్నాయి. ఆ పసిదాని రెండు చేతులు గట్టిగా పట్టుకున్నాడు. మురుగులు లాక్కొంటారేమోనని పట్టు కున్నట్లున్నాడు పాపం ! అమ్మాయి చేతులు నొప్పులు. ఏడుపుముఖం పెట్టింది. అలాంటప్పుడు మురుగులు పెట్టి తీసుకొనిరావడం ఎందుకు చెప్పండి ?

ఇదిగో ఇంకో మహాశయుడు మిత్రబృందం సహితంగా కోరిస్— తిట్లు అమ్మా ! ఆ తినమ్మా జేబులోంచి పైసా తీసి తాంబూలి చుకాణం లోకి విసిరాడు. ధనికుడని తెలిసింది. పైస రెండు పైసలు ఒక లెక్కా ! వెంటనే హుక్కా సాఖీని పిలిచాడు. "ఏయ్ ! సాఖి ! ఇలా రా, హుక్కా పెలుగుతుందా ? ఈలోగా ఇంకొక మిత్రుడు ఒచ్చాడు. సలాము, కర చాలనము, క్షేమం అడగడం జరిగాయి. అరే ! తాంబూలమైనా తిని పించరా వెధవ. తాంబూలి పాన్ అందించగానే లాక్కున్నాడు. అతడు డబ్బు ఇవ్వందే. చిరాకుపడి రొంటినుంచి డబ్బుతీసి మాకూడా రెండు పాన్లు ఇవ్వు. యాలక్కాయ వెయ్యి. సున్నం ఎక్కువ వెయ్యొద్దు" అని "అరే భాయి చిలమ్ అయినా త్రాగించు" అడిగాడు. కొట్టుమీదినుంచి చిలమ్ తీసేపరకు సాఖీ గుడ్లెర్రచేసి చూసింది. వెంటనే జేబులోంచి డబ్బుతీసి అందించాల్సివచ్చింది.

గోహర్‌మీర్జా మోతీ సరస్సు ఒడ్డున తివాచీ పరిపించాడు. అక్కడే చెట్లలో అటూ ఇటూ తిరిగాం. సాయంత్రంనుంచి రెండు గడియల రాత్రిదాకా జాతరలో తిరిగాం. ఇంటికి వెళ్ళడానికి మేనాలలో ఎక్కాం. చూస్తే ఖుర్షీద్ మేనా కాళీగా కనిపించింది. ఎంత వెదికినా కనిపించలేదు. చివరకు నిరాశచెంది ఇంటికి వచ్చాం. వినగానే ఖాసమ్ నెత్తీ నోరూ బాదుకుంది. ఇల్లంతా విచారంలో మునిగిపోయింది. నేను రాత్రంతా ఏడిచాను. ప్యారేసాహబ్ ఇంటికి మనిషి వెళ్లాడు. పాపం పరిగెత్తుకొని

పచ్చాడు. తనకు ఏమాత్రం తెలియదనీ, తాను జాతరకుపైతం వెళ్ళలేదనీ, బేగమ్ శరీరం బాగాలేదనీ వెలబాట్లు విని అనుమానం కాస్తా తీరింది. కారణం ఏమంటే పెళ్లి తరవాత భార్యను విడిచిఉండడంలేదు. చాకుపైపు రావడంకూడా మానేశారు. రాత్రి అయితే ఇంటినుంచి వెళ్లేవారే కాదు. ఖుర్షీద్ కనిపించలేదనే వార్త విని పూర్వప్రేమ గుర్తుకువచ్చినట్లుంది. వచ్చేశారు.

ఖుర్షీద్ తప్పిపోయినతరవాత నెల పదిహేను రోజులకు ఒక మహాశయుడు నా గదిలో అడుగుపెట్టాడు. పద్ధతి పట్టణాన్ని పోగసుగానిలా ఉంది. చామనచాయ. ఒక శాలవ నడుముకు, మరొకటి తలకూ కట్టుకున్నాడు. ఎచ్చి రత్నకంబళీమీద కూర్చున్నాడు. అతనిలో కాస్త అల్పత్వం కనిపించింది. వేశ్యల ఇండ్లకు ఎక్కువగా వెళ్ళినవానిలా లేడు. గదిలో నేను ఒక్కర్తెనే ఉన్నాను. బువాహూసేనీని పిలిచాను. ఆవిడ వచ్చింది. ఆవిడను చూచి అతడు లేచినుంచున్నాడు. సిగ్గు పడుతూ బువాహూసేనీ చేయిపట్టుకొని వేరుగా వెళ్ళి ఏదో మాట్లాడాడు. ఆ మాటల్లో కొన్ని వినిపించాయి. కొన్ని వినిపించలేదు. తరవాత బువాహూసేనీ ఖాసమ్మదగ్గరికి వెళ్ళింది. మళ్ళీ మాటలు జరిగాయి. చివరకు తేలిందేమంటే నెల దబ్బు ముందుగా ఇవ్వాలి. అతను నడుముకు కట్టి ఉన్న రూపాయాల సంచీ తీశాడు. బువాహూసేనీ కొంగు చాచింది. గల గలమని రూపాయాలు కొంగులో పోశాడు.

బువాహూసేనీ : ఎన్ని ఉన్నాయి?

అతను : తెలియదు. లెక్కించండి.

బువాహూసేనీ : నాకేం తెలుస్తుంది లెక్క?

అతను : డెబ్భైఅయిదు ఉండవచ్చు—ఒకటి రెండు ఎక్కువా తక్కువా.

బువాహూసేనీ : అయ్యా! డెబ్భైఅయిదంటే ఎన్ని?

అతను : మూడు ఇరవైలు పైన పదిహేను—పాతిక తక్కువ నూరు.

బువాహుసేనీ : పాతిక తక్కువ నూయు. అంటే ఇది ఎన్ని రోజులకు ?

అతను : పదిహేను రోజులకు. మిగతా పదిహేను రోజులది రేపిస్తాను. మొత్తం నూటయాభై బిళ్ళలు మీకు రేప అందుతాయి.

"బిళ్ళలు" అనే మాట నాకు బాగనిపించలేదు. దాంతో అతను ఎలాంటివాడో తెలిసిపోయింది. కాని వేశ్యావృత్తి. పరాధీనపు బ్రతుకు. ఏం చేయగలను ?

బువాహుసేనీ డబ్బు తీసుకొని ఖాసిమొదగ్గరికి వెళ్ళింది. ఎలా అంగీకరించిందో తెలియదు ఖాసిమ్. పెద్దపెద్ద అమీర్లదగ్గరకూడా డబ్బువిషయంలో ఒక్క నిముషం ఆలస్యం కానిచ్చేదికాదు. ఒకరోజంతా వేచిఉండడానికి అంగీకరించిందీ.

తరవాత వారు నాగదిలో నివాసుకైపోయారు. ఎప్పుడో జాము రాత్రి తరవాత తలుపు తట్టినట్లు వినిపించింది. అతను వెంటనే లేచి కూర్చున్నాడు. పెళ్తాను. "మళ్ళీ రేపు రాత్రికి" అని అయిదు సవర్సులు. మూడు ఉంగరాలు ఇచ్చివెళ్ళాడు. వాటిల్లో ఒకటి రత్నపుది. రెండవది వైడూర్యపుది. "ఇది నీకోసం. ఖాసిమ్‌కు ఇవ్వవద్దు" అని చెప్పి ఇచ్చాడు. వేళ్ళకు పెట్టుకొనిచూచాను. చాల అందంగా ఉన్నాయి. పెట్టె తెరిచి నవర్సులను. ఉంగరాలను [1]చోర్‌ఖానాలో వేసి మూసేశాను.

రెండవరోజు రాత్రికి వచ్చాడు. నేను విద్యాభ్యాసంలో ఉన్నాను. వచ్చి పక్కన కూర్చున్నాడు. వాద్యబృందాళ్ళకు అయిదు రూపాయాలిచ్చాడు. ఉస్తాద్ జీ, సారంగివారూ పొగడ్త సాగించారు. అతని నడుమునకు ఉన్న శాలువ కొట్టేయ్యాలని ఉస్తాద్ జీ ప్రయత్నం. నోరు తెరిచి అడిగాడు. కాని వ్యర్థం. అతను ఇవ్వలేదు.

అతను : ఉస్తాద్ జీ ! డబ్బు గిబ్బూ ఏది కావాలన్నా ఉంది. కాని ఆ శాలువ ఇవ్వలేను. అది ఒక మిత్రుని గుర్తు.

---

[1] పెట్టెలో చాటుగా వస్తువులు దాచే అర.

ఉస్తాచ్ జీ ముఖం మాడ్చుకున్నారు.

తరవాత చదువు ముగిసింది. బువాహు సేనికి మిగతా డెబ్బై అయిదు రూపాయాలిచ్చి, తమ తరపున ఆవిడకు అయిదు రూపాయాలు ఇచ్చాడు. ఆవిడ వెళ్ళిపోయింది. గదిలో మేమిద్దరమే ఉన్నాం.

అతను : రెండు నెలలక్రితం అయిష్‌బాగ్ జాతరలో.....

నేను : అయితే రెండునెలల తరవాతనా ?

అతను : లక్నోలో లేను. బయట వెళ్ళాను. మళ్ళీ వెళ్లాలి.

నేను బోగస్పటక్కాయి సాగించాను.

నేను : అయితే నువ్వు వదిలి వెళ్ళిపోతావన్నమాట.

అతను : కాను. త్వరలోనే వచ్చేస్తాను.

నేను : మీ ఇల్లెక్కడ ?

అతను : ఇల్లు ఫరుఖాబాదులో. లక్నోలో చాల పనిఉంటుంది. ఇక్కడే ఉంటాను. అప్పుడప్పుడు బయట వెళ్ళివస్తుంటాను.

నేను : ఈ శాలువ ఎవరి గుర్తు ?

అతను : ఎవరిదీ కాను.

నేను : వాహ్ ! అర్థమైంది. అది ఓ ప్రియురాలి గుర్తు.

అతను : కాను. నీతోడు. నాకెవరూ లేరు. అన్నీ నువ్వే.

నేను : అయితే ఇచ్చేయండి.

అతను : ఇవ్వలేను.

నేను భరించలేకపోయాను. ఇంతలో మిరకతాలు గల పెద్దపెద్ద ముత్యాలహారము, ఏడ్రాలుతాపిన మురుగుల జత, రెండు బంగారపు

ఉంగరాలు నాముందు ఉంచాడు. వాటన్నింటిని తీసుకొని పెట్టెలో పెట్టి మూసేశాను. వేల రూపాయాలు ఇలా ఇచ్చేస్తున్నాడు. కాని ఆ శాలువ ఎందుకు ఇవ్వడు? మహాఅయితే అది అయిదువందల ఖరీదుచేస్తుంది. పట్టుపట్టి సాధించాల్సినంతగా కనిపించలేదు.

అతని పేరు ఫైజలీ. జాహు, జాహుస్నార రాత్రికి ఒక్కొక్కప్పుడు అర్ధరాత్రికి వచ్చేవాడు. జాహురాత్రి ఉండగా లేచివెళ్ళిపోయేవాడు. తర చుగా తలుపుతట్టిన శబ్దంగాని, ఈలగాని వినిపించేది. అది వినిపించగానే ఫైజలీ వెళ్ళిపోయేవాడు. నెలా పదిహేను రోజులు గడిచాయి. నా పెట్టె ఆభరణాలతో నిండిపోయింది. నవర్సులు, రూపాయాలు లెక్కలేవు. ఖానమ్, బువాహుసేనీలకు తెలియని పది పన్నెండువేల సొమ్ము నాదగ్గర కూడింది.

ఫైజలీ విషయంలో నాకు ఇష్టంగానీ అయిష్టంగానీ లేదు. అయిష్టత కలగాల్సిన అవసరం ఏమి? అతడేమంత అనాకారి కాదు. రెండవది డబ్బు విచిత్రం అయింది. వారు వచ్చేవరకూ తలుపుపైపే నా చూపుం డేది. ఇప్పుడు గోహర్‌మిర్జా పగటిపూట మాత్రం వస్తున్నాడు. రాత్రి వచ్చేవాళ్ళకుకూడా నేను ఒకరికి కట్టుబడిపోయానని అర్థం అయింది. కాబట్టి త్వరగానే వెళ్ళిపోయేవారు. తిష్టవేసుకుని కూర్చునేవారిని ఏదో ఒక నెపంతో పంపించేదాన్ని.

ఖుర్షీద్‌కోసం గాలించడం జరిగింది. కాని జాడ తెలియలేదు. ఈలోగా ఫైజలీకి నామీద ప్రేమ కలిగింది. అతడు దాన్ని అనేకవిధాల వ్యక్తంచేశాడు. తొలుత గోహర్‌మిర్జాను పిలచిడండకపోయినట్లైయితే ఫైజలీని ప్రేమించేదాన్నే. అతనికే హృదయం అర్పించేదాన్ని. అయినా అతనిని రంజింపచేయడంలో కొరత దానీయలేదు. ప్రేమి స్తున్నానని ఫైజలీని మోసగించాను. పాపం! నమ్మాడు. పిలలో చిక్కాడు. అతడు రహస్యంగా నాకు ఇచ్చింది ఇతరులకు తెలియదు. ఖానమ్, బువా హుసేనీల ఆదేశం ప్రకారం కొన్ని కోరవలసివచ్చేది. అది తీర్చడం

కూడా తన విధిగా భావించేవాడు. అతనికి డబ్బంటే లెక్కలేదు. రాకుమారులలోగాని, అమీర్లలో అలాంటి మనిషి కనిపించలేదు.

రుస్వా: ప్రక్కెప్పు సొమ్ముకు వెనకా ముందేమి? అలాంటి గుండె ఇంకొకనికి ఎలా వస్తుంది?

ఉమ్రావ్: ప్రక్కెప్ప సొమ్మేం?

రుస్వా: కాకుంటే తల్లిమెడలోంచి తెచ్చిస్తాడా?

ఉమ్రావ్: ఏమో? మీకేం తెలుసు?

12

రాత్రిళ్ళు వచ్చేవాళ్ళలో పన్నామల్ చౌదరీ ఒకడు. రెండు గంటలు కూర్చొని వెళ్ళిపోయేవారు. నలుగురికో కూర్చోడమే వారికి సరదా. పర్యాయ సరిగా జరుగుతూఉండిన పక్షంలో వచ్చేపోయేవారి విషయంలో పట్టింపులేదు. నెలకు రొక్కం రెండువంద లిచ్చేవారు. ఫైజలీతో పరిచయం కలిగినతరవాత వారి రాకపోకలు తగ్గాయి. ప్రతిరోజు వచ్చే వారల్లా రెండు మూడు రోజులకు రాసాగారు. ఒక్కొక్కసారి పదిహేను రోజులవరకు పత్తాఉండేవారు కారు. వచ్చినా చిన్నబుచ్చుకొని కూర్చునేవాడు.

పన్నామల్ : నీదాకా రాలేదా ?

నేను : ఏమి ?

పన్నామల్ : ఇంట్లో దొంగతనం జరిగింది. ఎన్నోతరాల ఆర్జన ఊడ్చుకుపోయింది.

నేను : (ఉలికిపడి) ఏమీ ? దొంగతనమే ! ఎంత సొమ్ము పోయింది ?

పన్నామల్ : అంతా పోయింది. మిగిలిందేమి ? రెండు లక్షల జవహరీ మాయమైంది.

మనసులో నవ్వుకున్నాను. నవ్వేందుకంటే అతని తండ్రి చన్నామల్ కోటీశ్వరుడని ప్రతీతి. రెండు లక్షలు పెద్దమొత్తమేకాని ఆయన విషయంలో కాదు. ఒకరకంగా ముఖం పెట్టి విచారం వ్యక్తపరచాను.

పన్నామల్ : ఇవ్వాళ రేపు పట్నంలో దొంగతనాలు ఎక్కువ అయినాయి. నవాబు 'మలికె ఆలమ్' ఇంట్లో దొంగతనం జరిగింది.

గుడ్డి వర్చారుగా ఉంది. బయటినుంచి దొంగలు వచ్చారని పనికిది. పాపం మీర్జా అలీబేగ్ ఆశ్చర్యపడుతున్నాడు. పట్టణంలో దొంగ లందరినీ పిలిచారు. అయినా జాడ తెలియలేదు. వాడంతా చెప్పులు పట్టుకొని ఇది మా పని కాదని చెప్పారు.

పన్నాపుల్ వచ్చిన రెండవ రోజు గదిలో కూర్చొనివున్నాను. చౌకులో గొడవ జరిగింది. నేనూ [1]చిల్మను వగ్గరికి వచ్చి చూస్తే గందర గోళంగా ఉంది. జనసమ్మర్దం ఎక్కువగా ఉంది.

ఒకడు: చివరకు పట్టువచ్చాడుగా!

రెండోవాడు: కొచ్చల్ అంటే ఇలా ఉండాలి.

మూడోవాడు: అన్నా! ఏమన్నా సొమ్ము దొరికిందా?

నాలుగోవాడు: చాల దొరికింది. అయినా దొరకాల్సింది చాలా ఉంది.

అయిదోవాడు: మియాఁజైజూకూడా పట్టుబడ్డట్లున్నాడే?

ఆరోవాడు: ఓహో! ఏమి వస్తున్నాడయ్యా!

మియాఁజైజును క్రాదుకట్టి తీసుకొనిరావడం నా కళ్ళతో చూచాను. వెంట సిపాయీలున్నారు. జనమంతా చౌక్కిటికి చుమ్ముకొచ్చింది. మియాఁ జైజూ ముఖంమీద కండువా వేసుకున్నాడు. ముఖం కనిపించలేదు. ఇది మధ్యాహ్నపు వృత్తాంతం.

మామూలుగానే జామురాత్రికి జైజులీ వచ్చాడు. రావడం రావడమే బయట వెళ్తున్నానని, ఎల్లుండి వస్తానని చెప్పాడు. "చూడు ఉమ్రావ్ జాన్! నేను నీకిచ్చినదానినిగురించి ఎవరికీ చెల్లడించవద్దు. బువాహుసేనికిగాని, ఖానమేకుగాని చూపవద్దు. నీవే వాడుకో. ఎల్లుండి తప్పక వస్తా. సరేగాని కొద్దిరోజులు మావెంట వస్తావా?" అడిగాడు.

---

[1] వెదురుబద్దంతో చేసిన తెర.

నేను : నేను పరాధీనుడనని మీకు తెలిసిందేగా ? ఖానుమ్‌గారి అధీనంలోని దాన్ని. ఆవిడను అడగండి. ఆవిడ ఇష్టపడితే నాకేమీ అభ్యంతరం లేదు.

ఫైజలీ : మీకు విశ్వాసం ఉండదనే మాట నిజం. నేను నీఎంబే ప్రాణం ఇస్తాను. నీవేమో ఇలాంటి నీరసపు జవాబు చెప్తావా ? మంచిది. బుహాహుసేనీని పిలువు.

బుహాహుసేనీని పిలిచాను. ఆమె వచ్చింది.

ఫైజలీ : ఈవిడ కొద్దికోజులు మాఇంట రావడానికి వీలుంటుందా ?

హుసేనీ : ఎక్కడికి ?

ఫైజలీ : ఫరుఖాబాదు. నేను మామూలు మనిషినేమీ కాదు. అక్కడ నా జాగీరు ఉంది.

ప్రస్తుతానికి రెండు నెలలు అక్కడ ఉంటాను. ఖానుగారు అంగీకరిస్తే రెండు నెలల డబ్బు ముందుగానే ఇస్తాను. కొంత ఎక్కువగా ఇవ్వమన్నా ఇస్తాను.

హుసేనీ : ఖానుకు ఒప్పుకుంటుందని నాకు నమ్మకంలేదు.

ఫైజలీ : అయినా అడుగు.

బుహాహుసేనీ ఖానుపుపగ్గరికి వెళ్ళింది.

నాపరకు బుహాహుసేనీని ఖానుమెవద్దకు పంపడంవలన ప్రయోజనం లేదని తెలుసు. ఆవిడ అంగీకరించదు. ఈ వ్యక్తి ఇక్కడే ఇంతగా ఆదరిస్తున్నాడు. వాళ్ళ ఊరికి వెళ్తే ఎంత ఆదరించాలి: నేనిలా అనుకుంటూఉండగానే బుహాహుసేనీ వచ్చి బయటవెళ్ళడం ఏమాత్రం సాధ్యపడదని చెప్పింది.

ఫైజలీ : రెండింతలు డబ్బిస్తాను.

హాసేనీ: నాలుగింతలు ఇచ్చినా సాధ్యపడదు అని చెప్పింది.

ఫైజలీ: పోనీ ఏం చేస్తాం.....:

ఐవా హాసేనీ వెళ్ళిపోయింది. ఫైజలీ కళ్ళల్లోంచి టపటప కన్నీరు రాలింది. అతని స్థితిచూచి జాలి కలిగింది. ప్రేమికుల అవిశ్వాసాన్ని గురించి కథల్లో గాథల్లో చదివినప్పుడు నాకు విచారం కలిగేది. ఇతని వెంట వెళ్ళకుంటే నేనూ విశ్వాసంలేనిదాననీ, కృతఘ్నురాలనీ అనడంలో సందేహంలేదు. అతనివెంట వెళ్ళిపోవాల్సిందేనని నిశ్చయించుకున్నాను.

నేను: నేనూ వస్తాను.

ఫైజలీ: ఏస్తావా?

నేను: ఎవరేమన్నా ఏచ్చేదే:

ఫైజలీ: ఎలా?

నేను: రహస్యంగా.

ఫైజలీ: అయితే నిన్ను తీసుకెళ్ళడానికి ఎల్లుండి జామురాత్రి ఉండగా ఏస్తాను. మోసగించవద్దు సుమా.

నేను: నా ఇష్టంతో ఏస్తానన్నాను. మాట ఇచ్చాను. చూడండీ నా మాటకూడా.

ఫైజలీ: మంచిది. చూతాం.

ఆ రాత్రి ఫైజలీ జామున్నర రాత్రి ఉండగా వెళ్ళిపోయాడు. అతను వెళ్ళిపోయినతరవాత ఆలోచించాను మాట ఇచ్చానుగాని చెళ్ళడమా మానడమా అని. ఫైజలీ ప్రేమ, నా వాగ్దానం జ్ఞాపకం ఏచ్చాయి. వెళ్లాలనుకున్నాను. ఇంతట్లో ఎవరో అడ్డుపెడుతున్నట్లనిపించింది. ఏమో: ఏమి అవుతుందో? ఎలా తెలుసు?

ఆలోచనలతోనే తెల్లవారింది. ఏ నిశ్చయానికి రాలేదు. పగలంతా ఇవే ఆలోచనలు మనసులో మసలాయి. అదృష్టవశాత్తు ఆ రాత్రి ఎవరూ రాలేదు. గదిలో ఒంటరితనం. ఆలోచనలు. చివరకు కన్ను మలిగింది. పొద్దెక్కేదాకా నిద్రలోనే ఉన్నాను. గోపాల్‌మిర్జా వచ్చి లేపాడు. నా కది వాగనిపించలేదు. పగలంతా ఏదో చికాకు. ఏమాటమీదనో భువా హుసేనీతో తగాదా జరిగింది. ఆ జ్ఞాపకం వచ్చింది. కచేరీకి ఎక్కువంచో పిలుపు వచ్చింది. "వెళ్తావా?" అని భువాహుసేనీ అడిగింది. అప్పుడు నాకు తలనొప్పిగా ఉండింది. వెళ్ళనని కచ్చితంగా చెప్పేశాను. "బాగుంది. ఆహ్వానం వచ్చినప్పుడు నిరాకరిస్తే ఎలా? ఈ పృత్తిలో ఉంటి ఇంకేం చేస్తావు?" అన్నది భువాహుసేనీ. "వెళ్లను. వెళ్లను. వెళ్లను." "వాళ్ళు ప్రత్యేకంగా నీ పాట కోరి పిచ్చారు. భానుమతి మాట ఇచ్చింది. డబ్బుకూడా తీసుకుంది. తరవాత మీ ఇష్టం" అన్నది. "నేను వెళ్ళను. డబ్బు వాపసు చెయ్యండి" అన్నాను.

భువాహుసేనీ: నీవేమీ తెలియనిదానివా? భానుమతిగారు డబ్బుతీసుకున్న తరవాత వాపసు ఇవ్వడం అంటూ ఉంటుందా?

నేను: ఏవిధంగా ఎలా చస్తానేం? భానుమతిగారు డబ్బివ్వకుంటే నేను ఇస్తాను.

భువాహుసేనీ: ఓహో! డబ్బుగలదానివి అయిపోయావు. తే, ఇచ్చేస్తాను.

నేను: ఎంత?

భువాహుసేనీ: ఎంత.

నేను: ఎంత తీసుకుంటావా? ప్రాణం తీసుకుంటావా?

ఎందుకోగాని ఆ రోజు భువాహుసేనీకూడా మొండికెత్తింది.

భువాహుసేనీ: అంత ఉన్నదానివి అయితే ఇచ్చేయి.

నేను: సాయంకాలం ఇస్తాను.

హాసేనీ : అక్కడ చారు పెట్టి కూర్చొనిఉన్నాను. సాయంకాలంవరకూ ఎందు కాగుతారు ?

ఈవిడదగ్గర దబ్బెక్కడిది ? ఈ నెపంతో బలవంతం చేస్తే ఒప్పు కుంటుంది అనుకున్నది. నా పెట్టెలో అప్పటికి ఎంత లేవన్నా చేయి, పది హేను వందలకు సరిపడను లున్నాయి. ఉపహారీ విషయం చెప్పాల్సిన అవసరంలేదు. కాని బువాహాసేనీ నుంచి పెట్టె తెరవడం కష్టమే.

నేను : అయితే వెళ్ళి గంట తరవాత వచ్చి తీసికెళ్ళు.

హాసేనీ : గంటలో గ్రాహకులు వచ్చి ఇస్తారా ?

నేను : అవును. ఇస్తారు. నా ప్రాణం తీయకు. నా శరీరం చావుండ లేదు.

హాసేనీ : ఏమి ? ఏమైంది ?

నేను : ఏమైందా ? జ్వరం వచ్చినట్లుంది. తల నొప్పి.

బువాహాసేనీ నొసలుమీద చేయివేసి "వేడిగా ఏమీలేదు. కచేరి ఎల్లుండి. అల్లా దయవల్ల అప్పటికి బాగైపోతావు" అన్నది.

ఆ మాటకు నేను బదులుచెప్పకముందే బువాహాసేనీ వెళ్ళిపోయింది. ఆమె వ్యవహారం నాకేమీ బాగనిపించలేదు. కోపంకూడా వచ్చింది. వీళ్లకు మన రోగాలనుగురించీ, నొప్పులనుగురించి ఆలోచన లేనప్పుడు వీళ్లతో ఉండడం ఎందుకు : అనుకున్నాను.

రుస్వా : అంతకుముందు అలాంటి ఆలోచన ఎప్పుడైనా వచ్చిందా ?

ఉమ్రావ్ : ఎప్పుడూ రాలేదు. ఏం : ఎందుకలా అడిగారు ?

రుస్వా : థైజరీ ఆధారంగా నిలిచాడు. వాటిని ఈ ఆలోచన వచ్చి ఉంటుంది.

ఉగ్రావ్ : అందులో రహస్యం ఏముంది ?

రుస్వా : రహస్యం లేదు. సూక్ష్మం ఉంది.

ఉగ్రావ్ : ఏమిటా సూక్ష్మం ? త్వరగా చెప్పండి.

రుస్వా : ఫైజలీకి మాట ఇవ్వకముందే వెళ్ళిపోవాలనే సంకల్పం మీ కుంది. ఎలా వెళ్లిపోవాలి అని నెపంకోసం మనసు వెతుకుతూంది.

ఉగ్రావ్ : అదికాదు. వెళ్లాలా ? ఉద్దా ? అని సతమతం అవుతున్నాను. గోహర్‌మిర్జా సమయంకాని సమయంలో ఇచ్చి కొంచెతనం చేయడం, బుహాహుసేనీ బలవంతం నా సంకల్పాన్ని గట్టిపరచాయి. అయినా అప్పటికే పూర్తిగా నిశ్చయించుకోలేదు. రాత్రికి ఫైజలీని. అతని స్థితినీ చూచి స్థిరపరచుకున్నాను.

రుస్వా : కాదు. ముందే మీరు ఒక నిశ్చయానికి వచ్చేశారు. అందుకే గోహర్‌మిర్జా కొంచెతనమూ, బుహాహుసేనీ బలవంతమూ మీకు బాగనిపించలేదు. కాకుంటే అది మామూలే అయిఉండాలి. మీకు సాధారణంగా ఇలాంటివి జరుగుతుంటాయి.

ఉగ్రావ్ : సరే ఒప్పుకున్నాను. అయినా నన్ను అడ్డేవారెవ్వరు ? నిజం చెప్పుతున్నాను. వెళ్లేప్పుడు ఎవరో "ఉగ్రావ్ : వెళ్ళకు నా మాట విను" అని చెవిలో చెప్పినట్లు అనిపించింది. రెండు మూడు మెట్లు దిగినతరవాత ఎవరో లాక్కొనిపోతున్నట్లూ, ఒకరు వెళ్ళవద్దని చెప్పినట్లూ అనిపించింది. కాని వినలేదు. వెళ్ళి పోయాను.

రుస్వా : ఆపిన బలవంతు డెవడో ? అతని మాట మీరు వినలేదు. శిక్ష అనుభవించారు.

ఉగ్రావ్ : అర్థమైంది. అది ఒక శక్తి. దుష్కార్యములు చేయవద్దని హెచ్చరించేదీ, సత్కార్యములు చేయవలసిందని ప్రోత్సహించేదీ.

రుస్వా : కాదండీ. అది పీరస్న శక్తికాదు. ఖానమె ఇంట్లో ఉండడం ఏమంత మంచి పని? చెడు. మంచిది కావని తాము భావించినట్లు మీ మాటలనుబట్టి తెలుస్తూంది. బహుశః పరిస్థితుల వత్తిడివల్ల మీరు అలా చేసిఉంటారు. కాని ఖానమె ఇంట్లో ఉన్నదానికంటే ఒక మనిషిని కట్టుకొనిఉండడం మేయిరెట్లు మేలు. వాస్తవం ఏమంటే ఫైజలీ ఉదారస్వభావము, అతని ప్రేమభావమే మమ్మల్ని అతనివెంట వెళ్ళమనిసిందని ప్రోత్సహించాయి. ముఖాలు చూచి మనుషులను కనిపెట్టడంలో మీకున్న ఆసక్తి మమ్మల్ని అలా చేసి ఉంటుంది. ముఖసాముద్రికంలో ప్రజ్ఞావంతులు అయిపోయారు.

అయిష్‌బాగ్ జాతరలో మనుషుల ముఖాలు పరిశీలించిన వృత్తాంతం శ్రద్ధగా విన్నాను. ఫైజలీ చర్యలు మీవిషయంలో ప్రకటితం కాలేదు. అయినా అతని ముఖము, మాట, నడవడితో అతనివెంట వెళ్తే తప్పక ఏదో ప్రమాదం వాటిల్లుతుంచని గ్రహించేఉంటారు. కాని అతని తీపి మాటలు, భవిష్య ఆశ మీ కళ్ళముందు ఒక తెర దించాయి. మీరు మానసిక శాస్త్రం చదువలేదు. ఆ శాస్త్రం చదివిఉంటే అతని ఎలలో నడిచుండేవారు కారు.

ఉమ్రావ్ : ఏదైన పుస్తకం సూచించండి. చదువుతాను.

ఖానమె ఇల్లు చౌకులో సురక్షిత ప్రదేశంలో ఉంది. పశ్చిమాన బజారు, ఉత్తర, దక్షిణదిశల్లో ఎత్తైన వేశ్యల ఇండ్లూ ఉన్నాయి. ఒక పక్క బీబాజాన్ ఇల్లు, రెండోపక్క హుసేనీ దాసిఇల్లూ ఉండేవి. వెనుక మీర్ హుసేన్ అలీగారి దివాణం. ఎటునుంచీ దొంగ మారే అవకాశం లేదు. ముగ్గురు మనుషులు రాత్రిళ్ళు కాపలా కాసేవారు. ఫైజలీ రాక పోకలు మొదలైనాటినుండి ఒకడు పెద్దచర్వాజాబట్ట ప్రత్యేకంగా కాస్తుండేవాడు. ఎంచేతంటే ఫైజలీ చాల రాత్రికి వచ్చేవాడు. రాత్రి ఉండగానే వెళ్లిపోయేవాడు. తలుపు తీయడానికి, మళ్ళీ మూసి తాళం వేయడానికి ప్రత్యేకంగా ఒకణ్ణి నియమించడం జరిగింది.

వాడ్డాసం ప్రకారం ఫైజలీ రాత్రికి వచ్చాడు. కొంత సేపు ఎలా వెళ్ళాలా అని ఆలోచన సాగింది. ఇంతలో కావలివాడు ఆవులించాడు. వాడు మెలకువతో ఉన్నాడని గ్రహించి ఫైజలీ వాళ్ళే లోపలికి పిలిచాడు. "ఇదిగో చూపాయి. బహుమానం ఎప్పుడూ ఇవ్వలేదు నీకు. తలుపు వగ్గరేసి ఉంచు. మేము మేలుకునే ఉన్నాం. భయం లేదు" అన్నాడు.

కాపలి "ఓక్కా" సలాము చేసి వెళ్ళిపోయాడు. "పద పోదాం" అన్నాడు ఫైజలీ. సొమ్ముల పెట్టె మొదలే తెప్పించేశాను. రెండు జతల బట్టలు మూట కట్టించాను. అది చంకన పెట్టుకొని అక్బరీ చర్వాజపైన నడిచాను. వానిసల సంతదగ్గర ఎద్దులబండి సిద్ధంగా ఉంది. ఇద్దరమూ అందులో కూర్చున్నాం. 'హిందోలాకేనాచా' దాటి కొంతదూరం వెళ్ళగానే ఫైజలీ గుర్రాన్ని తీసుకొని సైసువాడు కలిశాడు. అతడూ మా బండి వెంట వచ్చాడు. ఎవయానికి మోహన్‌లాల్‌గంజ్ చేరాం. అక్కడ సత్రంలో మధ్యాహ్నంవరకు మకాం. పూటకూళ్ల అమ్మతో పండించుకు తిన్నాం.

ఉప్పులేనిది మిసప్పప్పు చప్పన
సుంతైతం లేదు నేతివాసన

మూడోరోజు రాయ్‌బరేలీ చేరాం. అక్కడ ప్రయాణానికి తగిన బట్టలు కొన్నాడు. లక్నోనుంచి తెచ్చిన బట్టలు విప్పి మూట కట్టాను.

లక్నోనుంచి వచ్చిన ఎద్దులబండి రాయ్‌బరేలీనుంచి తిరిగిపోయింది. అక్కడ మరొక బండి వాడుగకు తీసుకొని లాల్‌గంజ్‌వైపు సాగాం. అది రాయ్‌బరేలీకి తొమ్మిది పది కోసులదూరంలో ఉంది. సాయంకాలం అపు తుండగా ఆ వూరు చేరాం. ఆ రాత్రి సత్రంలో మకాం. అవసరమైన సామగ్రి తేవడానికి ఫైజలీ బజారుకు వెళ్ళాడు. మేము నిడిసిన గదికి దగ్గర్లో ఉన్న మరొక గదిలో ఒక పల్లెబూరి బోగంది దిగింది. పేరు నసీబన్. సిగలు, బట్టలు బాగున్నాయి. కావడానికి పల్లెదే అయినా భాష బాగుంది. మాటతీరు బోగంబాళ్ళలా ఉంది. నేను ఆమెతో చాలాసేపు మాట్లాడాను.

నసీబన్ : ఎక్కడినుంచి వస్తున్నారు?

నేను : ఫైజాబాదునుంచి.

నసీబన్ : ఫైజాబాదులో నా చెల్లెలుంది. బహుశ: మీకు తెలిసిఉండ వచ్చు.

నేను : (నేనూ వేశ్యసని గుర్తు పట్టేసింది) నాకేం తెలుసు?

నసీబన్ : ఫైజాబాదులో మమ్ములను ఎరుగనివారు లేరు.

నేను : చాలా కాలంనుంచి వీరి ఇంట్లోనే ఉంటున్నాను. వీరు లక్నోలో ఉంటారు. నేనుకూడా ఎక్కువగా అక్కడే ఉంటున్నాను.

నసీబన్ : పుట్టిల్లు ఫైజాబాదేనా?

(ఈవిడ చెప్పేది నిజం. కాని జవాబు ఏం చెప్పాలి)

నేను : అవును, పుట్టడం ఫైజాబాదులోనే. చిన్నతనంనుంచి బయటనే ఉంటున్నాను.

నసీబన్ : అయితే ఫైజాబాదులో ఎవరినీ ఎరుగవు?

నేను : ఎరుగను.

నసీబన్ : ఇటు ఎందుకు వచ్చినట్లు?

నేను : వీరివెంట.

నసీబన్ : వెళ్ళడం ఎక్కడికి?

నేను : ఉనావ్.

నసీబన్ : లక్నోమీదినుంచి వచ్చారా?

నేను : అవును.

నసీబన్ : చక్కని తోవ వదిలి ఇటెందుకు వచ్చావు ? నృపత్‌గంజ్ నుంచి ఉనావ్ వెళ్ళాల్సింది.

నేను : వీరికి రాయ్‌బరేలీలో పని ఉంది.

నసీబన్ : ఇటు తోవలేమీ బాగాలేవు. దొంగల భయానికి రాకపోకలు నిలిచిపోయాయి. పుల్యా అడవిలో వందలమందిని దోచుకున్నారు. ఉనావ్‌కు అటునుంచే వెళ్లాలి. ఉన్నది ముగ్గురు. అందులో ఒక ఆడది. మెడలో నగలుకూడా ఉన్నాయి. అక్కడ పెళ్లివాళ్ళనే దోచేస్తారు.

నేను : నాసటి వ్రాత ఏం చేస్తాం ?

నసీబన్ : గట్టి గుండెదానివే.

నేను : మరేం చేయను ?

తరవాత ఆ మాట, ఈ మాట మాట్లాడాం. అవి అంత ముఖ్యం అయినవి కావు. నాకు జ్ఞాపకమూ లేదు. "ఆఁ నువ్వెక్కడికి ?" అని అడిగాను.

నసీబన్ : మేము యాచస (గదాయీ) కు బయలుదేరాం.

నేను : అర్థంకాలేదు.

నసీబన్ : ఏమీ గదాయీ తెలియదూ ? ఎంత పతివ్రతవు.

నేను : నాకేం తెలుసు అక్కా ? "గదాయీ" బిచ్చమెత్తడాన్ని అంటారు.

నసీబన్ : మా పగవాళ్ళు బిచ్చమెత్తుకోనీ.

నేను : నాకు తెలియదు "గదాయీ" దేన్నంటారో ?

నసీబన్ : ఏడాది కొకసారి ఇల్లు విడిచి మేము పల్లె పల్లె తిరుగుతాం. అమీర్లు, సవాబుల ఇండ్లలో దిగుతాం. వారు మా అదృష్టాన్నిబట్టి

ఏదోఒకటి ఇస్తారు. ఒకచోట కచేరి జరుగుతుంది. ఒకచోట జరుగదు.

నేను : అయితే దాన్ని "గదాయీ" అంటారు.

వసీబన్ : ఆఁ ఇప్పుడు అర్థమైందా ?

నేను : ఇక్కడ ఎవరైనా అమీరుదగ్గరికి వచ్చారా ?

వసీబన్ : ఇక్కడికి దగ్గర్లో రాజాశంభూధ్యాన్‌సింగ్ కోట ఉంది. అక్కడికి వెళ్ళాను. వారికి మహారాజు ఫర్మానా అందింది బందిపోటు విషయంలో బందోబస్తు చేయవలసిందని. వారు ఆ పనిలో వెళ్లిపోయారు. చాలరోజులు ఉన్నాను. తుదకు విసిగి వచ్చేశాను. ఇక్కడికి రెండుకోసుల్లో 'సమర్‌యహా' అనే ఊరుంది. అక్కడ మా పిన్ని ఉంటుంది. ఆవిడదగ్గరికి వెళ్తాను.

నేను : అక్కణ్ణుంచి ?

వసీబన్ : అక్కడనే ఉంటాను. రాజాగారు వచ్చినతరవాత కోటకు వెళ్తాను. ఇంకా చాలమంది వారికోసం అక్కడే మకాంచేసి ఉన్నారు.

నేను : రాజాగారికి ఆటపాటల్లో అభిరుచి ఉందా ?

వసీబన్ : ఉండేది.

నేను : ఏమి ? ఇప్పుడేమైంది ?

వసీబన్ : లక్నోనుంచి ఒక వేశ్యను తెచ్చిపెట్టుకున్నారు. అప్పటినుంచి మమ్ములను లెక్కచేయడంలేదు.

నేను : ఆ వేశ్య పేరేమి ?

వసీబన్ : గుర్తులేదు. ముఖం చూశాను. ఎర్రగా ఉంటుంది. ముక్కూ ముఖం బాగానే ఉంటాయి.

నేను : బాగా పాడుతుందా ?

నసీబన్ : మన్ను. పాటగీటా రాదు. ఏదో కొద్దిగా ఆడుతుంది. రాజా గారు ఆవిడచేతి బొంగరం.

నేను : ఆవిడ వచ్చి ఎంతకాలం అయింది ?

నసీబన్ : ఆరు నెలలు అయిఉంటుంది.

రాత్రికి ఫైజలీతో దోవ బాగులేదనే విషయం చెప్పాను. "ధైర్యంగా ఉండు. కట్టుదిట్టాలు చేశాం" అన్నాడు.

13

రెండపరోజు వేకువన బయలుదేరాం. నసీబన్ బండి మా వెనక ఉంది. నసీబన్, నేనూ మాట్లాడుకుంటున్నాం. కొంతదూరం వెళ్ళినతర్వాత సమర్యహా వచ్చింది. నసీబన్ మాకు దూరంనుంచి ఆ ఊరు చూపింది. బాటపక్కన పొలాలున్నాయి. కొందరు కన్యలు నీరు పెడ్తున్నారు. కొందరు పొలంలో పనిచేస్తున్నారు. చీరకట్టిన బలిష్ఠమైన ఒక స్త్రీ దున్నుతూంది. నసీబన్ వాళ్ళను చూపి అంతా వేశ్యలని చెప్పింది. మంచి వృత్తే అనుకున్నాను. మగవాళ్ళకంటే ఎక్కువ కష్టపడుతున్నారు. వేశ్యలెందుకు కావలసివచ్చిందో అర్థంకాలేదు. వీళ్ళ ముఖాలుమాత్రం కష్టపుపనులకు తగిఉన్నాయి. లక్నోలో తిరిగిఅమ్మే పిడకలవాళ్ళలానూ, పాలు పెరుగు అమ్మేవాళ్ళలానూ ఉన్నారు. నసీబన్ ఇక్కడినుంచి విడిపోయింది.

రెండు కోసులు పోయినతర్వాత ఒక పల్లం వచ్చింది. అక్కడక్కడ అడివి, పెద్దపెద్ద గుహలు, ఎదురుగా ఏటిఒడ్డు కనిపించాయి. రెండు వైపుల దూరంవరకు దట్టమైన చెట్లబారులు. అక్కడికి చేరేవరకు బాగా పొద్దెక్కింది. ఈ బాటన మేముతప్ప ఎవరూ కనిపించలేదు. నలు వైపులా శూన్యం. నిశ్శబ్దం. ఏటిదరికి వచ్చాం. నేను వారిస్తున్నా వైజలీ గుర్రాన్ని ముందుకు సాగించాడు. చూస్తూచూస్తూండగానే చాలదూరం వెళ్ళిపోయాడు. తరవాత గుర్రం కనిపించలేదు.

మా బండి సాగుతూంది. సైసువాడు గుర్రం వెనక పరిగెత్తాడు. మిగిలింది నేను, బండి మనిషి. ఇంతలో పది, పదిహేసుమంది పల్లీయులు బండివైపు పరిగెత్తుకొని వస్తున్నట్లు కనిపించింది. రక్షించమని మనసులో భగవంతుని వేడుకొన్నాను. క్షణంలో పల్లీయులు వచ్చి బండి

చుట్టేశారు. అందరి చేతుల్లోనూ కత్తులూ, కటార్లు ఉన్నాయి. భుజాలకు తుపాకులు వ్రేలాడుతున్నాయి.

పల్లీయుడు: (బండివానితో) ఆపు బండిని. ఎవరున్నారు బండ్లో?

బండి మనిషి: రాపడం బరేలీనుంచి. ఉనావ్‌దాకా బాడుగచేసుకున్నారు.

పల్లీయుడు: ఆపు బండిని.

బండి మనిషి: ఏందు కాపాలి? ఖాన్‌సాహబ్ జనానా ఉంది.

పల్లీయుడు: వెంట పుగవారెవరూ లేరా?

బండి మనిషి: ముందుకు సాగిపోయారు. వస్తూఉండవచ్చు.

పల్లీయుడు: దిగు బీబీ బండ్లోనుంచి.

ఒకడు: పరదా తీసి లాగండి. బోగందేగా పరదా ఏమిటి?

ఒక పల్లెవాడు ముందుకు వచ్చి తెరతీసి నన్ను దింపాడు. ముగ్గురు మనుషులు నన్ను చుట్టేశారు. ఇంతలో నదివైపు దుమ్ములేచింది. గుర్రాల డిక్కల ధ్వని వినిపించింది. గుర్రాలు దగ్గరికి వచ్చాయి. ముందు పైజలీ గుర్రం కనిపించింది. వెనుక మరో పదిహేనుమంది గుర్రాల వాళ్లున్నారు. గుర్రాలను చూడగానే పల్లెవాళ్ళు తుపాకులు పేల్చారు. ఇద్దరు గుర్రాలవాళ్ళు పడిపోయారు. గుర్రాలవాళ్ళు నెత్తిమీదికి వచ్చేశారు. ఒరల్లోంచి కత్తులు బయటికి వచ్చాయి. వీళ్ళుకూడా కత్తులు లాగారు. ఒకటి రెండు దాడులలోనే పల్లెవాళ్ళు ముగ్గురు గాయపడి పడిపోయారు. ఆశ్వికుడుకూడా ఒకడు పడిపోయాడు. పల్లెవాళ్ళు పారిపోయారు.

నేను మళ్ళీ బండి ఎక్కాను. గాయపడిన ఆశ్వికునికి కట్లు కట్టి బండి ఎక్కించారు. బండి సాగింది. ఆశ్వికులు బండికి రెండువైపుల ఇద్దరు, వెనుక కొందరు, ముందు కొందరు నడిచారు.

ఫైజలీ : (సహచరునితో) భాయీ ! లక్నోనుంచి బయటపడ్డం కుదరవే లేదు. కష్టంగా ప్రాణాలతో వచ్చేశాను ఎలాగో.

ఫజలలీ : విలాసాల్లో పడిపోయాననవు.

ఫైజలీ : అవును. నువ్వు అంతకన్నా ఏమంటావు ?

ఫజలలీ : అనడమేమి ? వెంటనే ఉందిగా ! వదినగారిని మేము చూడ లేదా ?

ఫైజలీ : మీముందు తెర ఏమి ? చూడండి.

ఫజలలీ : గుడారం చేరింతరవాత చూస్తాను.

ఇంతలో బండి ఏటిఒడ్డుకు చేరింది. ఒడ్డు చాల మిట్టగా ఉంది. నేను దిగి నడవాల్సివచ్చింది. కష్టంగా బండి గట్టెక్కింది. బండి కుదుపు నకు గాయపడిన ఆశ్వికుని గాయాలు విచ్చుకున్నాయి. బండినిండా రక్తం.

బండి ఒడ్డుకు చేరింతరవాత మళ్ళీ కట్లు కట్టారు. బండి కడిగారు. నేను మళ్ళీ బండి ఎక్కాను. అప్పటికి రెండు జాములైంది. నాకు బాగా ఆకలివేస్తూంది. బండి మెల్లగా నడుస్తూంది. గుడారం ఎక్కడా కంటికి కనిపించలేదు. నాలుగు కోసులతరవాత ఒక ఊరిబయటి తోట వచ్చింది. అక్కడ చిన్నచిన్న డేరాలు వేసిఉన్నాయి. కట్టివేసిన గుర్రాలున్నాయి. మనుషులు ఇటూ అటూ తిరుగుతున్నారు. కొందరు వంటలు చేస్తున్నారు. మా బండి ఇక్కడికి వచ్చి ఆగిపోయింది. మా వెంటఉన్న ఆశ్వికులను చూచి ఒకడు ఎదురుగా వచ్చాడు. ఫజలలీ చెవిలో ఏదో చెప్పాడు. ఫైజలీదగ్గరికి గుర్రాన్ని నడిపించాడు. వారిద్దరూ ఏదో మాట్లాడుకున్నారు.

ఫైజలీ : "మంచిది చూతాం. భోజనాలు కానివ్వండి" అన్నాడు.

ఫజలలీ : అన్నాలు తినే వ్యవధిలేదు. కదలాలి.

ఫైజలీ : మంచిది. డేరాలు పెరికి, గుర్రాలకు జీనులు కట్టండి. ఇంతలో మనం భోజనాలు చేతాం.

నేను బండి దిగాను. మామిడిచెట్టుకింద గుడ్డ పరచబడింది. కూర గిన్నెలు తెచ్చిపెట్టారు. రొట్టెల మడతలున్న పళ్ళాలు వచ్చాయి. నేను, ఫైజలీ, ఫజలలీ ముగ్గురం కలసి భోజనాలు చేశాం. భోజనాల సమయంలో ముఖాలమీద ఆతురత లక్షణాలు కనిపించినా హాస్యంగానే గడిచింది.

భోజనాలు పూర్తిఅయ్యేవరకు గుడారాలు పెరికి గుర్రాలమీద వేశారు. జీనులు కట్టబడినాయి.

బిడారు కదిలింది.

రెండు మూడు కోసులు వెళ్ళిఉంటాం. ఆశ్వికులు, పదాతులు చుట్టేశారు. ఇటుకూడా సిద్ధంగా ఉన్నారు. రెండువైపులనుంచి తుపాకులు ప్రేలాయి. ఆ సంగ్రామంలో ఫైజలీ నా బండి చుట్టుపట్లలోనే ఉన్నాడు. బండ్లో కూర్చొని నేను భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఎడద చేతిలో ఎగురుతూంది. కల్లోలం. అప్పుడప్పుడు తెర జరిపి చూస్తున్నాను. అదిగో వాడు చచ్చె. ఇదిగో వీడు కూలె. ఉభయపక్షాల్లో చాలమందికి గాయాలు తగిలాయి. మావెంట యాభై, అరవైమంది ఉంటే రాజా ధ్యాన్‌సింగ్ మనుషులు అనేకులు ఉన్నారు. ఒక్కొక్కనిమీద పది పది మంది పడ్డారు. ఫజలలీ, ఫైజలీ అదను కనిపెట్టి తప్పుకున్నారు. పది పన్నెండుమంది పట్టుబడ్డారు. వారిలో నేనుకూడా ఉన్నాను.

14

బండివాడు కాళ్ళువేళ్ళు పట్టుకొని విడుదల అయినాడు. గాయపడిన అశ్వికులను శవాలలో పదిలేసి ప్రాణాలు దక్కించుకొని బరేలీకి వెళ్ళిపోయాడు. కోట అక్కడికి నాలుగైదు కోసులుంటుంది. కొంతదూరం పోగినతరవాత రాజావారి మనుషులు మరికొందరు కలిశారు. రాజావారు గుర్రంమీద ఉన్నారు. మేము వారిముందుకు వెళ్ళాం.

రాజా: లక్నోనుంచి వచ్చిన బీబీ ఈమేనా?

నేను: హుజూర్! నేరస్తురాలినే. కాని అడదానికి కుట్ర, మోసం తెలియవు. ఇదంతా నాకేం తెలుసు?

రాజా: ఇప్పుడు తమ నిర్దోషిత్వాన్ని నిరూపించడానికి ప్రయత్నించండి. నేరం రుజువైంది. అడిగిన ప్రశ్నలకు జవాబివ్వండి.

నేను: అజ్ఞ.

రాజా: లక్నోలో ఇల్లెక్కడ?

నేను: టక్సాల్‌లో.

రాజా: (మనుషులకు సంజ్ఞచేసి) పక్క పల్లెనుంచి బండి తేండి. పల్లె బోగంవాళ్ళ కారు; రాత్రంతా ఎగిరి పది పది కోసులు ఊరేగింపు పెంట తిరగడానికి. ఈమె లక్నో వేశ్య.

నేను: సర్కారును అల్లా రక్షించుగాక.

మనుషులు బండి తెచ్చారు. బండి ఎక్కాను. పట్టుబడి కట్టివేయబడిన మిగతావారు మావెంట నడిచారు.

కోటకు చేరాం. వాళ్ళను ఎక్కడికి పంపారో తెలియదు. నన్ను కోటలోకి పిలిచారు. ఉండడానికి మంచి వసతి కల్పించారు. ఇల్లు శుభ్రంగా ఉంది. ఇద్దరు సేవకులు నియమించబడినారు. చక్కని భోజనం వచ్చింది. పూరీలు, కచోరీలు, మిఠాయిలు, రకరకాల ఊర గాయలు. లక్నోనుంచి బయలుదేరినతరవాత ఇవ్వాళ మంచి భోజనం లభించింది. మర్నాడు ఉదయం ఖైదీలను లక్నో పంపారని తెలిసింది. జాము పొద్దెక్కినతరవాత రాజావారు కబురంపారు.

రాజా: మీరు విముక్తులైనారు. ఫైజూ, ఫజలలీ ఇద్దరూ దుర్మార్గులని రుజువయింది. పట్టుబడినవాళ్ళను లక్నో పంపాం. అక్కడ వారు శిక్ష అనుభవిస్తారు. వాస్తవంగా మీ దోషం ఏమీలేదు. కాని ఇక ముందు ఇలాంటివాళ్ళతో స్నేహం చేయకండి. ఇష్టమైతే మూడు, నాలుగురోజులు ఇక్కడే ఉండండి. మీరు శ్రావ్యంగా పాడుతారని విన్నాం.

రాజావారిదగ్గర లక్నో వేశ్య ఉందనే నసీబన్ మాట గుర్తుకు వచ్చి "ప్రభువులకు ఎలా తెలిసింది?" అని అడిగాను.

లక్నోనుంచి వచ్చిన వేశ్యను పిలిపించారు. లక్నో వేశ్య ఎవరు? ఖుర్షీద్‌జాన్: ఖుర్షీద్‌జాన్ పరిగెత్తి వచ్చి నన్ను చుట్టేసింది. ఇద్దరమూ ఏడిచాం. రాజావారి భయంతో వెంటనే విడిపోయి వారిముందు కూర్చున్నాం. వాద్యగాళ్ళు పిలువబడినారు. విముక్తి కలిగిందని గ్రహించి ఒక గజల్ చెప్పాను. చాల చరణాలు చెప్పాను. అన్నీ గుర్తులేవు. జ్ఞాపకం ఉన్నవి వినిపిస్తాను. రాజావారు, సభికులు ప్రతిచరణాన్ని మెచ్చుకున్నారు. ఆనందంలో మునిగిపోయారు. గజల్ ఇది:

పలపు వేటకాని చెరనుండి విముక్తి కలుగు
పాటలరాణి బుల్బులికి విముక్తి కలుగు
నీవు వీడిన నీ కురులు వీడబోవు
వలపు వంతల చిక్కిన విముక్తుడగునే?
పలపుబందిపై వ్యాధుడు కనులెర్రజేసె
ఇచ్చలేకున్నను మాకు విముక్తి కలిగె

వేటగానికి నాజూకు చెడద పడదు
ఎట్లో బాధలు బందికి విముక్తి కలిగె
ఇహపు వ్యధలే కావు; వేలదుఃఖాలు కలవు
బ్రతుకు చెరనుండి ఎవనికి విముక్తి కలుగు?
నూత్న వధువులన్న కన్ను కుట్టదేల
ప్రియుని బంధమ్మునుండి విముక్తి కలుగ
వలపు వంతలనుండి విముక్తి ఏడ? 'అదా'
ఎవడు బాధల బంధవిముక్తుడయ్యె?

మకుటం విని రాజాగారు "'అదా' ఎవరి కలంపేరు?" అని అడిగారు. "వీరిదే" అని ఖుర్షీద్ చెప్పగా రాజావారు చాల సంతోషించారు.

రాజా: ఈ విషయం తెలుస్తే విడుదలచేసేవాళ్ళం కాము.

నేను: గజల్ విని ప్రభువులు గ్రహించిఉండాలి, మాకూ ఆ విషయమే విచారంగా ఉందని. కాని ప్రభువుల ఫర్మానా వెలువడింది. ఈ దాసి విముక్తురాలైంది.

సభ ముగిసింది. రాజావారు భోజన గృహానికి వెళ్ళిపోయారు. ఖుర్షీద్, నేనూ మాట్లాడుకున్నాం.

ఖుర్షీద్: చూడు అక్కా! ఇందులో నా తప్పేమీ లేదు. రాజావారికి, ఖానమ్‌కు చాలరోజులు మంతనాలు సాగాయి. వీరు చాలసార్లు పిలిపించారు. ఖానమ్ నిరాకరించింది. చివరకు అయిష్‌బాగ్ జాతరలో మనుషులను పెట్టేశారు. బలవంతంగా సన్ను పట్టి తెచ్చారు. అప్పణ్ణుంచీ ఇక్కడే ఉన్నాను. నాకిక్కడ సర్వ సౌఖ్యాలూ ఉన్నాయి.

నేను: ఈ పల్లెజనంతో పొద్దు ఎలా గడుస్తుంది?

ఖుర్షీద్: అది నిజమే. కాని నీకు నా ప్రవృత్తి తెలుసు. రోజూ ఒక కొత్తవానిదగ్గరికి వెళ్ళడమంత నీచం ఏదీలేదు. అక్కడ అదే చేయ

పలసివచ్చేది. ఖానమ్ సంగతి తెలిసిందేగా ! ఇక్కడంటావా ఒక్క రాజావారితోనే పరిచయం. ఇక్కడ అంతా నా ఆజ్ఞాబద్ధులే. రెండవది ఇది నా జన్మభూమి. ఇక్కడ ప్రతిదీ నాకు మంచిగా కనిపిస్తుంది.

నేను : అయితే లక్నో వెళ్ళే ఉద్దేశ్యం లేదంటావు.?

ఖుర్షీద్ : క్షమించు. ఇక్కడ హాయిగా ఉన్నాను. నువ్వుకూడా ఇక్కడే ఉండిపోకూడదూ ?

నేను : ఇక్కడమాత్రం ఉండను. వేరే కారణాలు ఉన్నాయి.

ఖుర్షీద్ : లక్నో వెళ్తావా ?

నేను : వెళ్ళను.

ఖుర్షీద్ : మరెక్కడికి ?

నేను : విధి తీసికెళ్ళిన చోటుకు.

ఖుర్షీద్ : కొన్ని రోజులు ఉంటావుగా !

నేను : ఉన్నానుగా.

పదిహేను, ఇరవై రోజులవరకూ కోటలో ఉన్నాను. రోజూ ఖుర్షీద్ కలిసేది. ఆవిడ మనసు అక్కడే లగ్నమైంది. నాకు భయంగా ఉంటూంది. చివరకు రాజావారికి విన్నవించాను.

నేను : విముక్తికి ఆజ్ఞ అయినట్లేనా ?

రాజా : అయినట్లే. వెళ్ళాలని ఉందా ?

నేను : చిత్తం. దాసీకి కబురివ్వించండి. మళ్ళీ దర్శనం చేసుకుంటాము.

రాజా : ఎటు వెళ్తారు ?

నేను : కాన్పూరు.

రాజా : ఏం, లక్నో వెళ్ళరా ?

నేను : హుజూర్, ఏ ముఖం పెట్టుకొని లక్నో వెళ్లను ! ఖానమ్‌కు ముఖం ఏలా చూపించను, తోటివారు నవ్వరా ?

ముందు లక్నో వెళ్ళాలనే అనుకున్నా. లక్నో వెళ్తానంటే రాజా వారు విడుదలచేయకపోవచ్చునని రెండవ ఆలోచన వచ్చింది. ఎంచాతంటే ఖుర్షీద్ విషయం పెల్లడిఅయితే ఖానమ్ గొడవచేయవచ్చు.

నా నిశ్చయం రాజావారిని సంతోషపరచింది.

రాజా : అయితే లక్నో ఇంకెప్పుడూ వెళ్ళరా ?

నేను : లక్నోలో ఎవరున్నారు, ఆటపాటల వృత్తి. ఎక్కడున్నా ఎవరో ఒకరు ఆదరించేవారు లభిస్తారు, ఖానమ్ చెరలో ఉండడం ఇష్టంలేదు. అందుకే గదా, సర్కార్ ! బయటపడింది.

లక్నో వెళ్ళనని రాజావారికి హామీ ఇచ్చాను.

మరుసటి రోజు రాజావారు శలవిచ్చారు. పది నఫరసులు, ఒక శాలువ, మూడు ఎద్దులసహితంగా రథము బహుమానంగా ఇచ్చారు. బండి మనిషికాక ఇద్దరు మనుషులను వెంట పంపారు. ఉనావ్‌కు బయలు దేరాను. అక్కడ సలార్ పూటకూళ్ళ ఇంట్లో దిగాను. రాజావారి మనుషులను పంపేశాను. బండి మనిషిమాత్రం ఉండిపోయాడు.

సాయంకాలం నా గదిముందు కూర్చున్నాను. బాటసారులు వస్తున్నారు. పోతున్నారు. పూటకూళ్ళవారు అరుస్తున్నారు. "బాటసారులూ ఇటు ఇటు. ఇల్లు ఊడ్చి శుభ్రంగా ఉంది. హుక్కా, నీరు తయారు. భోజన భాజనాలకు మంచి ఏర్పాట్లు. గుర్రాలకు వేపచెట్టు నీడ....."

ఇంతలో పైజలీపైసు కనిపించాడు. గేట్లోనుంచే నన్ను చూచాడు. దగ్గరికి వచ్చి మాట్లాడాడు. నా విషయం అడిగాడు. చెప్పాను. నేను

ఫైజలీ విషయం అడిగాను. నేను ఉనావ్‌కు బయలుదేరిన వార్త అతనికి అందిందనీ, ఈ రాత్రి జామున్నరకు తప్పక వస్తాడనీ చెప్పాడు.

అది విని నా గుండె వేగంగా కొట్టుకుంది. తోటలో జరిగిన సంఘటనతరవాత అతడంటే నాకు అయిష్టత ఏర్పడింది. ఉనావ్‌లో ఫైజలీ ప్రాణంమీద కూర్చున్నాడు. మామూలు మాటలు జరిగాయి. తరవాత ఉనావ్‌నుంచి బయలుదేరే ప్రస్తావన వచ్చింది. సంభాషణ చాలసేపు సాగింది. బండివాణ్ణే పంపించివేయాలనీ, సైసువాడు బండి తోలుతాడనీ, అతను స్వయంగా గుర్రాన్ని చూచుకుంటాడనీ నిర్ణయం జరిగింది. బండి పూటకూళ్ళవానిదగ్గర వదిలేయాలనీ, రాత్రే గంగదాటి వెళ్ళిపోవాలని నిశ్చయించాడు. ఏం చేయను? ఫైజలీ అధీనంలో ఉన్నాను. అతడు చెప్పినట్లు వినాల్సివచ్చింది. సలార్‌ను పిలిచాడు. పక్కకు తీసికెళ్ళి చాలసేపు మాట్లాడాడు. సుమారు అర్ధరాత్రికి తనతోపాటు నన్ను గుర్రం మీద కూర్చుండబెట్టుకున్నాడు. సత్రం వదిలి వెళ్ళిపోయాం. అయిదారు కోసుల నడక. నడుములు విరిగిపోయాయి. ఎలాగో అలా గంగానది ఒడ్డుకు చేరాం. కష్టంగా పడవ దొరికింది. నది దాటాం. ఉదయానికి కాన్పూరు చేరాం. నన్ను లాలీమహాలులో దింపి ఫైజలీ ఇల్లు చూడడానికి వెళ్లాడు. కొద్దిసేపట్లో తిరిగి వచ్చి "ఇక్కడ ఉండడం క్షేమం కాదు. ఇల్లు కుదిరించాను. అక్కడికి నడువు" అని డోలీ మాట్లాడాడు.

కొద్దిసేపట్లో ఒక ఇంటికి వచ్చేశాం. ఒక వసారా ఉంది. రెండు మంచాలు పడిఉన్నాయి. చాప పరచిఉంది. దానిమీద ఒక హుక్కా గొట్టం పడిఉంది. దాన్ని చూడగానే అసహ్యం కలిగింది. ఇంటి స్థితిచూస్తే భయం భయంగాఉంది. కొంతసేపుండి "బజారుకు వెళ్ళి తినేందుకు ఏమైనా తెస్తాను" అన్నాడు ఫైజలీ. "మంచిది, త్వరగా రావాలి" అన్నాను నేను. ఫైజలీ బజారుకు వెళ్ళిపోయాడు. ఒంటరిగా కూర్చున్నాను.

బజారుకు వెళ్ళిన ఫైజలీ ఇవ్వాళ రాడు, రేపు రాడు. గడియ రెండు గడియలు. జాము రెండు జాములు. ఎంతని చెప్పను? పగలు గడిచింది.

సాయంకాలం కావచ్చింది. ఉనావ్‌లో సాయంకాలం ఎప్పుడో తిన్న తిండి. రాత్రి గుర్రపుస్వారి. నిద్రమబ్బు. ఉదయంనుంచి మొఖాన చారెడు నీళ్ళు పడలేదు. ఆకలితో ప్రాణంపోతూంది. సూర్యుడు అస్తమించాడు. చీకటి పడింది. రాత్రి అయింది. భగవాన్! ఏమిచేయాలి! అంత పెద్దఇల్లు ఆవురావురంటూంది. ఆ గదిలోంచి ఎవడో వచ్చినట్లూ, ముందటి వసారాలో ఎవరో తిరుగుతున్నట్లూ అనిపిస్తూంది. ఏదో ధనధన చప్పుడు. ఎవరో మెట్లుదిగి వెళ్ళిపోతున్నారు. రెండు జాములరాత్రి అయింది. గోడలమీద, కప్పుమీద కనిపించిన వెన్నెల మాయం అయింది. చీకట్లు చుట్టుకున్నాయి. దుప్పటి ముఖంమీద కప్పుకొని పడుకున్నాను.

తెల్లవారి పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. అప్పుడు లక్నో, విలువ తెలిసింది. భగవంతుడా! ఏలాంటి కష్టాలు తెచ్చిపెట్టావురా అనుకున్నాను. లక్నో సౌఖ్యం, విశ్రాంతి, ఆ గది గుర్తుకు వచ్చాయి. కనుసైగలనుబట్టి మనుషులు హుక్కా, తాంబూలం, అన్నం, నీరు అన్నీ తెచ్చేవారు. ముఖం తిప్పినవైపునకు అందించేవారు. సారాంశం ఏమంటే ఇవాళ రెండు జాములవరకు ఫైజలీ రాలేదు. ఈ దశలో శీలంగల ఆడది ఉండిఉంటే ఉక్కిరిబిక్కిరిఅయి చచ్చేది. నేనేమీ పొడిచివచ్చానని కాదు. అయినా వందల పురుషుల్లో కూర్చున్నదాన్ని. కాన్పూరులో కాకున్నా లక్నోలో అనేక గొందులు ఎరుగుదును. ఇక్కడకూడా బజారు చూచాను. కాళీకొంపలో కూర్చుండలేక లేచి గొళ్ళెంతీసి బయటపడ్డాను. పది, ఇరవై అడుగులు వేశానో లేదో సర్కారు దుస్తులుగల ఒకవ్యక్తి గుర్రంమీద కనిపించాడు. అతనివెంట పది, పదిహేనుమంది జవాను లున్నారు. బేడీలు వేయబడిన ఫైజలీ వారిమధ్య నడుస్తున్నాడు. ఆ దృశ్యం చూచి సబురాలినె పోయాను. నిలిచిపోయాను. ఇరుకు గొంది కనిపించింది. అందులోనే ఒక మసీదు ఉంది. దేవుని ఇల్లే ఉత్తమం అనుకున్నాను. అక్కడే కొంతసేపు గడపడం మంచిదనుకున్నాను. తలుపు తెరచి ఉంది. లోనికి వెళ్ళాను. ఒక మౌల్వీగారు ఎదురైనారు. తల నుస్నగా ఉంది. నీలిరంగు బట్టకట్టుకొని ఎండలో పచారు చేస్తున్నారు. ముందు

నేను కానుక వేయడానికి వచ్చాననుకున్నారు. సంతోషించారు. నేను వెళ్లి ముంగిలిలో కాళ్ళుచాచి కూర్చున్నాను. దగ్గరకు వచ్చి "అమ్మాయీ! ఇక్కడేం పని?" అని అడిగారు.

నేను : భగవంతుని ఇల్లని వచ్చాను. కొద్దిసేపు కూర్చుంటాను. మీకు అంతగా సహించకుంటే ఇప్పుడే వెళ్ళిపోతాను.

నా కలుపుగోలుతనము, మనోరంజకమైన ఉపన్యాసం గారడీలా పనిచేశాయి. ఇంక జవాబేం చెపుతారు. బిక్కముఖం వేసి అటూ, ఇటూ చూచారు. ఉచ్చులో పడ్డారని అర్థంచేసుకున్నాను.

మౌల్వీ : అయితే ఎక్కణ్ణుంచి తమ రాక?

నేను : ఎక్కణ్ణుంచైనా ప్రస్తుతం ఇక్కడే ఉండాలని ఉంది.

మౌల్వీ : (బెదిరి) మసీదులోనా?

నేను : కాదండీ. మీ గదిలో.

మౌల్వీ : లాహుల్‌వలాఖువతా (పాపము శమించుగాక)

నేను : అయ్యో! మౌల్వీసాహబ్! మీరుతప్ప ఎవరున్నారు నాకు?

మౌల్వీ : నేను ఒంటరిని. అందుకే "మసీదులో మీకేం పని?" అని అడిగాను.

నేను : బాగుంది. భలే! మీరుంటే మరొకరు ఉండకూడదా ఏం? మసీదులో మాకేమీ పనిలేదు కాని మీకేం పని?

మౌల్వీ : పిల్లలకు చదువు చెపుతాను.

నేను : నేను మీకు పాఠాలు చెపుతాను.

మౌల్వీ : లాహుల్‌వలాఖువతా.

నేను : లాహాల్‌పిలాఖుపకా. తేపా లాహాల్ ఎందుకు చదువుతారు? సైతాను మీ పెంటపడిందా?

మాల్వీ : సైతాను మానవునికి శత్రువు. దానికి భయపడాలి.

నేను : భగవంతునికి పెరవాలి. పెద్ద సైతానుకు ఎందుకు భయపడటం? ఏమిటీ మీరన్నది? మీరు మనుషులా?

మాల్వీ : (కాస్త కోపంతో) అవును. మరెవరిని?

నేను : నాకు భూతంలా కనిపిస్తున్నారు. ఒంటరిగా ఈ మసీదులో ఉంటుంటే భయంకావడంలేదూ?

మాల్వీ : పరేం చేయమంటారు? మాకు ఒంటరితనం అలవాటు.

నేను : అందులోనే ఓ సుఖం భయంకరంగా ఉంది. "ఒంటరితనం నగం పిచ్చి" అనే సామెత వినలేదూ?

మాల్వీ : ఉన్నంతలో ఆనందంగా ఉన్నాం. మీ తాత్పర్యం (అభిప్రాయం) చెప్పండి.

నేను : తాత్పర్యం పుస్తకాలు చూస్తేగాని తెలియదు. ప్రస్తుతానికి పట్టి పర్చకానివ్వండి.

మాల్వీ : కీం?

నేను : భోజనం.

మాల్వీసాహచెను ఎంతో పరిహసించాను. కాని అప్పటికి ఆకలితో ప్రాణం పోతూంది. నోట మాట రావడంలేదు.

రుస్వా : వారితో అంత పరిహాసాలు ఆచాల్సిన అవసరం ఏమొచ్చింది?

ఉర్రూజ్ : ఓహో. అదా. ఆ మాట అడక్కండి. కొందరి ముఖాలే అలా ఉంటాయి. కారణం లేకుండానే నవ్వాలనిపిస్తుంది.

రుస్వా : అవునవును. నున్నని గుండును చూస్తే కొందరి చేతులు దురదపెట్టాయి. నెత్తిమీద వేళ్ళు ఆడించాలనిపిస్తుంది.

ఉమ్రావ్ : అంతే ననుకోండి.

రుస్వా : వారిచ్చిన పరిహసించాలనిపించే విషయం ఏముంది ?

ఉమ్రావ్ : ఏం చెప్పాలో అర్థంకాపడంలేదు. మనిషి వయసులో ఉన్నారు. రూపంకూడా అంత వికారంగా లేదు. ముఖంమీద పర్చన్నుంది. గడ్డం. అల్పత్వం. గొరిగించిన మీసాలు. ఎత్తైన టోపి. వింతగా మాట్లాడుతారు. నోరు తెరిచి వెంటనే మూసేస్తారు. కింది పెదవి విచిత్రంగా పైకిలేస్తుంది. దాంతో కత్తిరించిన గడ్డం తమాషాగా కనిపిస్తుంది. ముక్కు ముందుకు సాగుతుంది. ఏదో తింటూ మాట్లాడుతున్నట్లనిపిస్తుంది. నోట్లోవి పడిపోతుం దేమోనని వెంటనే నోరు మూస్తారు.

రుస్వా : నిజంగానే తింటున్నారా ?

ఉమ్రావ్ : తినడంలేదు. నెపురువేస్తున్నారు.

రుస్వా : ముల్లాల ముఖం తరచుగా అలాగే ఉంటూంటుంది. ఆ ముఖాలు చూస్తే బుద్ధిహీనునికి భయం కలుగుతుంది. బుద్ధిమంతునికి నవ్వు వస్తుంది. అట్లాంటి ముఖాలు చూడడం నాకు సరదా.

ఉమ్రావ్ : ఇంకా వినండి. వారు మాట్లాడ్డంలో ఒక విశేషం ఉంది. తరచుగా ముఖం తిప్పేసుకుంటుంటారు.

రుస్వా : ఆది పర్యాద లక్షణం. మాట్లాడేప్పుడు తుంపర పడుతుండ వచ్చు.

ఉమ్రావ్ : మన్ను చెప్పనిస్తారా ?

రుస్వా : క్షమించాలి. అదిగో తెల్లారింది.

ఉద్భావ్ : కథ ఏమంటే నేను జేబులోంచి బూపాయి తీశాను.

సంభావన ఇస్తున్నానుకొని మౌల్వీగారు చప్పును చేయబోయి "ఇదేమి అవసరం" అన్నారు.

నేను చిరునవ్వు నవ్వి "అత్యవసరం నాకు ఆకలిగా ఉంది. ఎవరి నైనా పంపి తినడానికి ఏమైన తెప్పించండి" అన్నాను.

మౌల్వీగారు విరాళచెంది మాట మార్చారు. "అర్థమైంది" అన్నారు. ఏమర్థంఅయింది. మొట్టి. అర్థమైతే రాయికాపలసింది. అందుకే అన్నారు అవసరమేనని. "ఇక్కడి భోజనం పనికిరాదా?" అడిగారు.

నేను : ప్రస్తుతమా? అప్రస్తుతమా? స్వపదార్థమా? పరపదార్థమా?

మౌల్వీ : ఇప్పుడేమీ లేదు. నా శిష్యుడు భోజనం తెస్తాడు మీరు భోం చేయండి.

నేను : ప్రస్తుతము సాధ్యపడదు. స్వపదార్థపు ఆశలేదు. అనుపు లాపు రాపురసుచున్నది. కావున బజారు భోజనమే శరణ్యము. కావున ఆదియే తెచ్చియిండు.

మౌల్వీ : కాస్త ఓపికపట్టండి. భోజనం వస్తుంటుంది.

నేను : ఓపికకు ఓపిక వచ్చినది. చెండపదేమనగా పెట్టలు చెప్పగా విన్నాము [1]రమ్జాను షరీఫ్‌గారు ఒక మాసము మాత్రము ప్రపంచ మును విహరించుట కేగి మిగిలిన పదునొకండు మాసములు ఈ మసీదునందే తిష్ఠవేయుచుందురని.

మౌల్వీ : ప్రస్తుతం ఏమీలేదు. కాని నా శిష్యుడు భోజనం తెస్తూనేఉంట వచ్చు.

నేను : పోనిండు. ఒప్పుకుంటమెట్టులో భోజనము వచ్చునని. అయ్యని మీ మేతికే పాలబుగ్గ మాకేమి దక్కు? ఎటులో ఇరువురము

---

[1] మహమ్మదీయుల ఉపవసించు మాసము.

పాముపుగా ఘటించమనిన నిరీక్షణ వృత్తాంతమువలె నున్నది. ఇరాఖు నుండి [2]తిర్యాఖు వచ్చేవరకు........

మౌల్వీ: తామెంతో యోగ్యతగలవారుగా కనిపిస్తున్నారు.

నేను: నా అల్పబుద్ధికి తాము అసామాన్యులుగా కనిపిస్తున్నారు.

మౌల్వీ: నిజమే కాని........

నేను: (మాటకు అడ్డువచ్చి) కాని ఇక్కడ పేగులు "అల్లా అల్లా" అంటున్నాయి. తాము ఉపన్యాసం దంచుతున్నారు.

మౌల్వీ: అయితే ఇప్పుడే తెస్తా.

నేను: త్వరగా వెళ్ళండి.

ఏడ్చుకుంటూ వెళ్ళి మౌల్వీగారు గంట గంటన్నరకు నాలుగు పుల్ల రొట్టెలు, ఒక మట్టిగిన్నెలో వెధవ పులుసు తెచ్చాడు. చూడగానే వళ్ళు మండింది. మౌల్వీగారి ముఖం చూశాను. అతడు అర్థంచేసుకున్నది లేదు. వెంటనే పన్నాలుగున్నర [3]కుప్పాలు నా ముందుంచి "నాలుగు పైసల రొట్టెలు, పైస కూర. దమ్మిడీ చిల్లర మార్చడంలో పోయింది. మిగిలింది మీ ముందుంది. ముందు లెక్కించుకోండి" అన్నారు. మరొక సారి మౌల్వీని చూశాను. కాని ఆకలి పెద్దది. మూడు నాలుగు ముక్కలు తిని మౌల్వీని చూచి "మౌల్వీగారూ! ఈ పాడుపట్టి ఊళ్ళో ఇదేనా దొరికేది?" అడిగాను.

మౌల్వీ: కావలంటే లక్నో అనుకున్నారా మహమూద్ దుకాణం ఉండడానికి. రేయింబవళ్ళు పలావు దొరకడానికి?

నేను: మిఠాయి దుకాణం అయినా ఉండవచ్చుగా!

మౌల్వీ: మిఠాయి దుకాణమా? ఇదిగో ఈ మసీదుకిందనే ఉంది.

[2] తిర్యాఖు అమృతం వంటిది. అది ఇరాఖ్‌లో లభిస్తుందని విశ్వాసం.

[3] నాలుగు పైసలు లేక కానులు.

నేను: అయితే నాలుగు కోడులు పెళ్ళాలసిన అవసరమేం? రెండు జాములు పెళ్లి తెచ్చారు. అదీ కుర్రాలు తినేది.

మౌల్వీ: అలా అనకండి. మనుషులే తింటారు.

నేను: మీలాంటి మనుషులు తిండుంతపచ్చు ఈ పాటి నలిరొట్టలు. నల్లని పులుసు.

మౌల్వీ: నల్లగా ఉండా? లేదే. సరే అదే తెస్తాను. డబ్బు వృథా అయింది. నా డబ్బుతో తెచ్చిస్తాను.

నేను బదులుచెప్పకముండే మౌల్వీగారు వెళ్ళిపోయారు. ఎప్పటిదో పాచి పులిసిపోయింది. తెచ్చి మంచంమీద హాతిమ్ను చండి పుట్టినట్లు.

ఏదోవిధంగా నాలుగు రొట్టలు మింగి మంతెడు నీళ్ళు తాగాను. పులుసు అక్కడే వదిలేసి నుంచున్నాను. చిల్లర అక్కడే వుడిపింది. నేను లేచింది చేయి కడుగుకోవడానికి. మౌల్వీగారు వెళ్ళిపోతున్నానను కొని "ఈ డబ్బులు—చిల్లర తీసికెళ్ళండి" అన్నారు.

నేను: నా తరపున మసీదులో దీపం పెట్టండి.

మూతి, చేతులు కడుగుకొనిచ్చి అక్కడే కూర్చున్నాను. మౌల్వీ గారితో మాటలు సాగించాను. వారివల్ల నాకు కాన్పూరులో చాల సౌఖ్యం లభించింది. వారిద్వారా ఒక గది అద్దెకు తీసుకున్నాను. నవాబు మంచం, చాపలు, తెరలు, ఇత్తడి గిన్నెలు వగైరా అవసరం అయిన సామానంతా కొన్నాను. ఒక దాసీని వంటకు, ఒకదాన్ని పై పనికి పెట్టుకున్నాను. మరో ఇద్దరు నౌకర్లను పెట్టుకొని హాయిగా ఉంటున్నాను. వాద్యగాళ్ళ కోసం అన్వేషణ సాగించి. రావడానికి చాలామంది వచ్చారు. కాని పసందుకాలేదు. చివరకు ఒక తబలావాడు కనిపించాడు. అతను ఖలీఫాజీ వంశపు శిష్యుడు. అతనితో బాగా పరిచయం ఏర్పడింది. అతనిద్వారా ఇద్దరు సారంగీ వాదకులు దొరికారు. జాపు, జామున్పుర్ చాలావరకూ పాటలు సాగాయి. లక్నోనుంచి వేశ్య వచ్చిందనే వార్త కాస్తా వ్యాపించటం

వ్యాపించింది. చాలమంది పురుషుల రాక సాగింది. కవితకూడా బాగా రాణించింది. సభకు వెళ్ళనిరోజంటూ లేదు. కచేరీలు ఎక్కువగా వచ్చాయి. క్రొద్దిరోజుల్లో బాగా డబ్బు సంపాదించాను. కాన్పూరు జనుల ఆచార వ్యవహారాలు, మాటా మర్యాద సచ్చీల మాటిమాటికి లక్నో గుర్తుకు వచ్చేవి. అయినా స్వేచ్ఛలో ఏదో ఆనందం ఉంది. లక్నో వెళ్ళ బుద్ధి అయ్యేదికాదు. లక్నో వెళ్తే ఖాసమ్ దాసిగా పడిఉండాల్సిందే. ఈ వృత్తిలో ఖాసమ్‌తో విడిపడిఉండడం సాధ్యపడదు. వేశ్యలంతా ఆమె మాటకు లోబడిఉంటారు. మంచి వాచ్యబృందం లభించడం కష్టం. వాద్యంలేకుండా సంగీత సభలు, నాట్యసభలూ ఎలా సాధ్యం? రాజుల, నవాబులసరకు నేను వెళ్ళానంటే ఖాసమ్ చలవే. నేను మంచి పాట డ్తెవే. అయినా లక్నోలో చాలమంది మంచి పాటకత్తెలున్నారు. మంచి చెడు విపరీత రసజ్ఞులకు. సాధారణ జనుల్లో ఆమ్మొడమ్మేది పేరు. పెద్ద మనుషుల మాపు పెద్ద వేశ్యలపైనే ఉంటుంది. అలాంటప్పుడు నన్నెవరు ఆదుకుంటారు? కాన్పూరులో నా విద్యను మించిన గౌరవం లభించింది. రాజుల, నవాబుల ఇంట్లలో వెళ్ళిళ్ళు, ఉత్సవాలు జరుగుతే నన్ను పిలువడం గర్వంగా భావించేవారు. మోసంగా ఉంచేగాని లక్నో గొప్పదనం తెలి యదు. ఇక్కడ హజ్రత్‌షారఫ్ లక్నోవీ ప్రఖ్యాతులు. వారిని మించిన వారు లేరని భావన. వారి శిష్యులు చాలమంది ఉన్నారు. లక్నోలో వారి పేరు విన్నవాడే లేడు. ఒకనాడు ఏమి జరిగిందో వినండి. ఒక మహా శయుడు గదిలోకి వేంచేశారు. మాటల సందర్భంలో కవిత్వాన్నిగురిం చిన చర్చ వచ్చింది. "తమకు హజ్రత్‌షారఫ్ తెలుసా?" అని అడి గారు. "తెలియదు. షారఫ్ ఎవ్వరు?" అని అడిగాను. వీరు వారి శిష్యబృందంలోనివారు. వెంటనే కోపం వచ్చేసింది.

వారు: మీరు లక్నోవాసులని విన్నాను.

నేను: చిత్రం. నివాసం లక్నోలోనే.

వారు: లక్నోలో ఉంచడం. మా గురువుగారిని ఎరుగకపోవడం?

నేను : పేరున్న లక్ష్మీ కవులందరినీ ఎరుగుదును. ఇక గురువుల విషయం చెప్పాలా? కాస్త పేరున్న శిష్యుల కవితలూ విన్నాను. వారి పేరేమిటో చెప్పండి. కవినామంతో పరిచయంలేదు.

వారు : పేరు చెప్పి ప్రయోజనం ఏమి? వారి కవినామం నలుదిశలా ప్రఖ్యాతమే. మీకు తెలియకపోవచ్చు. పోనిమ్మండి.

నేను : క్షమించండి. కవుల పరిచయం గలదాన్నే. తమ గురువుల విషయంలో తాపలా చెప్పుకోవడమూ సబబే. పేరు శలవివ్వండి. గుర్తుపడ్తానేమో?

వారు : మీర్ హషమెఅలీసాహబ్ షారఫ్.

నేను : "పేరు పరిచయమైనదానిలాగేఉంది" అని ఆలోచించాను. ఆల్లా: ఈ మీర్ హషమెఅలీసాహబ్ ఎవరు? చివరకు వారిమీద జాలికలిగింది. "మీ గురువుగారు శోక కవితలూడా చదువుతారు కూడా?" అడిగాను.

వారు : చిత్రం. శోకకవితలోకూడా వారిని మించినవారు లేరు.

నేను : చక్కగా శలవిచ్చారు. మీర్ సాహబ్, చిర్జాసాబ్‌నుకూడా మించినవారా?

వారు : వారితో సరితూగేవారు.

నేను : శోకగీతాలు ఎవరివి చదువుతారు?

వారు : ఇతరులవి చదవడమేం ఖర్మ? స్వయంగా రచిస్తారు. ఈమధ్య ఇరవైవీడవ రజబ్‌కు సరికొత్త శోకగీతం చదివారు. చాల ప్రఖ్యాత మైంది.

నేను : తమకు జ్ఞాపకం ఉండవచ్చు.

వారు: మొత్తం గుర్తులేదు. ఖడ్గాన్ని కీర్తిస్తూ ఒక చరణం రచించారు. అది నాకేకాదు. పట్నంలో అందరి నోటికి వస్తుంది. కలం విరిచేశా రనుకోండి.

నేను: దయతో సాయించండి. నేనూ ఆనందిస్తాను.

మెరుపు ఒరనుండి వజ్రపుఖడ్గం వెడలింది

వారు: ఈ చరణపు ఖ్యాతి సుదూరప్రాంతాలకు వ్యాపించింది. మిగతా చరణాలు నేను చదువుతా వినండి. ఎంత అందమైన కవిత!

నేను: (ఉబ్బిపోయి) చిత్తం. కాని కవిత లక్నోలో వినివుంటారు.

వారు: అదే నేనన్నది. లక్నోవాసులు. పైగా కవితాపరిచయం గలవారు. హజ్రత్‌షారఖ్ పేరు వినకపోవడం ఏమిటి? ఆశ్చర్యం. ఇప్పుడు అర్థమైంది, హాస్యమని.

మీ గురువుగారు వచ్చి మరొకజన్మ ఎత్తినా ఇలాంటిది వ్రాయలేరు. ఇది యశస్కరీయులు మిర్జా దబీర్‌సాహబ్ కవిత అందామని నోటివాకా వచ్చింది కాని ఎందుకు పోనీ అని మింగేశాను.

రుస్వా: తెలివిగా ప్రవర్తించారు. అది కాస్త చెప్పివుంటే వాడి కూళ్లో మన్ను పడేది. మీర్ హషమ్‌అలీషారఖ్ మాత్రమేనా ఎందరో మహానుభావులు ఉన్నారు ఇలాంటివాళ్ళు. ఇంకొకరి కవిత తమ పేర చదివేస్తారు. కొద్దిరోజులక్రితపు విషయం. ఒక పెద్దమనిషి నా మిత్రుని కవితల చిత్తుప్రతి దొంగిలించాడు. దక్షిణ హైద్రాబాదులో వినిపిస్తూ తిరిగాడు. గొప్పగొప్పవారు శ్లాఘించారు. కాని కనిపెట్టేవారు కనిపెట్టేశారు. లక్నోకు ఉత్తరాలు వచ్చాయి. అసలు కవికి తెలియపరచడం జరిగింది. వారు నవ్వి ఊరుకున్నారు. అల్లాంటి మహాశయులు లక్నోను ఎంత అప్రతిష్ఠలపాలుచేశారంటే పేరుతోగాని, కవితతోగాని లక్నో అని వ్రాసుకోవడానికి సిగ్గు కలుగుతూంది. పయపుసంధ్యలకు నాలుగురోజులు లక్నోలో ఉండి

లక్షాధీలు అయిపోతారు. అంతటితో బాపుకునేదేమో? ఏం ప్రయోజనం అనుకున్నాలతో?

ఉప్రూవ్: అవును. చాలమంది తమ లాభంకోసం లక్ష్యాన్ని మార్చుకుంటారు. కాన్పూరులో సరిగ్గా నా పరిస్థితి అదే.

ఆ రోజుల్లో రైళ్ళులేవు. లక్నోవాళ్ళు బయటిప్రాంతాలకు వెళ్ళేవారే కాదు. ఎక్కడెక్కడినుంచో జనులు ఇక్కడికే వచ్చి, తమ విద్యను ప్రదర్శించి అక్షరలక్షలిచ్చి కీర్తిపొందేవారు. ఢిల్లీ పాడుబడి లక్నో సృష్టి చెందింది.

రుస్వా: సరిగ్గా అదే స్థితి నేటి దక్షనుది. లక్నో పాడుబడింది. దక్షను సృష్టిచెందింది. నేను వెళ్ళలేదు. విన్నాను. లక్నో వారి పీడులకు పీడులే ఏర్పడ్డాయని.

ఉప్రూవ్: లక్నోవాణ్ణని విప్రవీగేవాడితో చెప్పండి మరుందు తన భాష బాగుచేసుకొమ్మని.

రుస్వా: వాహ్: ఎంత బాగా చెప్పారు. మాట ఎలాగో వస్తుంది-కాని తీరు రాదు.

15

చాలయహీమ వర్ణింప నెపరితరము :
సంయోగ వియోగము లిట ్రైజిము !

విడిపోయినవారు కలుస్తారు. ఆదీ ఎప్పుడో విడిపోయినారు, కలుస్తారనే ఆశసహితం లేనివారుకూడా కలుస్తారు. ఒకనాటి సంగతి. కాస్వారితి పచ్చి ఆరు నెలలైఉంటుంది. నా కీర్తి బాగా వ్యాపించింది. వీధుల్లో, గొందుల్లో నేను పాడిన పాటలే వినిపిస్తున్నాయి. రాత్రిళ్ళు చాలమంది వస్తున్నారు. వేసవికాలం. పగలు రెండుగంటల సమయం. మంచంలో పడుకొనిఉన్నాను. దాసీది ఏంటింట్లో గుర్రుపెడుతూంది. పనివాడు గది అవతల కూర్చొని పంఖా త్రాడు లాగుతున్నాడు. పట్టిమ్రేళ్ళ తడికలు ఎండిపోయాయి. నీళ్ళు చల్లడానికి పనిషిని పిలుద్దామనుకుం టుండగానే వీధిలో మాటలు వినిపించాయి. "లక్నోనుంచి వచ్చిన వేశ్య గది ఇదేనా ?" అని అడిగింది. కోపటి దుర్గ "అవును అదే" అని చెప్పింది. తరవాత "గుమ్మం ఎక్కడ" అని అడిగితే చూపించింది. కొద్దిసేపట్లో దెబ్బైఏళ్ళ ముసలిది గదిలో ప్రవేశించింది. ఎరుపు రంగు, ముడుతల ముఖం, ముగ్గుబుట్ట తల, వంగిన వడుపు, తెల్లని మల్కాలు మునుగు, చొక్కా, వదులు పైజామా, చేతులకు పుండమైన చెండి కడి యాలు, ప్రేళ్ళకు ఉంగరాలు, చేతిలో కర్ర, వణకుతూ మగరుస్తూ వచ్చి కూర్చుంది. పది పన్నెండు సంవత్సరాల పిల్లని కుర్రాడు వెంటవచ్చాడు. వాడు మునిమనవడు.

వృద్ధురాలు : లక్నోనుంచి వచ్చింది మునలానా ?

వేసు : చిత్రం.

ఈ మాట అని పంచం దిగిపచ్చి పాన్షాన్ పుందుకు నెట్టి హుక్కా తేవలసిందని మనిషితో కేకపేసి చెప్పాను.

వృద్ధురాలు : మా బేగపే నిన్ను జ్ఞాపకం చేసింది. కొడుకు జన్మదినం. జనాన్తో గోష్ఠి. నీ కచేరీ ఏర్పాటుచేశారు.

నేను : బేగంగారికి నేనెలా తెలుసు ?

వృద్ధురాలు : పట్నంనించా నీ పాటలే వ్రాసుతుంటే. రెండో కారణం ఏమంటే బేగపుగారు లక్నోవారు.

నేను : మీరుకూడా లక్నోవారేనా ?

వృద్ధురాలు : నీకెలా తెలుసు ?

నేను : మీ మాటతీరు దానుతుండా ?

వృద్ధురాలు : అవును. నేనూ అక్కడిదాన్నే. కచేరీకి ఏం తీసుకుం టావో చెప్పు. ఇంకా చాలా పనులున్నాయి.

నేను : నా పెల అందరికీ తెలిసిందే. యాభై రూపాయాలు వ్రుచ్చుకుం టాను. కాని బేగపుగారు లక్నోవారు. పైగా ఆదరంతో నన్ను పిలిచారు. వారినుండి ఏమీ తీసుకోను. గోష్ఠి ఎప్పుడు ?

వృద్ధురాలు : ఈ రోజు సాయంకాలం. ఈ రూపాయాలు చిల్లర ఖర్చుకు తీసుకో. మిగతావి అక్కడ లభిస్తాయి.

నేను : (డబ్బు తీసుకొని) ఇదేం ఆనవరం. అయినా బేగపుగారు వొచ్చుకుంటారేమోనని తీసుకుంటున్నాను. "ఇల్లెక్కడ ?" అడి గాను.

వృద్ధురాలు : ఇల్లు కాస్తూరం. సవాబ్‌గంజ్‌లో. ఈ కుర్రాడు సాయం కాలం వస్తాడు. అతనివెంట పచ్చేయి. ఒక విషయం గుర్తుంచుకో. వెంట మీ ఇంటికి పచ్చే మగవాళ్లెవరూ ఉండకూడదు.

నేను : వాద్యగాళ్లు?

వృద్ధురాలు : వాద్యగాళ్ళు, సేవకులు వాచ్చ్చు. మరెవరూ ఉండరాదు.

నేను : వెంట తెచ్చేంత పరిచయంగలవా రెవరున్నా రిక్కడ? ఎవరూ రారు.

ఇంతలో సేవకుడు హుక్కా తయారుచేసి తెచ్చాడు. నా సంజ్ఞ ప్రకారం ముసలావిడ ముందుంచాడు. హుక్కా ఆనందంగా పీల్చింది. నేను ఒక తమలపాకుకు సున్నం రాచి, కాచువేసి పక్కల డబ్బాలో పడి ఉన్న పన్నని పొడి, యాలుకగింజ నలిపి వేసిచుట్టి ముసలమ్మకు ఇచ్చాను.

వృద్ధురాలు : హయ్యో! బిడ్డ పళ్ళెక్కటున్నాయి పాన్ నమలడానికి.

నేను : తినండి. మీకు తగిన తాంబూలమే సిద్ధంచేశాను.

ముసలమ్మ తాంబూలం వేసుకొని చాల సంతోషించింది. ఇది మా నగరమ్మ మర్యాద అని పొగడుతూ వెళ్ళిపోయింది. "కాస్త పొద్దుండగానే వచ్చేయి. గడీలు పొద్దుండగానే ఉత్సవం మొదలు అవుతుంది."

నేను : అది కచేరీ ఆచారం కాదు. అయినా బేగమ్‌గారు పిలవిచ్చారు. కాబట్టి పెందలకడనే వచ్చి అభినందన గీతం పాడుతాను.

జన్మభూమి విలువ బయట ఉన్నప్పుడుగాని తెలియదు. కాన్పూరులో ఎందరో కచేరీలు జరిగాయి. కాని ఇంత ఉత్సాహం కలుగలేదు. సాయంకాలంకోసం నిరీక్షిస్తూ కాలం గడిపాను. వేసవికాలం కొండలా ఉంటుంది. కష్టంగా గడిచింది. అయిదు గంటలకు కుర్రాడు వచ్చాడు. మొదటినుంచే సిద్ధంగా కూర్చున్నాను. వాద్యగాళ్ళనుకూడా పిలిపించాను. కుర్రాడు ఇల్లు ఎక్కడుందో చెప్పాడు. ప్రయాణమై వెళ్ళాను.

బేగమ్‌గారి ఇంటికి గంట దోవ. కాలువవొక్కన తోట ఉంది. నాలుగువైపుల నాగజిముడు, ఇతర ముళ్ళచెట్లు ఎత్తుగా పెంచారు. అది ఒక గోడలా తయారైంది. తోట పూర్తిగా ఆంగ్లపద్ధతిలో ఉంది. కాటి,

కట్టారచెట్లు ఏపుగలుగా ఉన్నాయి. అంచులకు కత్తిరించబడిన ఎరుపు చెట్లు, పసుపైపుల పచ్చదనం. అక్కడక్కడ రాళ్ళతో గుట్టల్లాంటివి చేశారు. వాటిపైన అనేకరకాల చెట్లు రాళ్ళలోంచి మొలిచినట్లున్నాయి. తోటలో పలువైపుల కాసారములు నిర్మించబడినాయి. వాటిలో ముత్యం లాంటి శుభ్రమైన నీరుంది. మాలీ గొట్టాలతోనూ, జలయంత్రాలతోనూ నీరు పెట్టున్నాడు. ఆకులనుండి నీటిబొట్లు రాలుతున్నాయి. పగలంతా నీటికి తపించిన పూలకు నీరు చల్లడంవల్ల ప్రాణం వచ్చింది. ఎంత పచ్చగా, చల్లగా ఆనందంగా ఉంది వాతావరణం!

జన్మదినోత్సవం జరిగింది. స్త్రీల పాటలు వినిపించాయి. ఇవతల నేను అభివందన గేయం పాడాను. కాళిదాసకాళిదాస్ ప్రారంభించాను. వినే వారు ఎవరూ లేరు. నేనే పాడుకున్నాను. బేగమ్‌గారు ఒక నవరసు. అయిదు రూపాయలు బహుమానంగా పంపారు. కొద్దినేపటిలో సాయం కాలం అయింది. చంద్రుడు ఉదయించాడు. వెన్నెల పరుచుకుంది. కాసారజలం చంద్రకిరణాలతో కలిసి వింతశోభ నిస్తూంది.

తోటలో సుందర హర్మ్యం, తోటమధ్యం ఒక తటాకం ఉంది. దానిచుట్టు వివిధ పూలమొక్కలు అందంగా అలంకరించబడినాయి. ఈ చెరువునకు కలిసి ఒక ఉన్నత వేదిక నిర్మించబడింది. దానిమధ్యన మృష్కాలంగా గాలిచేర్చే ఒక చిన్న బంగళా ఉంది. ఈ తటాకం కాలుష నీటితో నిండుతుంది. అందు నీరుపడుధ్వనితో చల్లదనం వ్యాపిస్తూంది. ఎంత ఆహ్లాదకరంగా ఉంది. సుందర సంధ్యాసమయం. శుభ్రమైన గాలి. రంగురంగుల పూలపరిమళాన్ని సువాసించి. అలాంటి వాతావరణం ఎక్కడా చూడలేదు. వేదికమీద మల్లెలాంటి తెల్లనిగుడ్డ పరచబడింది. ఒక బాలిను పెట్టబడింది. దానిముందు మట్టి కూర్చుండబెట్టారు. ఈ వేదికనుండి సౌధంవరకు గులాబిచెట్ల వరుసఉంది. ఆ మార్గానే బేగం గారు విచ్చేస్తారని తెలిసింది. ఎదురుగా చిల్మనులు వ్రేలాడుతున్నాయి. వేదికమీద పచ్చని దీపాలు వెలిగాయి. పాడవలసిందని ఆజ్ఞ వచ్చింది. నేను కేదారం ప్రారంభించాను. చాలసేపు గానంచేశాను. ఇంతలో ఒక దాసీది రెండు చేతులలో రెండు కమలల్లాంటి గాజుదీపాలు తీసుకొని

వచ్చింది. దీపాలు అక్కడ పెట్టి వాద్యగాళ్ళను అతిథి గృహంలోకి వెళ్లాల్సిందనీ, అక్కడికే భోజనాలు పంపబడుతాయనీ చెప్పి పంపించింది. ఇక అంతఃపుర గోష్ఠి జరుగుతుంది. వారు వెళ్ళగానే చేగమ్మగారు విచ్చేశారు. గౌరవసూచకంగా లేచి నుంచున్నాను. నన్ను దగ్గరికి పిలిచారు. తాము పరుపుమీద కూర్చొని పాలీసుపై ఆసుకున్నారు. నన్ను ఎదురుగా కూర్చోపలసిందని సంజ్ఞచేశారు. సలాముచేసి కూర్చున్నాను. లజ్జకోసం నిరీక్షిస్తూ బేగమ్ వదనాన్ని ధ్యానగా చూచాను.

చిలిపి కనులు వెడజల్లు రేపుచిత్రాలు
ఎదుటిదొడురు మార్కొని చేయు సమాలు :

ఆ తోట, ఆ పరిసరాలు అపురూపపు అనే అనుభూతిం కలిగింది. ఎదుట పాలీసుకు ఆనుకొని కూర్చున్న రంభను చూచి ఆ అనుమానం మారమయింది. జడ పిపుసుల నుంటుతూంది. చిత్రించినట్లున్న కను బొమలు, గులాబిరేకుల్లాంటి పెదాలనేత్రాలు, అందమైన ముక్కు, చిన్న చుబుకము, పల్చని నాజూకు పెదవులు, మొత్తం రూపంచోనూ పంక కిని పించదు. ఎత్తూ, లావూకూడా సమానంగా ఉన్నాయి. ఆమె అందాన్ని మించిన అందం చూడలేదు. కొంతవరకు ఖుర్షీద్‌తో పోల్చవచ్చు. కాని ఎక్కడ ఖుర్షీదు ఎక్కడ ఈ దేవకన్య! ఖుర్షీద్ ముఖంలో ఒల్పత్వం కనిపిస్తుంది. ఈమె ముఖాన తీవి. ఖుర్షీద్ ఈమె ముందు కొంత వికారంగా కనిపిస్తుంది. శిరీషకుసుమంలాంటి ఈ సౌకుమార్యం ఆమెలో ఎక్కడిది! రెండవది ఆమె ముఖంమీద ఎప్పుడూ ఉదాసీనత కనిపిస్తుంది. చిరచిర లాడుతుంది. బేగమ్‌గారిలో ప్రసన్నత ఉంది. మాట్లాడితే ముత్యాలు రాలుతాయి. మాటకు నవ్వుతుంది. కాని ఆమె ముందు మాట్లాడే ధైర్యం ఎవరికి? అందం, ఆనందం, నిరాడంబరత వారిలోనే చూచాను. ధనికులను అంతా స్తుతిస్తారు. నిస్వార్థంగా అమీరుల ముఖస్తుతి చేసినా దోషం లేదంటాను. బట్టలు, ఆభరణాలుకూడా చూపానికి తగినట్లే ఉన్నాయి. లేత ఎరుపు ముసుగు భుజాలమీద పడుతూంది. బిగిపైట బొడ్డు. ఎరుపు పైజామా. చెప్పులకు పచ్చల బిళ్లలు. పిల్లపిర ముక్కుపుడక. మెడలో సాధారణ గొలుసు. చేతులకు బంగారు గాజులు. అందం.

అందానికి తగిన నిరాడంబరత. అంచుకు తగిన దుస్తులు, అభరణాలు. ఆశ్చర్యంతో చిత్తరువునై చూస్తున్నాను. నా రూపం ఎలాడిందో మీరు చూస్తూనేఉన్నారు. కాని నమ్మకం ఆవిడ దృష్టికూడా కాపైనే ఉంది. నన్నే చూస్తూంది. ఇరువైపుల చూపులు కలుస్తున్నాయి. అనేకసార్లు మనసులో ఒక ఆలోచన వచ్చింది. కాని ఎలా ప్రత్యక్షపర్చడం? ఏమని చెప్పడం? ఒక దాసీది వెనుక నిలిచి పంఖా వీచుతూంది. ఇద్దరు ముందు నుంచున్నారు. ఒకదాసిచేతిలో పెండి డబ్బా, మరొకదాసిచేతిలో పాన్‌దాన్ ఉన్నాయి. చాలసేపు బేగమ్ మాట్లాడలేదు. నేనూ మాట్లాడలేకపోయాను.. చివరకు ఆమె ప్రారంభించింది.

బేగమ్: నీ పేరేమి?

నేను: (చేతులు కట్టుకొని) ఉమ్రావ్‌ఖాన్.

బేగమ్: స్వంతంగా లక్నోయేనా?

ఆ ప్రశ్నించిన పద్ధతికి బదులుచెప్పడం కష్టం అయింది. ముఖ్యంగా ఈ సమయంలో స్వంత ఊరు లక్నో అని చెపితే నా మనసులో ఉన్న భావం నశిస్తుంది. ఫైజాబాదు అని చెపితే అపసరంగా దాచాస్యం బయట పడుతుంది. బాగా ఆలోచించి చెప్పాను.

నేను: చిత్తం. లక్నోలోనే పెరిగి పెద్దవాన్నయాను.

చెప్పనైతే చెప్పానుగాని మళ్ళీ పచ్చే ప్రశ్న ఇబ్బంది కలిగిస్తుందని తరవాత గ్రహించాను. అనుకున్నట్లే అయింది. వెంటనే బేగమ్ అడిగారు.

బేగమ్: అయితే పుట్టించి లక్నోలో కాదా?

బదులు చెప్పడానికి ఆలోచించాను. కొంతసేపు మౌనంగా ఉండి ప్రశ్న నిజానికి నిజమట్లు పటించి "బేగమ్‌గారి రాజధానిం లక్నోలోనే ఉందా?" అని అడిగాను.

మేగమి: ఒకప్పుడు. ప్రస్తుతం కాన్పూరే స్వాగ్రామం అయింది.

నేను: నేనూ అదే నిశ్చయించాను.

మేగమి: ఏమి?

ఈ ప్రశ్నకు జవాబు చెప్పడం మరీ కష్టమనిపించింది. కథంతా ఏమని చెప్పను? విన్నవిస్తే అవసరంగా బాధపెట్టినట్లు అవుతుంది. "పరిస్థితులు అలా వచ్చాయి. లక్ష్మి వెళ్ళానికి యిష్టపడటంలేదు" అన్నాను.

మేగమి: మంచిది. కాని అప్పుడప్పుడు మాపగ్గరికి వస్తుండు.

నేను: రావడం ఏమిటి? వెళ్ళడానికే మనసొప్పడంలేదు. ఒకటి తమదయ. రెండవది ఈ తోట, పరిసరాలు ఒకసారి చూడినవాడు విడవాలని అనుకుంటాడా? ముఖ్యంగా నాలాంటి మానసిక రోగస్థ్రీలకు ఈ వాతావరణం ఎంతో హాయిగా ఉంటుంది.

మేగమి: అయితే ఈ ఆడంబరాలు ప్రదర్శించవన్నమాట. మనిషి అలికిడి ఉండదు. వచ్చానికి కోసులమారం. నాలుగు మైళ్ళ నుండి పంపితే విషయం చెప్పిన మనిషి సాయంత్రానికిగాని తిరిగిరాడు. కీచురాళ్ళ రొదకు చెవులు చిల్లులుపడ్తాయి. రాత్రంటే చీకట్నే నుండి వైద్యుడు వచ్చేవరకు ప్రాణమే పోతుంది.

నేను: ఎవరి మనసు వారిది. నాకుమాత్రం పసందుగా ఉంది. ఇక్కడ ఉంటే మరేదీ అవసరం ఉండదనిపిస్తూంది. అయినా ఇక్కడుంటే రోగాలెందుకు వస్తాయి?

మేగమి: వచ్చినకొత్తలో నేనూ ఇలాగే అనుకునేదాన్ని. కొన్నిరోజుల తరవాత పట్టణాల్లో ఉండేవారు ఇక్కడ ఉండలేరని అర్థం అయింది. పట్టణాల్లో అనేకరకాల సౌకర్యాలు ఉంటాయి. అన్నీ ఏమోగాని డాక్టరుగారు కలకత్తా వెళ్లినప్పటినుంచి రాత్రిళ్ళు నిద్ర పట్టడంలేదు. భయం భయంగా ఉంటూంది. చెప్పివిన్పిస్తు సిపా

యాలు, సేపకులు అంతా ఉన్నారు. ఇప్పుడుకూడా పది పన్నెండు మంది మగ నౌకరులు ఉన్నారు. దాసీలకు లెక్క-లేదు. అయినా భయంగా ఉంటూంది. మూడు, నాలుగు రోజులు చూస్తాను. అప్పటికే నవాబు రాకుంటే ఊళ్లో ఏదైనా ఇల్లుతీసుకొని ఉంటాను.

నేను : క్షమించండి. మీ స్వభావంలో భయం ఉన్నట్లుంది. ఇలాంటి ఆలోచనలు రానీయకండి. ఊళ్ళో పరిస్థితి చెప్పకండి. ఎండకు ప్రాణాలు పోతున్నాయి. ఇక రోగాల సంగతి అడక్కండి. ఆ దేవునికే తెలియాలి.

ఇంతలో దాది పాపను ఎత్తుకొచ్చింది. మూడేళ్ళ పసివాడు. ఎంత అందంగా ఉన్నాడు! చిలక పలుకులు! బేగమ్ దాదినుంచి తీసుకొని ఒడిలో కూర్చోబెట్టుకుంది కొద్దిసేపు. తరవాత దాదికి ఇస్తుంటే నేను తీసుకున్నాను. ముద్దులు పెట్టుకున్నాను. చాలసేపు ఆడించాను. దాదికి ఇచ్చేశాను.

నేను : బాబుకోసం తప్పక వస్తాను.

బేగమ్ : (చిరునవ్వు నవ్వి) "ఏదోవిధంగా రావడం కావాలి" అన్నారు.

నేను : వస్తాను. వస్తాను. ఒస్తాను. మీకు విసుగుకలిగేదాకా వస్తాను.

తరవాత ఆమాట ఈమాట మాట్లాడుకున్నాం. బేగమ్ నా పాటను మెచ్చుకున్నారు. ఇంతలో ఎంటమనిషి వచ్చి భోజనం సిద్ధంగా ఉందని నివేదించింది.

బేగమ్ : భోజనానికి పదండి.

నేను : మంచిది.

బేగమ్ లేచినుంచున్నారు. నేనూ లేచాను. ఆమె నా చేయి పట్టుకుంది. దాసీలతో "మీరు ఇక్కడే ఉండండి. భోజనం చేసివచ్చి ఇక్కడే కూర్చుంటాం" అన్నది.

నేను : మనోరంజకమైన ఈ వాతావరణం విడిచిపెళ్ళ బుద్ధికావడంలేదు. కాని తప్ప లేదు.

బేగమ్ : ఇక్కడికే తెప్పించుకుందామా ?

నేను : అవసరంలేదు. భోజనం చేసి ఇక్కడికే వెడ్దాం.

బేగమ్ : (ఒక దాసీతో) వీరివెంట వచ్చినవారికి భోజనాలు అయినాయా ?

దాసి : (చేతులు కట్టుకొని) "అయినాయి దొరసానీ" అన్నది.

బేగమ్ : అయితే వారిని పంపించేయండి. రెండు కచేరీ మొదలుపెట్టాం. ఉమ్రావ్‌జాన్ భోజనంచేసి వెళ్తారు.

తరవాత మేముద్దరం భవనంవైపు నడిచాం. ఒక దాసీ దీపం తీసుకొని ముందు నడిచింది. బేగమ్ నా చెవిలో "నీతో చాల మాట్లాడాల్సి ఉంది. కాని ఈరోజు కుదరదు. రేప్పు నాకు తీరికలేదు. ఎల్లుండి ఉదయం వచ్చేయి. భోజనం ఇక్కడే" అన్నారు.

నేను : నేనుకూడా కొంత విన్నవించుకోవాలి.

బేగమ్ : ఈరోజు కాదు. పద భోజనం చేతాం. తరవాత నీ పాట వినాలి.

నేను : వాద్యగాళ్ళను పంపించి.....

బేగమ్ : మగవాళ్ళముందు పాట పాడడం మాకు సచ్చదు. మా దాసీల్లో ఒకతె మంచి తబలాకత్తె. ఆమె వాద్యానికి పాడండి.

నేను : చిత్తం.

భవనానికి చేరాం. విశాలంగా ఉంది. అందంగా అలంకరించబడింది. రాజభవనాల తరవాత ఇంత సొగసుగా అలంకరించబడిన భవనం మరొకటి చూడలేదు. మొదట పరంతా కనిపించింది. తరవాత అనేక

గదులు దాటిపోయాం. అన్నిగదులూ రకరకాలుగా అలంకరించబడినాయి. చివరకు దస్తర్‌ఖాన్ పరచిఉన్న గదిలో ప్రవేశించాం. మరో ఇద్దరు స్త్రీలు మాకోసం వేచిఉన్నారు. ఇద్దరూ చెలికత్తెలు. జరీబట్టలు ధరించారు. అందంగా ఉన్నారు.

దస్తర్‌ఖాన్‌మీద పలావు, బిర్యానీ, మజఅఫర్, మతంజన్, సఫేదా, షేర్‌బరంజ్, బాఖర్‌ఖానియా, రకరకాల కూరలు, కబాబులు, ఊర గాయలు, మురబ్బాలు, మిఠాయిలు, పెరుగు మొగత వివిధపదార్థాలు ఉన్నాయి. లక్నో చివరినుతరవాత సుఖమైన భోజనం ఇవ్వాళే. ప్రతి పెస్తుపు బేగమె నా పుంచుంచేది. నేను కొత్త పెనుకా పుందాడినా, ఆమె బలపంతంపెల్ల ఎక్కువే తిన్నాను.

గిన్నె, నీళ్ళు వచ్చాయి. చేతులు కడుక్కొని తాంబూలాలు వేసుకున్నాం. మళ్ళీ ఆ వేదికమీద సమావేశమైనాం. బేగమ్‌కాక చెలికత్తెలు, దాసీలు, మామాలు, పనివాళ్ళు అంతా పది పన్నెండుమంది స్త్రీలు ఉన్నారు.

తబలా జత, సితార్ తేపలసిందని ఆజ్ఞాపించారు బేగమ్‌గారు. అవి వచ్చాయి. ఒక చెలికత్తె తబలా ప్రారంభించింది. బేగమ్ స్వయంగా సితార్ వాదనం ప్రారంభించగా నేను పాట ప్రారంభించాను.

భోజనాలయ్యేపరకే పది, పదకొండైంది. పాటకు కూర్చునేవరకు సరిగ్గా పన్నెండు. ఎంతో డబ్బు ఖర్చుచేసి అడవిలోనూ, కొండల్లోనూ సిద్ధంచేసిన ఆ తోట వింతగానూ, భయంకరంగానూ కనిపిస్తూంది. ఆ ఉన్నతసౌధానికి ఒకమూలనుంచి మూరంగా, దట్టంగాఉన్న చెట్లచివర కొమ్మల్లోంచి చంద్రుడు కనిపిస్తున్నాడు. క్రుంగనున్నాడు. చెలుగుమీద చీకటి వ్యాపించింది. ప్రతివస్తువు భయానకంగా ఉంది. చెట్లు తమ పొడపుకంటే ఎంతో పొడపుగా కనిపిస్తున్నాయి. రాయ్యిమని గాలి వీస్తూంది. సర్వీచెట్ల చప్పుడు వినిపిస్తూంది. నిశ్శబ్దవాతావరణంలో చెరువులో పడుతున్న నీటిధ్వని పెద్దగా వినిపిస్తూంది. అప్పుడప్పుడు ఒక పక్షి చెదిరిలేచి కేకపెడుతూంది. క్రూరమృగాల గాండ్రింపులకు పిట్టలు ఎగురుతున్నాయి. అవి ఎగిరినప్పుడు చెట్ల ఆకులు రాలుతున్నాయి. చేప

అమాంతంగా చెరువులో గంతులువేస్తుంది. కప్పలు బెకబెక రాగాలు పాడుతున్నాయి. ఈ వేదికమీద కూర్చున్న భూషణభూషితలైన పది పన్నెండు మంది సుందరాంగులు తప్ప ఎక్కడా ఎవరు లేరు. గాలికి కొన్ని గాజు దీపాలు ఆరిపోయాయి. రెండు లాంతరుల వెలుగుంది. వాటి అద్దాలూ ఆకుపచ్చగా ఉన్నాయి. చెరువులో కనిపించే చుక్కల వెలుగువినా అంతటా అంధకారం! సమయానుకూలంగా "సోహిని" ప్రారంభించాను. ఆ రాగపు భయంకర స్వరం హృదయాలను కదిలించింది. అంతా భయవిహ్వలులైనారు.

తోట భయంకరంగా ఉంది. కళ్ళలో భయం. గుండెలో భయం. ముఖ్యంగా దట్టమైన చెట్లకింద చిక్కని చీకట్లు చేరాయి. ఒకరి ముఖాలు ఒకరు చూచుకుంటున్నారు. ఎటుచూచినా నిరాశయంగా ఉంది. నా గుండె దడదడలాడుతూంది. బేగమ్ అన్నది నిజం. ఇది ఉండదగిన చోటుకాదు అనుకున్నాను. సక్కల కూతలు వినిపించాయి. దాంతో భయం మరీ ఎక్కువైంది. తరవాత కుక్కలు మొరిగాయి. భయంతో ఎవరినోటా మాటరాలేదు. ఇంతలో బాలీసుకు ఆనుకుని కూర్చున్న బేగం తలెత్తిచూచింది. ఎదురుగా ఏదో కనిపించింది. పెద్ద కేకపెట్టింది. పరుపుమీద పడిపోయింది. మిగతా స్త్రీలంతా అటు చూచారు. నేనూ వెనక్కు తిరిగి చూచాను.

బేగమ్ పిరికి అనుకున్నాను. కాని తీరాచూస్తే అర్థంఅయింది. ఎవరి గుండెఅయినా పగులుతుంది. ఎదురుగా ముసుగు మనుషులు పది పదిహేనుమంది వస్తున్నారు. వారిచేతుల్లో సగ్గుకరవాలాలున్నాయి. పరిగెత్తిపస్తున్నారు. ఆడవారి కేకలు విని నౌకర్లు అటు పరిగెత్తారు. కొందరు దుడ్డుకర్ర లందుకొని, కొందరు రిక్తహస్తాలతోను పరిగెత్తారు. ఇటు మనుషులు తక్కువ ఉన్నారు. బందిపోట్లు ఎక్కువ ఉన్నారు. చాలమంది మధ్యనుంచే పారిపోయారు. నలుగురైదుగురు అరుగుదగ్గరకు వచ్చి చంపడానికీ, చావడానికి సన్నద్ధంఅయి నుంచున్నారు. స్త్రీలలో ఎవరికీ స్పృహలేదు. అంతా తెలివితప్పి పడిపోయారు. ఒక్క రాతిగుండెది

మాత్రం చూస్తూకూర్చుంది. గుండె దడదడ కొట్టుకుంటూంది. ప్రాణాలు లేచిపోతున్నాయి. యా అల్లా ఏమిటీ అపాంతరం!

ఆయుధపాణులైన బేగమ్ పుమషులు ముందడుగు వేస్తుండగానే సర్పరాజ్ అనే సిపాయీ ఆపాడు. అతడు తన తోటివారితో "ఆగండి. లొంచరపడవద్దు. ముందు వీరు ఏ ఉద్దేశంతో వచ్చారో తెలుసుకుందాం" అని, దొంగలతో "మీ ఉద్దేశ్యం ఏమిటి?" అని అడిగాడు.

"మేము వచ్చిన పనేమిటో ఇప్పుడే తెలిసిపోతుంది" అన్నాడు ఒక దొంగ.

సర్పరాజ్: డబ్బు హరించడానికి ఒచ్చారా? ప్రాణాలా?

రెండో దొంగ: మాకు ప్రాణాలతో నిమిత్తంలేదు. వాటితో మాకేం పైరం? మేము వచ్చిన పనికి అడ్డుతగిలితే మాత్రం వదలం.

సర్పరాజ్: (కాస్త కఠినంగా) అయితే ఆడవారి మానాలు హరిస్తారా? అదే మీ.....

సర్పరాజ్ మాట పూర్తికాకముందే "వాదు బాబూ! ఒకరి ఆడవాళ్ళతో మాకేం పని? మాకుమాత్రం కూతుళ్లు, కోడళ్ళూ లేరు? ఎవడు చేయవేయగలడు ఆడవాళ్ళమీద?

ఆ ధ్వని నాకు పరిచితమైనట్లనిపించింది.

సర్పరాజ్: (సంతోషంతో) అదే నేను అడిగింది. అయితే అన్న లారా! ఇప్పుడే తాళంచెపులు తెప్పించి ఇస్తాను. గదులలో ఉన్న ఆడవారిని ఇక్కడికి పిలిపించుకుంటాను. యజమానురాలు బేగమ్ గారు ఇక్కడే ఉన్నారు. మీరు కోటలో ప్రవేశించి మీ ఇష్టం వచ్చింది తీసుకోండి. ఆడవారి మెడల్లోని సొమ్ములు ఇక్కడే ఒలిచి ఇస్తాం. దీంతో మా బోర ఫకీరు అయిపోడు. దేవుని దయవల్ల బ్యాంకుల్లో లక్షలున్నాయి. జాగీరునుంచి వచ్చే డబ్బు లెక్కలేదు.

దొంగ: అంతకంటే కాపలసిందేమి? కాని చూడు. మోసం జరుగరాదు.

సర్పరాజ్: సిపాయి పుత్రుడు మోసం చేయడు. నమ్మండి.

నేను ధ్వని గుర్తించిన దొంగ ముందుకు సాగాడు. "మంచిది. అయితే తాళంచెవు లేవి?" అడిగాడు. ఆ మాటలంటూంటే నామీద దృష్టి పడింది. నేనూ అతణ్ణి చూచాను. గుర్తించాను. కాని భయంతో ఒణికిపోతున్నాను. మాట రాపడంలేదు. అతడే ముందుకు ఒచ్చి అడిగాడు "ఎవరినా! మీరిక్కడ?" అని.

నేను: మీ అన్న జైలుకు వెళ్ళినప్పటినుంచి ఇక్కడే ఉన్నాను.

ఫజలలీ: ఇక్కడా! ఎక్కడ?

నేను: ఉండడం ఊళ్ళో. కాని నా చెల్లెలు ఈ నవాబుగారివద్దన కొలువుంది. చూడడానికి వచ్చిపోతుంటాను.

ఫజలలీ: ఏదీ మీ చెల్లెలు?

నేను: ఇక్కడే ఉంది. మీరు వస్తున్నారనే కల్లోలంతో తెలివితప్పి పడిపోయింది. గోషా స్త్రీ. ఒయసులో వేశ్య అయింది. అప్పటినుంచి నవాబులవద్ద, అమీరులవద్ద కొలుపుచేస్తూంది.

ఫజలలీ: (తన సహచరులతో) "ఇక్కడి ఒక్క పైస ముట్టినా నామీద ఒట్టు. ఈ విషయంలో మాత్రం నేను మీవాణ్ణి కాను" అన్నాడు.

దొంగ: "ఆ మాత్రానికి రావడం దేనికి?" అడిగాడు.

ఫజలలీ: ఎందుకు వచ్చామో అందరికీ తెలుసు. చూస్తున్నారా ఎవరున్నారో ఇక్కడ? పైజూభాయి ఆడది. ఈమె చెల్లెలు ఇల్లే చోచుకుందామా? జైల్లోఉన్నవాడికి తెలుస్తే ఏమంటాడు?

ఈ మాటమీద దొంగల్లో తగాదా మొదలైంది. అంతా ఫజలలీ అధీనంలోనివారు. ఎదురుచెప్పడానికి ఎవనికీ ధైర్యం చాలలేదు. అయినా

ఒట్టిచేతులతో తిరిగిపోవటం ఎవరికీ ఇష్టంలేదు. దొరికింది ఒక్క అవకాశం. దాన్నీ ఖాను జారవిడుచుకుంటే పొట్ట ఎలా గడవాలి?

ఫజలలీ తన గుంపునుంచి వేరుగా నుంచున్నాడు. ఒక నల్లని ఎత్తైన మనిషి అతని పక్కకు చేరి "ఖానుగారూ! నేను సిపాయినే" అన్నాడు.

ఫ్యూసంగా చూచాను. అతడు ఫైజలీసైసు. అతణ్ణి పిలిచాను. వేరుగా తీసికెళ్ళి మాట్లాడాను. బేగమ్‌గారు బహూకరించిన రూపాయాలు, ఏవరసులు ఇచ్చేశాను.

ఫజలలీ సర్పరాజ్‌ఖానుతో "నేను నీవాణ్ణే. ఇక వారున్నారు. నీవున్నావు. మీ ఇష్టం" అన్నాడు.

సర్పరాజ్: నేను వీరిని ఒప్పిస్తాను. మీరు ఇక్కణ్ణుంచి నడవండి. ఆడవాళ్ళు భీతాహంలో ఉన్నారు. బేగమ్‌గారు తెలివితప్పి పడిపోయారు. వారికి తెలివి రానీయండి. మిమ్మల్ని సంతోషపెట్టి పంపిస్తా. సరేనా.

దొంగలు అక్కణ్ణుంచి వెళ్ళిపోయారు. బేగమ్‌గారు స్పృహలేక పడిఉన్నారు. చెరువులోంచి దోసిలిలో నీళ్ళుతెచ్చి ముఖంమీద చల్లాను. చాలసేపటికి తెలివి వచ్చింది. "అల్లా అనుగ్రహంవల్ల ఆపద తొలగిపోయింది. ధైర్యం తెచ్చుకొని కూర్చోండి" అన్నాను. మిగతా స్త్రీలను కూడా నీళ్ళుచల్లి కూర్చోబెట్టాను. అందరికీ ధైర్యం చెప్పి జరిగిన వృత్తాంతం బేగమ్‌గారికి విన్నవించాను. బేగమ్‌గారు చాలసంతోషించారు. సర్పరాజ్‌ఖానును పిలువనంపారు.

సర్పరాజ్: సర్కార్! కాస్తో కూస్తో ఇవ్వాలి. ఉద్రూప్‌ఖాన్ లేకుంటే ప్రమాదం తప్పేదికాదు.

నేను శఃవిషయాలు చెప్పదలచలేదు. అతడు చెప్పేశాడు. బదులు చెప్పవలచుకోక "చిత్తం. నేనేమి చేయలేదు. అంతా దైవికం" అన్నాను.

సంగ్రహంగా చెప్పాలంటే బేగమ్ పెట్టె తెప్పించింది. అయిదు వందల రూపాయాలూ, అంతమొత్తపు నగలూ వారికిచ్చి వదిలించుకుంది. ఆప్పుడుగాని అందరికీ ప్రాణాలు రాలేదు. నాటి బేగమ్ మాటలు నేటికీ గుర్తున్నాయి.

బేగమ్ : ఏమి ఉమ్రావ్‌జాన్ ! తోటలో ఉండే హాయి చూచావా ?

నేను : తాము శలవిచ్చింది నిజమని గ్రహించాను హుజూర్.

అప్పటికి తెల్లవారుజాము మూడైంది. అంతా లేచి బంగళాలోకి వెళ్లాం. పరండాలో నాకోసం పంచం వేశారు. నిద్ర ఎలా వస్తుంది ? రాత్రంతా మేలుకునే ఉన్నాం. తెల్లవారుతుండగా నిద్రపట్టింది. ఇంకా నిద్రలోనే ఉన్నాను. నా సేవకులు సవారీ తెచ్చారు. నన్ను లేపారు. కళ్ళు నలుపుకుంటూ బయటకు వచ్చినాను.

సేవకుడు : మీరు ఇక్కడ హాయిగా ఉన్నారు. మేము తెల్లవార్లూ ఎదురుచూస్తూ కూర్చున్నాం.

నేను : ఎలా వస్తాను ? సవారీ పంపించానుగా !

సేవకుడు : సరే పదండి. లక్నోనుంచి మీకోసం మనుషులు వచ్చారు.

ఏర్పాటెవరో గ్రహించాను. బుజాహుసేనీ, గోహర్ మిర్జా మొత్తానికి జాడ తెలుసుకున్నారు.

నేను : అచ్చా పదండి. సవారీ తెచ్చారా ?

సేవకుడు : చిత్తం.

అప్పటికి ఒకరిద్దరు ఆడవాళ్లు మేల్కొన్నారు. బేగమ్‌గారిని కలుసుకొని వెళ్ళవలసిందని వారించారు. "పని ఉంది. బేగమ్‌గారు ఎప్పుడు లేస్తారో ? మళ్ళీ దర్శనం చేసుకుంటాను" అన్నాను.

16

ఇల్లుచేరి చూస్తే బువా హుసేనీ, గోహర్‌మిర్జా కనిపించారు. బువా హుసేనీ నన్ను కౌగిలించుకొని ఏడ్చింది. నేను ఏడ్చాను.

బువాహుసేనీ: బిడ్డా! రాతిగుండెదానవే! ఎవరిమీదా లేదేమె!

నేను మొదలే సిగ్గుతో చచ్చిపోతున్నాను. ఏమంటాను? ఏడుస్తూ నటించాను.

ఆ మాటా ఈ మాటా అయినతరవాత అదేరోజు లక్నో వెళ్ళడానికి తయారైంది. లక్ష చెప్పాను. విసందే. అంత మంకుతనానికి కారణం మౌల్వీగారు బిబ్బునపడ్డారు. క్షణం నిలుపలేకపోయింది. వాత్సల్యం ఆమెను ఇక్కడికి లాక్కొచ్చింది. కాన్పూరులో సరుకులు కొనడంలోను, ఇంటి అద్దె చెల్లించడం, పనివాళ్ళ లెక్కచూచి డబ్బు ఇచ్చేయడంలో ఆరోజు గడిచిపోయింది. బండి బాడుగకు తీసుకున్నాను. మరే పనికిరాని పన్నీ పనివాళ్ళకు ఇచ్చేశాను. మిగతా సామానంతా బండిమీద వేశాను. రెండవరోజు లక్నో చేరుకున్నాం. మళ్ళీ అదే ఇల్లు. అదే వాకిలి. అవే గది. ఆ మనుషులే.

ఉస్మాన్తారణ్యా మధ్యంలో
చారిత పెప్పెను ఈ హృదయం,
చెవకి తెచ్చారు ఆత్మీయులు
తగిలించారు జీవితబంధాలు.

17

భయదమైన పెనుగాలులు వీచి
భగ్గు భగ్గుమని మండె బ్రతుకు దివ్వె
వ్యధార్తి హృదయ మాక్రోశించె
దిగంతాల నాక్రమించె ఆక్రందన !

నవాబ్ మలికా-ఏ-కిషోర్ దర్బారులో శోకగీతాలాపం రాజ్యం అంతరించేవరకు కొనసాగింది. ఆ రోజుల్లో షహజాదే సికిందర్ హష్మత్ ఉరఫ్ జర్నైల్ సాహబ్ పాటకత్తెల్లో నాపేరూ ఉండేది. మహాప్రభువు. జర్నైల్‌గారు కలకత్తా వెళ్ళిపోయారు. ఆ బంధం తెగిపోయింది.

పలాటీ సైనికులు మిడ్జా బర్జిస్ఖదర్‌ను గద్దె ఎక్కించినప్పుడు అభినందన సమర్పణకు నన్ను పిలిపించారు. నగరం అంధకారబంధురంగా ఉంది. ఇదిగో ఈ ఇంట్లో దోపిడి. తెల్లవారి దొంగ పట్టుబడ్డాడు. మూడోరోజు వాణ్ణి తాల్చేశారు. ఇవే వార్తలు. అంతా కల్లోలం. అంతా అయోమయం. సయ్యద్ ఖుత్బుద్దీన్ అనే సైనికాధికారి ఉండేవారు. రాజభవనరక్షణకార్యం వారికి అప్పగించబడింది. వారికి నేనంటే ఎంతో దయ. చాలవరకు అక్కడే ఉండాల్సివచ్చేది. పాటకోసంకూడ సమయాసమయాల్లో పిలుపు వచ్చేది.

ఆ రోజు ప్రభుత్వహయామములో బర్జిస్ఖదర్ పదవకొండవ జన్మదినోత్సవం అతివైభవంగా జరిగింది. ఆ సందర్భంలో కాశ్మీరీయుడు ఈ గజల్ పాడాడు :

ఓయి దిఘుడ ! చంద్రుడ వీవు
అలభ్యరత్న మీవు ! నీవేగదోయి !

ఆ సందర్భానికిగాను నేనొక గజల్ రచించాను. దాని ఆదిచరణాలు ఇవి.

నీచూపులు వేల ప్రాణాలు హరిస్తాయి
కరుణించావా వేల ప్రాణాలు లేచిపస్తాయి

రుస్వా: ఆదిచరణాలే అందరినీ అంతమొందించేట్లున్నాయి.....

ఉగ్రూప్: పదకొండు ద్విపదలు చెప్పాను. ఈ ఆదిచరణాలుతప్ప గుర్తులేవు. అలాంటి కల్లోలపు రోజులవి. గుండెమీద కుంపటిగా ఉండేది. గజల్ కాగితంమీద గ్రాసి పాన్‌దానులో పెట్టాను. బేగమ్‌గారు 'ఖైసర్‌బాగ్' నుంచి వెళ్ళిపోయేదాకా అందులోనే ఉంది. పారిపోయే హడావుడిలో పాందానే కాదు చెప్పులు, మేని ముసుగుకూడా పోయాయి.

రుస్వా: బేగమ్‌గారు ఖైసర్‌బాగ్‌నుంచి వెళ్ళిపోయింది ఏ రోజో గుర్తుందా?

ఉగ్రూప్: రోజు గుర్తులేదు. ఇరవై రోజో, రెండో రోజో కావచ్చు.

రుస్వా: బాగా గుర్తుంచుకున్నారు. రజ్జబ్‌నెల ఇరవైతొమ్మిదా? ఖుతుబేది?

ఉగ్రూప్: చలికాలపు చిన్నరోజులు, నాలుగ్గంటకి నాలుగైదు రోజులు ఉండిఉంటుంది.

రుస్వా: ఖచ్చితంగా చెప్పారు. షాబ్సునెల పదహారవ తేదీ. అచ్చా మీరు బేగమ్‌గారితోనే ఖైసర్‌బాగ్ వదిలి వెళ్ళిపోయారా?

ఉగ్రూప్: (కథంతా తిరిగి చెప్పాల్సివచ్చింది) ఫైజూతో లేచిపోయిన రోజు ఏగలు, అక్షఫీలు అన్నీ ఒక పెట్టెలో పెట్టి దానిచుట్టూ ఒక గుడ్డ చుట్టాను.

ఖానమే ఇంటివెనుక ఒక మీర్‌సాహబ్ ఉండేవారు. ఇమామ్‌బాడా ప్రహరీ ఎక్కితే వారి ఇల్లు కనిపిస్తుంది. నేను తరచు పీటవేసుకొని గోడ మీదినుంచి మీర్‌గారి చెల్లెలితో మాట్లాడేదాన్ని. ఆ సగల పెట్టె మీర్ గారి చెల్లెలికిచ్చి జాగ్రత్తగా దాపాడవలసిందని చేతులు జోడించి ప్రార్థించాను. ఆమె హైజాబాదునుంచి వచ్చినతరవాత గుడ్డచుట్టిన ఆ పెట్టె యథాతథంగా అప్పగించింది. పితూరీలో దేశంలో ఇండ్లన్నీ దోచుకొనబడినాయి. దోపిడిలో పోయిందంటే ఏం చేసేదాన్ని? ఆమె నిజాయితీకి మెచ్చాలి. ఒక్క దమ్మిడీ నష్టంచాలేదు. అలాంటివారు ఉండబట్టే కాలం అవుతూంది. కాకుంటే ఎప్పుడో ప్రళయం రావలసింది.

రుస్వా: ఎంత సొమ్ము ఉండిఉంటుంది?

ఉమ్రావ్: పది, పదిహేనువేలవరకు.

రుస్వా: అదంతా ఏమైందిప్పుడు?

ఉమ్రావ్: కాపడానికేముంది? వచ్చిన దోవనే పోయింది.

రుస్వా: పితూరీలో మీది ఒక్క చమ్మిడీ పోలేదనీ, మీ సొమ్మంతా పదిలంగా భద్రంగా ఉందనీ చెప్పుకుంటున్నారే జనం.

ఉమ్రావ్: ఆ సొమ్మే ఉంటే ఈ గతెందుకు?

రుస్వా: మీరు పాతరతీశారని చెప్పుకుంటున్నారు. కాకుంటే రోజులు ఎలా గడుస్తాయి? ఇప్పటికీ మీరంత దిగజారలేదే? ఇద్దరు నౌకరులున్నారు. మంచి బట్టలు. మంచి భోజనం. ఎలా ఏస్తాయి ఇవన్నీ?

ఉమ్రావ్: భగవంతుడున్నాడు. ఎవనికి ఎంత కావాలో అంత ఇస్తాడు. ఆ సొమ్ములో ఒక్క దమ్మిడీ మిగల్లేదు.

రుస్వా: అయితే ఏమైనట్లు?

ఉమ్రావ్: ఏం చెప్పను, ఒక మహానుభావుడు.....

రుస్వా: అర్థమైంది. గోహర్‌మిర్జాగారి పని అయిఉండాలి.

ఉమ్రావ్: నా నోటితో చెప్పను. మీ ఊహ తప్పుకూడా కావచ్చు.

రుస్వా: అది తమ ఔదార్యం. చూడండీ. అతడెంత హాయిగా ఉన్నాడో. మీ విషయం తలచనైనా తలచడు.

ఉమ్రావ్: మిర్జాగారు! బోగందానితో చెలిమి ఎంతకాలం? ఎందుకు తలచాలి? బంధం తెగి చాలకాలం అయింది.

రుస్వా: ఏస్తుంటారా ఎప్పుడైనా?

ఉమ్రావ్: వారెందుకు విచ్చేస్తారు? పెళ్లాంపిద్ద ప్రేమ కలిగింది. నేనే పెళ్తుంటాను. నాలుగు రోజులక్రితం వెళ్ళాను. పాపకు పాలు మాన్పిస్తున్నామని పిలిచారు.

రుస్వా: ఏదైనా ఇచ్చి పచ్చారా?

ఉమ్రావ్: లేదు. ఇవ్వలేదు. ఒకరికి ఇచ్చేంత అర్హతా?

రుస్వా: అయితే ఆ సొమ్ము గోహర్‌మిర్జాసాహబ్ కాజేశారు?

ఉమ్రావ్: మిర్జాసాహబ్! సొమ్ము శాశ్వతమా? అది అరచేతి మట్టి. మాట నిలిచిపోతుంది. ఇప్పటికే అల్లా దయవల్ల పస్తులుండడం లేదు. ఆదరించే తమలాంటివారు క్షేమంగా ఉంటే చాలు. ఎలాంటి ఇబ్బంది ఉండదు.

రుస్వా: అది చెప్పాలా? ఇప్పటికే వేలమందికంటే బాగున్నారు. మీ శీలాన్ని మెచ్చుకోవాలి. భగవంతుడు తీర్థయాత్రలుసైతం అనుగ్రహించాడు.

ఉమ్రావ్: చిత్తం. మౌలా అన్ని కోర్కెలు తీర్చాడు. మిగిలిన కోరికల్లా మళ్ళీ కర్బలాకు పిలుచుకొమ్మని. అక్కడే పుట్టి అయిపోతాను. మిర్జాగారూ! తిరిగి రాగూడదనే వెళ్ళాను. కాని భగవంతుడు లక్ష్మి పిచ్చి పట్టించాడు. ఈ తడవ దేవుని దయవల్ల వెళ్ళడం సంభవిస్తే తిరిగి రావడం కల్ల.

18

వినిపించితి నా సర్వనాశనగాథ;
వింటిరి, ఇంక వినదలతురా మీరు?
ఇంక నిందేమి మిగిలెను మజా?

బొంబాయినుంచి బేగఁపుగారూ బర్‌జిస్‌ఖదర్ నేపాల్ వెళ్ళిపోయారు. సయ్యద్ ఖుత్బుద్దీన్ యుద్ధంలో కూలాడు. నేనూ ఫైజాబాదు చేరాను. ముందు సత్రంలో దిగాను. తరవాత గది అద్దెకు తీసుకున్నాను. గానా బజానా ప్రారంభించాను.

ఫైజాబాదులో ఆరునెలలు గడిచాయి. అక్కడి వాతావరణం అనుకూలంగా ఉంది. వారానికో, పది రోజులకో కచేరీకూడా ఏర్పడేది. ఊరంతా నా పాటలతో మోగిపోయింది. కచేరీ జరిగినచోటునుంచి వేల మంది విరుచుకుపడ్డారు. పొగడ్తలు నా గదిలోదాకా వినిపించాయి. లోలోపల సంతోషపడేదాన్ని. అప్పుడప్పుడు బాల్యం గుర్తుకువచ్చేది. ఉద్రేకం కలిగేది. రాజ్యపతనం. పితూరి. బర్‌జిస్‌ఖదర్ అన్నీ చిత్రపటాల్లా కళ్ళముందు కనిపించేవి. గుండె బండబారింది. తలిదండ్రులు జ్ఞాపకంరాగానే అసలు జీవించిఉన్నారో, లేరో అనే ఆలోచన వచ్చేది. ఉన్నా, వారికి నాతోనేం పని? వారిస్థితి వేరు, నాస్థితి వేరు. కన్నవారని మనసు లాగుతుందిగాని మానమర్యాద లున్నవాడు ఎవడొస్తాడు ఈ చోటికి? ఈ స్థితిలో వారిని కలుసుకోవడం వారిని దుఃఖంలో ముంచడమే అవుతుంది. ఇంటి ధ్యాస వచ్చేవరకు ఈ ఆలోచనలన్నీ పస్తాయి. మనసు మళ్ళించుకుంటాను.

తరచుగా లక్నో గుర్తుకువచ్చేది. బాధ కలిగేది. కాని విప్లవాన్ని గురించి తలచుకుంటే గుబులుపుట్టేది. అక్కడమాత్రం ఎవరున్నారు?

ఎవరికోసం చెప్పేది? ఖానమ్ బ్రతికిఉంటేమాత్రమేం? ఆవిడతో ఇప్పుడేం పొసగుతుంది? పూర్వంలా ప్రభుత్వం చలాయిస్తుంది. ఆవిడ కట్టు బాట్లలో ఉండడం నాకు ఇష్టంలేదు. మీర్‌గారి చెల్లెలుదగ్గరున్న సొమ్ము ఇంకేం దొరుకుతుంది? మొత్తం లక్నో దోచుకోబడింది. మీర్‌గారి ఇల్లు కూడా గుల్ల అయిఉంటుంది. కాలేదనుకున్నా వానితోనేం పని? ఇక ఆ ఆలోచనే వృథా. నా పంటిమీద ఉన్నదే చాలు!

ఒకరోజు గదిలో కూర్చొనిఉన్నాను. ఒక వ్యక్తి వచ్చాడు. ముఖాన్నిబట్టి ఉత్తముడుగా కనిపించాడు. సుడీడు మనిషి. తాంబూలం సిద్ధంచేసిఇచ్చాను. హుక్కా నింపించాను. మాటల సందర్భాన బహూ బేగమ్ బంధువులలోనివారని తెలిసింది. బహూబేగమ్ సమాధివద్ద జరిగే దీపోత్సవాన్నిగురించి ప్రస్తావించి పాత ఉద్యోగులనుగురించి అడిగాను.

నేను: పాత పనివారిలో ఇప్పుడు ఎవరెవరున్నారు?

అతను: కొందరు చనిపోయారు. కొత్తవాళ్ళు వచ్చారు. పద్ధతులు మారాయి. క్రొత్త ఏర్పాట్లు జరిగాయి.

నేను: పాతవారిలో ఒక ముసలి జమేదార్ ఉండేవారు.

అతను: అవును. ఉండేవాడు. అతను మీకెలా తెలుసు?

నేను: విప్లవానికి ముందు మొహర్రంలో ఫైజాబాదు వచ్చాను. దీపోత్సవం చూడ్డానికి వెళ్లాను. అతడు చాల మర్యాదచేశాడు.

అతను: ఎవరు? కూరుకు తప్పిపోయిన జమేదారేనా?

నేను: నాకేం తెలుసు? (కథ అందరికీ తెలుసుగనుక.)

అతను: చాలమంది జమేదార్లు ఉండేవారు. ఉన్నారు. విప్లవానికి పూర్వం దీపాల ఏర్పాటు పగైరా అతనే చూచేవాడు.

నేను: వారికి ఒక కొడుకుకూడా ఉండాలే!

అతను : అతడెక్కడ కనిపించాడు ?

నేను : అదేరోజు. సోలికలనుబట్టి అనుకున్నాను.

అతను : జమేదార్ విప్లవానికి ముందు చనిపోయాడు. అతని స్థానంలో కొడుకు పనిచేస్తున్నాడు.

ఆ మాట తప్పించడానికి ఇంకేవో విషయాలు అడిగాను. నవాబు గారు విషాదగీతం పాడమన్నారు. రెండు వినిపించాను. ప్రభావితులయారు. అప్పటికి చాల రాత్రి అయింది. వెళ్ళిపోయారు.

తండ్రి చనిపోయిన వార్త దుఃఖంలో ముంచింది. రాత్రంతా ఏడ్చాను. మరుసటి రోజు తమ్ముణ్ణి చూచిరావాలనిపించింది. రెండు రోజులతరవాత ఒక కచేరీకి పిలుపు ఏచ్చింది. అక్కడికి వెళ్ళాను. వీధి పేరు గుర్తులేదుకాని ఇంటిముందు పెద్ద చింతచెట్టు ఉంది. దానిక్రిందనే వేదిక కట్టి రంగస్థలం తయారుచేయబడింది. జనం బాగా వచ్చారు. తెరల మరుగున డాబాలమీద స్త్రీలున్నారు. తొమ్మిది గంటలకు పాట మొదలైంది. పన్నెండు గంటలదాకా సాగింది. ఆ ప్రదేశాన్ని చూస్తే గుండె నీరు అవుతూంది. దుఃఖం ముంచుకువస్తూంది. మా ఇల్లు ఇక్కడే ఉండాలి. ఈ చింతచెట్టుక్రింపనే నేను ఆడుకున్నది. అక్కడ కూడిన కొందరి ముఖాలు ఎప్పుడో చూచినట్లున్నాయి. బయటకు వెళ్ళి చూచాను. ఇళ్ళు అదొకరకంగా కనిపించాయి. ఆ స్థలం కాదేమో అనుకున్నా. ఒక ఇంటిని జాగ్రత్తగా పరిశీలించాను. అది మా ఇల్లే. ఇంట్లోకి వెళ్ళాలనిపించింది. అమ్మ కాళ్ళమీద పడాలనుకున్నాను. ఆమె నన్ను కౌగలించుకుంటుంది. కాని ధైర్యం చాలలేదు. పల్లెల్లో బోగంవాళ్ళను ఏహ్యంగా చూస్తారు. తమ్ముని గౌరవం, మర్యాద మంటకలపడమా ? నవాబుగారి మాటలనుబట్టి జమేదారు కూతురు వెళ్ళిపోవడం అందరికీ తెలుసునని విదితం అయింది. ఖర్మ ! ఒక్క గోడమాత్రం అడ్డంగా ఉంది. గోడకు ఆవల మా అమ్మ, ఇవతల తల్లికోసం తపించే నేను. ఒక్క చూపు. అదీ సాధ్యపడదా ? అబ్బ విధి ఎంత బలీయమైంది !

ఆలోచనలతో సతమతం అవుతుండగా ఒకావిడ వచ్చి "లక్నో నుంచి వచ్చింది నువ్వేనా?" అని అడిగింది.

నేను: "అవును" అన్నాను. నా ఎద అరచేతిలో గంతులువేస్తూంది.

ఆవిడ: "అయితే ఇలా రా. ఎవరో పిలుస్తున్నారు;" అన్నది.

నేను: "మంచిది" అని ఆవిడను అనుసరించాను. అడుగులు బరువైనాయి. ఎక్కడో వేస్తే ఎక్కడో పడుతున్నాయి.

ఇంట్లోకి తీసికెళ్ళింది. వరండాలో కూర్చోపెట్టింది. లోపలి గుమ్మానికి గోనెసంచి తెరఉంది. దానివెనుక ఇద్దరు ముగ్గురు ఆడవాళ్ళు నుంచొని ఉన్నారు.

ఒకామె: లక్నోనుంచి వచ్చింది నువ్వేనా?

నేను: అవును.

రెండవది: నీ పేరు?

నేను: (చెప్పెయ్యమన్నది మనసు. కాని నిగ్రహించుకున్నాను.)
ఉమ్రావ్ జాన్.

మొదటిది: పుట్టిల్లు లక్నోయేనా?

నేను: (నిగ్రహించుకోలేకపోయాను. కన్నీరు జలజల రాలింది.)
"పుట్టిల్లు ఇక్కడే" అన్నాను.

మొదటిది: అయితే బంగ్లాదానివా;

నేను: (కన్నీరు కారుతూనేఉంది) కష్టంగా "అవునండీ" అన్నాను.

రెండవది: కులానికి బోగందానివా?

నేను: కులం కాదు. తలరాత ఇలా చేసింది.

మొదటిది : (స్వయంగా ఏడుస్తూ) ఎందుకు ఏడుస్తున్నావు ? నిజం చెప్పు నువ్వెవరు ?

నేను : (కన్నీరు తుడుచుకొని) "ఎవరినని చెప్పను ? చెప్పరాపచం లేదు" ఎంతో ప్రయత్నంమీద ఆమాత్రం చెప్పాను. ఇక పశం కాలేదు. మాపిరి ఆడడంలేదు.

ఇంతలో ఆ ఇద్దరూ తెరలోంచి వచ్చినారు. ఒకామె చేతిలో దీపం ఉంది. ఆవిడ నా చెవిదగ్గర జాగ్రత్తగా చూచి రెండో ఆమెతో చూచి "నేను అనలేమా అదే అని" అన్నది.

రెండో ఆవిడ "నా అమీరన్" అని దాపిలించుకొని ఏడ్చింది. తల్లీ కూతుళ్ళం పెద్దగా ఏడ్చాం. ఎక్కిళ్ళు వచ్చాయి. ఇద్దరు స్త్రీలు వచ్చి విడదీశారు. తరవాత నా కథంతా చెప్పాను. అమ్మ విన్నది. ఏడ్చింది. ఆ రాత్రి అంతా అక్కడే కూర్చున్నాం. ఉదయం వచ్చేశాను. వచ్చే వప్పటి తల్లిచూపు జీవితాంతం మరువలేను. మసకచీకట్లోనే నా గదికి వచ్చేశాను. తెల్లవారి కచేరీ. దాని మొత్తం డబ్బు దాపను ఇచ్చేశాను. శరీరం దాపుండలేదని దొంకాను. పరుని తండ్రి సగం డబ్బు మళ్లీ నాకు పంపించాడు. ఆనాటి నా స్థితి అల్లాకే తెలియాలి. తలుపులు వేసుకొని రోజంతా ఏడ్చాను.

రెండవరోజు సుమారు గడియరాత్రికి ఒక యువకుడు వచ్చాడు. దాపసదాయ. సుమారు ఇరవై, ఇరవైరెండేళ్ళవాడు. సిపాయీల దుస్తుల్లో ఉన్నాడు. హుక్కా నింపించాను. పాన్‌దాన్‌లో ఆకుల్లేవు. దాసీదాన్ని పిలిచి చెవిలో ఆకులు తెమ్మని చెప్పి పంపాను. గదిలో అచ్ఛష్టుడాత్తూ మరెవరూ లేరు. నేను, ఆ యువకుడు మాత్రం ఉన్నాం.

యువకుడు : "నిన్న కచేరీకి వెళ్ళింది నువ్వేనా ?" తీవ్రంగా అడిగాడు.

నేను : (వణికిపోయి) "అవును" అని ముఖం చూచాను. కళ్ళు రక్తం కక్కుతున్నాయి.

యువకుడు: (తల పంచుకొని) ఇంటి పేరు బాగా పెలిగిస్తున్నావు. నువ్వు చచ్చిపోయావనుకున్నాము. ఇంకా బ్రతికే ఉన్నావా?

నేను: పొర్వాగ్యురాలిని. చావలేదు. అల్లా! త్వరగా తీసికెళ్ళు.

యువకుడు: ఈ బ్రతుకుకంటే చావే లక్షపాళ్ళు నయం. ఎందులోనన్నా పడి చావరాదూ! ఇంత విషం తింటే పోయేదిగా!

నేను: నాకేమో అంత తెలివిలేదు. ఇవ్వాళటివరకు ఇలాంటి మంచి సలహా ఇచ్చినవాడూ కనిపించలేదు.

యువకుడు: అంత సిగ్గున్నదానివైతే ఈ ఊరికే పచ్చేదానివి కావు. పచ్చినా పుట్టినవాడలో బోగం మేళానికి ఒప్పుకునేదానవు కావు.

నేను: అవును. తప్పే. కాని నాకు తెలియండే?

యువకుడు: ఇప్పుడు తెలిసిందిగా!

నేను: అయితే ఏమౌతుంది?

యువకుడు: (క్రోధంతో) "ఏమౌతుంది? ఏమౌతుంది?" అని బొక్లోంచి కత్తిదూసి నామీద పడి చేతులు పట్టుకొని గొంతుమీద కత్తి పెట్టి "ఇదిగో ఇది అవుతుంది" అన్నాడు.

ఇంతలో దాసీది ఆకులు తెచ్చి పరిస్థితి చూచి "అమ్మను చంపేస్తున్నారు. రాండి. పరిగెత్తండి" అని కేకలు పెట్టింది.

మెడమీదినుంచి కత్తి తీసి "ఆడదాన్నేం చంపను? అదీ ఏ ఆడది నా.....అని ఎక్కిక్కి ఏడ్చాడు.

నేను ముందునుంచే ఏడుస్తున్నాను. కత్తి కుత్తుకమీదికి పచ్చేవరకు ప్రాణభయంలో గుండెలో ఒక పోటు పొడిచినట్లైంది. శ్వాస నిలిచిపోయింది. అతడు పడిలాడు. ఏడ్పు సాగించాడు. నేనూ ఏడ్చాను.

దాసీది ఒకటి రెండు కేకలు వేసింది. దానికి అంతా వింతగా తోచింది. నేను సైగచేసి వారించాను. వచ్చి ఒకపక్కకు నుంచుంది.

ఇద్దరం ఎంతో సేపు ఏడ్చాం.

యువకుడు: (చేతులు జోడించి) "తల్లీ! మమ్ము కరుణించు. ఈ ఊరు విడిచి వెళ్లిపో" అన్నాడు బ్రతిమిలాడినట్లు.

నేను: రేపు వెళ్ళిపోతాను. వెళ్లేముందు ఒక్కసారి అమ్మను చూస్తా.

యువకుడు: క్షమించు. ఇంక మరిచిపో. నిన్న అమ్మ నిన్ను ఇంట్లోకి పిలిచింది. నేను ఇంట్లో లేను. ఉంటే చాల గొడవ అయ్యేది. వీధంతా ఇదే గుసగుసలు.

నేను: చూచావుగా నాకు ప్రాణభీతి లేదు. కాని నీవు మాత్రం చల్లగా పర్తిల్లాలి నీ పిల్లలకోసం. బతికిఉంటే ఎప్పుడో ఒకప్పుడు కుశల వార్త తెలుస్తుంటుంది.

యువకుడు: మా విషయం మాత్రం ఎవరికీ చెప్పొద్దు.

నేను: మంచిది.

యువకుడు వెళ్ళిపోయాడు. నేను దుఃఖంతో కుంగిపోతున్నాను. దాసీది ప్రాణాలు తీయసాగింది "అతనెవరు?" అని.

"ఇది బోగం కొంప. వేలమంది వస్తారు. నీకెందుకు?" అని కసిరాను.

రాత్రి అంతా వేదన. ఉదయం లక్నో వెళ్ళడానికి తయారైనాను. బాడుగ బండి చేసుకొని వెళ్ళిపోయాను.

19

లక్నో వచ్చి ఖానమేఇంట్లో దిగాను. అదే చౌకు. అదే గది. మనుషులూ వారే. పూర్వం వచ్చేవాళ్ళలో కొందరు కలకత్తా వెళ్ళి పోయారు. నగరంలో కొత్త ఏర్పాట్లు జరుగుతున్నాయి. రోడ్లు వెడల్పు అవుతున్నాయి. గొందుల్లో రాళ్ళు పరుస్తున్నారు. మురికి కాలువలు శుభ్రం చేయబడుతున్నాయి. చూస్తూ చూస్తూండగానే లక్నో మారిపోయింది.

మూడు, నాలుగు నెలలు ఖానమే ఇంట్లో ఉన్నాను. తరవాత వేరు ఇల్లు తీసుకున్నాను. కాలంతోపాటు ఖానమే మారింది. ఆమెలో ఒక రకపు నిర్లక్ష్యం ఏర్పడింది. ఆమెనుండి విడిపోయిన వేశ్యల సంగతి అలా ఉండగా ఆమెదగ్గర ఉన్నవారి విషయంలోనూ అట్టే పట్టించుకోవడం లేదు. నేను విడిగా ఉండడమూ ఆమె అట్టే పట్టించుకోలేదు. రెండు, మూడు రోజులకు ఒకసారి వెళ్ళి సలామ్‌చేసి వచ్చేదాన్ని. ఆ కాలంలోనే నవాబ్ మహమూదలీఖాన్‌గారితో పరిచయం ఏర్పడింది. మొదలు మొదలు వచ్చిపోతుండేవారు. తరవాత కొలువుంచుకున్నారు. ఆతరవాత కట్టు బొట్లో ఉంచాలనుకున్నారు. లక్నోలో ఉండి పాతపరిచయస్తులను వదులు కోవడం నాకు ఇష్టంలేకపోయింది. నవాబు స్వభావం చూసి కొలువు వదిలేస్తానన్నాను. నన్ను "నికా" కట్టుకున్నానని నవాబుగారు కోర్టులో కేసుపెట్టారు. పింఛు చిక్కుల్లో చిక్కుకున్నాను. కోర్టు ఖర్చులకు వేల రూపాయాలు పదిలాయి. మొదటి కోర్టులో తీర్పు నవాబుపక్షం అయింది. దాగిఉండాల్సివచ్చింది. చాలకాలం చాటుమాటుగా తిరిగాను. వకీలుద్వారా అప్పీలు చేశాను. అప్పీలులో నవాబుగారు ఓడిపోయారు. హైకోర్టుకు అప్పీలు చేశారు. అక్కడా ఓడిపోయారు. అప్పుడు చంపుతానని, చీరు తానని, ముక్కు కోస్తానని బెదిరింపులు సాగించారు. పది, పన్నెండు మంది దుడ్డుకర్రలవాళ్ళను కొలువుపెట్టుకోవాల్సివచ్చింది. ఎక్కడికి

వెళ్ళినా వెంట పసుపులు. ప్రాణం కొసకు వచ్చింది. క్రిమినల్ కోర్టులో కేసుపెట్టాను. నవాబు చౌర్జన్యాన్నిగురించి సాక్షులతో రుజువు చేయించాను. కోర్టువారు నవాబుగారిని ధరాఘత్తు కోరారు. అప్పుడు విముక్తి కలిగింది. ఆరు సంవత్సరాలు కేసుల్లో తిరిగాను. ఆ పీడ అల్లా ఆసుగ్రహంవల్ల విరగడైంది.

కేసు నడుస్తూఉండిన రోజులలో అక్బరలీఖాను నా తరపు పైరోకారు. ఇతరులపక్షాన పనిచేయడం వారి వృత్తి. ఆపదలు తెచ్చిపెట్టడంలో మొనగాడు. కోర్టు పనులలో నిపుణుడు. మోసగించడంలో పండితుడు. బూటకపు కేసులు బనాయించడంలో మేటి. కోర్టులో తప్పుడు సాక్ష్యాలు ఇప్పించడంలో ఘనుడు. కోర్టు పనులలో నాకు వారివల్ల చాల సహాయం లభించింది. లతసు లేకుంటే నవాబు నన్ను మించేవాడు. నవాబు నన్ను నికా కట్టుకోలేదనేది వాస్తవం అయినప్పటికీ, కోర్టులలో నిజమైన విషయాలకుగూడ అబద్ధపు సాక్ష్యం సృష్టించాల్సిఉంటుంది. చేసింది పెట్టి బూటకపు కేసు. అయినా అబద్ధపు కేసనుకోవడానికి ఏమాత్రం అవకాశం లేకుండా తయారుచేయబడింది. నికాను రుజుపుపరచడానికి ఇద్దరు మౌల్వీలు సాక్ష్యం ఇచ్చారు. వారి నొసట నమాజు మచ్చలు, తలలకు మౌల్వీల కుళ్ళాలు, చేతులలో జపమాలలు, మాటకు అల్లా స్మరణ. కోర్టువారు శంకించడానికి ఏమాత్రం వీలులేదు. వారిలో ఒకరు నికా చదివించినవారు. రెండవారు నికాకు సాక్షులు. కాని నిజం నిజమే. క్రాసుపరీక్షలో తేలిపోయింది. వీరి సాక్ష్యంతోనే అప్పీలులో ఓడిపోయారు నవాబు. క్రిమినల్ కేసు సాక్షులంతా అక్బరలీఖాను తయారుచేసినవారు. ఎక్కడా తప్పులేదు.

అక్బరలీఖాను నాదగ్గరికి చాలకాలంవరకు వచ్చిపోతుండేవారు. వారి స్నేహం నిస్వార్థం అయింది. నాదగ్గరినుంచి ఒక దమ్మిడీ తీసుకోలేదు. వారి డబ్బే చాల కర్చైంది. వారికి నాపైన ఒకరకపు ప్రేమఉండేది. నా అనుభవం ఏమంటే చెడ్డవారు అచ్చం చెడ్డవారు కారు. ఎవరికో ఒకరికి మంచివారుగా ఉంటారు. పూర్వకాలపు దొంగల విషయం మీరు వినే ఉంటారు. స్నేహం చేస్తే స్నేహానికి కట్టుబడిఉండేవారు. మంచిది

అనేది లేని జీవితం ఉండడం దుర్లభం. అందరికీ చెడుఅయినవాడు సహితం ఎవరినో ఒకరిని తనవారిని చేసుకుంటాడు. కేసు నడుస్తున్నంత కాలం నవాబు ఏ కొత్తవ్యక్తినీ రానివ్వలేదు. ఆ వచ్చేవాడు ఎంతటీయ డానికి వచ్చినవాడు కావచ్చు. లేక నాకు నష్టం కలిగించినా కలిగించవచ్చు. అక్బరలీఖాను కోర్టునుంచి ఇక్కడికే వచ్చేవారు. సమాజు ఇక్కడే చేసే వారు. ఇంటినుంచి భోజనం వచ్చేది. ఇంటినుంచి భోజనం తెప్పించు కోవాల్సిన అవసరం ఏమని ఎన్నోసార్లు అన్నాను. వారు వినలేదు. చివరకు విసిగి ఊరుకున్నాను. మా ఇంటిభోజనం నిషిద్ధమని కాదు. నేనూ వారితోనే భోజనం చేసేదాన్ని. ఆ కాలంలోనే నియమంగా నమాజు చేయడం నేర్చుకున్నాను. అక్బరలీఖానుకు దానధర్మాలంటే ఎంతో ఇష్టం. రమ్జాన్, మొహర్రం నెలలలో ఎన్నో సత్కార్యాలు చేసేవారు. సంవత్సరం పొడుగునా చేసిన పాపాలు కడుక్కునేవారు. అది తప్పో ఒప్పో గాని వారి విశ్వాసం అది.

రుస్వా: ఇది ధర్మానికి సంబంధించిన విషయం. కాబట్టి నేననేదేమంటే అలాంటి విశ్వాసం తప్పు.

ఉమ్రావ్: నా నిమ్మకపూ అదే.

రుస్వా: బుద్ధిమంతులు రెండురకాల పాపాలు చేస్తారు. ఒకటి తమకు హాని కలిగించేది. రెండవది ఇతరులకు హాని కలిగించేది. నా అభి ప్రాయం ప్రకారం మొదటిది స్వల్పమైంది. రెండవది ఘోరమైంది. రెండవదాన్ని నష్టపడినవారు మాత్రమే క్షమించగలరు. మీరు ఖాజాహాఫిజ్ పద్యం వినలేదా?

మైఖుచ్ ముసహాఫ్ బసోజ్ అతిష్ అందర్ కాబజన్
సాకిన్ ముత్ఖానా ఖాష్ పమరుమ్ ఆజారీ మకున్
క్రాగు పదువు. కాల్చు ఖురానును
కూల్చు పెక్కానును. పూజించు ప్రతిపుల
హింసించకు మనిషిని మాత్రం

ఉర్మావ్‌జాన్ : మనిషిని హింసించడం మహాపాతకం. దానికి పరిహారం లేదు. అది ఉంటే దైవం ఉంటే లేనట్లే లెక్క.

నేను : నేను ఎన్నో పాపాలు చేశాను. అయినా అవన్నీ పటాపంచలైపోతాను.

రుస్వా : మీరు చాలమందిని హింసించిఉంటారు.

నేను : అది మా వృత్తి. దాంతోనే లక్షలు ఆర్జించాను. వేలు పోగొట్టుకున్నాను.

రుస్వా : దానికి శిక్ష ఉండదా మరి!

నేను : శిక్ష ఉండకూడదు. మేము చేసిన మానసహింసలో ఒకరకమైన ఆనందం ఉంది. ఆనందమే అందుకు పరిహారం.

రుస్వా : బాగా చెప్పారు.

నేను : ఒక మహాశయుడు విందులోనో, వినోదంలోనో పుష్కి చూచాడనుకోండి. మాకోసం పడిచస్తాడు. దగ్గర దమ్మిడీ ఉండదు. వెలలేక వెలయాలు దొరకదు. అతని మనసు బాధపడుతుంది. హింసపడ్తాడు. అందులో మా నేరం ఏముంది? మరొక వ్యక్తి మాదగ్గరకు రావాలనుకుంటాడు. డబ్బుకూడా ఇస్తాడు. కాని మేము మరొకరికి కట్టుబడిఉంటాం. అతనిని మన్నించలేము. అది మా ఇష్టం. వారికోసం చస్తామా? మా ఖర్మానికి కొందరు వస్తారు. తపను ప్రేమించపంటారు. మేము ఇష్టపడం. ఇదేం వారి జాగీరా! దాంతో వారికి బాధ కలుగుతుంది. ఇందులో మేము చేసిన పాపమేం?

రుస్వా : అలాంటివారిని తుపాకితో కాల్చేయ్యాలి. నిన్ను మాత్రం వారిలో లెక్కకట్టకండేం!

నేను : ఎందుకలా అంటారు? మీరు విలాసప్రియులు. మీకు ఒకరిమీద గాని, ఒకరికి మీమీదగాని ప్రేమలేదు. మీరు అందరినీ ప్రేమిస్తారు. అందరూ మిమ్మల్ని ప్రేమిస్తారు.

రుస్వా : ఏమేమి? ఒకటి అవ్వను. ఒకటి కాదు. అదెలా సాధ్యం?

నేను : నేను తర్కం ఎక్కువగా చదువలేదు. కాని సాధ్యమే. ఒకే మాట రెండుతీర్లుగా ఉంటుంది. ఒక ప్రేమ తెలిసి గలది. ఒకటి తెలివిలేనిది.

రుస్వా : ఉదాహరణకు.

నేను : మొదటిది మీస్నసన్ను ప్రేమించడం, మేము మిమ్మ్మ.....

రుస్వా : సరే. మా ప్రేమ మా హృదయానికి తెలుసు. మీరు ప్రేమించడం తమ అంగీకారంతో తెలిసింది. రెండవదానికి ఉదాహరణ?

నేను : నన్ను కోరకుంటే నా చెరుపైనా కోరుతారుగా. రెండవదానికి ఉదాహరణ భగవత్ప్రార్థన.

రుస్వా : అది సరియైన ఉదాహరణ కాదు. మరేదైనా చెప్పండి.

నేను : మంచిది, మజ్నూ లైలాను ప్రేమించినట్లు.....

రుస్వా : ఎంత పాతపురాణం పెతికితెచ్చారు.

నేను : కాకుంటే.....నజీర్.....

రుస్వా : (మాటకు అడ్డువచ్చి) క్షమించండి. అదొక ఉదాహరణా? ఒక పద్యం గుర్తుకు వచ్చింది. వినండి.

నిన్ను పిలచి పెంటలెచ్చుకొంటి విపదా!
నిను పిలచి చచ్చినని ఎరిగికూడ బుద్ధిలేదు మాకు!

నేను : ఆఁ. కలకత్తా విషయమా?

రుస్వా : లోకం పట్టిపోలేదు. మీరు అక్షరలీఖాను ఇంట్లో తిష్టవేశారని విన్నామే?

నేను : చెప్పేది వినండి. మొదటి కోర్టులో నవాబుగారు గెలిచారా?
అప్పుడు నేను రహస్యంగా ఉండాల్సివచ్చింది. ఆ రోజుల్లోనే అక్బరలీఖాను నన్ను వారి ఇంటికి తీసికెళ్ళారు. చాల సంవత్సరాలు అక్కడే ఉండాల్సివచ్చింది. అప్పుడు నేను అక్బరలీఖాను ఇంట్లో ఉండిపోయానని అపార్థం చేసుకున్నవారు ముగ్గురు. ఒకడు అక్బరలీఖాను. రెండవది వారి భార్య. మూడవవారి పేరు చెప్పను.

రుస్వా : నేను చెప్పనా? గోహర్ మిర్జా.

నేను : కాదు.

రుస్వా : ఇంకెవరు? చెప్పండి.

నేను : మీరు చెప్పండి. ఈ చిత్తులు మాదగ్గర సాగవు.

రుస్వా : చిత్తులా? అయితే నేనొక కాగితం పుక్కమీద వ్రాసిఉంచుతాను. తరవాత మీరు చెప్పండి.

నేను : చాలుంది.

రుస్వా : రాసిపెట్టాను. చెప్పండి.

నేను : మూడవదాన్ని నేను.

రుస్వా : మీ పేరే వ్రాశాను. చూడండి.

నేను : వాహ్ మిర్జాసాహబ్! సరిగ్గా కనిపెట్టారు.

రుస్వా : మీ దయ. ఆఁ అయితే ఏం జరిగింది?

నేను : ఏం జరుగుతుంది? వినండి.

ముందు వారు నన్ను ఒక చిన్నఇంట్లో ఉంచారు. ఆ ఇల్లు వారి ఇంటికి కలసిఉన్నది. మధ్యన దిడ్డి ఉంది. పెద్ద మట్టిల్లు. చిన్న గది. అందులో రెండు పొయ్యిలు. ఇదే పంట గది. పడక గది పగైరా గదు

లన్నీని. ఈ ఇంట్లోకి అక్బరలీఖానుకు దగ్గరిమిత్రులు రావాలనుకునే వారు. వారిలో ఒకడు పక్కిదొర అఫ్జల్‌హుసేను. రాముడు రాముడమే "కోడలా" అని మొచలుపెట్టారు. బిడియం లేదు. పట్టి అల్పత్వం. పచ్చినప్పణ్ణుంచి ఆకులు, ఆకులు ప్రాణంతీసేవాడు.

ఒకటి రెండు రోజులా? ఎంతకని. విసిగి పాన్‌దాన్ ముందుకు నెట్టాను. నేను పదిలించుకున్నాను. తాతల సొమ్ములా ఆక్రమించుకున్నాడు. చూసేవాళ్ళకు అసహ్యం కలిగేటట్టు పాన్ తినేవాడు. సున్నపు డబ్బాలలోనూ, కాచు డబ్బాలలోనూ వేళ్ళుపెట్టి నాకేవాడు. నేను వక్కలు, యాలుకులమీదనే గడపసాగాను. తుదకా మహాశయుడు వాటినికూడా పదల్లేదు. మరొక వ్యక్తి వాజిదలీ అనేవారు తరచు వస్తుండేవారు. వారికి అక్బరలీఖానుతో బంధుత్వం ఉన్నట్లుంది. ఇప్పుడు జ్ఞాపకంలేదు. వెర్రి హాస్యం చేసేవారు హద్దుపట్టూ లేకుండా.

ఈ ఇద్దరేకాక ఇంకా అనేకమంది అక్బరలీఖాను మిత్రులు ఉండేవారు. వారు రాత్రింబవళ్ళు చట్టాలతో సతమతం అవుతుండేవారు. అంతా కోర్టుపక్షులే. అక్బరలీఖాను వెళ్ళిపోయినప్పుడు మనసుకు కాస్త శాంతి లభించేది.

కొద్దిరోజుల్లోనే ఆ ఇల్లంటే ప్రాణం విసిగిపోయింది. మరొక ఇంటికి మారుదామనుకుంటుండగానే ఒకరోజు అకస్మాత్తుగా అక్బరలీఖాను ఏదో కేసుమీద ఫైజాబాదు వెళ్ళిపోయారు. అఫ్జల్ హుసేన్ తన ఊరికి వెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేరు. తలుపు వేసుకొని కూర్చొని ఉన్నాను. అక్బరలీఖాను ఇంట్లోకి ఉన్న దిడ్డి తెరచుకుంది. అక్బరలీఖాను భార్య గదిలోకి వచ్చింది. ఇష్టం అయినా కాకున్నా సలాము చేయాల్సివచ్చింది. చాలసేపు మంచందగ్గర నుంచున్నారు. 'కూర్చోండి' అన్నాను. కూర్చున్నారు.

నేను : పేదదానిమీద దయ కలిగించి. ఎటు వచ్చారు?

ఆమె : మీకు బాధగా ఉంటే వెళ్ళిపోతాను.

నేను : ఇది మీ ఇల్లు. ఆజ్ఞాపించాల్సింది మీరు.

ఆమె : ఎందుకలా అంటారు ? ఈ ఇల్లు నాదెంతో మీదీ అంతే. వాస్తవానికి ఇది నాదీకాదు. మీదీకాదు. ఇల్లుగలవారిది.

నేను : అల్లా మీ ఇంటివారిని అనుగ్రహించాలి. ఈ ఇల్లు మీదీ, వారిదీను.

ఆమె : ఏంటరిగా కూర్చొనిఉంటారు. మేమూ మనుషులమే. ఇంట్లోకి రాకూడదూ ? ఓహో ! వారి ఆజ్ఞ కాలేదేమో ?

నేను : వారి ఆజ్ఞకు బద్ధురాలినేమీ కాను. కావలసింది మీ అనుమతి. అది లభించింది. తప్పక వస్తాను.

ఆమె : అయితే పదండి.

నేను : సడపండి.

ఇంట్లోకి వెళ్ళి చూచాను. అల్లా అన్నీ ఇచ్చాడు. ఇత్తడి గిన్నెలు. రాగిపాత్రలు. ప్లేట్లు. చెంబులు. నవారు మంచాలు. బల్లపీటలు. అన్నీ ఉన్నాయి. దేనికీ కొరతలేదు. అక్కడక్కడా చెత్త పడిఉంది. ఎదురుగా ఒంటింట్లో అమీరన్ వంటచేస్తూంది. ఈగలు ముసురుతున్నాయి. బల్ల పీటలమీద చెత్త పడిఉంది. అమ్మగారి మంచంనిండా మణుగులకొద్ది దుమ్ము. అమీరన్ పాన్‌దాన్ తెచ్చి వారి ముందుంచింది. దానినిండా సున్నంకాచు పరలే. నాకు అసహ్యమనిపించింది.

ఆమె తాంబూలం చుట్టి ఇచ్చింది. వేళ్ళసందున పెట్టుకొని మాటలు సాగించాను. ఈలోగా ఆ వీధి ముసలిది ఒకతె వచ్చింది. చేతితో నేల తుడిచి కూర్చుంది. నావైపు సంజ్ఞచేసి "ఎవరు ?" అని భార్య నడిగింది.

భార్య : ఏం చెప్పాలి ?

నేను : మాట్లాడలేదు.

ముసలిది : (అక్బరలీఖాను భార్యతో) "అయ్యో! నాకు తెలియపను కున్నావా?" అన్నది.

నేను : తెలుస్తే అడగడం దేనికి?

ముసలిది : నీతో మాట్లాడనమ్మా! నేనుడిగింది చేగచెను. నీతో మాట్లాడ గలనే! నువ్వు పెద్దమనిషివి.

భార్య : ఏయ్ ముసలిదానా! కొత్త మాటకు పొరకముల్లైనావు.

ముసలిది : పగదాన్ని అయినట్లు మాట దాస్తావేం? నేనేమన్నానని ఈమెను. ఖున్నుపుంటుంది నామీద.

భార్య : అవునవ్వా నువ్వేమీ అనలేదు. సరేనా? ఈ ఇల్లు జాగీరా నీకు?

ముసలిది : నా జాగీరెందుకు అవుతుందమ్మా. కొత్తకొత్తవాళ్ళు వస్తున్నారు. వాళ్ళ జాగీరుగాని.

ముసలిదాని మాట విని నాకు నవ్వు వచ్చింది. ముఖం తిప్పి నవ్వు కున్నాను.

భార్య : నీ జాగీరుకాకేం? నువ్వు నా సవతివికావూ! (నావైపు చూచి) ఇదిగో వినండి. ఈమె ఖానుగారి మొదటిపెళ్ళాం. నా సవతి. నేను తరవాత వచ్చిందాన్ని.

ముసలిది : నాకు సవతి ఎవ్వరే! ఇదిగో ఇలాంటి మాటలు మంచివి కావు. ముఖం ముందే తిట్టున్నావు. బోగంముండల సావాసంలో ఇంతకంటే ఏం నేర్చుకుంటావులే. ఇన్నాళ్లైంది వచ్చి. పెద్ద బేగం గారు (అక్బరలీఖాను తల్లి) పల్లెత్తుమాట అనలేదు. చిన్న దొరసాని వాడలోఉన్న ముసలివాళ్ళందరినీ తిట్టిపోస్తూంది.

భార్య : (కోపంతో) ఇదిగో చెపుతున్నా లడ్డన్‌తల్లీ! నువ్వు నాదగ్గరకు రావద్దు. వెళ్ళి ఆ పెద్దబేగమ్‌దగ్గరే కూర్చో.

నాకూ ఎంతో కోపం వచ్చింది. గయ్యాళి ఆడది దీంతో ఎవరు పెట్టుకుంటారు అని నిగ్రహించుకున్నాను.

ముసలిది: ఏమి, నీ సొమ్మేపోయినా పోతుందా?

భార్య: ఏం పోయేకాలం వచ్చిందే అలా వాగుతున్నావు?

ముసలిది: వాగకేం? నీ చేతికింద పడిఉన్నానా, నువ్వేమన్నా పెట్టే దానివా? పోసేదానివా? ఏదో పొద్దుపుచ్చుకోవటానికి వస్తుంటా. ఇక రానులే.

భార్య: అసలు రావద్దు.

ముసలిది: అలాగా! రావద్దేం? ఏం ఎందుకు రావద్దు! తప్పక వస్తాను. చూస్తా ఏం చేస్తావో.

భార్య: ఎప్పుడో చెప్పుపెబ్బలు తింటావు. నెత్తి పెంట్రుకలు రాల్తాయి.

ముసలిది: ఓహోహో! ఏమి అధికారం దొరసానివి. చెప్పుపెబ్బలు కొడుతుందట! పాపం!

భార్య: ఛీ ఇక్కడ్నుంచి నడుమ్. నడుస్తావా! చెప్పందుకోవాలా?

ముసలిది: (తిష్టవేసుకొని కూర్చుంది) ఇవ్వాళ చెప్పుపెబ్బలు తినే వెళతా. గొప్పఅయ్యకూతురుపు కదూ!

భార్య: (తండ్రి పేరు విని కోపం వచ్చింది. ముఖం ఎర్రబడింది.) "ఇదిగో చెప్పుతున్నా. వెళ్ళు ఇక్కడ్నుంచి" ఉరిమింది.

ముసలిది: ఇకమేం చెప్పుపెబ్బలు తిసుంది కదలం.

భార్య: (నాతో) చూచారా కోపం తెప్పిస్తూంది. ఇది తన్నులు తింటుం దివాళ.

నేను: పోనివ్వండి చేగం. పెద్దపు ముసలివి గయ్యాళిగంప.

పుసలిది : (నాతో) ఏయ్ తొక్తా! నువ్వొందుకే మాట్లాడేది. నిన్ను
నమలకుండానే మింగేస్తాను.

భార్య : (చెప్పు తీసి) ఒకటి—రెండు—మూడు. కుదిరించా రోగం?

నేను : (చేతిలోంచి చెప్పులాక్కొని) బేగమ్! శాంతించండి.

భార్య : మీరు అడ్డురాకండి. పెధపసుండ తోలు వలుస్తాను.

పుసలిది : ఉఁ. కొట్టు. ఇంకా కొట్టు.

భార్య ఒరొక కాలుచెప్పు తీసి నాలుగైదు అంటించింది. పుసలిది కాళ్ళు బారచాపి మొత్తుకుంది. "కొట్టాపు. చాలా. గుండె చల్లపడిందా? నపతి మంట నామీద తీర్చాపుకకూ." "కొడుతున్నది. చంపుతున్నది. చస్తి, చస్తి" పెడబొబ్బలు పెట్టింది. పంటింట్లోంచి అమ్మెనా, గదిలోంచి బేగమ్ పరిగెత్తుకొనిపచ్చారు. మిన్ను విరిగి పడినట్లు చేసింది. బేగమ్ రాగానే "పుసలితనానికి తన్నులు తిన్నాను" అని ఏడ్చింది.

బేగమ్ : నాకేం తెలుసు నువ్వు తన్నులు తింటున్నావని. తెలిసిఉంటే
అడ్డుపడేదాన్ని. అసలు ఏం జరిగింది?

పుసలిది : (నన్ను చూపి) అదిగో ఆ సంగనాచి తన్నులు తినిపించింది.
అదే. అదే తన్నులు తినిపించింది.

నేను నిప్పెరపోయాను. ఆదే మొదటిసారి బేగమ్‌ను చూచింది. ఏమి చెప్పలేకపోయాను.

భార్య : మళ్ళీ ఆమె మాట ఎత్తుతున్నావ్.

పుసలిది : అంటాను. ఏం చేస్తావ్?

బేగమ్ : జరిగిందేమిటి?

పుసలిది : ఈమె ఎవరు అని అడిగాను? ఏం పాపం చేశాను?

భార్య : నాకు తెలుసునని కదా నువ్వన్నది. మళ్ళీ అడగడం దేనికి?

ముసలిది : ఎందుకా ? ఎందుకో చూపుతాగా ! పగ తీర్చుకోలేకపోతానా ? చెప్పుచెబ్బలు కొత్తావు కదూ ? చూస్తా.

బేగమ్ : ఏడ్చావులే. పగ తీర్చుకుంటావు ! మరిచిపోబోకేం.

ముసలిది : నిన్నేమీ అనను. నీ ఇష్టం వచ్చినట్లు అను. నీకు హక్కుంది.

బేగమ్ : నీ హకూ్క నువ్వూ. నడుప్ ఇక్కణ్ణుంచి.

ముసలిది : చూడవమ్మో ఈమెకూడా గెంటుతూంది. "మంచిది వెళ్తాను" అని లంగా దులుపుకొని "వెళ్ళకొట్టేది వచ్చింది పెద్ద. వెళ్తున్నా. వెళ్తున్నా. చూస్తా ఎలా రానివ్వరో" అంటూ వెళ్ళిపోయింది.

బేగమ్ : (కోడలుతో) ఏమిటీ ఆ వెధవముండతో నీకు ?

భార్య : అత్తగారూ ! మీతోడు నేనేమీ అనలేదు. వచ్చింది. పాపం ఈమెను వంద మాటలన్నది.

నా ప్రస్తావన రాగానే బేగమ్ ముఖం చిట్లించింది. ముసలిది పిచ్చిదని తెలిసింది కాబట్టి దానిమాటలు అట్టే బాధించలేదు. బేగమ్ చిట్లింపుతో మనసు చివుక్కుమంది. లేచి చిడ్డిలోంచి ఇంట్లోకి వచ్చి కూర్చున్నాను.

బేగమ్ : (నేను వచ్చేసింతరవాత కోడలుతో) ఏం బిడ్డా ! అనవసరంగా ఆ ముసలిముండను బాదేశావు—అదీ ఒక బజారుముండకోసం. నీకు దానితో నేంపని ?

అమీరన్ : దాని నోరే అంత. నోరు పారేసుకుంది. శిక్ష అనుభవించింది. కాని ఉంపుడుకత్తెతో—అదీ మొగుడు ఉంచుకున్నదానితో సహవాసం ఏమిటమ్మా ! వారే తీసుకొనివచ్చి నెత్తిని కూర్చోపెట్టే మొత్తుకునేదానివి. నువ్వే వెళ్ళి తీసుకొస్తావటమ్మా !

బేగమ్ : వాడికి గుండెలున్నాయీ ఇంట్లో పెట్టడానికి — ఇంట్లో నేనుండగా. మగాళ్ళ ఇష్టం బయటనే. ఇంట్లో ఆ పప్పులేమీ ఉడ

కవు. మావారికి చాలకాలం ఒక అందకత్తెతో అతుకుండేది. వారు ఎన్నిఫాల బ్రతిమిలాడారు : నేను సవేమిరా కాదన్నాను. ఒక్క సారి అడుగుపెట్టనిచ్చానుకో. ఇంట్లోనే తెచ్చిపెట్తే ? గుండెమీద పేలాలు వేగుతాయి. తన మగడు తనచేతిలో ఉండాలి. ఈకాలప్పి పిల్లలు, ఏమోనమ్మా ఏదీ గ్రహించలేరు.

అమీరన్ : నిజం చెప్పారు. అసలు ఈ బజారుముండలకు సంసారులతో నేంపని ? పెద్దలన్నారు మగవాణ్ణి ఇంటికి పిలుపడం మేలు గాని చెడిపోయిన ఆడదాన్ని పిలుపరాదని.

బేగమ్ : పెద్దలు ఊరికే చెప్పారా ? మగవాడేం పచ్చి ఆడాళ్లల్లో కూర్చుంటాడా ? మొన్నటి మాట. కల్లోలం జరిగిందా ? హుసేన్‌ఖాను పచ్చి మా ఇంట్లో దాగిఉన్నాడు. ఉండడం ఒక్క ఇంట్లోనేఅయినా కొంగుసైతం చూచే గుండె లేకపోయింది. విన్నావా ? రోజుల తరబడి ఇంట్లోనే కూర్చున్నాను. కదలలేదంటే నమ్ము. పని వాళ్ళతో సంజ్ఞలు చేసి పనులు చేయించేదాన్ని.

అమీరన్ : నువ్వు గొప్పవారింటి కోడలువు. ఇలాంటివాళ్ళతో స్నేహం చేస్తే ఎలా చెప్పు ? కాచులో సున్నంలో చేతులు పెడుతుంది. నీవు చూడనప్పుడు బిందెలో నీళ్ళు త్రాగేస్తుంది. వీళ్ళది ఏం నమ్మకం ! ఎంతకైనా తెగిస్తారు. వీళ్ళ నీడకుసైతం దూరంగా ఉండాలమ్మా !

బేగమ్ : ఏం చెప్పగలం ఏంచేస్తారో చెడిపోయిన ముండలు. మంచూ మాకు పెట్టినా పెట్టవచ్చు. మిర్జా మహమ్మదలీ కోడలుకు సవతి జెలగ తినిపించింది. పాపం మగనికికాకుండా, పిల్లలకుకాకుండా పోయింది లోకం విడిచి.

అమీరన్ : నాకేం తెలియదా ?

బేగమ్ : ఎప్పుడూ వీళ్ళతో దూరంగా ఉండాలమ్మా ! దూరంగా ఉన్నా ఒక్కొక్కసారి ప్రాణాలమీదికి తెస్తారు. ఆ దాసీది ఏం చేయలేదని ? తాయెత్తులు, చెట్లు ఏమేమి కనిపించేవి నా దిండుకింద !

అమీరన్ : మరి దాన్ని ఇంట్లో కెందుకు రానిచ్చారు ?

బేగమ్ : అయ్యో కర్మ ! నేను రానిచ్చానా ? దాసీది ఇలా చేస్తుందని నేనేం కలగన్నానా ? మావారిని ఏలలో వేసిందని తెలియగానే వెళ్ళ గొట్టాను.

అమీరన్ : బేగమ్ సాహబా ! ఉన్నమాటంటే కోపం రాదుకదా ! ఆ దాసీది పాపం మీకెంత సేవచేసింది !

బేగమ్ : బాగానే ఉంది. అయితే నా మొగుణ్ణి ఏలలో వేసుకోవాలని ఉందా ? అంతదాకా ఎందుకూ ? ఈ ముసలిదేం తక్కువ తిన్నదా ? ఇదీ మావారితో ఆడిందే.

అమీరన్ : (పెద్దగా నవ్వి) అంతా పట్టిది.

బేగమ్ : అబద్ధాలనుకున్నావా ! అందుకే పగతీర్చుకుంటానంటూంది.

అమీరన్ : కోడలుగారూ ! అయితే మీరలా చేయకుండాల్సింది. మాము గారి ఉంపుడుకత్తెకు చెప్పుదెబ్బ....

బేగమ్ : ఈకాలమ్మ పిల్లలకు అంత విచక్షణా ! నిజం చెప్తున్నాను. నేను సహించలేకపోయాను. ముఖం మీదే అంటున్నాను. ఈ రోజు ఆ బోగందానిమూలాన మామగారి ఉంపుడుకత్తెను తన్నింది. రేప్ అత్తనే తంతుంది.

అమీరన్ : కాదు. ఎందుకు అవుతుంది గానీ—అయినా అనిపిస్తుంది.

ఆ ఇద్దరు ముసలివాళ్ళు పాపం కోడల్ను సతపుతం చేశారు. ఆమె పెద్దగా ఏడ్పుసాగించింది. నా స్థితి అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. నిప్పుల్లో పారిపట్లుంది. అమాంతంగా ఇద్దరి ముసలివాళ్ళ గొంతులు నులిమివేయాలనిపించింది.

రుస్వా : ఆఁ. ఆఁ అంత కోపమా ?

శాంతి సర్వదా పరమధర్మం
కాకుస్థ ప్రళయం తప్పదు : నిజం :

ఉమ్రావ్ : కోపం రాకేం? ఒక మనిషిని అంత నీచంగా భావించడం మానవత్వ లక్షణమా?

రుస్వా : నాపరకు నాకు, మీకు అంత కోపం రావలసిన అవసరం లేదనిపిస్తూంది. ఆ మునలివాళ్ళిద్దరు నిజం చెప్పారు. అనవసరంగా లడ్డన్ తల్లికి తగ్గులు పడ్డాయి. మీరు మంచి అనుకున్నా, చెడు అనుకున్నా అది వాస్తవం.

ఉమ్రావ్ : వాహ్ మిర్జాసాహబ్! ఏం న్యాయం చెప్పారండీ!

రుస్వా : చిత్తం. నాకు తోచిన న్యాయం అది. ఈ విషయంలో కొంత వరకు మీ తప్పూలేదు. తప్పంతా అక్బరలీభాను భార్యది.

ఉమ్రావ్ : పాపం ఆవిడదేం తప్పు?

రుస్వా : తప్పా. తప్పుస్తుర! నా భార్య అలాగే చేసిఉంటే డోలీ ఎక్కించి తల్లిగారింటికి పంపేవాణ్ణి. మళ్ళీ ఆరునెలలదాకా ముఖం చూచేవాణ్ణి కాదు. సరే. ఒక్కమాట. ఈ వృత్తాంతం తెలిసిన తరవాత అక్బరలీభాను ఏమన్నారు?

ఉమ్రావ్ : లడ్డన్ తల్లిమీద అరిచారు. కేకలు వేశారు. ఆ రాక్షసిని తను ఇంటికి రావద్దని హెచ్చరించారు. చాలరోజులవరకు అది గడప తొక్కలేదు. పెద్ద భాను వచ్చినతరవాత మళ్ళీ రావడం ప్రారంభించింది. వారికి ఈ కథ తెలుస్తే అక్బరలీభాను భార్యను కోప్పడ్డారు.

రుస్వా : మునలివాడు తెలివి కలవాడు.

ఉమ్రావ్ : తెలివా? తెల్లముఖమా? లడ్డన్ తల్లివారి కాళ్ళు పట్టేది. దాంతో ఆమె పక్షం వహించాడు. కాకున్నా పాత ప్రియురాలు కదా?

రుస్వా : సరే. మీరే గెలిచారు. ఒక్క విషయం చెప్పండి. లడ్డన్ తల్లి, వయసులో సానియా సంసారా? ఆమీరన్ ఎవరు?

ఉమ్రావ్ : లడ్డన్ తల్లి డబ్బున్న ముండే. పెయసులో చెడిపోయింది. అమీరన్ పల్లెటూరిది. దాని ఊరు సండేలాజిల్లాలో ఉంది. కొడుకు పెద్దవాడే. వానికి పెద్ద ఖానువద్ద నౌకరి. కూతురుకు పెళ్ళిఅయి అత్తవారింటికి పెళ్ళింది.

రుస్వా : అమీరన్‌కు పెద్ద ఖానుతో ఏమీ సంబంధం లేకుండేదా?

ఉమ్రావ్ : లేదు. అబద్ధం చెపుతే అల్లాకు జవాబు చెప్పాలి. అమీరన్ శీలంగల ఆడది. పెయసులో సానిఅయి ఇక్కడ కొలుపుకు వచ్చిందని వాడవారంతా చెప్పుకునేవారు. కాని ఇక్కడికి ఎచ్చినతరవాత ఆమె చెడుతోవలు పట్టింది ఎవడూ చూడలేదు.

రుస్వా : ఇప్పుడు అన్ని విషయాలూ తెలిశాయి. ఇక అడగండి. ఏమి అడుగుతారో?

ఉమ్రావ్ : అయితే తాము వ్యాజ్యంలో తీర్పు ఇప్పాడానికి కూర్చున్నా రన్నమాట.

రుస్వా : అవును చాల పెద్ద వ్యాజ్యం.

ఆడవాళ్ళు మూడు రకాలు. శీలం గలవారు. చెడిపోయినవారు. బజారుకెక్కినవారు. రెండవ రకంవారిలో మళ్ళీ రెండు విధాలు. చాటు మాటుగా చెడుతోవలు పట్టేవారు. బహిరంగంగా చేసేవారు. చెడుపేరు రానివాళ్ళనుకూడా శీలవతులు జతకు చేర్చవచ్చు. పాపం జీవితాంతం నాలుగుగోడల చెరలో ఉండి సీతమ్మచెరలు పడుతారు. బాగున్నప్పుడు అంతా బాగానే ఉంటారు. చెడురోజులు వస్తే వెంటఉండేది వీళ్ళే పాపం.

మగలు వయసులో ఉన్నప్పుడూ, డబ్బు చేతినిండా ఉన్నప్పుడు కేళీవిలాసాలు బయటిస్త్రీలకు. కాని దరిద్రంలోనూ, ముసలితనంలోనూ వెంటఉండేవాళ్ళు పెళ్ళాలే. వాళ్ళే అన్ని కష్టాలూ పడుతారు. వారికి గర్వం ఉంటేనేం? ఉండాల్సిందే. అది వారి హక్కు. ఆ గర్వంతోనే వారు చెడుస్త్రీలను నీచంగా చూస్తారు. నీచాతినీచులని భావిస్తారు.

ఇలాంటివారిని దేవుడు క్షమించవచ్చుగాని వీళ్ళు క్షమించరు. మరొక వేపుంచే సంసారులు తరచుగా అందమైన స్వరూప స్వభావాలు కలిగి ఉంటారు. అలాంటివారికి ఆనందం ఎందుకు లభించకూడదు? కాని మగ వాళ్ళు మూర్ఖులు. పెళ్ళాలకంచే కురూపులూ, కుస్వభావం గలవారివెంట పడతారు. పెళ్లిలను కొంతకాలానికిగాని, అంత కాలానికిగానీ ఏదిలి వేస్తారు. అందువల్ల ఆ సంసారస్త్రీలకు ఏదో మందులూ, మంత్రాలూ తమ మగల బుద్ధిని మళ్ళిస్తున్నాయని అనుమానం. అది నిజంకూడా నేమో! అది వాళ్ళలోని మంచితనమే. ఎంచాతంచే ఆ విషయంలోనూ వారు తమ భర్తలను దోషులుగా భావించరు. ఆ దుష్టస్త్రీలే అందుకు కారణం అనుకుంటారు. ప్రేమకు, పలుపునకు అది పరాకాష్ట. దాన్ని మించిన ఉదాహరణ లభిస్తుందా?

ఉమ్రావ్: అంతా నిజమే. ఒప్పుకుంటాను. కాని ఈ మగాళ్ళకు బుద్ధి ఎందుకుండదు?

రుస్వా: మానవునికి ఆవేశం వస్తుంది. ఆవేశం అతనికి ఇష్టం. ఒకే రకపు జీవితం గడపలేడు. ఎంత మంచి జీవితం అయినా మొఖం మొత్తుతుంది. ఏదో నవత, కొత్తదనం, వింత ఆనందం చవిచూడా లనుకుంటాడు. అప్పటికి బజారు ఆడవాళ్ళనుగురించి ఊహించి ఉండడు. బోగం కొంపకు చేరుతాడు. అక్కడ ఏదో కొత్తదనం కనిపిస్తుంది. కొత్త అనుభూతి కలుగుతుంది. కొత్త ఆనందం చవిచూస్తాడు. ఆవేశం అతణ్ణి అంతటితో ఆపదు. రోజు ఒక కొంప వెతుకుతాడు.

ఉమ్రావ్: కాని మగాళ్ళంతా అల్లాంటివారు కారే!

రుస్వా: అవును. అందుకు కారణం సంఘం, సమాజం, ఆచారాలు, అలవాట్లు. చట్టాలూ శాసనాలూ దాన్ని నిషేధించాయి. అలాంటి వ్యక్తిని చుట్టుపక్కాలు, బంధుమిత్రులు, ఇరుగుపొరుగువాళ్ళు హేయంగా చూస్తారు. ఆ భయంతో ధైర్యంచేయలేడు. కాని స్నేహం చెడ్డది. విలాసపురుషుల సాహచర్యం లభిస్తుంది. వింత

వింత అనుభూతులనుగురించి ప్రస్తావన వస్తుంది. మనసులో కొత్త అనుభూతినిగురించిన ఆవేశం ప్రవేశిస్తుంది. ఆవేశం భయాన్ని అంతం చేస్తుంది. తొలుత సానికొంపకు వచ్చేవాడు భయంభయంగా వస్తాడనే విషయం మీకు తెలియనిదికాదు. గోప్యంగా వస్తాడు. ఒకరు చూస్తారని భయం. ఎవరైనా వింటారని భయం. మాట కూడా గట్టిగా మాట్లాడడు. కాని క్రమక్రమంగా ఆ భయం మృగ్యం అవుతుంది. క్రమంగా కొద్దిరోజుల్లో మానమర్యాదలు వదిలేస్తారు. సిగ్గు విడిచి పట్టపగలే సానికొంపలకు చేరుతారు. బండ్లలో కూర్చొని జంటగా ప్రయాణాలు చేస్తారు. చేతులు పట్టుకొని వీధుల్లోనూ, జాతరల్లోనూ తిరగడం గర్వంగా భావిస్తారు.

ఉమ్రావ్: అది నిజమే. కాని నగరాల్లో వీటిని ఏహ్యంగా భావించరే?

రుస్వా: అవును. ముఖ్యంగా డిల్లీ, లక్నో నగరాలలో అవి నాశనం చెందడానికి కారణమే అది. పల్లెల్లో ఇలాంటి కొంపొజిసం తక్కువ. యువకులకు వారి సహవాసంగాని, ప్రోత్సాహంగాని లభించవు. రెండవది అక్కడ సానికులానికి ఇంత గౌరవం లేదు. వారు దొరల, జమీందార్ల అదుపు ఆజ్ఞలలో ఉంటారు. వారి జీవికమాత్రమే కాక జీవితం సహితం వారి గుప్పెట్లో ఉంటుంది. అందుకే భయ పడ్తారు. దొరల బిడ్డలతో చాటుమాటుగా వ్యవహారం సాగిస్తారు. నగరాలలో అలా కాదు. అంతా స్వేచ్ఛ. ఎవడు ఎవని అదుపు ఆజ్ఞలలో ఉంటాడు? దాని ఫలితమే ఇది.

ఉమ్రావ్: కాని పల్లెవారు చెడిపోతే చేతికిరాకుండా చెడిపోతారు. మియా, ఇర్షాదలీఖాను కథ విన్నారుగా:

రుస్వా: కారణం ఏమంటే వారు ఈ అనుభవాలకు దూరంగా ఉంటారు. ఒకసారి రుచిచూస్తే మితిమీరిపోతారు. నగరాల్లోని జనం అలా కాదు. వారికి అన్నీ తెలుస్తుంటాయి. వారిని అవి అంతగా ఆకర్షించవు. వారు మితిమీరరు.

20

రుస్వా: అవును. ఆ ఓ చాసీది ఏమైంది? ఏదో మంచి పేరు.

ఉమ్రావ్: ఆదాదీ.

రుస్వా: ఆదాదీ అంటమైందే. ఆమెకు పన్నెండేళ్ళు ఉన్నప్పుడు చూచాను. ఏయసుతో అందం వికసించిఉంటుంది.

ఉమ్రావ్: మిర్జాగారూ! మీకు బాగానే జ్ఞాపకం ఉందే?

రుస్వా: గుర్తుండడానికేముంది? అందమైన పిల్ల. నేనూ ఆ దృష్టితోనే చూచేవాణ్ణే. ఎప్పుడో పడుచుపిల్ల అవుతుంది కదా అని.

ఉమ్రావ్: అయితే మీరూ ఆమెకు ఆశించారన్నమాట.

రుస్వా: వినండి ఉమ్రావ్‌జాన్! ఎక్కడ అందమైన ఆడది కనిపించినా నన్ను గుర్తుంచుకోండి. సాధ్యమైతే నన్ను అభ్యర్థిగా వ్రాయించండి. ఆయుష్యం చాలక చచ్చిపోతే నాపేర "పాతిహా" చదివించండి.

ఉమ్రావ్: అందమైన మొగాడు కనిపిస్తే?

రుస్వా: తప్పపేరు అభ్యర్థినుల్లోనూ, నా పేరు అతని సోదరి అభ్యర్థుల్లోనూ నిషిద్ధంకానిపక్షంలో వ్రాయించండి.

ఉమ్రావ్: బాగుంది కాని ఆ షరతు ఎందుకు?

రుస్వా: షరతు లేనిది దేనికి? పైగా మా షరతులో ఏ ఒక్క వ్యక్తినీ చెప్పలేదే?

ఉగ్రావ్ : తేటతెల్లంగా ఒక్కమాట చెప్పలేరూ ?

రుస్వా : అర్థం తెలుసు. తాత్పర్యం విదితం అని.

ఉగ్రావ్ : అది ఇలాంటప్పుడు చెప్పవలసింది కాదు. నాకు ఒక నియమం ఉంది. శీలవతి ఏ మతానికి సంబంధించినదైనా, తల్లిగానో, సోదరిగానో భావిస్తాను. ఈ నియమానికి విరుద్ధమైన వ్యవహారాలన్నీ బాధ కలిగిస్తాయి. అలాంటి శీలవతులను చెడ్డ గొట్టడానికి ప్రయత్నించేవారందరినీ తుపాకితో కాల్చేయ్యాలని నా అభిప్రాయం. కాని ఉదారులైన స్త్రీల ఉదారత్వంతో లాభం పొందడం నేరం కాదు.

రుస్వా : సుబహాస్లా (బాగు బాగు)

ఉగ్రావ్ : ఇప్పుడీ వృథా మాటలు ఎందుకుగాని అబాడే విషయం చెప్పండి. మిర్జాగారూ : ఏయసులో ఆమెను చూచిఉంటే మీరీ పద్యం చదివిఉండేవారు :

పడుచుదనం పొంగిపొరలి
వింత అందాలు సంతరింప,
చూచిచూచి దీక్ష సడలి
నిగ్రహ మంతరించె నోహో !

ప్రాయంలో ఆమె రూపం చూడవలసింది. ఏందల సానులలోకూడా ఒక్కతె అలాంటిది కనిపించడం దుర్లభం.

రుస్వా : ఎందుకలా చంపుతారు ? ఇప్పుడు ఎక్కడుంది ? ఏమైంది ?

ఉగ్రావ్ : మనలను విడిచింది. అహం విడిచింది.

రుస్వా : ఇప్పు డెక్కడున్నట్లు ?

ఉగ్రావ్ : ఆస్పత్రిలో. ఇంకెక్కడ ?

రుస్వా : యవ్వనోద్రేకమేనా ?

ఉమ్రావ్ : జీమాషాఅల్లా (బాగా చెప్పారు) ముఖం ఎఱ్ఱబారి అయింది. ఇప్పుడో ఇంకాస్పేపటికో అన్నట్లుంది.

రుస్వా : అసలు ఏమైంది ?

ఉమ్రావ్ : అయ్యేదేమిటి ? వట్టి పోకిరిది. కుర్రాళ్ళను కూర్చుకుంది. బాగుపడాలని ఎంతో చేశాను. కాని చెడిపోయింది. దానికోసం నేను చేయనిదేమిటి ? పంతులును పెట్టి చదువు చెప్పించాను. చదువుమీద శ్రద్ధలేదు. వయసు రాగానే పేరేగది ఇచ్చిఉంచాను. పట్టణంలోని ఉత్తములు కూడారు. రాత్రింబవళ్లు తిట్లు, పోట్లాటలు, కేకలు. తలప్రాణం తోకకు వచ్చింది. ఆటంకం అనేది లేదు. ఎవడొస్తే వాడితోసల్లా తాగేది. సచ్చచెప్పాను. దెబ్బలు కొట్టాను. వింటేనా ? చిన్నతనంనుంచే దానిదృష్టి మంచిది కాదు. ఆ రోజుల్లో బువాహుసేనీ మనుమడు జిమ్మన్ వస్తుండేవాడు. వాడితో ఆడేది. పిల్లవాడు పోనీ ఆడుకుంటాడులెమ్మని ఊరుకున్నాను. కాని పిచ్చి పిచ్చి పనులు కనిపించాయి. వాడి రాకపోకలు మానిపించాను. ఒక వ్యక్తి నాచగ్గరికి వస్తుండేవాడు. వాస్త విలాసప్రియుడు. అతనితో సరసాలు మొదలైనాయి. అతడు మంచి వంశమువాడేగాని వాస్త అల్పుడు. నన్నుగురించిగాని, అతని అంతస్తునుగురించి గాని ఆలోచించలేదు. ఒకనాటి సాయంకాలం ఆబాదీతో మాట్లాడుతున్నాడు.

చట్టన్ : నిన్ను ప్రేమిస్తున్నాను. కాని ఆబాదీ ఏం చేయను ? ఉమ్రావ్ జాన్‌అంటే భయం.

ఆబాదీ : ఇదిగో ఈ మాటలు నాకు చెప్పకు. ఎందుకు భయం ?

చట్టన్ : (ఆబాదీ మెడలో చేతులు వేసి) "అబ్బ ఎంత లావుగా ఉన్నావే" అన్నాడు.

ఆదాదీ: ఉంటే నీకేం?

చట్టన్: (ముద్దుపెట్టుకొని) "నాకేమీ, ప్రాణాలు ఎగిరిపోతున్నాయి. చస్తున్నాను" అన్నాడు.

ఆదాదీ: వెధవ పాపలా ఇవ్వలేదు. చస్తాడట చాపు. మహానుభావా: చాలమంది చావగా చూచాను. శవం ఒక్కనిదీ చూడలేదు.

చట్టన్: పాపలా! ప్రాణం అర్పిస్తాను.

ఆదాదీ: వెధవ ప్రాణం నేనేం చేసుకోను?

చట్టన్: నా ప్రాణం అంత చవటా? ఎందుకూ పనికిరాదా?

ఆదాదీ: మాటలు నేర్చావు. జేబు చూడు. పాపలా ఇచ్చివెళ్ళు.

చట్టన్: అబ్బ! ఇంత అమ్మ జీవం రాలేదంటే. ఎల్లుండి తెచ్చిస్తాగా తప్పక.

ఆదాదీ: అయితే ప్రాణం ఇక్కడ పెట్టి వయచేయండి.

చట్టన్: ఒక్క ముద్దు.

చట్టన్ ఆదాదీని దగ్గరకు లాక్కున్నాడు. ఆదాదీ జేబులో చేయి వేసింది. మూడు పైసలు దొరికాయి. కాజేసింది.

చట్టన్: నామీద ఒట్టు. పైసలు తీసుకోపట్టు. అమ్మమ్మ రంగుపొట్లాలూ, దాచనా తెమ్మని ఇచ్చింది.

ఆదాదీ: నీతోడు. ఇవ్వను.

చట్టన్: ఏం చేస్తావు చెప్పు. ఇదిగో ఎల్లుండి పాపలా తీసుకో.

ఆదాదీ: ఏమి, ఫాగీనా కొనుక్కుంటా.

చట్టన్: ఫాగీనా మూడు పైసలదా, ఒక్క పైస తీసుకో.

అవాచీ: మూడు పైసల భాగీనా ఎక్కువైపోయింది కదూ! చాలరోజుల నుంచి తినాలనిపిస్తూంది. అమ్మగారు తినమనివ్వదు. కడుపు నొప్పి లేస్తూంది అంటుంది. ఒకనాడు చాటుగా అడవి కొమ్ములొక్కాని తిన్నాను. ఏమీ కాలేదు.

నేననుకున్నాను ఇది రాక్షసిగా ఉన్నట్లుందని. ఎంత కొవ్వుగా తిన్నా నాకు అజీర్ణం చేసుంది.

రుస్వా: కరుపులో కొన్నారా?

ఉమ్రావ్: అవును. తల్లి ఒక చూపాయికి అమ్మివేసింది. మూడు రోజులనుంచి ఉపవాసం ఉంది. రొట్టెలు పెట్టాను. మరొక చూపాయి ఇచ్చాను. నాకు జాలి కలిగింది. నాదగ్గరే ఉంచుకొమ్మన్నాను. ఉండలేదు. వెళ్ళిపోయింది.

రుస్వా: పెరిది. మళ్ళీ ఎప్పుడైనా ఎచ్చిందా?

ఉమ్రావ్: చాలసార్లు ఎచ్చింది. కూతురును చూచి సంతోషపడింది. నన్ను చేపించింది. ఏటా ఒకటి రెండుసార్లు ఎచ్చేది. ఏదో నాకు తోచింది ఇచ్చేదాన్ని. ఇప్పుడు చాల సంపన్నురాలైంది రాక. పాపం! ఉన్నదో, పోయిందో?

రుస్వా: కులం?

ఉమ్రావ్: చోయిది.

రుస్వా: ఆ కథ సగంలోనే నిలిచిపోయింది. చట్టన్ పాపలా ఇచ్చాడా? ఇవ్వలేదా?

ఉమ్రావ్: పరిద్రష్ట పాపలా. చట్టన్ వెళ్ళిపోగానే దాన్ని చాటుపాడాను. పైసలు లాక్కొని వీధిలో పారేశాను.

నా గదికి ఎదురుగా చిన్న గది ఉండేది. ఏదో నెలకు రెండు రూపాయల అద్దె ఉండవచ్చు. అందులో ఒక సానిది దిగింది. హస్నా

అప్పటికి వయసులో ఉండింది. ఆబాదీకి దానితో స్నేహం. పగలంతా అక్కడే ఉండేది. ఆబాదీకి దాని లక్షణాలన్నీ అలవడ్డాయి. దానికి తగిన పిటుకు. ఒకడు పావుశేరు నూనెపూరీలు తెచ్చేవాడు. మరొకడు బేడాకు వందఇచ్చే మామిడిపండ్లు యాభై తెచ్చేవాడు. ఒకడ్ణి రెండు గజాల చీటి బట్ట, ఇంకొకడిని మఖ్మలు బూట్లు అడిగేది. తిరునాళ్ళలో, జాతరలలో నలుగురు వెంట. పెద్ద తలగుడ్డలవారు. గంజిపట్టిన చొక్కాలు లేక అంగ రఖాలు తొడిగి ఒకడు ధోవతి, ఒకడు పైజామాలవాళ్ళు. చేతుల్లో లాఠీలు. మెడలో హారాలు. వారివెంట హస్నా టిక్కుటిక్కుమని నడుస్తూంది. హిరన్‌వాలాసరా (సత్రం) లో ఒక తర్రా (కొప్పుసారాయి) బుడ్డి ఖాళీ. అక్కడ్ణుంచి సోలుతూ తూలుతూ, పడుతూ లేస్తూ, ఆడుతూ పాడుతూ హస్నా కాస్సేపు వీని కౌగిలిలో, కాస్సేపు ఒకని మెడలో చేతులు వేస్తుంది. దారివెంట తిట్లూ పట్లూ, గిల్లుకోవడం గిచ్చుకోవడం, కొట్టు కోవడం, పట్టుకోవడం. ఈ దశలో ఒకడో ఇద్దరో తోపులో పడిపోయారు. తిరణాలకు చేరింది ముగ్గురో నలుగురో. అక్కడ చరస్‌మీద పడ్డారు. వారిలో తెలివైనవాడు హస్నాను పట్టుకున్నాడు. మిత్రులకు మట్టి చూపిం చాడు. తాను హస్నా గదికి విచ్చేశాడు. తిరనాళనుంచి తిరిగివచ్చి జసం గదిముందు గడబిడ కేకలు, అరుపులు, రాళ్ళు విసరడం. హస్నా గదిలో ఉండనేఉండదు. ఉన్నా పలకదు. ఇంతలో తుపాకి బంటు అక్కడికి వచ్చాడు. గుండ్రను చెదరగొట్టాడు. ఎక్కడివా రక్కడికి వెళ్లిపోయారు.

అలాంటివంటే ఆబాదీకి ఇష్టం. నేను సహించగలనా? నావగ్గరకు వచ్చే ఒక సవాబు నౌకరు, హుసేనలీతో లేచిపోయింది. హుసేనలీ దాని చేతి బొంగరం అయిపోయాడు. హుసేనలీ కొంపకు చేరింది. పెళ్లాం పెద్ద గొడవచేసింది. ఇల్లు విడిచి వెళ్ళిపోయింది. మియా, హుసేనలీకి లక్ష్యమేం? కలిగింది ఇబ్బంది వంటపెద్ద. ఆబాదీ దొరసానికి పొయ్యిలో నిప్పుపేయడమే చాతకాదు. ఎట్లాగో అట్లా కొన్నిరోజులు దొర్లాయి. ఒక పిల్లవాడు పుట్టాడు. ఆ బిడ్డ హుసేనలీకే పుట్టాడో, ఇంకెవరికి పుట్టాడో దేవునికే తెలియాలి. రెండు నెలలతరవాత పిల్లవాడు పోయాడు. అటు హుసేనలీ పెళ్లాం తిండికి, బట్టకూ వ్యాజ్యం వేసింది. నెలకు

రూపాయిస్తార ఇవ్వాలని తిక్రీ అయింది. నవాబుగారు మూడు రూపాయాలు ఇచ్చేవారు. రూపాయిస్తారలో ఎలా గడుస్తుంది; పై ఆదాయం మీద వెళ్లేది. అదీ చాల్లేదు. ఆబాదీ అలికిముండ. చివరకు హుసేనులీ ఇల్లు పదిలి ఆ వీధిలోని ఒక కుర్రానితో లేచిపోయింది. ఆ కుర్రాని తల్లి పఠానీ[1]—కుంటెసకత్తె, టక్కులమారి. మరో నలుగురు ముండలు ఉండే చోట ఈమెను కూడా చేర్చింది. అక్కడే మకాం అయిపోయింది. పఠానీ ఆదాయం కాస్త పెరిగింది. కుర్రాడు పేరుకు నిలిచిపోయాడు. మియా సాదత్, పఠానీ కంట్లో దుమ్ముకొట్టి లేవదీసుకుపోయాడు. తల్లివగ్గక పెట్టాడు. ఆవిడకు కోళ్ళంటే సరదా. వాళ్ళ ఇంటిపక్కనే తకియా[2] ఉండేది. కోళ్ళు అక్కడ మేస్తుండేవి. ఆబాదీని కోళ్ళు కాయడానికి పెట్టింది. సాదత్‌మియా ఒక కార్టానాలో పనిచేసేవాడు. పగలంతా అతడక్కడ. ఈమె కోళ్ళ కాపలా. ఆబాదీ దొరసానికి మహమ్మద్ బక్షతో ప్రేమకలాపం ప్రారంభం అయింది. సాదత్ తల్లి చూచి కొడుకుకు చెప్పింది. అతడు చాపతన్నాడు. మహమ్మద్‌బక్షకు ఒక మిత్రుడు ఉండేవాడు. పేరు అమీర్. నవాబు మిర్జా కొలువుగాడు. వ్యభిచారంలో మొనగాడు. అతడు లేకపోయి ఒక ఇంట్లో ఉంచాడు. అక్కడ అతని మిత్రబృందం ఉండేది. ఆబాదీ వారికి ఆటబొమ్మ అయింది. ఆ కాలంలోనే అమ్మకు రోగాలంటుకున్నాయి. ఇక మియా అమీర్‌కు ఆవిడతో నేంపనిశ ఆస్పత్రిలో పారేశాడు. ప్రస్తుతం అక్కడే ఉంది. పిలిపించమంటే పిలిపిస్తాను.

---

[1] పఠానుస్త్రీ. [2] ఫకీరుల మఠము.

21

పససా వాచా కోరికలన్నీ
ఇనుమిక్కిలిగా తీరిపోయినవి :

ఆది రజబ్ నెల. చర్గాకు వెళ్ళి చర్మం చేసుకోవాలనిపించింది. సాయంకాలం సవారీ ఎక్కివెళ్లాను. పురుషులుండే చోట దిగాను. దాస్తపచారుచేశాను. తరవాత దివ్వెలు వెలిగించి ప్రార్థించాను. ఒకరు శోకగీతం ఆలపిస్తుంటే విన్నాను. తరవాత హదిస్[1] చదివారు. సంతాప సభ జరిగింది. జనం ఇంట్లకు వెళ్ళిపోయారు. నేను జియారత్ రుఖ్సతీ[2] చేసుకొని దర్వాజాపరకు వచ్చాను. జనానీ[3] చర్గాకు వెళ్ళాలనిపించింది. సవాబు పలికాకిషోర్ అనుగ్రహంపల్ల చాలమంది పుహిళలు ఉన్నెరుగుదురు. ఈ నెపంతో వారిని కలుసుకోవచ్చునని సవారీ ఎక్కి పరదా వేసుకున్నాను. జనానీ చర్గా గుమ్మంవగ్గరికి చేరాను. చర్గా రక్షకుడు వచ్చి సవారీ దింపాడు. లోపలికి వెళ్ళాను. నేను ఊహించింది తప్పేమీకాదు. చాలమంది కలిశారు. నిజాలు, నిష్ఠురాలు, విప్లవాన్నిగురించిన మాటలు ఇంకేవేవో మాట్లాడాం. చాలరాత్రి అయింది. వెళ్తానని బయలుదేరాను. ఇంతట్లో కుడిపైపునుంచి వస్తున్న కొన్నూరు బేగం కనిపించారు. అంచమైన దుస్తులు ధరించి తీవిగా నడుస్తూంది. వెంట సలుగురైదుగురు దాసీలున్నారు. ఒకతె జారిపోతున్న ముసుగు సరిస్తూంది. ఒకదాని చేతిలో విసనకర్ర. ఒకతె గిన్నె, మరొకతె పాన్‌దాన్ పట్టుకొనిఉంది. నన్ను చూడగానే ఉరికి వచ్చి భుజంమీద చేయివేసింది.

బేగమ్ : అబ్బ! ఉమ్రావ్! బలేదానివే! వొన్నూరులో మాయమై లక్నోలో కనిపించావు. అదీ ఆకస్మికంగా.

[1] హజ్రత్ మహమ్మదు చరిత్ర. [2] వెళ్ళిపోయేటప్పటి దర్శనం.
[3] గోషాస్త్రీలకోసం ఏర్పాటుచేసిన భాగం.

నేను : ఏం చేయను ? మీ తోటలో ఉన్నానా ఆ రాత్రి. చెల్లాచెదురి లక్నో నుంచి మనుషులు వచ్చి నన్ను లాక్కొచ్చారు. తరవాత కల్లోలం చెలరేగింది. చేప్పనికే తెలియాలి ఎక్కడెక్కడ తిరిగానో : నాకు మీ జాడగాని, మీకు నా విషయంగాని తెలియకుండాపోయింది.

బేగమ్ : ఇప్పుడు ఇద్దరమూ లక్నోలోనే ఉన్నాంగా.

నేను : లక్నోలో ఏమిటి ? ఇక్కడే ఉన్నాం.

బేగమ్ : అదేం లాభంలేదు. మా ఇంటికి రావాలి.

చౌపేటీదగ్గర నవాబుగారిని ఎరగని వెవరు ?

నవాబుగారంటే ఎవరు అని అడుగుదామనుకుంటుండగానే ఒక దాసీది "నవాబు మహమ్మద్ తఖీ ఇల్లు ఎరగనివాడెవరు ?" అన్నాడి.

నేను : రావడానికేం ఎస్తాగాని నవాబుగా రేపనుకుంటారో ?

బేగమ్ : ఏమీ అనుకోరు. ఆయన అలాంటివారు కారు. అదికాక ఆ రాత్రి వృత్తాంతం అంతా వారికి పూసగుచ్చినట్లు చెప్పాను. ఆయన స్వయంగా కాన్పూరులో అనేకసార్లు వెదికించారు. తరచు అడుగుతుంటారు.

నేను : అయితే తప్పక ఎస్తాను.

బేగమ్ : మాట ఇవ్వు. ఎప్పుడు ఎస్తావు ?

నేను : వచ్చే గురువారం దర్శనం చేసుకుంటాను.

బేగమ్ : ఓహ్హో : ఈ గురువారపు భక్తురాల వెప్పటినుంచి అయినావు ? ఇంకా ఎనిమిది రోజులుంది. ఇటునుంచే రాగూడదూ ?

నేను : మంచిది. అయితే వచ్చే సోమవారం ఎస్తాను.

బేగమ్ : ఆదివారం రా. నవాబుకూడా ఇంట్లో ఉంటాడు. సోమవారం మళ్ళీ ఏ ఇంగ్లీషువాళ్లో కలుసుకోవడానికి వెళ్తారు.

నేను : అలాగైతే ఆదివారమే కానివ్వండి.

బేగమ్ : ఏ సమయానికి ఏస్తావు ?

నేను : మీరు ఎప్పుడంటే అప్పుడు. నాకు ఇంట్లో పనేమీ లేదు.

బేగమ్ : నివాసం ఎక్కడ ?

నేను : చౌకులో—సయ్యద్ ఖాన్ ఫాటక్ఎట్ట.

బేగమ్ : సరే. దాసీని పంపిస్తాను. దానికెంట ఏచ్చేయి.

నేను : చిత్తం.

బేగమ్ : అయితే ఖుదాహాఫిజ్[1]

నేను : ఖుదాహాఫిజ్. ఆ చిన్నబాబు ఎలా ఉన్నారు ?

బేగమ్ : మాషా అల్లా ! బాగుంది. ఇప్పుడు గుర్తుకువచ్చాడా ?

నేను : మాటల్లో పడి మరిచిపోయాను. మరుపు కాదు. అడుగుదామనుకుంటూ ఉండగానే మరొక మాట రావడం.

బేగమ్ : క్షేమంగా ఉన్నాడు. కాస్త పెరిగాడు. ఏచ్చిన్నాడు చూడవచ్చుగా.

నేను : ఇక రాత్రికి నిద్రలేనట్లే. ఖుదాహాఫిజ్.

బేగమ్ : ఖుదాహాఫిజ్. చూడు తప్పక రావాలి.

నేను : అలాగే.

ఏళ్ళీ మాటలు సాగాయనే విషయం దాసీ గ్రహించి మేనావాళ్ళు గోలచేస్తున్నారని బేగమ్‌గారికి విన్నవించింది.

---

[1] విడిపోయేటప్పటి వందనం.

22

రేలు పవళ్ళు తల బ్రద్దలు చేసి్తయోచించితి
ఈ జగన్నాటకం బోధపడదు నాకు !

నేను ఖానమ్‌నుండి విడిపోయాను. అయినా ఆమె బ్రతికిఉన్నన్నాళ్ళూ ఆమెను నా పోషకురాలుగానే భావించాను. ఆమెకుకూడా నేనంటే ఎంతో వాత్సల్యం ఉండేది. ఆమె అపారంగా డబ్బు సంపాదించింది. ధనమంటే పడిచచ్చేది. ముసలితనం పెరుగుతుంటే ఆవిడ ప్రవృత్తి మారింది. ఎవరి ఆర్జనకు ఆశపడలేదు. అయినా అందరినీ పూర్వంలాగే ప్రేమించేది. నేనంటే ఆమెకు ప్రత్యేకమైన వాత్సల్యం. బిస్మిల్లా ఆమెను ఎంతో సతాయించడాన అసహ్యంలాంటిది ఏర్పడింది. ఎంత్రైనా కూతురు కదా ! విప్లవం తరవాత ఖుర్షీద్‌జాన్‌కూడా వచ్చేసింది. ఉండడం ఖానమ్ దగ్గరే. అమీర్‌జాన్ వేరేగది తీసుకుంది. అయినా ఆమె వస్తూపోతూ ఉంది.

ఖానమ్ నాకు ఇచ్చిన గదిని ఆమె బ్రతికిఉన్నన్నాళ్ళూ ఖాళీచేయమన లేదు. నా సామానంతా అందులోనే ఉండేది. తాళంవేసి ఉంచేదాన్ని. ఎప్పుడైనా బుద్ధిపుడితే అక్కడికి వెళ్లేదాన్ని. ఏడాది మొత్తం ఎక్కడున్నా మొహర్రంలో దానధర్మాలు అక్కడే చేసేదాన్ని. తాను చనిపోయేవరకు నాపేర దానధర్మాలు చేసింది ఖానమ్.

గురువారంనాడు బేగమ్ కలిశారు. శుక్రవారంనాడు ఖానమ్ పరిస్థితి బాగుండలేదని మనిషి వచ్చాడు. నన్ను జ్ఞాపకంచేస్తుందని చెప్పాడు. వెంటనే వెళ్ళాను. ఆవిడను చూచాను. ఇంటికి తిరిగివద్దామనుకుంటుండగానే మంచి బట్టలజత ఒకటి తీసికెళ్ళాలనిపించింది. గది తలుపు తెరిచాను. చూస్తే గదినిండా సాలెగూళ్ళున్నాయి. మంచంమీద మణుగుల

కొద్ది మట్టి పడిఉంది. చాపలు, తివాచీలు చిందరవందరగా పడిఉన్నాయి. చెత్తాచెదారం చూచి నాకు పూర్వపురోజులు గుర్తుకువచ్చాయి. అల్లా! ఒకప్పుడు ఈ గది సర్వదా అలంకరించబడిఉండేది. రోజుకు నాలుగు సార్లు ఊడ్పు జరిగేది. దుమ్ము అన్నమాట ఉండేదికాదు. పూచికపుల్ల కనిపించేదికాదు. ఇప్పుడు ఈ స్థితికి వచ్చింది. క్షణం నిలుప బుద్ధికావడం లేదు. అదే మంచంలో పడుకునేదాన్ని. ఇప్పుడు చూడడానికే అసహ్యంగా ఉంది. వెంట మనిషి ఉన్నాడు. సాలెగూళ్ళు తొలగించమన్నాను. ఎక్కణ్ణుంచో గడ తెచ్చి శుభ్రంచేశాడు. ఈలోగా తివాచీ చుట్టాను. ఇద్దరం కలిసి దాన్ని శుభ్రంచేసి పరచాం. తెరలు దులిపాం. మంచంమీద పరుపు దులిపి పరచాను. గదిలోంచి సింగార్‌దాన్[1] పాన్‌దాన్, ఉగల్‌దాన్[2] తెచ్చాను. పూర్వం ఉండినట్లుగా వాటినన్నింటినీ నా దగ్గర పరచుకున్నాను. మంచంమీద బాలీసుకు ఆనుకొని కూర్చున్నాను. తాంబూలం వేసుకున్నాను. ఎదురుగా అద్దం ఉంది. అందులో ప్రతిబింబం కనిపించింది. పూర్వపురోజులు గుర్తుకువచ్చాయి. వయసు సొగసు కళ్లలో మసలింది. ఆ కాలంలో నన్ను గౌరవించినవారి చిత్రపటాలు మనసులో మసలాయి. గోహర్‌మిర్జా కొంకెతనం, రాషిద్ వెకిలితనం, ఫైజూ ప్రేమ, సుల్తాను వదనము. ఒక్కరేమిటి ఆ కాలంలో నాదగ్గరకు వచ్చిన వారందరి గుణగణాలు గుర్తుకువచ్చాయి. ఆ గది స్మృతుల పేటికగా కనిపించింది. ఒక పటం కనిపించేది. మాయమయ్యేది. మరొకటి వచ్చేది. ఇలా అందరూ అయిపోయినతరవాత మళ్ళీ ఆవర్తం. అవే ముఖాలు ఒకటి తరవాత ఒకటి మెల్లమెల్లగా కదలసాగాయి. వాటిని గురించి ఆలోచించే అవకాశం లభించింది. ముందు ఒక్కొక్కటే కనిపించిన పటాల్లోంచి అనేకం బయలుదేరాయి. స్మృతిపథం విస్తృతం అయింది. జీవితం మొత్తంలోనూ జరిగిందంతా కనులముందు కనిపించింది. సుల్తానుగారు స్మృతిపథంలో కనిపించారు. మొదటి కచేరి—రెండోరోజు సేవకుడు రావడం—స్వయంగా వారు రావడము—తీయని మాటలు—మధుర సంభాషణ—కవితా చర్చ—ఖానుగారి గోష్టి. వెకిలిమాటలు—సుల్తాను పిస్తోలు పేల్చడం—ఖానుగారు పడిపోవడం—షమ్షీర్ ఖాను ప్రాణాపాయం—

[1] శృంగారసామగ్రి గల పేటిక. [2] ఉమ్మి పాత్ర.

కొత్వాలు రావడం–ఖానును ఇంటికి పంపడం–కుర్రానిచేత చీటి పంపడం –నవాబుగంజు జలసాలు – ఇవన్నీ నిన్న జరిగినట్లు కనిపించాయి. ఇదంతా గుర్తుకువస్తున్నా మొదటి కచేరీతరవాత సుల్తానుగారి మనిషి సందేశం తేవడం దగ్గరికివచ్చి మనసు నిలిచిపోయింది. ఏదో జారిపోయినట్లనిపించింది. ఇంతలో మనిషి గట్టిగా కేకపెట్టాడు.

"అమ్మా! మీ ఓణీమీద జెర్రి పాకుతూంది."

"ఓయ్" అని ఓణీ తీసిపారేశాను. ఎడంగా జరిగాను. మనిషి ఓణీ దులిపాడు. జెర్రి పాకుతూ మంచంక్రిందికి వెళ్ళిపోయింది. మనిషి మంచం ఎత్తాడు. మంచపు కోడుక్రింద అయిదు నవరసులు పరచి ఉన్నాయి.

మనిషి చకితుడై "చూడండీ ఏమి ఉందో?" అన్నాడు.

నేను మనసులో ఇవి ఆ నవరసులు అనుకొని "నవ్వరసులు" అన్నాను.

"వాహ్! నవర్సు లెక్కడినుంచి వచ్చాయి?"

నేను నవ్వి "జెర్రి నవర్సులుగా మారింది. తీసుకో" అన్నాను.

ముందు మనిషి తబ్బిబ్బైనాడు. తరవాత అయిమూ తీసి నాకు ఇచ్చాడు.

రుస్వా: పితూరిలో ఖానమ్ ఇల్లు దోపిడి కాలేదా?

ఉమ్రావ్: అయింది. ఎందుకు కాలేదు? మంచపుకోడు ఎవడూ ఎత్తి చూడకుండవచ్చుగా!

రుస్వా: కావచ్చు.

23

కాంక్ష, ఈర్ష్య వీటినెలాగ జయించడం?
చెలికాండ్ర కూడినపు డవి ఇనుమడించు!

ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు బేగంగారి దాసీది మేనా తీసుకొనివచ్చి నెత్తిన కూర్చుంది. అప్పుడే లేచాను. ఇంకా బాగా హుక్కా కూడా పీల్చలేదు. దాసీది తొందర చేయసాగింది. భోజనం వగైరా చేసి వెళ్దామనుకున్నాను కాని బేగమ్ తనకు తోడుగా భోజనానికి రావలసిం దన్నారని దాసీది తెలియజేసింది. "నవాబుగారు ఉన్నారా?" అని అడిగాను. ఉదయం లేచి ఊరికి వెళ్ళిపోయారని చెప్పింది. ఎప్పుడు వస్తారని అడుగగా సాయంకాలంవరకు వస్తారని తెలియపరచింది. బేగంతో చాల విషయాలు మాట్లాడాలనుకున్నాను. వెంటనే చేతులు, ముఖం కడుగుకొని, తల దువ్వుకొని దాసీదాన్ని వెంటతీసుకొని బయలుదేరాను.

వెళ్ళేవరకు బేగమ్ ఎదురుచూస్తూకూర్చుంది. నేను వెళ్ళగానే దస్తర్ ఖాన్ పరచారు. బేగమ్‌గారితో భోజనం చేశాను. భోజనం ఆనందంగా ఉంది. పరాటాలు, కూర్మా, రకరకాల కూరలు, పచ్చళ్ళు, వేపుళ్ళు, సేపుల మురబ్బా, సోహన్ హల్వా. భోజనం అయినతరవాత మెల్లగా నా చెవులో,

బేగమ్: కరీమ్ ఇంట్లో జొన్నరొట్టెలూ, మినపపప్పు గుర్తున్నాయా?

నేను: మాట్లాడకు. ఎవరైనా వినగలరు.

బేగమ్: వింటేఏం తెలియని విషయమా? నవాబు తల్లి—భగవంతుడు ఆమెకు స్వర్గం ప్రసాదించుగాక—నన్ను నవాబుకోసం ఖరీదుచేసింది.

నేను: అబ్బ! మాట్లాడకు. వేరుగా వెళ్ళి మాట్లాడుకుందాం పద.

తాంబూలాలు అయినాయి. దాసీది హుక్కా గొట్టం తెచ్చిపెట్టింది. బేగమ్ అందరినీ అక్కడినుంచి పంపించేసింది.

నేను : నన్ను గుర్తించావు కదూ ?

బేగమ్ : గుర్తించకేం ? మొదటిసారి కాన్పూరులో చూచినప్పుడే అనుకున్నాను. చాలసేపు ఎక్కడో చూచినట్లు అనిపించింది. ఎక్కడ చూచిందీ గుర్తుకురాలేదు. ఎంతో ఆలోచించాను. అయినా గుర్తుకు రాలేదు. కరీమన్ అనే దాసీమీద దృష్టిపడింది. వెంటనే ఆ వెధవ కరీమ్‌గాడి పేరు గుర్తుకువచ్చింది. అప్పుడు అనుకున్నాను కరీమ్ ఇంట్లోనే చూచిఉండాలని.

నేను : నాకూ అలాగే అనిపించింది. చాలసేపు ధ్యానంగా చూచాను. నా తోటివారిలో "ఖుర్షీద్" అనేది ఉండేది. ఆమె అచ్చం నీలాగే ఉండేది. ఆమెను చూచినప్పుడల్లా నువ్వు గుర్తుకువచ్చేదానివి.

బేగమ్ : ఇక నా విషయం విను.

విడిపోయావా ? నవాబుగారి తల్లి ఉమ్మతున్నీసా బేగమ్ నన్ను కొన్నది. అప్పుడు నా వయసు పన్నెండు సంవత్సరాలు ఉండవచ్చు. నవాబుగారికి అప్పటికి పదహారేళ్ళు. వారి తండ్రి కాన్పూరులో ఉండేవారు. బేగమ్‌గారికీ భర్తకూ స్పర్ధలుండేవి. నవాబు తండ్రి నవాబుగారి పెళ్లి తన అక్కకూతురుతో నిశ్చయించారు. బేగమ్‌గారికి ఆ సంబంధం ఇష్టంలేదు. నవాబు మేనత్త ఢిల్లీలో ఉండేది. నవాబు తల్లి తన అన్న కూతురు నిచ్చి కొడుకుకు పెళ్ళిచేయాలనుకుంది. మొదటినుంచీ ఉన్న అలుమగల స్పర్ధలు దీనితో పెరిగాయి. ఈ తగాదా పరిష్కారంకాక ముందే నవాబుగారి తండ్రి జబ్బునపడ్డారు. వైద్యులు త్వరగా పెళ్ళికావాలన్నారు. అది సాధ్యపడలేదు. ఇంతలో నేను ప్రవేశించాను. బేగమ్ గారు నన్ను కొన్నారు.

నవాబుగారికి నేనంటే అపారమైన ప్రేమ ఏర్పడింది. రెండు తరపుల సంబంధాలూ తమకు ఇష్టంలేవని స్పష్టంగా చెప్పేశారు. దుర

దృష్టవశాత్తూ బేగమ్‌గారు గతించారు. తరవాత కొద్దికాలానికి పెద్దనవాబు గారు మరణించారు. తల్లీ, తండ్రీ ఇద్దరూ ఆస్తి గలవాళ్లే. ఒక్కడే కొడుకు. ఇద్దరి ఆస్తి వారికే చెందింది.

నవాబుగారి దయవలన బేగమ్‌ను అయినాను. హాయిగా ఉన్నాను. తాళికట్టిన భార్యకంటే మిన్నగా చూసుకుంటున్నారు నవాబుగారు. నాకు తెలిసినంతవరకు వారు మరొక ఆడదాన్ని కన్నెత్తిచూడలేదు. బయట ఎవ్వరైనా సానులున్నారేమో నాకు తెలియదు. ఎంతైనా మగవాళ్ళు గదా: వెంటఉండి చూడబోయానా:

అల్లా అన్ని కోరికలూ తీర్చాడు. పిల్లలు కావాలనే అభిలాష ఉండేది. భగవంతుడు ఆ కోరికకూడా తీర్చాడు. ఇప్పుడు ఉన్నకోరికల్లా కోడలును తేవడం, మనుమని ఆడించడం. నవాబుచేతిలో మట్టిఅయిపోతే ధన్యురాలిని. ఇక నీ కథ చెప్పు.

రామ్‌దేనీ తన కథ చెపుతున్నంత సేపూ నా దురదృష్టానికి మనసులో దుఃఖించాను. అదృష్టం అంటే అలా ఉండాలనుకున్నాను. నా ఖర్మ నన్ను బోగం కొంపకు చేర్చింది.

తరవాత సంగ్రహంగా నా కథ చెప్పాను. అది మీకు తెలిసిందే. ఆ రోజంతా అక్కడే ఉన్నాను. వెళ్ళిపోవడానికి తయారుఅవుతుండగా దాసీలను పిలిచి తబలా, తంబూరా, సితార్ వగైరా తెప్పించింది. పాటలు ప్రారంభం అయినాయి.

మేము ఇద్దరం మాత్రమే ఉండినప్పుడు ఆమె రామ్‌దేనీ, నేను అమీరన్ అయినాం. అందరి ముందు మళ్ళీ ఆమె బేగమ్ సాహెబా, నేను ఉమ్రావ్‌జాన్ అయిపోయ్యం. మూడు నాలుగు గంటలు గాన, వాద్యగోష్ఠి జరిగింది. బేగమ్‌కుకూడా కొద్దిగా సితార్ వాదనం తెలుసు. ఒక చెలికత్తె గొంతు బాగుంది. ఆమెతో పాడించింది. సాయంకాలంవరకూ ఆనందంగా గడిచింది.

24

ఓసి కాంక్షిద్భగంచలమా ! జాగ్రత
ఎల్లవారి చూపులతూపులు నీయందె నిగిడె

సాయంకానికి నవాబుగారు విచ్చేశారనే కలకలం వినవచ్చింది. స్వేచ్ఛాస్నేహానికి అంతరాయం కలిగింది. తబలా, సితార్, తంబూరా వగైరాలన్నీ తొలగించబడినాయి. గోషావారు పరదాలలోకి వెళ్ళిపోయారు. అంతా ఎవరి స్థానాల్లో వారు ఉండిపోయారు. నేనూ బేగమ్‌కు చూరంగా నుంచున్నాను. మేము కూర్చున్న చోటునకు ఎదురుగా ద్వారం ఉంది. దానికి తెరఉంది. నవాబుకోసం ఎదురుచూస్తూఉండడాన చూపు పరదాకు అంటుకుపోయింది. ఇంతలో నవాబుగారు విజయంచేస్తున్నారనే కేక వినిపించింది. కొన్ని క్షణాలు గడిచాయి. ఒక దాసీది తెర తొలగించి "బిస్మిల్లా ఇర్రహమా నిర్రహీమ్" అన్నది. నవాబు లోపల ప్రవేశించారు.

వారిని చూడగానే మనసులో అనుకున్నాను సుల్తానుగారు ఎలాంటి సమయంలో ఎదురైనారు అని. నవాబుదృష్టి నామీద పడింది. క్షణం తడబడ్డారు. తరవాత నన్నేచూస్తూ ముందుకు సాగారు. నేనూ వారినే చూస్తూఉండిపోయాను.

వారిని చూచినపుడెల్ల గుండె బెదురు నాకు
నా దృక్కు లతనికి ప్రళయమహోగ్రకీలలయ్యె

నవాబు మాదగ్గరికి వచ్చారు. ఇంకా నన్నే చూస్తున్నారు.

బేగమ్ : ఎందుకలా చూస్తారు ? ఉమ్రావ్‌జాన్ కాన్పూరులో....

నవాబు : (వినకుండానే) ఈమె విషయమే మీకు నేను చెప్పింది.

అంతా వినయంగా లేచి నుంచున్నారు. నవాబు బాలీసును ఆనుకొని బేగమ్‌పక్కన కొద్ది ఎడంగా కూర్చున్నారు.

చీకటి పడింది. దాసీది రెండు తెల్లని దీపకమలాలు తెచ్చిపెట్టింది. బేగమ్ ఆకులకు సున్నం రాస్తూంది. ఈలోగా నవాబు దొంగచాటుగా నావైపు చూచారు. నా కనుపాపల్లో వారు కనిపించారు. నాలుకలు పలకవు. కాబట్టి కళ్ళకే నోరువచ్చింది. కోపతాపాలు, విరహప్రణయాలూ కళ్ళతోనే సాగాయి.

నవాబు: (కొత్తదనం కనబరచి) ఉమ్రావ్‌జాన్‌గారూ! మీకు మేము ఎంతో రుణపడిఉన్నాం. ఆ రాత్రి కాన్పూరులో తాము లేకుండి నట్లయితే మా ఇల్లు దక్కేది కాదు.

నేను: ఎందుకు నన్నిలా ముళ్ళకంచెలోకి లాగుతారు? అది కాక తాళీయం మాత్రమే.

నవాబు: ఏ తాళీయం అయినా కారణం మీరే. అక్కడ ఉండినదేమీ లేదు. అయినా ముఖ్యమైన కాగితాలన్నీ అక్కడే ఉన్నాయి.

నేను: అడవిలో ఆడవాళ్ళను వదిలి ప్రభువులు ఎక్కడికి వేంచేశారు?

నవాబు: ఏం చేయను? పరిస్థితులు అలా వచ్చాయి. లక్నోలోని ఆస్తి పాదుషా జప్తుచేశారు. గవర్నరువద్దకు కలకత్తా వెళ్ళవలసివచ్చింది. ఆ తొందరలో వెంట ఏమీ తీసికెళ్ళలేదు. షమ్షీర్‌ఖానును, మరొక మనిషిని మాత్రం వెంటతీసికెళ్లాను.

నేను: ఆ అడవి ఇంట్లో ఏం జరిగినా ఆశ్చర్యంలేదు.

నవాబు: ఆనాటి సంఘటన తప్ప ఏదీ జరుగలేదు. పితూరి జరుగ బోతూంది. గుండాలంతా తలెత్తారు. దేశంలో చీకట్లు కమ్ము కున్నాయి.

తరవాత ఆ మాటలు ఈ మాటలు జరిగాయి. దస్తర్‌ఖాన్ పరచ బడింది. కలిసి భోజనాలు చేశాం. ఆకు తినడం, హుక్కా తాగడం

అయినతరవాత నవాబు సంగీతం పాడమని ఆదేశించారు. నేను ఈ గజలు చదివాను.

గుర్తులేదు మరణవేళ మృత్యుదేవి
గుర్తువచ్చె పదేపదే అదే చెలియ!

నీ వలపు వయారాలు గుర్తులేవు
నీ చేసిన మోసమెల్ల గుర్తుకలదు!

విరహరాత్రి గడిచిపోయె—గుర్తులేదు
కురుల వలల చిక్కుబొకటె గుర్తుకలదు!

వియోగాన నీవొకతెవె గుర్తుంటివి
నీవు రానివేళ చావొకటె గుర్తువచ్చె!

అడుగకు నా వలపుకలత లెన్నికలవొ
స్వర్గమందుకూడ అవియె గుర్తువచ్చు!

ఓరి వైద్యుడా! గ్రుక్కెడు విషము తెమ్ము
నా అమృతమేదో ఇపుడు గుర్తువచ్చె!

ఏమి పాట! ఎవరు చెప్పిరి
ప్రాభాత మలయానిలమేల గుర్తువచ్చెనో?

*　　*　　*　　*

వర్షకాలం, వానలు జోరుగా ఉన్నాయి. మామిళ్ళు కాశాయి. నా గదిలో గుంపు చేరింది. సానులలో బిస్మిల్లాజాన్, బేగాజాన్, ఖుర్షీద్ జాన్. మగవారిలో నవాబ్ బబ్బన్, నవాబ్ ఛబ్బన్, గోహర్‌మిర్జా, ఆషిఫ్ హుసేన్, తఫజ్జల్ హుసేన్, అజ్మదలీ, అక్బరలీఖాను ఉన్నారు. పాట సాగుతూంది. ఇంతలో బిస్మిల్లా "పాట రోజూ ఉండేదే, మూకుడు పెట్టండి. వంటలు కానివ్వండి. చూడండి. వర్షం ఎంత అందంగా ఉందో" అన్నది.

నేను: తెప్పించుకో బజారునుంచి.

ఖుర్షీద్: బాగా చెప్పావు. బజారునుంచి తెప్పించుకోవాలట. బజారునుంచి.....వంట చేసుకొని తినాలి. అందులో ఉంది మజా.

నేను : నీకు కుండలు గోకడం ఆనందం. నేను మాత్రం వంటచేయు లేనమ్మా. నీ ఇష్టం.

బేగా : అయితే నువ్వు బజారుదానివన్నమాట.

నేను : అబ్బ ఎంత ఆకలే నీకు ?

బేగా : నాకు కాదే ఆకలి. అడిగింది బిస్మిల్లా. ఆమె నను.

బిస్మిల్లా : ఇవ్వాళ ఏదో ఒకటి కావాలిసిందే.

నేను : చెప్పనా ! బక్షీ చెరువుకు వెళ్దామా ?

బిస్మిల్లా : ఎంత మంచిమాట చెప్పావక్కా !

ఖుర్షీద్ : హాయిగా విహరించవచ్చు.

బేగా : నేనూ వస్తా.

నేను : అయితే సామాను సరు.

మాటలు మాటలలోనే మూడు బాదుగబండ్లు వచ్చాయి. వంట సామగ్రి వాటిమీద వేశారు. నవాబు భబ్బన్ ఇంటినుంచి రెండు గుడారాలు వచ్చాయి. అంతా బండ్లెక్కాం. బండ్లు కదిలాయి.

గోమతి దాటింతరవాత బేగాజాన్ పాట మొదలుపెట్టింది.

యూలా కన్ డారోరే అమిరియా(

ఎన్ని మణుపులు తిప్పిందో ! గుండె పిండేసింది.

పట్నం దాటితే అడవి ఎంతో అందంగా కనిపించింది. ఎటు చూచినా పచ్చదనం. ఆకాశంలో మబ్బులు ఉరుకుతున్నాయి. వర్షం కురుస్తూంది. చెట్ల ఆకులనుంచి నీటిబిందువులు రాలుతున్నాయి. నదీ నదాలు నిండి ప్రవహిస్తున్నాయి. నెమలి ఆడుతూంది. కోకిల పాడు

తూంది. మాటల్లోనే చెరువుదగ్గరికి చేరాం. గుడారాలు నిలిచాయి. పొయ్యిలు వెలిగాయి. మూకుళ్ళు ఎక్కాయి. పూరీలు తయారుఅవు తున్నాయి. నవాబు భబ్బనుగారు వానదుస్తులు వేసుకొని వేటకు బయలు దేరారు. గోహర్‌మిర్జా మామిడికాయలు తెంపాడు. ఇంతలో పనివాళ్ళు ఊళ్ళోంచి మంచాలు తెచ్చారు. ఆనందం అంటే అది. మామిడికాయలు రాలుతున్నాయి. ఒక్కొక్క కాయమీద నలుగురు, నలుగురు పడు తున్నారు. వానలో గంతులు వేస్తున్నారు.

ఒకడు అటు పరిగెత్తుతున్నాడు. ఒకడు ఇటు. పొట్లాటలు. క్రింద పడితే అంతా బురద. వానలో క్షణం నుంచుంటే చాలు మళ్ళీ జ్వరం. కాస్త జాగ్రత్త గలవాళ్ళు బాజీ, బేగాజాన్‌లాంటివారు గుడారాల్లో కూర్చున్నారు.

బిస్మిల్లా చాటుగా వెళ్ళి ముఖానికి మామిడిపళ్ళరసం పులిమింది. వాళ్ళ కేకలు. వీళ్ళ నవ్వులు. చూడాలి తమాషా!

వరదలు వచ్చినట్లు వచ్చారు ఆటపాటలవాళ్ళు. వాళ్ళతో పాడిం చారు. వారితోఉన్న ధోలక్ వాయించేవాడు అసాధ్యుడు. వాళ్ళ ఆట పాటలు మాకేం నచ్చుతాయి? అయినా ఆ పరిస్థితిలో అది బాగానే ఉంది. రెండు గడియల పొద్దుఉండగా మా అదృష్టానికి మబ్బు విడిపోయింది. ఎండ వచ్చింది. జాగ్రత్తకోసం ఇంటినుంచి ఒక్కొక్క జత బట్టలు తెచ్చుకున్నాం. బట్టలు మార్చుకొని వనవిహారానికి బయలుదేరాం.

నేను ఒంటరిగా ఒకవైపు బయలుదేరాను. ఎదుట చెట్లు దట్టంగా ఉన్నాయి. చెట్లవెనుక సూర్యుడు క్రుంగుతున్నాడు. పచ్చని చెట్లమీద బంగారు కిరణాలు శోభాయమానంగా ఉన్నాయి. అంతటా అడవిపూలు వికసించాయి. పక్షులు గూళ్ళు వెదుకుతూ ఎగురుతున్నాయి. చెరువు నీటిమీద సూర్యకిరణాలు పడడాన బంగారం కరిగిపోసినట్లనిపిస్తూంది. ఆకాశంమీద సంధ్యారాగం పరుచుకుంది. ఈ అందాన్ని, ఆనందాన్ని వదిలి గూటిలో కూర్చోడం సాధ్యపడదు. అలా చూస్తూ ఎంతచూరం నడిచానో. ఒక మట్టిరోడ్డు వచ్చింది. పల్లెజనులు ఆ బాటనే వెళ్తున్నారు. భుజాన

నాగలి వేసుకొని ఒకడు ఎద్దులు తోలుతున్నాడు. ఒక చిన్నపిల్ల ఆవులను, గేదెలను తోలుకుపోతూంది. ఒక కుర్రాడు మేకల, గొర్రెల వెనుక వెళ్తున్నాడు. అన్నీ అలా కనిపించి మాయం అయినాయి. మళ్ళీ ఒంటరిదాన్ని అయిపోయాను. ఏ ధ్యాసలో ఉన్నానో రోడ్డువెంట సాగిపోయాను. చెరువువైపు వెళ్తున్నానేమో! సూర్యుడు అస్తమించనున్నాడు. కాళ్ళు వేగంగా నడిచాయి. కొంతదూరం నడిచాను. ఫకీర్ల స్థలం కనిపించింది. కొందరు కూర్చొని హుక్కా తాగుతున్నారు. చెరువుకు దోవ అడిగాను. లక్ష్మి రోడ్డుమీద నడుస్తున్నానని తెలిసింది. చెరువు కుడివైపున తప్పి పోయింది. రోడ్డు వదిలి కాలిబాటన సాగిపోయాను. కొంత దూరంలో ఒక కాలవ కనిపించింది. కాలువ అవతలిఒడ్డున రెండు మూడు చెట్లున్నాయి. ఈ చెట్లక్రింద మనిషి అలికిడి వినిపించింది. ఒక మురికిబట్టల మనిషి గునపంతో ఏదో త్రవ్వుతున్నాడు. అతన్ని చూచాను. అతడు చూచాడు. ముందు సంశయం. బాగా చూచాను. అతడే. నిశ్చయం. చూపు తిప్పాలని ప్రయత్నం. వెధవది కదలండే. ధృవపడింది. అతడే. ఒళ్ళు తూలింది. పడిపోయేదాన్నే. ఇంతలో అక్బరలీఖాను నౌకరు సాలారుఖాను కేక చెవిని పడింది. నన్ను వెదకడానికి బయలుదేరాడతను. నన్ను చూచి దిలావర్‌ఖాను గునపం అక్కడ పెట్టేశాడు. నేను అతనిని చూడడం. అతడు నన్ను చూడడం. అతడు నన్ను గుర్తించలేదని తేలిపోయింది. నేను మాత్రం అతనిని బాగా గుర్తించాను.

సాలార్‌బక్ష్ మాట విని దిలావర్‌ఖాను కాలువవైపు పరిగెత్తాడు. సాలార్‌బక్ష్ నావద్దకు చేరాడు. నేను భయంతో వణికిపోతున్నాను. నోటినుంచి మాట రావడంలేదు. సాలార్‌బక్ష్ నన్ను చూచి "భయపడ్డారా?" అని అడిగాడు. నేను చెట్లవైపు సంజ్ఞచేశాను. సాలార్‌బక్ష్ అటు చూచాడు.

సాలార్ : ఏముంది దక్కడ? గునపం పడిఉంది. వాహ్! దాన్ని చూచి ఇంత భయమా? ఎంద తవ్వుతున్నాడనుకున్నారా? ఏడి ఆ తవ్వుతూఉండినవాడు?

నేను : [illegible]నోటితో చెప్పలేకపోయాను. కాలువవైపు చూపాను.

సాలార్ : హుక్కా తాగడానికి వెళ్ళిఉంటాడు. నవాబు ఛబ్బనుగారు చాల పిట్టలను కొట్టితెచ్చారు. మీ జాడ కనిపించలేదు. వెదకడానికి వారు అటు వెళ్ళారు. నేను ఇటు వచ్చాను. నేను లేకుంటే మీకు తోవ దొరికేదికాదు.

నేను అవుననికాని కాదనికాని అనలేదు. సాలార్‌బక్ష్‌కూడా మాట్లాడలేదు. చేలల్లోంచి చెరువుదగ్గరికి చేరాం. రాత్రి అక్కడే ఉండిపోయాం. భోజనాలు అయినతరవాత అక్బరలీఖానుకు ఆ వృత్తాంతం చెప్పాను.

అక్బరలీఖాను : బాగా చూచావా ? దిలావరుఖానేనా ? ఫైజాబాదువాడు. గుర్తించేఉంటావు. వెధవను వెళ్ళి పట్టుకునేవాణ్ణి. ముందే చెప్పావు కావు. పేరు ఏచ్చేది. ప్రభుత్వ బహుమానం లభించేది. వేయి రూపాయాలు ఇస్తామని ప్రకటించారు. ఏమి తవ్వుతూఉంటాడు ?

నేను : ఏమో ఎలా తెలుస్తుంది ? వెధవ తన గోరీ తవ్వుకుంటున్నాడేమో !

అక్బ : వాడి పేరు చెబితే నీ ముఖం వెలవెలపోతూంది. ఇక్కడ ఏం చేయగలడు వాడు నిన్ను ?

నేను : (ధైర్యం తెచ్చుకొని) పితూరి సమయంలో ఏదో పాతిపెట్టి ఉంటాడు. త్రవ్వి తీసుకోవడానికి వచ్చిఉంటాడు.

అక్బ : నడువు చూతాం.

నేను : నేను మాత్రం రాను.

అక్బ : నేను వెళ్ళడం ఖాయం. సాలార్‌బక్ష్‌ను తీసికెళ్తాను.

నేను : ఎక్కడికి వెళ్తారు ? ఇంకా అక్కడ ఏముంటుందని ? తవ్వి తీసి కెళ్ళిఉంటాడు.

అక్బ : వెళ్ళడం ఖాయం.

కాస్త బిగ్గరగా అన్నారు. పక్కనే నవాబు ఛబ్బనుగారి గుడారం ఉంది. బిస్మిల్లా, నవాబు మెలకువతోనే ఉన్నారు.

నవాబు : ఖానుగారూ ! ఎక్కడికీ వెళ్ళడం ?

అక్బ : నవాబుగారూ ! ఇంకా మీరు పడుకోలేదా ?

నవాబు : ఇంకా లేదు.

అక్బ : నేను రానా ?

నవాబు : విచ్చేయండి.

అక్బరలీఖాను, నేను దేరాలోనికి వెళ్ళాం. మొత్తం వృత్తాంతం వినిపించాను.

నవాబు : ఆ దుర్మార్గుడు మీకెలా తెలుసు ?

నేను : నా కథంతా వారికేం చెప్పను ? "తెలుసు. బాగా తెలుసు. నేను ఫైజాబాదు దాన్నేకదా ?" అన్నాను.

నవాబు : ఏమీ ! మీరు ఫైజాబాదువాళ్ళా ?

అక్బ : ఇక్కడే ఎక్కడో ఉంటాడు దుర్మార్గుడు. వాణ్ణి పట్టాలి.

పాలార్‌బక్ష్‌ను పిలిచి చీటి వ్రాసి దగ్గరేఉన్న పోలీసు థాణాకు పంపారు. కొద్దిసేపటిలోనే థాణాదారుడు పది పన్నెండుమంది పోలీసులను తీసుకొనివచ్చాడు. చూచింది చెప్పాను. ముందు ఆ స్థలానికి వెళ్ళి వెదికారు. ఫకీర్ల స్థావరంలో కొద్దిగా జాడ తెలిసింది. ఒక పోలీసుకు రాజులకాలపు సవరను దొరికింది. అది తెచ్చి థాణాదారునికి ఇచ్చాడు. "దేవుడు తలచుకుంటే సొమ్ముయుక్తంగా పట్టుపడ్తాడు" అన్నాడు థాణాదారుడు.

కాపాదారు గట్టి బందోబస్తు చేశాడు. పోలీసులుకూడా శ్రమపడ్డారు. రాత్రి మూడు గంటలకు ముక్కా-గంజ్‌లో పట్టుబడ్డాడు. తెల్లవారుతుండగా చెరువుదగ్గరికి తెచ్చారు. 24 సవరనులు దొరికాయి. గుర్తించడానికి నన్ను పిలిచారు. నేనుకాక ఇద్దరు పోలీసులుకూడా గుర్తించారు. ఉదయం పది గంటలకు లక్నో తీసికెళ్ళారు.

రుస్వా: ఇంతకూ వాణ్ణి ఏంచేశారు? త్వరగా తేల్చండి.

నేను: ఏమి అవుతుంది? రెండు నెలలతరవాత తెలిసింది ఉరితీశారని.

25

బ్రతుకు వ్రాత నా కనులముందు వ్రేలె :
స్వీయకథయం దది చదివి కుంగిపోతి :

మిర్జారుస్వాగారూ : మీరు నా ఆత్మకథ చిత్తుప్రతి చూడవలసిందని నాకు ఇచ్చినప్పుడు మండిపోయాను. ముక్కలు ముక్కలుగా చించేదామనుకున్నాను. ఈ బ్రతుకులో ఏం పాడుబడిందని : చచ్చినతరవాతకూడా చదివి జనం తిట్టడానికి కథ రాయడమా అనిపించింది. మీరు చేసిన శ్రమను చూచి చేయి నిలిచిపోయింది.

నిన్న రాత్రి పన్నెండు గంటలకు ఎందుకో మెలకువ వచ్చింది. గదిలో ఒంటరిగా ఉన్నాను. అది మామూలే. పనివాళ్ళంతా క్రిందిగదిలో పడుకున్నారు. దీపం వెలుగుతూంది. ముందు పడకలో అటూ ఇటూ పొర్లాను. నిద్రపోవడానికి ప్రయత్నించాను. నిద్ర రాలేదు. చివరకు లేచాను. పాన్ తిన్నాను. దాసీదాన్ని పిలిచి హుక్కా నింపించాను. మంచంమీద పడుకొని హుక్కా పీల్చాను. పుస్తకం చదవాలనిపించింది. అలమరాలో చాల కథల గాధల పుస్తకాలున్నాయి. ఒక్కొక్కటే తీసి పుటలు తిప్పసాగాను. అన్నీ ఇదివరకు చదివినవే. మూసిపెట్టేశాను. ఈ చిత్తుప్రతి కనిపించింది. రక్తం వేగంగా ప్రవహించింది. చించేయాలని నిశ్చయించుకున్నాను. ఇంతలో ఎవరో చెవిలో చెపుతున్నట్లు అనిపించింది—"ఉమ్రావ్ : ఇప్పుడు దీన్ని చించుతావు. తగలేస్తావు. బాగానే ఉంది. కాని భగవదాజ్ఞతో దేవమాతలు నీ కథనంతా వ్రాసిపెట్టారు కదా : దాన్ని ఎవరు చెరపగలరు ? ఎవరు కాల్చగలరు ? ఎవరు చించగలరు ?"

ఈ అదృశ్యవాణి విని కాళ్ళుచేతులు వణకాయి. చిత్తుప్రతి జారిపడేంత వనిఅయింది. ధ్వంసంచేసే ఆలోచన పూర్తిగా మాయం

అయింది. ఎక్కడినుంచి తీశానో అక్కడే పెట్టేవామనుకున్నాను. కాని ఒకసారి చూడాలనిపించింది. ఉబుసుపోకకు చదవసాగాను. మొదటి పుట పూర్తిగా చదివాను. పుట తిప్పాను. నాలుగు ఆయిదు పంక్తులు చదివాను. నా ఆత్మకథలో నాకే ఆసక్తి ఏర్పడింది. చదువుతుంటే చదవాలనిపించింది. ఇతర కథలు చదవడంలో ఇంత ఆనందం కనిపించలేదు. ఎందేతంటే అవన్నీ కల్పనలనీ, వాస్తవాలు కావనీ తెలుసు. అలా చేయడంలో ఆసక్తి చచ్చిపోతుంది. ఈ కథ అలా కాదు. ఇది నా స్వంత కథ. మీరు వ్రాసింది. అన్ని సంఘటనలూ నా జీవితంలో జరిగినవి. అన్ని విషయాలు నా కళ్ళముందు కనిపిస్తున్నాయి. వీటిలో కల్పన లేదు. అన్నీ వాస్తవాలు. ప్రతి సంఘటన, ప్రతి అంశం నా మనసుమీదా, మెదడుమీదా ఎలాంటి ప్రభావం వేశాయో తెలియపర్చడం కష్టం. ఆ దశలో నన్ను ఎవరైనా చూచిఉంటే పిచ్చిదానికింద లెక్కకట్టేవారు. ఒకప్పుడు పిచ్చిగా నవ్వేదాన్ని. మరొకప్పుడు కన్నీటిజాలు ప్రవహించేది. అవసరం అయినచోట సవరించమని తాము శలవిచ్చారు. కాని అంత స్పృహ ఏది? చదువ్తుండగానే తెల్లవారింది. చేతులు, ముఖం కడుక్కొని నమాజు చేశాను. మళ్ళీ పడుకున్నాను. ఎనిమిది గంటలకు లేచాను. చేతులు ముఖం కడుక్కొని చదువసాగాను. సాయంకాలంవరకు పూర్తిచేశాను.

కథ మొత్తంలోనూ తాము శీలవతులనుగురించీ, దుష్టస్త్రీలనుగురించీ చెప్పి వారి వ్యత్యాసం చూపిన ఉపన్యాస భాగం నాకు ఎంతో నచ్చింది. శీలవతులకు గర్వం ఉందంటే అది వారికి అలంకారం. నాలాంటి బజారు స్త్రీలు వారి గర్వాన్ని చూచి సిగ్గుపడాలి. కాని ఆకస్మిక సంఘటనలను గురించి తమ ఉపన్యాసంలో ఎక్కడా చెప్పలేదు. నేను చెడిపోవడానికి దిలావర్‌ఖాను పౌష్యమే కారణం. వాడు నన్ను ఎత్తుకునిరాకుండి నట్లయితే, ఖానమ్మకు అమ్మకున్నట్లయితే నా జీవితం ఎలా ఉండేదో? నేను దుష్టవాతావరణంలో చిక్కిపోయాననడం నిస్సందేహం. అందుకే చాలకాలంనుంచి నాకు విసుగు, విహ్వలత కలిగాయి. ఆ కాలంలో ఈ వగ్గసత్యాలు నాకు తెలియవు. నేను చేస్తున్నది శాసన వ్యతిరేకకార్యం అని కాని, శిక్ష విధించడానికి ఒక శాసనం ఉందనిగాని నాకు తెలియదు.

నేను భానమ్ను నా స్వామినిగా భావించాను. అవిడ ఇష్టానికి విరుద్ధం అయిన పని చేయలేదు. చేసినా ఆమె దెబ్బలూ, తిట్లూ తప్పుకోవడానికి రహస్యంగా చేశాను. భానమ్ తాను బ్రతికిఉన్నంత కాలం నన్ను ఏమీ అనలేదు. అయినా భయం అలా ఉండేది.

నేను ఎలాంటి జనులమధ్య పెరిగి పెద్దదాన్ని అయ్యానో వారి రీతులు రివాజులు నాకూ అలవడ్డాయి. ఆ కాలంలో నేను మతాన్నిగురించి గానీ, అల్లానుగురించి గాని ఆలోచించలేదు. ఆ వాతావరణంలో ఎవరూ ఆలోచించలేరని నా అభిప్రాయం.

ఆకస్మిక సంఘటనలు హృదయంలో ఉత్పాతాలు కలిగిస్తాయి. మేఘగర్జన, మెరుపు, తుఫాను, భూకంపం, సూర్య చంద్ర గ్రహణాలు, కరువులు అన్నీ భగవంతుడు కల్పించిన ఉత్పాతాలని విశ్వసిస్తారు. కాని వీటిలో కొన్నింటిని మూరంచేయడానికి ఉపాయాలు, మార్గాలు నేను చూశాను. అయితే కొన్ని పీడలు దీవనలు, తాయెత్తులు, మందుమాకులతో దూరం కావు. వాటిని భగవదిచ్ఛగా భావించి అంతా భగవదధీనం అంటారు. మతాన్నిగురించిగానీ, పాపపుణ్యాలనుగురించిగానీ మాకు ఎవరూ చెప్పలేదు. కాబట్టి అవేమిటో నాకు తెలియలేదు. ఆ కాలంలో నాకొక మతం లేదు. అందరిని చూచి వారు ఏది చేస్తే నేనూ అదే చేసే దాన్ని. ఎక్కువగా అదృష్టం మీదనే ఆధారపడేదాన్ని. నా సోమరితనం వల్లనో, బుద్ధితక్కువదనంవల్లనో చెడిపోయిన పనిని దురదృష్టానికి అప్పగించేదాన్ని. పారసీక గ్రంథాలు చదవడంవల్ల ఆకాశాన్ని తిట్టడం అలవాటు అయింది. నేను ఓడిపోయినపుడు లేదా నా లక్ష్యం చేరలేనప్పుడు అదృష్టాన్ని నిందించేదాన్ని.

స్వేచ్ఛాధీరులమని ప్రగల్భములు పలికి పలికి
అదృష్టము తొలగువేళ నిందించెడి పరతంత్రులం :

మౌల్వీగారూ, బువాహుసేనీ పూర్వకాలపు విషయాలు చెప్పేవారు. అవి ఎంతో బావుండేవి. నాకూ గతాన్ని కీర్తించడం, వర్తమానాన్ని దూషించడం అలవాటు అయింది. ముసలివారు పూర్వకాలాన్ని కీర్తించ

దానికి కారణం పదుమదసప్ప కాలం అందరికీ అందంగా ఉండడమేసని అప్పటికి అర్థం కాలేదు. లోకం తనతోటిది. తాను చస్తే లోకం చస్తుంది. తాను బ్రతుకుతే లోకం బ్రతుకుతుంది. ముసలివాళ్ళను చూచి వయసు వాళ్ళూ అదేపాట ప్రారంభించారు. ఈ అలవాటు మొదటినుంచీ వస్తూంది కాబట్టి ఇప్పుడు అందరికీ అది మామూలు అయిపోయింది.

ప్రాయం పచ్చినతరవాత విలాసాల్లో పడిపోయాను. ఆ కాలంలో పాట పాడి పురుషులను రంజింపచేయడం నా వృత్తి. అందులో నా తోటి వారితో గెలిచినప్పుడు ఆనందము, ఓడినప్పుడు దుఃఖమూ కలుగుతుండేవి. ఇతరులతో పోల్చినప్పుడు నేనేమంత అందమైనదాన్నేమీ కాదు. కాని పంగీత సాహిత్యాలలో నాకున్న ప్రావీణ్యం నాకు ప్రత్యేకస్థానాన్ని, గౌరవాన్నీ ఇచ్చాయి. దానితో నాకు కొంత నష్టంకూడా కలిగింది. గౌరవంతోపాటు గర్వం పెరిగింది. మిగతా సానులు ఎవనితోనైనా తమ పనులు వెళ్ళదీసుకునేవాళ్ళు. నేను ముఖాలు చూస్తూఉండిపోయేదాన్ని. ఉదాహరణకు ఎవరు వచ్చినా ఏదోఒక కోరిక కోరడం వారి రివాజు. నేను అలా కాదు. సిగ్గయ్యేది. అడుగుతే లేదంటాడేమో ననిపించేది. నా తోటి వారిదగ్గరికి ఎపైనా వచ్చినప్పుడు అతడు ఎంత ఇవ్వాగలడు, వారెంత పుచ్చుకోగలరు అనే ఆలోచన ఉండేదికాదు. నాకు నచ్చినవాని మనస్తత్వం, నీతి నియమాలు, ఆచార వ్యవహారాలు పరిశీలించడంతోనే సరిపోయేది. అడగడం హేయంగా భావించేదాన్ని. అంతేకాదు వేశ్యలకు ఉండవలసిన లక్షణాలు నాలో లేవు. అందుకే నా తోటివారు సన్నుపిచ్చి దానికింద లెక్కకట్టేవారు.

తరవాత వేశ్యావృత్తి నీచమైందని అర్థం చేసుకున్నాను. పదిలేశాను. ఆటపాటలతో కాలం గడపసాగాను. అమీరు ఎవరైనా కొలుపుంచుకుంటే ఉండేదాన్ని. క్రమంగా ఆదీ వదిలేశాను.

అలాంటి పనులన్నీ చెడ్డవని తెలుసుకొని వదిలివేసినతరవాత ఎవరో ఒక పురుషునిదగ్గర ఉండిపోవాలనిపించింది. కాని లోకం "కఫన్[1]" కోసం కట్టుకుంది అని అనుకుంటుందని మానుకున్నాను.

[1] పీనుగుమీద కప్పే గుడ్డ.

మిర్జాగారు: బహుశః ఈ సామెత పీకు అర్థంకాదు. వయసు మళ్ళిన బోగముది ఎవరి ఇంట్లోనైనా స్థిరపడితే అనుభవం గల విటులు కఫన్‌కోసం కట్టుకుంది అంటారు. అంటే ఉత్తరక్రియలకు ఏర్పాటుచేసుకుంది అని అర్థం. ఈ సామెత అక్షరాలా వాస్తవం. నాకు నిజంగా విరక్తి కలిగింది. ఇప్పుడు ఎంతో నీతిగా ఉంటున్నాను. అయినా భగవంతునికి తప్ప నా నిజాయితీమీద సమ్మకం ఎవరికీ ఉండదు. ఈ పరిస్థితిలో నేను ఒక వ్యక్తిని ప్రేమించానుకోండి. అది ఎంత నిస్వార్థమైంది అయినా, ఎంత నిష్కళంకం అయింది అయినా ఆ మనిషి నమ్మడు. జనమూ నమ్మరు. అలాంటప్పుడు నేను ప్రేమించడం నిష్ప్రయోజనం. నాదగ్గర డబ్బు ఉంది కాబట్టి జనం నేనంటే పడిచస్తున్నారనుకుంటుంది లోకం. జనం నన్ను మోసగించడానికి చూస్తారు. ఒక మహాశయుడు నా సౌందర్యాన్ని కీర్తిస్తాడు. నాకంటే ఎన్నో రెట్లు అందమైన ఆడవాళ్ళతో పరిచయం ఉండికూడా నన్నే పొగడుతాడు. ఇంకొకడు తనకు రాగతాళాలతో పరిచయం లేకున్నా నా సంగీతాన్ని శ్లాఘిస్తాడు. జీవితాంతం ఒక్కపద్యం వ్రాయడం గాని, చదవడంగాని తెలియని కవిపుంగవుడు నా కవితాశక్తిని కొనియాడుతాడు. మరొక వ్యక్తి తాను స్వయంగా పండితుడ్రై నా పాండిత్యప్రకర్షను గురించి ఉపన్యాసం దంచుతాడు. తనకేమీ తెలియనట్లు నిత్యకృత్యమైన సమాజు వగైరాలనుగురించి కూడా నన్నే అడిగి తెలుసుకుంటాడు. మరొక ప్రేమికుడు నా ధనాన్నిగురించి పట్టించుకోనట్లు నా ఆరోగ్యాన్ని గురించి ఎంతో శ్రద్ధ తీసుకుంటాడు. నాకు రొంపబడితే వారికి తలనెప్పి లేస్తుంది. నాకు తలనెప్పిలేస్తే వారికి జ్వరం ఎస్తుంది. ఒక వేదాంతి వైరాగ్యం బోధిస్తాడు. ఇహపరాలను విపరిస్తాడు. నన్ను పట్టి వెర్రిదానిగా లెక్కకట్టి పది పన్నెండేళ్ళ పిల్లతో మాట్లాడినట్లు మాట్లాడుతారు.

పలుప్రాంతాలు తిరిగి ఆరితేరినదాన్ని. ఎవరెలా అనుకుంటే అలా అయిపోతాను. వాస్తవానికి వాళ్ళనే పిచ్చివాళ్ళను చేస్తాను. నిజమైన ప్రేమతోనూ, అభిమానంతోనూ కలుసుకునేవాళ్ళూ ఒకరిద్దరు ఉన్నారు. ఎట్టి స్వార్థం లేకుండా వచ్చిపోతుంటారు. కవితాగోష్ఠి, సంగీతం, సంభాషణలలో వారికి అభిరుచి. వారితో నాకుగాని, నాతో వారికిగాని ఎలాంటి

నిమిత్తం లేదు. అలాంటివారంటే నాకు ఎంతో ఇష్టం. ఆ నిర్నిమిత్తత క్రమంగా నిమిత్తంగా మారింది. వారులేక నేనుగాని, నేనులేక వారు గాని జీవించడం కష్టం అయిపోయింది. కాని వీరిలో ఎవరూ నన్ను ఇంట్లో ఉంచుకోవాలనుకునేవారు లేరు. అలా ఉంటే ఎంతో బాగుండేది. ఈ కోరిక పడుచుదనం తిరిగి రావాలనే కోరికలాంటిది. స్త్రీ జీవితం యవ్వనాంతం. యవ్వనంతో జీవితంకూడా అంతం అవుతే ఎంతో బాగుండేది. ఎందుకు అవుతుంది? వార్ధక్యం అందరికీ బాధాకరమే. ఆడదానికి మరీను. ముఖ్యంగా బోగందానికి అది నరకప్రాయం. లక్నో సందుగొందులలో తిరిగే చాలమంది బిచ్చపుకత్తెలు బోగంవాళ్లే. పడుచుదనంలో అడుగు క్రింద పెట్టనివాళ్ళు. వేలకొద్ది పచ్చని సంసారాలకు చిచ్చుపెట్టినవారు. వందలమంది యువకులను అకారణంగా హత్యచేసినవారు. ఎక్కడికి వెళ్ళినా అడుగులకు మడుగులొత్తేవారు. ఇప్పుడు ఒక్కడూ కనీసం కన్నెత్తి చూడడు. పూర్వం ఎక్కడ కూర్చున్నా జనుల గుండెలలో మల్లెలు కురిపించేవాడు. ఇప్పుడు వారిని చూచి అంతా దూరంగా ఉంటున్నారు. పూర్వం అయాచకంగా ముత్యాలు లభించేవి. ఇప్పుడు బిచ్చమెత్తినా గింజలు దొరకడంలేదు.

—

వీరిలో చాలమంది తమ గోతులు తాము తోడుకున్నవారే. మా ఇంటికి ఒక అవ్వ వచ్చేది—ఒకనాటి ప్రఖ్యాత వేశ్యలలో ఒకర్తె. వయసులో ఉన్నప్పుడు వేలు సంపాదించింది. ఉదార హృదయం గలది. వయస్సు మళ్ళింది. ముసలిది అయింది. డబ్బంతా విటులకు పెట్టింది. ఒక యువకుడు ఆమెను ఇంట్లో పెట్టుకున్నాడు. వయసులో చిన్నవాడు, అందంలో మిన్నవాడు. ఆ ముసలితొత్తును పట్టుకొనిఉండాల్సిన పనిఏమి? భార్య మూతి విరిచింది. జగడాలు పెట్టింది. అసలు విషయం బోధించాడు. ఆవిడ మౌనం దాల్చింది. డబ్బున్నంతకాలం ముసలిదాన్ని ముంచారు. తరవాత ఎవరికీ కావాలి? ఇంట్లోంచి గెంటేశారు. సందుగొందుల్లో తిట్లూ, తన్నులూ తింటూ తిరుగుతూంది.

కొందరు నాలాంటి మూర్ఖులైన సానులు ఎవరి కూతురునో తెచ్చుకొని పెంచి పెద్దదాన్ని చేశారు. దాన్ని తన ప్రాణంగా భావించారు.

దానికి వయసు వస్తే ఎపనితోనో లేచిపోయింది. అథవా ఉండిపోయినా ఆస్తిపాస్తులు హస్తగతం చేసుకొని పెంచి పెద్దచేసినదానిని దాసీదానిక్రింద కట్టివేస్తుంది.

ఆడది నన్ను మోసగించింది. దాని వేషం మొదలే తేలిపోయింది కాబట్టి సరిపోయింది. కాకుంటే నన్నే దోచుకొనిఉండేది. ఆడదైతేనేం? మగవాడైతేనేం? బోగం కులమే అంత. అది ఎంత నీచం అయిందంటే ప్రేమ అనేది అక్కడ సాధ్యపడదు. సానిది ఏ ఒక్కరిదీ కాదని తెలుసును కాబట్టి తెలివికలవాడెపడూ దాన్ని హృదయపూర్వకంగా ప్రేమించడు. ఆడదానికి అలాంటి ప్రేమ ఉండనేఉండదు.

తొలుత ప్రేమించినవారు అందం క్షీణించగానే అటు రావడం మానేస్తారు. శుష్కముఖస్తుతులకు అలవాటుపడిపోతారు. ఇప్పుడు ముఖస్తుతికి ముఖం వాచిపోతారు.

మగవారికి విశ్వాసం ఉండదనే కథలెన్నో మొదలు మొదలు సాక్షుల ద్వారా విన్నాను. బుద్ధిలేక వారు అన్నదానికన్నా ఊఁ అనేదాన్ని. గోహర్‌మిర్జా నా విషయంలో ఎలా ప్రవర్తించాడో మీకు తెలుసు. పెళ్ళి నేరంమోపిన నవాబు సంగతి మీకు తెలియనిది కాదు. అయినా మగవారిని విశ్వాసఘాతకులు అనలేము. స్త్రీలు—ముఖ్యంగా బజారు ఆడవాళ్ళు—వాళ్ళకంటే ఏమాత్రం తీసిపోరు. ప్రేమ విషయంలో తరచుగా పురుషులు బుద్ధిహీనులూ, స్త్రీలు చతురులూ అయిఉంటారు. ఎక్కువమంది మగవాళ్లు హృదయపూర్వకంగా ప్రేమిస్తారు. ఆడవాళ్ళు బూటకపు ప్రేమ కనబరుస్తారు. పురుషుడు ఆడదాని అందానికీ, అనురాగానికీ త్వరగా లొంగిపోతాడు. ఆడది అలా కాదు. అంత త్వరగా ఆవిడ ప్రభావితురాలు కాదు. ఈ విషయంలో స్త్రీలు చాల జాగ్రత్తగా ఉంటారు. పురుషుల ప్రేమ స్త్రీల ప్రేమంత తేలికగా క్షీణించదు. కాని ఉభయుల అన్యోన్యతను బట్టి విశేష అనురాగం ఉద్భవించే అవకాశం ఉంది. అందుకు పరస్పరం అర్థంచేసుకునే సామర్థ్యం కలిగిఉండాలి. కనీసం ఒక్కరిలో ఆ లక్షణం ఉండాలి.

ఏలపు లోకంలో పురుషుడు ఉదారత కనబరుస్తాడు. స్త్రీకి శంక ఎక్కువ. ఆడదాని మంత్రం మగవానిమీద త్వరగా పారుతుంది. పురుషుని మాయకు స్త్రీ త్వరగా లొంగదు. నావరకు ఇది ప్రకృతికి సంబంధించిన విషయం. వార్ధక్యంతోపాటు స్త్రీ బుద్ధి క్షీణిస్తుంది. చతురత వశిస్తుంది. ఈ లోపానికి అనుగుణంగా కొన్ని యోగ్యతలు ఇచ్చాడు. ఈ లక్షణం జంతుపుల్లో కూడా కనిపిస్తుంది. తరచుగా ముసలి జంతువులకు బుద్ధి ఉండదు.

పురుషులు స్త్రీలను సుందరాంగులంటే నేను ఒప్పుకోను. వాస్తవానికి స్త్రీకిగాని, పురుషునికిగాని సౌందర్యం స్వతహాగా లేదు. ఒకరు మరొకరికి అందంగా కనిపిస్తారు. అందంగా ఉన్నవాళ్ళను స్త్రీ పురుషులు వసందు చేస్తారు. కాని వాస్తవంగా స్త్రీ అందాన్ని పురుషుడు, పురుషుని అందాన్ని స్త్రీ ఆనందిస్తారు. ఒక సుందరాంగికి వేరొక సుందరాంగి సౌందర్యం వాసనలేని చక్కని రంగుపూవులాంటిది. వికారమైన పురుషుడు అందమైన స్త్రీ అభిప్రాయంలో చక్కని పూవులాంటివాడే. పూవు మనసుకు నచ్చుతుంది. అయితే దాని రంగు, ఆకారం మరీ అసహ్యంగా ఉండరాదు. ఏలపు లోకంలో తప్పు ఏ ఒక్కరితోనూ జరుగదు. అయితే ఉభయులూ ఈ సూక్ష్మాన్ని గ్రహించలేరు. వారిరువురి ప్రేమభాషలో వ్యత్యాసం ఉంటుంది. పురుషుడు స్త్రీని ఏ దృష్టితో చూస్తాడో స్త్రీ పురుషుని ఆ దృష్టితో చూడదు. స్త్రీని ప్రేమించే లక్షణం పురుషునిలో కొంత వరకు ఉంటుంది. ఆడదాన్ని ధనాన్ని చూచి ఒక చిన్నవాడు ఆమెను ప్రేమించినప్పుడు వయసుమళ్ళిన స్త్రీ అతనిని ఎందుకు ఎలా ప్రేమిస్తుంది?

వృద్ధులకంటే యువకులనే స్త్రీలు ఎక్కువగా ప్రేమిస్తారు. అది వారి అందచందాలను చూచి కాదు. స్త్రీ ఎల్లప్పుడూ తన వార్ధక్యాన్ని గురించి జాగ్రత్తపడుతుంది. ఒక రక్షణ, ఆశ్రయం కావాలని ఆమె సంకల్పం. వృద్ధులకంటే యువకులనుండి అలాంటి ఆశ్రయం లభించే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఆశ్రయంతోకూడా రూపురేఖలు కలుస్తే బంగారానికి మెరుగుపెట్టినట్లు అవుతుంది.

పురుషుని ప్రేమకు లక్ష్యం ఆనందం మాత్రమే. స్త్రీ ప్రేమకు ఆనందంతోబాటు అవలంబన కూడా లక్ష్యం అవుతుంది. ప్రేమకు ప్రయోజనంగాని, స్వార్థంగాని ఉండరాదంటున్నారు. స్త్రీ ప్రేమలో చాలవరకు అవి ఉంటాయి. ఆమె వాటిని దాచడానికి ప్రయత్నిస్తుంది.

నేను చెప్పిన విషయాల పరిజ్ఞానం స్త్రీలకుగాని, పురుషులకుగాని తరచుగా ఉండదంటే నేను అంగీకరిస్తాను. వాస్తవం ఏమంటే స్త్రీ పురుషులలో ప్రకృతిసిద్ధంగా ఈ లక్షణాలు ఉంటాయి. వారికి తద్విషయ జ్ఞానం ఉండాల్సిన అవసరం లేదు.

జీవితాంతపు అనుభవంతో ఈ విషయాలు నేను గ్రహించాను. నాఒలెనే ఈ విషయాలను ధ్యానంగా పరిశీలించిన వ్యక్తికి అర్థం అవుతుంది.

చాలమంది స్త్రీలు, నిరక్షరాస్యులైన పురుషులు వీటినిగురించి ఆలోచించక జీవితంలో అనేక స్పర్ధలకూ, తగాదాలకు ఆలవాలం అవుతుంటారు.

స్త్రీ పురుషులు తమతమ అంతస్తులను, ప్రయోజనాలను, లక్ష్యాలను గుర్తించినట్లయితే అనేక ఇబ్బందులు దూరం అవుతాయి. కొన్ని రానే రావు. కాని వీటినిగురించి వివరించినప్పుడు తరచుగా ఈ సమాధానం వస్తుంది :

"అయ్యో ! తలరాత తప్పదు" అంటే మేం చేయదలచింది చేస్తాం. మమ్మ్ అడ్డగించవద్దు. అసలు మనిషి ఏం చేయగలడు ? అతడు అనుకున్నది ఏమి అవుతుంది ? మేము దుష్కార్యాలు చేస్తాము. వాటి పర్యవసానం అదృష్టం ఎలా తీర్చుతే అలా జరుగుతుంది. అంతా భగవంతుడు అనుకున్నట్లు జరుగుతుంది అని అర్థం. దీన్ని పూర్వకాలానికి వర్తింప చేస్తే కొంత అర్థం ఉంది. ఎందాతంటే ఆ కాలంలో ఆకస్మికంగా క్షణంలో బండ్లు ఓడలు, ఓడలు బండ్లు అయిపోయేవి. ఇది తలుచుకుంటే రాజుల కాలం గుర్తుకు వస్తుంది. ఆ కాలంలో ఇట్టే మార్పులు జరిగేవి. మనిషి పరిస్థితి అమాంతంగా మారిపోయేది.

ఒకనాటి వృత్తాంతం. ఒక సిపాయి అలసి సొలసి మోతీమహల్ గేటుపక్కన ఉన్న అరుగుమీద పడుకొని నిద్రపోయాడు. ఉదయపు సమాజు పూర్తిచేసుకొని పాదుషావారు పచారుచేస్తూ అటు విచ్చేశారు. వెంట ఎవరూ లేరు. వారికి ఏమనిపించిందోగాని పడుకున్నవాణ్ణి లేపారు. సిపాయి కళ్ళు నలుచుకుంటూ లేచాడు. పాదుషావారు కనిపించారు. ముందు భయపడిపోయాడు. తరవాత సర్దుకొని తనదగ్గరఉన్న కరవాలం సమర్పించాడు. పాదుషా స్వీకరించారు. ఖడ్గం లాగారు. తుప్పు పట్టి ఉంది. ఒరలోంచి కష్టంగా బయటికి వచ్చింది. కత్తిని చూచారు. పొగిడారు. మళ్ళీ ఒరలో పెట్టి నడుముకు తగిలించుకున్నారు. తమపద్దఉన్న రాజకరవాలం సిపాయికి ఇచ్చేశారు. ఈలోగా అలీసభీక్షా ప్రధాని విచ్చేశారు. జహాఁపనా (చక్రవర్తి) ఆ యువకునీ, అతడు సమర్పించిన ఖడ్గాన్నీ కీర్తించారు.

పాదుషా: చూచావా ఇతణ్ణి. యువకుడు వీరుడు. (ఒరలోంచి కత్తి లాగి) చూచావా దీని పదును, దీని అందం?

ప్రధాని: మహాప్రభూ! బళి. బళి. గుణాన్ని గ్రహించే తమవంటి ప్రభువులున్ననే కదా ఇట్టి విచిత్రవస్తువులు లభించుసది.

పాదుషా: అయితే నా ఖడ్గం బాగాలేదంటావా?

ప్రధాని: ఎంత మాట! ఎంత మాట! ప్రభువుల కరకమలాన్ని అలంకరించే కరవాలం బాగులేకపోవడమా?

పాదుషా: కాని ఇతని దుస్తులు నా కరవాలానికి తగినట్లుగా లేవు.

ఈలోగా వందిమాగధులు, రాజసేవకులు, అంగరక్షకులు వచ్చారు. పెద్ద గుంపు కూడింది.

ప్రధాని: ప్రభువులు బాగా శలవిచ్చారు.

పాదుషా: అయితే నా దుస్తులు అతనికి వేయండి.

రాజుగారి అధరం కదిలిందో లేదో జనం పరిగెత్తారు. రాజుగారు తొడుక్కొనిఉన్న విలువైన దుస్తులు, రత్నఖచితములైన ఆభరణాలు సిపాయికి వేశారు. అలంకారం పూర్తి అయింది.

పాదుషా : ఇప్పుడు చూడండి.

ప్రధాని : ఆబ్బ! రూపమే మారిపోయింది.

పండితమాగధులు స్తోత్రం కీర్తించారు.

పాదుషావారు కొంతసేపు అక్కడ నిలిచారు. ఈలోగా వాహనం వచ్చింది. వాహనం ఎక్కి వాహ్యాళికి వెళ్ళిపోయారు.

సిపాయీ పొంగిపోయాడు. ఇంటికి వచ్చాడు. దగ్గరులు, సాహుకార్లు వెంటనే వచ్చారు. ఖరీదు కడ్తే యాభై, అరవై వేలకు తేలింది.

ఇక సిపాయి కథ వినండి. సైన్యంలో మూడు రూపాయాల కొలువు. రాత్రిపూట ఇంటికి వెళ్తే తిండినిగురించి పెళ్లాంతో తగాదా జరిగింది. అలిగి ఇంటినుండి వెళ్ళిపోయాడు. రాత్రి అంతా ఎక్కడెక్కడ తిరిగాడో భగవంతునికే తెలియాలి. తెల్లవారుతుండగా మోతీమహల్ ముందరి అరుగుమీద పడిపోయాడు. నిద్రపోయాడు. ఉదయం పాదుషా వారు తట్టి లేపారు. వింత దృశ్యం కనిపించింది. క్షణంలో దరిద్రుడు మహాధనికుడు అయిపోయాడు.

రాజుల కాలంలో ఇలాంటివి చాల జరిగేవి. ఆ కాలంలోనే ఇలాంటివి సాధ్యం కూడా. ప్రభుత్వం ఒక్కని చేతిలో ఉన్నప్పుడూ, అతనికి నియమాలు, చట్టాలూ ఏమీ లేనపుడు, రాజ్యాన్ని అతని స్వంత బొక్కసంగా భావించినప్పుడూ ఇలాంటివి జరిగే అవకాశాలు ఉంటాయి.

ఇంగ్లీషువారి ప్రభుత్వంలో వృథా ఖర్చులకు అవకాశం లేదు. ఒక వ్యక్తికి అకారణంగా పెద్ద మొత్తాలు ఇవ్వడం అన్యాయంగా భావించబడుతుంది. ఈ ప్రభుత్వంలో పాదుషానుంచి ఫకీరువరకు అందరికీ శాసనం

ఒకటే. అందరూ ఆ శాసనానికి బద్ధులే. ఈ కాలంలో అదృష్టపు బలం తక్కువ. అన్ని పనులూ ఆలోచనతోనూ, ఉపాయంతోనూ జరుగుతాయి.

నవాబు ఛబ్బనుగారి వృత్తాంతం వినండి. ఆత్మకథలో ఉత్తరభాగం చెప్పలేదు. వాస్తవానికి వారు ఏటిలో మునగడానికి వెళ్ళారు. మళ్ళీ తేల కూడదని దుమికారు. ప్రాణం అతిప్రియమైంది. కొంతసేపు నీటిలో ఉండేవరకు ఊపిరి ఆడలేదు. కాస్త శ్వాస పీల్చుకుందామని పైకివచ్చారు. నీళ్ళమీదికి రాగానే కాళ్ళూ, చేతులూ ఆడాయి. మళ్ళీ చావాలనిపించింది. మళ్ళీ మునిగారు. మళ్ళీ అలాగే అయింది. అలా మునుగుతూ, తేలుతూ చత్తర్‌మంజిల్‌వరకు చేరారు. అనుకోకుండా యువరాజుగారు తమ పరివారంతో విహారానికి అటువైపే వచ్చారు. వారికి ఎవరో మునుగుతున్నట్లు కనిపించింది. బయటికి లాగవలసిందని సరంగులకు ఆజ్ఞాపించారు. వారి నుండి విడిపించుకోవడానికి ఛబ్బనుగారు చాల ప్రయత్నించారు. బెదిరిపోయాడనుకున్నారు సరంగులు. బలవంతంగా లాక్కొనివచ్చారు. యువరాజుగారు పిలిపించారు. విషయం తెలుసుకోగా అమీరు బిడ్డ అని తెలిసింది. బట్టలు ఇవ్వబడినాయి. వెంట రాజప్రాసాదానికి తీసికెళ్లారు.

ఛబ్బన్‌గారు యువకులు. విలాస ప్రియులు. రీతులు రివాజులు తెలిసినవారు. వినయవంతులు. విద్యావంతులు. హాస్యప్రియులు. యువరాజుకు నచ్చారు. చెలికాళ్ళతో చేర్చారు. దాసదాసీజనం, వాహనాలు ఏర్పాటు అయినాయి. ఖర్చులకు డబ్బు మంజూరైంది. పూర్వంకంటే అట్టహాసం ఎక్కువ అయింది.

చౌకుకు విచ్చేసినప్పటి పరిస్థితే వేరు. ఏనుగమీద వచ్చారు. వెంట యాభైమంది మనుషులు పరిగెత్తివస్తున్నారు. బిస్మిల్లా, నేనూ చూచాం. వమ్మకం కలుగలేదు. వెంట మద్ధుంబక్ష్‌ను చూచి పిలిచాం. అతడు జరిగినదంతా చెప్పాడు.

తరవాత బాబాయిని కలుసుకున్నారు. పెళ్ళి అయింది. పెళ్ళికి మమ్మల్నికూడా పిలిచారు. ఖానమ్‌కు ఖరీదైన శాలువలు ఇచ్చారు. కాని ఆనాటినుంచీ మళ్ళీ మా ఇంటిగడప తొక్కలేదు. బిస్మిల్లాతో సంబంధం

తెగిపోయింది. ఖానమ్ మరొక ఎత్తు వేసింది. అది పారలేదు. అంతా తలక్రిందులైంది.

సంగ్రహంగా చెప్పాలంటే రాజుల కాలంలో ఇలాంటి వింతలు, విచిత్రాలు ఎన్నో జరిగేవి. ఇంగ్లీషువారి కాలంలో అవేవి? ఖలీల్ ఖానుు పావురాలు ఎగరేశారని వింటాం. డబ్బు గుడ్డిదనగా విన్నాం. కాని ఇప్పుడు అది కళ్ళు తెరిచిందనిపిస్తూంది. అదీ యోగ్యులను కనిపెట్టూంది.

రాజుల కాలంలో అక్షరాలు రాని అధికారులు ఉండేవారు. పెద్ద పెద్ద పదవులపైన ఉండే వీరు రాజకార్యాలు ఎలా నిర్వర్తించేవారో తెలియదు. ఇదంతా అపహాస్యంగా కనిపిస్తుంది.

అదృష్ట, దురదృష్టాలు అనే చక్రంలో చాలకాలం నలిగాను. చివరకు ఈ పదాలకు అర్థం లేదనీ, పట్టి మోసమనీ అర్థం చేసుకున్నాను. అల్లా పనం చేసేవాటన్నింటినీ గ్రహిస్తుంటాడనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆ విషయంలో సందేహం గలవాడు కాఫిర్. కాని తపశ్చర్యల పర్యవసానం దుష్ఫలితాన్నిచ్చినపుడు దాన్ని కర్మకు అంటగట్టడం భగవంతునిపై నేరం మోపడంలాంటిది. ఇది నాస్తిక వాదం.

ఇప్పుడు తెలిసిన విషయాలు నాకు ముందే తెలిసిఉంటే ఎంతో బావుండేది. వివరించి చెప్పేవారు లేరు. నాకు స్వయంగా అర్థంచేసుకునేంత అనుభవం లేదు. మౌల్వీగారు రెండు అక్షరాలు కుక్షిలో పోశారు. అవి ఎంతో ఉపకరించాయి. వారికి భగవంతుడు ఉత్తమ గతులు ప్రసాదించుగాత. ఆ కాలంలో నాకు వాటి విలువ తెలియలేదు. సోమరితనం, సౌఖ్యాపేక్ష తప్ప వేరే ప్రపంచం తెలియదు. వచ్చేపోయేవారితో విరామం లేకుండేది. వారు ఒక్కొక్కరే జారుకోగా పుస్తకాలమీద ధ్యాస కలిగింది. చదవడం ఒక వ్యసనం అయిపోయింది.

ఆ వ్యసనమే లేకున్నట్లయితే నేను ఇంత కాలం బ్రతకలేకపోయేదాన్ని. వయసు నశించింది. పూర్వపు విటులు జారుకున్నారు. ఈ దుఃఖంతో కుమిలి కుమిలి చచ్చిఉండేదాన్ని. కొంతకాలం కథలపుస్తకా

లతో కాలం గడిపాను. ఒకనాడు పుస్తకాలు సర్దుతుండగా పూర్వం మౌల్వీగారిదగ్గర చదివిన "గులిస్తాఁ" కనిపించింది. పుటలు తిప్పాను. పూర్వం అదంటే అసహ్యం వేసేది. అవి చదువు తొలిరోజులు. విషయ విధేయతలు తెలియని రోజులు. రెండవది అనుభవం లేదు. అందువలన అర్థం చేసుకోలేకపోయాను. ఇప్పుడు చదువుతుంటే ప్రతి పదంలో ఏదో ప్రభావం కనిపిస్తూంది. ప్రతిపదాన్నీ హృదయంలో భద్రపరచుకుంటు న్నాను. మొదటినుంచి చివరిదాకా అనేకసార్లు చదివాను. ఒకడు "అఖ్లాకే నాస్రీ" (నీతిశాస్త్రం) ని గురించి ఎంతో పొగిడారు. చదవా లనిపించింది. వారితోనే పుస్తకం తెప్పించుకొని చదివాను. పుస్తకం చాల కఠినం. అరబ్బీ పదాలు ఎక్కువ ఉన్నాయి. అర్థం చేసుకోవడం కష్టం అయింది. కొద్దికొద్దిగా చదివి చాలరోజులకు పూర్తిచేశాను. "దానిష్‌నామా" ఆ రోజుల్లో అచ్చయింది. దాన్ని చదివాను. "సగ్రా దక్బరా" స్వయంగా చదివాను. అర్థం కానివి అడిగి తెలుసుకున్నాను. ఈ పుస్తకాలు చదివినతరవాత ప్రపంచ రహస్యాలు ఒక్కొక్కటే వెల్లడి అయినట్లు అనిపించింది. ఆ తరవాత ఉర్దూ, పారసీక గ్రంథాలు ఎన్నో స్వయంగా చదివాను. "ఖసాయద్ అన్వరీ", "ఖాఖానీ" మెల్ల మెల్లగా పూర్తిచేశాను. కాని బూటకపు పొగడ్తలంటే నాకు గిట్టదు. అందుకే వాటిని అలమరాలో పెట్టి మూసేశాను. ప్రస్తుతం నాకు ఎన్నో వార్తాపత్రికలు ఒస్తాయి. వాటివలన ప్రపంచంలోని వార్తలన్నీ తెలుస్తాయి. పొదుపుగా వ్యవహరిస్తే జీవితం గడపడానికి సరిపోయే డబ్బుంది. అల్లా ఉన్నాడు. ప్రస్తుతం నాది నిష్కల్మష హృదయం. రోజూ నమాజు చేస్తాను. కావడం వేశ్యను. అల్లా కొట్టినా, చంపినా పరదాలలో ఊపిరి ఆడక చావడం నాకు చేతకాదు. అయినా పరదాలలో ఉండేవారి మాంగల్యం రక్షించవలసిందని అల్లాను ప్రార్థిస్తుంటాను. లోకం ఉన్నంతకాలం వారి పరదా ఉండుగాక.

ఈ సందర్భంలో సానివృత్తివాళ్ళకు ఒక నీతి చెప్తాను. వారి హృదయఫలకాలపై చెక్కుకొనవలసిన పదాలవి.

ఓ బుద్ధిలేని పేశ్యల్లారా : ఎవడైనా మిమ్ము మనసారా ప్రేమిస్తున్నా డనిగానీ, మీరంటే చస్తున్నాడనికాని మరిచికూడా అనుకోకండి. ఇది మూణ్ణాళ్ళ ముచ్చట. తరవాత అతని దోవ అతనిది. అతడు నిన్ను కట్టుకోలేదు. నీకు ఆ అర్హత లేదు. వాస్తవప్రేమ శీలవతుల సొత్తు. వారు ఒకరిని కట్టుకుంటే మరొకరిని కన్నెత్తి చూడరు. వారు ప్రేమమూర్తులు. వారికి ఆ హక్కు ఉంది. మీలాంటి బజారుముండలకు భగవంతుడు అది ప్రసాదించడు.

నా జీవితం ఎలాగో గడిచిపోయింది. రోజులు లెక్కిస్తూ కాలం గడుపుతున్నాను. భూమ్మీద నూకలున్ననాళ్ళూ బ్రతుకుతాను. నా మన సుకు నేనే సమాధానం చెప్పుకున్నాను. నా కోరికలన్నీ పూర్తిఅయినాయి. మిగిలింది ఒకే కోరిక. అది మృత్యువుతో తీరేది. నా ఆత్మకథ ఏదో విధంగా ప్రయోజనకారి అవుతుందని ఆశిస్తున్నాను. నా ఉపన్యాసాన్ని ఈ పద్యంతో పూర్తిచేస్తూ అందరి ఆశీస్సులు ఆశిస్తున్నాను :

ఓ జీవితమా : మరణ మాసన్నమైనదే :
నీవన్న మాకిపుడు విసుగుపుట్టెనే :

కొన్ని ప్రచురణలు

తలపుల దుమారము

అహమద్ నగర్ జైలునుండి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ వ్రాసిన లేఖలివి. వీటిలో ఆయన ఎన్నో సమస్యలు సమీక్షించారు; చర్చించారు. ఆ మహనీయుని వ్యక్తిత్వపు ముద్ర వీటిలో కొట్టవచ్చినట్లు కనిపిస్తుంది. ఈ లేఖలను ఉర్దూనుంచి శ్రీ దేవులపల్లి రామానుజరావు గారు తెలుగుచేశారు.

రూ. 8.00

తెగిపోని బంధం

సమాజపు కట్టుబాట్లవల్ల నలిగిపోయిన ఒక అభాగ్యురాలి కరుణరస ప్రధానమైన కథ కళ్ళకు కట్టేటట్లుగా ఈ నవలలో చిత్రించబడింది. ఉర్దూ మూలం: శ్రీ రాజేంద్రసింగ్ బేదీ. తెలుగుసేత: డా॥ కే. గోపాలకృష్ణారావు.

రూ. 5.00

కన్నడ వ్యాస సంకలనం

ఇది ముప్పయి వ్యాసాల సంకలనం. సుప్రసిద్ధ కన్నడ రచయితల భావాలను అవగతం చేసుకునేందుకు ఈ సంకలనం బహుధా ఉపకరిస్తుంది. సంకలన కర్త: శ్రీ గోరూరు రామస్వామి అయ్యంగారు. కన్నడం నుంచి తెలుగు: శ్రీ తిరుమల రామచంద్ర.

రూ. 7.00

గదాయుద్ధము

ఉభయకవి బిరుదాంకితుడైన రన్నని కన్నడ కృతిని ఆధారంగా చేసుకుని ఈ నాటకమును తీర్చిదిద్దినవారు శ్రీ బి. యం. శ్రీకంఠయ్య

గారు. ఇందులో దుర్యోధనుడు అభిమానధనుడుగాను. భీముడు ఆవేశ మూర్తిగాను కనిపిస్తారు. తెలుగుసేత: శ్రీ గడియారం రామకృష్ణశర్మ.

రూ. 2.50

కేశవసుత్

భారతీయ సాహిత్య నిర్మాతలు అనే శీర్షికకింద వెలువడిన జీవిత చరిత్ర ఇది. మరాఠీ కవితకు సృజనాత్మక శక్తిని ప్రసాదించిన కేశవ సుత్ మహాకవిని గురించి తెలుసుకునేందుకు ఈ రచన ఎంతైనా తోడ్పడు తుంది. మూలం: డా॥ ప్రభాకర్ మాచ్వే. తెలుగు: శ్రీ యస్. సదాశివ.

రూ. 2.50

ప్రేంచంద్

ప్రేంచంద్ అనగానే హిందీ వాఙ్మయం—ముఖ్యంగా నవలలు, కథానికలు—స్ఫురణకు రావడం పరిపాటి. ఆయన రచించిన గోదాన్ నవల ఆధునిక భారతీయ సాహిత్యంలో ఆణిముత్యం! ఇదికూడా 'భారతీయ సాహిత్య నిర్మాతలు' శీర్షిక కింద వెలువడినదే. మూలం: శ్రీ ప్రకాశ్‌చంద్ర గుప్త. అనువాదం: డా॥ బి. రామరాజు.

రూ. 2.50

కన్‌ఫ్యూషియస్ సుభాషితములు

ప్రఖ్యాత చైనా ఋషిపుంగవుడూ, తత్త్వవేత్త అయిన కన్‌ఫ్యూ షియస్ ప్రవచించిన సుభాషితాలను తెలుసుకునేందుకు ఈ రచన ఉప కరిస్తుంది. ఇంగ్లీషునుంచి తెలుగు: శ్రీ కమలాకర వేంకటరావు.

రూ. 4.50

తావో-తె-చింగ్

ప్రసిద్ధి కెక్కిన యీ పథగ్రంథం చైనాదేశపు ఉద్గ్రంథాలలో ఒకటి. దీనిని రచించిన మహనీయుడు లావో-త్సె. ఇంగ్లీషునుంచి తెలుగు: శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి.

రూ. 4.00

225

226

ఏమున్నది స్వారస్యం
ఏ కథలో మాత్రం ?
నా కథనే చెప్పనా
లోకం వ్యథ విప్పనా ?

అని మొదలుపెట్టి ఒక నర్తకి తన విషాదగాథను వివరిస్తుంది.

ప్రముఖ ఉర్దూ రచయిత అయిన మిర్జా రుస్వా రచించిన యీ నవలను చదువుతున్నంతసేపూ ఆనాటి లక్నో వెలకాంతలు ఆటపాటలలోనే కాక చదువుసంధెలలోనూ కొమ్ములు తిరిగినవారనే విషయం స్పష్టమవుతుంది.

ప్రచుర ప్రచారం గడించిన యీ చక్కని నవలను ఉర్దూనుంచి తెలుగు చేశారు శ్రీ దాశరథి రంగాచార్య గారు. దీన్ని తెలుగు పాఠకలోకం ఆదరిస్తుందని ఆశిస్తున్నాము.

Check List

Book Number	SymRA1221 2	Date	17/8/22
Front Cover	YES	Back Cover	YES
Blank Pages	Nil, Nil, 225		
Missing Pages	Nil		
Prepared By	Sruthi	Cutting By	Sruthi
Scanned By	P. Pragathi	Pages	233